అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

గురువారం 22-6-2023 | సమగ్ర తెలుగు దినపత్రిక | www.navatelangana.com

సంపుటి : 9 | సంచిక : 172 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50



హస్తం దూకుడు

జూపల్లి, పొంగులేటితో వేర్వేరుగా రేవంత్ భేటీ

- పార్టీలోకి ఆహ్వానించిన రేవంత్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- 25న రాహుల్‌గాంధీతో సమావేశం
- జులై 2న ఖమ్మంలో భారీ బహిరంగ సభ ... అదే వేదికపై చేరనున్న పొంగులేటి, జూపల్లి, దామోదర్‌రెడ్డి
- చేరికలతో రేవంత్ బిజీబిజీ

నవతెలంగాణబ్యూరో–హైదరాబాద్


కాంగ్రెస్ దూకుడు పెంచింది. వ్యూహాత్మంగా అడుగులు వేస్తున్నది. కర్నాటక ఎన్నికల ఫలితాలతో జోష్ మీదున్న హస్తం పార్టీ... తెలంగాణాలో అధికారాన్ని కైవసం చేసుకునేందుకు దూకుడుగా నిర్ణయాలు తీసుకుంటున్నది. ఆ పార్టీ, ఈ పార్టీ అనే తేడా లేకుండా ఎన్నికల్లో ప్రభావితం చూపే నేతలందరికీ గాలం వేస్తున్నది. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి హైదరాబాద్ నుంచి బయటకు వెళ్లకుండా ఇక్కడే ఉంటూ ఈ వ్యవహారాలను సమన్వయం చేస్తున్నారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతలతో ఆయన రహస్యంగా మంతనాలు జరుపుతున్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే రేవంత్ దూకుడుకు కొంత మంది సొంత పార్టీ నేతలే కాళ్లకు బంధం వేస్తున్నట్టు తెలుస్తోంది. చేరికల విషయంలో రేవంత్‌కు ఫ్రీహాండ్ ఇచ్చినప్పటికీ తమ కాళ్లకిందికి నీళ్లొస్తాయనే లక్ష్యంతో అసంతృప్తి వ్యక్తం చేస్తున్న సమాచారం. ఈ నేపథ్యంలో రేవంత్ జాగ్రత్తగా సీనియర్లను కలుపుకుని పోయే ప్రయత్నం చేస్తున్నారు. అందులో భాగంగానే ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని వెంటబెట్టుకుని బుధవారం హైదరాబాద్‌లోని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఇంటికెళ్లారు. వేర్వేరుగా వారితో మంతనాలు జరిపారు. ఎటువంటి షరతులు లేకుండా పార్టీలో చేరాలని కోరినట్టు ...5లో

ఇథనాల్ ఉత్పత్తికి పేదల బియ్యం

మోడీ నిర్ణయంతో రాష్ట్రాలకు కష్టాలు



తన వద్ద ఆహార ధాన్యాల నిల్వలు పేరుకుపోతున్నప్పటికీ వాటిని పేదలకు సరఫరా చేసేందుకు కేంద్రం ససేమిరా అంటోంది. ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) కోసం, సంక్షేమ పథకాల అమలు కోసం ఎఫ్‌సీఐ ద్వారా రాష్ట్రాలకు విక్రయించే బియ్యం, గోధుమలపై ఇప్పటికే కేంద్రం నిషేధం విధించింది. అయితే ఆ నిల్వలను ఇంధన తయారీలో వాడే ఇథనాల్ ఉత్పత్తికి మళ్లించాలని నిర్ణయం తీసుకుంది. తద్వారా పేదలకు అందాల్సిన బియ్యాన్ని ఇంధన ఉత్పత్తికి దారి మళ్లిస్తోంది.



న్యూఢిల్లీ : ఇథనాల్ ఉత్పత్తిలో బియ్యాన్ని ముడి పదార్థంగా వాడడం సరైన చర్య కాదని, ముఖ్యంగా ఆహార అవసరాల కోసం బియ్యం కొనకుండా రాష్ట్రాలను అడ్డుకోవడం సమర్థనీయమూ కాదని పలువురు నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

బహిరంగ మార్కెట్‌లో అమ్మకం పథకం (ఓఎంఎస్ఎస్) కింద రాష్ట్రాలకు బియ్యం, గోధుమలను విక్రయించవద్దంటూ కేంద్రం ఈ నెల 13న ఎఫ్‌సీఐకి ఆదేశాలు జారీ చేసింది. అదే సమయంలో ఇథనాల్ ఉత్పత్తి కోసం మాత్రం రాష్ట్రాలకు బియ్యాన్ని కేటాయించవచ్చునంటూ ఎఫ్‌సీఐకి వెసులుబాటు ఇచ్చింది. 2013వ సంవత్సరపు ఆహార భద్రతా చట్టం ప్రకారం దేశంలోని 81.3 కోట్ల మంది లబ్దిదారుల కోసం ఆరు కోట్ల టన్నుల బియ్యం, గోధుమలను కేంద్రం పంపిణీ చేయాల్సి ఉంది. ఇందుకోసం కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా బియ్యం, గోధుమలను సేకరించి, నిల్వ చేసి, పంపిణీ చేస్తూ ...5లో

భారత్‌లో ప్రజాస్వామ్యంపై చర్చించండి

బైడెన్‌కు అమెరికా కాంగ్రెస్ సభ్యుల లేఖ



వాషింగ్టన్ : భారత్‌లో ప్రజాస్వామ్యానికి ఎదురవుతున్న సవాళ్లపై డెమొక్రటిక్ పార్టీకి చెందిన అమెరికా కాంగ్రెస్ (అమెరికా చట్టసభ) సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీతో ...5లో

త్వరలో జిల్లాస్థాయిలో సంయుక్త సమావేశాలు

బలమైన నియోజకవర్గాలపై కేంద్రీకరణ

- సంయుక్తంగా జోనల్, బూత్ కమిటీల ఏర్పాటు
- పోడు భూములు, ప్రజాసమస్యలపై ఉద్యమం: సీపీఐ, సీపీఐ(ఎం) ఉమ్మడి సమావేశం నిర్ణయం



నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

హైదరాబాద్‌లో నిర్వహించిన తరహాలోనే త్వరలో జిల్లా స్థాయిలో సంయుక్త సమావేశాలను నిర్వహించాలని సీపీఐ, సీపీఐ(ఎం) పార్టీలు నిర్ణయించాయి. హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూంభవన్‌లో బుధవారం ఉభయ కమ్యూనిస్టు పార్టీల రాష్ట్ర నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్, జాన్‌వెస్లీ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, ఎన్ బాలమల్లేశ్, కలవేన శంకర్ పాల్గొన్నారు. తాజా రాజకీయ పరిణామాలు, ప్రజా సమస్యలు, ఉద్యమాలపై వారు ...5లో

హుస్సేన్‌సాగర్ తీరాన నేడు అమరదీపం ఆవిష్కరణ

- 3.29ఎకరాల్లో నిర్మాణం..ప్రారంభించనున్న సీఎం కేసీఆర్



వివరాలు 5లో..

ఒక్కసారిగా కూలిన ఐరన్ ర్యాంప్

- 9మంది కార్మికులకు గాయాలు
- సాగర్ రింగ్ రోడ్డులో ఫ్లై ఓవర్ నిర్మాణంలో ప్రమాదం



వివరాలు 3లో

ఈడీ ఆకస్మిక సోదాలు

తొమ్మిది ప్రయివేటు మెడికల్ కాలేజీలలో మెరుపుదాడులు

- మెడికల్ సీట్లను బ్లాక్ చేసి మేనేజ్‌మెంట్ కోటాలో భారీ మొత్తంలో అమ్ముకుంటున్నట్టు ఆరోపణలు
- సదరు కళాశాలల చైర్మెన్లు, డైరెక్టర్లనూ విచారించిన ఈడీ అధికారులు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో వరుసబెట్టి ఒకపక్క ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), మరోపక్క ఆదాయపు పన్ను (ఐటీ) శాఖాధికారులు జరుపుతున్న దాడులు పలువురు రాజకీయ ప్రముఖుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నాయి. తాజాగా తొమ్మిది ప్రయివేటు మెడికల్ కాలేజీలలో 70 మందికి పైగా ఈడీ అధికారులు, వారి సిబ్బంది బుధవారం మెరుపుదాడులు నిర్వహించటం సంచలనం రేపింది. హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, మహబూబ్‌నగర్ జిల్లాల్లోని ఈ తొమ్మిది ప్రయివేటు మెడికల్ కాలేజీలలో ఒకేసారి ఈడీ అధికారులు వ్యూహాత్మకంగా దాడులు జరపటంతో సదరు కాలేజీల యాజమాన్యాలు విస్మయం చెందినట్టు తెలిసింది.

యూనివర్సిటీ అధికారుల ఫిర్యాదును ఆధారంగా చేసుకొని..

ఈ కాలేజీలలో యాజమాన్యాలు అర్హులైన విద్యార్థులకు చెందాల్సిన మెడికల్ సీట్లను ఉద్దేశపూర్వకంగా బ్లాక్ చేసి వాటిని తర్వాత మూడో కంటికి తెలియకుండా మేనేజ్‌మెంట్ కోటా కింద విక్రయించి కోట్లాది రూపాయల సొమ్ము చేసుకుంటున్నట్టు ఆరోపణలున్నాయి. దీనిపై గతేడాది కాళోజీ నారాయణరావు మెడికల్ యూనివర్సిటీ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వరంగల్ జిల్లాలోని మట్వాడ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసును ఆధారంగా చేసుకొనే ఈడీ అధికారులు సదరు కాలేజీలలో ఆకస్మిక సోదాలను నిర్వహించింది.

ఇవే ఆ 9 కాలేజీలు

ఈడీ అధికారులు సోదాలు నిర్వహించిన మెడికల్ కాలేజీలలో మంత్రి మల్లారెడ్డి చెందిన మెడికల్ కాలేజీ, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి చెందిన కాలేజీలతో పాటు మేడ్చల్‌లోని మెడిసిటి, సంగారెడ్డిలోని ఎంఎన్‌ఆర్, బొమ్మకల్ చల్మెడ ఆనందరావు, కామినేని, ఎస్వీఎస్, ప్రతిమా, డెక్కన్ మెడికల్ కాలేజీలు ఉన్నాయి.

ఆ కాలేజీలలో అడుగడుగునా సోదాలు

ముఖ్యంగా, మంత్రి మల్లారెడ్డికి చెందిన మెడికల్ కాలేజీ, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డికి చెందిన మెడికల్ కాలేజీతో పాటు మహబూబ్‌నగర్‌లోని ఎస్వీఎస్ మెడికల్ కాలేజీ, ఎల్బీ నగర్‌లోని కామినేని మెడికల్ కాలేజీలలో అధికారులు పెద్ద సంఖ్యలో వెళ్లి వారి అడ్మినిస్ట్రేషన్ భవనంలో అడుగడుగున సోదాలు నిర్వహించినట్టు తెలిసింది. ముఖ్యంగా, ఈ సంస్థలకు చెందిన డైరెక్టర్లతో పాటు మేనేజ్‌మెంట్ విభాగానికి చెందిన అధికారులను కూడా ఈడీ ప్రాథమికంగా ప్రశ్నించినట్టు సమాచారం.

కంప్యూటర్ హార్డ్‌డిస్కులు, విలువైన డాక్యుమెంట్లు స్వాధీనం

ఇదే తరహాలోనే ఇతర కాలేజీలలో కూడా సోదాలు నిర్వహించి దాదాపు 41కి పైగా మెడికల్ సీట్లను సదరు యాజమాన్యాలు మేనేజ్‌మెంట్ కోటా కింద అమ్ముకొని కోట్ల రూపాయలు వెనకేసుకున్నట్టు ఈడీ అనుమానిస్తున్నది. ఈ సందర్భంగా ఆయా కాలేజీల కంప్యూటర్ హార్డ్ డిస్కులను, విలువైన డాక్యుమెంట్లను ఈడీ స్వాధీనపర్చుకున్నట్టు తెలిసింది. వీటికి సంబంధించి అవసరమైతే కొన్ని యాజమాన్యాలకు నోటీసులు ఇచ్చి తమ కార్యాలయానికి పిలిచి ప్రశ్నించడానికి ఈడీ అధికారులు సిద్ధమవుతున్నట్టు సమాచారం. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన సోదాల సమయంలో మేనేజ్‌మెంట్‌కు సంబంధించిన వారితో పాటు ఇతర సిబ్బందికి సంబంధించినవారి ఫోన్లను స్వాధీనపర్చుకొని అధికారులు తనిఖీలు నిర్వహించారు.

నిరుపేద వైద్య విద్యార్థికి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సాయం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

హుస్నాబాద్ నియోజకవర్గం పొట్లపల్లి గ్రామానికి చెందిన నిరుపేద వైద్య విద్యార్థి (ఎంబీబీఎస్) సన్నీకి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆర్థిక సాయం చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని తన నివాసానికి వచ్చిన విద్యార్థిని అభినందించారు. సన్నీ కుటుంబ పరిస్థితి నేపథ్యాన్ని ఉమ్మడి కరీంనగర్ జిల్లా డీసీసీ కార్యదర్శి మడప యాదవరెడ్డి ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఎంబీబీఎస్ మొదటి సంవత్సరంలో 65శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించిన సన్నీని అభినందించారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి విద్యార్థి తండ్రి లక్ష్మణ్ కృతజ్ఞతలు తెలిపారు.

సకాలంలో అప్రమత్తం చేస్తే ముందస్తు చర్యలు మరింత వేగవంతం

కేంద్రానికి హరీశ్‌రావు సూచన

- పెరిగిన ఉష్ణోగ్రతలు, వడగాలుల నేపథ్యంలో....
- ఆరోగ్య మంత్రులతో కేంద్ర వైద్యారోగ్యశాఖ సమీక్ష

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వం, వాతావరణ శాఖ సకాలంలో అప్రమత్తం చేస్తే అన్ని రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు ముందస్తు చర్యలు తీసుకోవడం మరింత వేగవంతమవుతుందని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు సూచించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని ఈ సందర్భంగా మంత్రి రాష్ట్ర ప్రజలకు సూచించారు. పెరిగిన ఉష్ణోగ్రతలు, వడగాలుల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై బుధవారం కేంద్ర వైద్యారోగ్యశాఖ అన్ని రాష్ట్రాల ఆరోగ్య మంత్రులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమీక్షలో బీ.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి హరీశ్ రావుతో పాటు ఆ శాఖ కార్యదర్శి రిజ్వీ, కుటుంబ ఆరోగ్య సంక్షేమ విభాగం కమిషనర్ శ్వేతా మహంతి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ ప్రజారోగ్య సంరక్షణ కోసం ద్విముఖ వ్యూహం అనుసరించిందని తెలిపారు. "మార్చి మొదటి వారంలో సమీక్ష నిర్వహించి, జిల్లాకు ఇద్దరు చొప్పున వైద్యాధికారులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చాం. వీరి ద్వారా సబ్ సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సహా అన్ని ఆరోగ్య కేంద్రాల్లోని వైద్య సిబ్బందికి జిల్లా స్థాయిలో శిక్షణ పూర్తి చేశాం. పబ్లిక్ హెల్త్ రెస్పాన్స్, హాస్పిటల్ రెస్పాన్స్ వ్యవస్థలను సంసిద్ధంగా ఉంచాం. ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కలిగేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాం. అన్ని ఆస్పత్రుల్లో అవసరమైన మందులు అందుబాటులో ఉంచడంతో పాటు అన్ని ఏర్పాట్లు చేశాం. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, భవన నిర్మాణ ప్రాంతాలు, ఉపాధి హామీ పనులు జరిగే ప్రాంతాల్లో నీడ, నీటి వసతి ఉండేలా చర్యలు తీసుకున్నాం. వడ దెబ్బ తగిలిన పెద్దలు, చిన్నారులకు చికిత్స కోసం ప్రత్యేకంగా వార్డులు, ఐసీయూ బెడ్లు ఆస్పత్రుల్లో ఏర్పాటు చేశాం. తక్షణం వైద్య సహాయం అందేలా 108 అంబులెన్సులో అవసరమైన మందులు, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఐవీ ఫ్లూయిడ్స్, ఓఆర్ఎస్, ఇతర మందులు అందుబాటులో ఉంచినట్టు " మంత్రి హరీశ్ రావు వివరించారు.

వర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకులను క్రమబద్ధీకరించాలి

- తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్ల జేఏసీ డిమాండ్
- ఉన్నత విద్యామండలి కార్యాలయం వద్ద ధర్నా
- 14 రోజుల్లో ప్రక్రియ ప్రారంభించకుంటే వర్సిటీల్లో సమ్మె

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో 13 విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులందర్నీ క్రమబద్ధీకరించాలని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్ల జేఏసీ డిమాండ్ చేసింది. బుధవారం హైదరాబాద్‌లోని ఉన్నత విద్యా మండలి కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలి చైర్మెన్ కార్యాలయంలోనూ బైఠాయించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మెన్ శ్రీధర్‌కుమార్ లోథ్, వర్కింగ్ చైర్మెన్ ఎం రామేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 13 విశ్వవిద్యాలయాల్లో 1,356 మంది కాంట్రాక్టు అధ్యాపకులు పనిచేస్తున్నారని చెప్పారు. వారందరినీ క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 38 ద్వారా డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలల్లో పని చేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. అదే తరహాలో విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులందర్నీ కూడా రెగ్యులరైజ్ చేయాలని కోరారు. 2015 సంవత్సరంలో సర్క్యులర్ నెంబర్ 1059 ఆధారంగా విశ్వవిద్యాలయాల్లో ధ్రువపత్రాల పరిశీలన పూర్తయ్యిందని గుర్తు చేశారు. కానీ ఈరోజు వరకు రెగ్యులరైజేషన్ ప్రక్రియ చేపట్టకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల ఒకటో తేదీన సచివాలయంలో ఉన్నత విద్యాశాఖ అధికారుల సమావేశాన్ని నిర్వహించారని గుర్తు చేశారు. కానీ ఈరోజు వరకు కూడా చలనం లేకపోవడం బాధాకరమని అన్నారు. వెంటనే క్రమబద్ధీకరణ ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం ఉన్నత విద్యామండలి చైర్మెన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, కార్యదర్శి ప్రొఫెసర్ ఎన్ శ్రీనివాసరావును కలిసి సమ్మె నోటీసు ఇచ్చామని వివరించారు. 14 రోజుల్లో వర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకుల రెగ్యులరైజేషన్ ప్రక్రియ ప్రారంభించకుంటే రాష్ట్రంలో ఉన్న 13 విశ్వవిద్యాలయాల్లో సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ రాజేష్ ఖన్నా, చైర్‌పర్సన్ పల్లా రేష్మా రెడ్డి, జి వెంకటేశ్వర్లు, వి హర్షిత, ఆదిత్య మూర్తి, దశరథం, హరీష్, కర్నాకర్, కృష్ణవేణి, బి నాగరాజు, పద్మ, జితేందర్, మసూద్, శిరీష, మను, రాధిక, పద్మ, సాయికృష్ణ, కాశీకృష్ణ, మధుమిత, వి వెంకటేష్, ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



రైతు సర్కార్ అధికారంతోనే అన్ని రంగాల్లో అభివృద్ధి

సీఎం కేసీఆర్

నవతెలంగాణబ్యూరో- హైదరాబాద్

తెలంగాణలో రైతు సర్కార్ అధికారంలోకి వచ్చిన కారణంగానే తొమ్మిదేండ్ల కాలంలోనే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని బీఆర్ఎస్ జాతీయ అధ్యక్షులు, సీఎం కేసీఆర్ తెలిపారు. తాను స్వయంగా రైతు బిడ్డను కావడ కావడం వల్లే కిసాన్ సర్కార్ నినాదం దేశ రాజకీయాల్లో మొట్టమొదటిసారి వినిపిస్తున్నదని చెప్పారు. బుధవారం మహారాష్ట్ర నుంచి విశ్రాంత ఐపీఎస్ అధికారి విఠల్ జాదవ్ తదితర ప్రముఖులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ రైతులు రోడ్లెక్కి ఆందోళనలు చేసే అవసరం లేకుండా తమ ప్రభుత్వాన్ని తామే ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ నినాదాన్ని నిజం చేసేందుకు దేశ రైతాంగమంతా బీఆర్ఎస్ పార్టీతో కలిసి నడవాలని కోరారు. మహారాష్ట్రలో తెలంగాణ మోడల్ పాలన వస్తే అక్కడి ప్రజలకు పండుగేనని చెప్పారు.

జయశంకర్ కృషి అజరామరం : సీఎం కేసీఆర్

తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమంలో భావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన స్వయం పాలనా స్వాప్నికుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి (జూన్ 21) సందర్భంగా సీఎం కేసీఆర్ ఆయన సేవలను స్మరించుకున్నారు. తెలంగాణ సాధన కోసం ఆయన చేసిన కృషి అజరామరమైనది అని సీఎం అన్నారు. జయశంకర్ ఆకాంక్షించిన మహోజ్వల తెలంగాణను రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా తెలంగాణ సమాజం ఆవిష్కరించుకుంటున్నదనీ, ఇది గర్వించదగ్గ సందర్భమని సీఎం పేర్కొన్నారు. ఇటువంటి చారిత్రక సందర్భంలో ప్రొఫెసర్ జయశంకర్ ఉండి వుంటే ఎంతో సంతోషించే వారనీ, వారు లేకపోవడం బాధాకరమనీ సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. జయశంకర్ ఆకాంక్ష, తెలంగాణ రాష్ట్రం సాధించిన ప్రగతిలో నిత్యం ప్రతిబింబిస్తూనే ఉంటుందనీ, తెలంగాణ అమరుల స్ఫూర్తితో ప్రజాకాంక్షలకు అనుగుణంగా, తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ప్రగతి ప్రస్థానాన్ని కొనసాగిస్తుందని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు.

టీసాక్స్‌లో ఏపీడీ ఇష్టారాజ్యం

- పీడీ అనుమతి లేకుండానే డాక్టర్లకు డిప్యూటేషన్?

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి (టీసాక్స్)లో అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ మురళీధర్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. టీసాక్స్ కు ప్రాజెక్టు డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్న కుటుంబ సంక్షేమ కమిషనర్ శ్వేతా మహంతి దృష్టికి తీసుకెళ్లకుండానే ముగ్గురు డాక్టర్లను టీశాక్స్ పరిధిలో డిప్యూటేషన్ ఇచ్చారని ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. టీశాక్స్‌లో ఇతర కేడర్లలో పని చేస్తున్న ఉద్యోగులు, సిబ్బంది గతంలో తమకు డిప్యూటేషన్, బదిలీ కావాలని కోరినప్పటికీ వారి డిమాండ్ నెరవేరలేదు. అయితే ఉన్నపళంగా ముగ్గురు డాక్టర్లకు మాత్రం డిప్యూటేషన్ ఎలా సాధ్యమైందని? వారు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు దాదాపు ప్రతి రోజు జూమ్ సమావేశాలు ఏర్పాటు చేసి అసభ్యకరమైన భాషతో మహిళా ఉద్యోగులను హేళన చేస్తూ మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హెచ్ఐవీ, ఎయిడ్స్ రోగుల సేవలకు, ఆ వ్యాధి నియంత్రణకు ఉపయోగించాల్సిన నిధులను అవసరం లేని సమావేశాలకు ఖర్చు చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి.

మద్దతు ధరల చట్టం కోసం పోరాటం

తెలంగాణలో ఏటా రూ.30వేల కోట్లు పత్తి రైతుకు నష్టం

- ఏపీలో ఒక సీజన్‌లో రూ.14వేల కోట్లు వరి రైతుకు లాస్
- 9 పంటలను కిలో కూడా ప్రభుత్వం ఖరీదు చేయలేదు
- పంటల ఉత్పత్తి ఖర్చులు పెరిగినా ధరల్లో మాత్రం క్షీణత
- అఖిల భారత రైతు సంఘం ప్రధాన కార్యదర్శి విజ్జూ కృష్ణన్



నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

పంటల మద్దతు ధరల కోసం పోరాటానికి సమాయత్తం కావాలని అఖిల భారత రైతు సంఘం ప్రధాన కార్యదర్శి (ఏఐకేఎస్) విజ్జూ కృష్ణన్ పిలుపునిచ్చారు. మద్దతు ధరలు లేక తెలంగాణలో ఏటా రూ. 30 వేల కోట్లు పత్తి రైతులు నష్టపోతున్నారని, ఆంధ్రప్రదేశ్‌లో ఒక సీజన్‌లో వరి రైతులు రూ.14వేల కోట్లు లాస్ అవుతున్నారని తెలిపారు. 9 పంటలను ప్రభుత్వం ఒక కిలో కూడా కొనుగోలు చేయడం లేదన్నారు. పంట ఉత్పత్తి ఖర్చులు పెరిగినా ధరల్లో ఏమాత్రం పెరుగుదల లేని ఫలితంగానే రైతుల ఆత్మహత్యలు జరుగుతున్నాయని వాపోయారు. ఖమ్మంలోని సుందరయ్య భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విజ్జూ కృష్ణన్ మాట్లాడారు. 2014లో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు రకరకాల హామీలు ఇచ్చిందన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని, విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు తక్కువ ధరలకు ఇస్తామని, పంట రుణాలు, పంటల బీమా, స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలు చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. అలాగే, ఉపాధి హామీ చట్టం కింద ఏడాదికి 200 పని దినాలు కల్పిస్తామని బీజేపీ చెప్పిందన్నారు. ఇవేవీ అమలుకాకపోవడంతో తొమ్మిదేండ్లలో లక్షకు పైగా రైతుల ఆత్మహత్యలు జరిగాయని, రెండున్నర లక్షల మంది వలస కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారని, మొత్తంగా నాలుగు లక్షల మంది రైతులు, కూలీలు ఆత్మహత్యల పాలైనా బీజేపీ ప్రభుత్వానికి ఏమాత్రం చలనం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పంటల ఉత్పత్తి ఖర్చులు పెరుగుతున్నా మద్దతు ధరలు మాత్రం పెరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కేంద్రం ప్రకటించిన మద్దతు ధరల్లో వరికి క్వింటాల్‌కు రూ.2,183, పత్తికి రూ.6,620 గా పేర్కొందన్నారు. స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం వరికి రూ.2,860 మద్దతు ధర ఇవ్వాలని, ఏ పంటైనా ఉత్పత్తి ఖర్చుపై 50 శాతం పెంపుతో మద్దతు ధరలు ఉండాలన్న విషయాన్ని ప్రస్తావించారు. తెలంగాణలో క్వింటా పత్తి ఉత్పత్తి ఖర్చు రూ.11వేలు కాగా కేంద్రం చెల్లిస్తుంది రూ.6వేలు మాత్రమేనన్నారు. అందుకే మద్దతు ధర కోసం ఓ చట్టం తేవాలని పోరాడుతున్నట్టు తెలిపారు. రుణమాఫీ డిమాండ్‌పై కేంద్రప్రభుత్వం స్పందించడం లేదన్నారు. విద్యుత్ చట్టంలోనూ మార్పులు తీసుకువచ్చిందన్నారు. పైలెట్ ప్రాజెక్టుగా ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించారన్నారు. ఒక్క హెక్టారు పంట ఉత్పత్తికి నెలకు రూ.7000 విద్యుత్ బిల్లు రైతులు చెల్లించాల్సి వస్తుందని వివరించారు. అటవీ పరిరక్షణ చట్టంలోనూ మార్పులు తీసుకొచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. ఈ మార్పులపై 2020 జరిగిన పోరాటంలో 750 మంది చనిపోయారని చెప్పారు. వీటన్నింటిపై సంయుక్త కిసాన్ మోర్చా పోరాటాలకు పిలుపునిచ్చిందని తెలిపారు. దీనిలో భాగంగా అన్ని రాష్ట్రాల్లోని ఎంపీలకు వినతిపత్రాలు ఇవ్వనున్నట్టు చెప్పారు. ఆగస్టు 9న క్విట్ ఇండియా ఉద్యమానికి పిలుపునిచ్చామన్నారు. సెప్టెంబర్ నుంచి పాదయాత్ర, జాతాలు, ర్యాలీలు నిర్వహిస్తామని వివరించారు. కార్మికులు, వ్యవసాయ కార్మికులతో కలిసి ఐక్య ఉద్యమాలు నిర్మిస్తామన్నారు. సీసీఐ కొనుగోళ్లతో పాటు కమర్షియల్ క్రాప్ బోర్డుల ఏర్పాటుకు డిమాండ్ చేశారు. కేరళలో కేంద్రం నిర్ణయించిన మద్దతు ధరపై క్వింటాకు రూ. 800 బోనస్ ఇస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. ఇవేవీ చేయకుండా కేంద్ర ప్రభుత్వం గో రక్షణ పేరుతో ముస్లిం, క్రిస్టియన్లపై దాడులు చేస్తుందన్నారు.

తెలంగాణలో బీఆర్ఎస్ అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై ఈనెలాఖరు నుంచి ఉద్యమాలు చేపడతామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. ఇంద్ర పంటల బీమా పథకం, పంట రుణాల మాఫీ, 35 నుంచి 40శాతం ఉన్న కౌలు రైతులకు రైతుబంధు, రైతు బీమా, పంట నష్టపరిహారం వర్తింపజేయడం కోసం పోరాడుతామన్నారు.

11 లక్షల ఎకరాల పోడు రైతులకు, గిరిజనేతరులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్, భూక్యా వీరభద్రం, వై.విక్రమ్, కళ్యాణం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన అర్వింద్‌కుమార్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పునరుద్దరణ చేపట్టిన ఐదు నిర్మాణాలకు ఇటీవల ప్రపంచ ప్రఖ్యాత 'ఇంటర్నేషనల్ బ్యూటీఫుల్ బిల్డింగ్స్ గ్రీన్ యాపిల్ అవార్డు'లను లండన్‌లో అందుకున్న మున్సిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, హెచ్ఎండీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ అర్వింద్‌కుమార్ బుధవారం ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావును కలిశారు. తెలంగాణ రాష్ట్రం గెలుచుకున్న అవార్డులను సీఎం కేసీఆర్‌కు అందజేశారు. తన పర్యటన విశేషాలను సీఎంకు వివరించారు. తెలంగాణ కట్టడాలకు అంతర్జాతీయ వేదిక మీద అందుకున్న ప్రశంసలను తదితర ప్రత్యేకతలను తెలిపారు. ఈ సందర్భంగా అర్వింద్‌కుమార్‌ను కేసీఆర్ అభినందించారు.

అమరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి: సీఎస్. శాంతికుమారి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం రాష్ట్రవ్యాప్తంగా అమరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి కలెక్టర్లను ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు, వివిధ విభాగాల ఉన్నతాధికారులతో బుధవారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ గురువారం జరిగే అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అన్ని జిల్లాలలో అమరవీరుల కుటుంబాలను ఘనంగా సన్మానించాలనీ, గ్రామాలలో ఉన్న అమర వీరుల స్థూపాల వద్ద శ్రద్ధాంజలి ఘటించాలని తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను సమన్వయంతో విజయవంతం చేసినందుకు కలెక్టర్లను, వివిధ విభాగాల అధికారులను, ప్రభుత్వ సిబ్బందిని సీఎస్ అభినందించారు. ప్రతి గ్రామంలో ఉదయం 11 గంటలకు సమావేశమై అమరులకు శ్రద్ధాంజలి ఘటించి, మౌనం పాటించాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, మండల పరిషత్తులు, జిల్లా పరిషత్తులలో శ్రద్ధాంజలి ఘటించి, రెండు నిమిషాలు మౌనం పాటించాలని, నిర్దిష్ట ఫార్మాట్‌లో అమరుల సంస్మరణ తీర్మానాలు చేయాలని ఆమె తెలిపారు. రాష్ట్రంలోని అన్ని విద్యాలయాల్లో ప్రార్ధనా సమావేశాల్లో అమరుల స్మృతిలో రెండు నిమిషాలు మౌనం పాటించి, వారి త్యాగాలను ప్రస్తుతించాలని సీఎస్ తెలిపారు.

ఐసీడీఎస్‌ను మూసేసే కుట్రను తిప్పికొడదాం

- సమగ్ర శిశు, స్త్రీ సంక్షేమానికి గండి
- మోడీ పాలనలో ప్రభుత్వ రంగ సంస్థల ధ్వంసం
- జులై 10న బ్లాక్‌డే.. పాదయాత్ర.. నిరసనలు
- సంస్థ పరిరక్షణ.. సమస్యల పరిష్కారానికి సమరశీల ఉద్యమాలు: చుక్క రాములు
- సంగారెడ్డికి చేరిన అంగన్‌వాడీ జీపుజాత



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సమగ్ర శిశు, స్త్రీ సంక్షేమానికి గండికొట్టేందుకు జరుగుతున్న కుట్రలను ఛేదించేందుకు సమరశీలంగా ఉద్యమించాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు పిలుపునిచ్చారు. 'ఐసీడీఎస్ పరిరక్షణ.. ఉద్యోగుల సమస్యల పరిష్కారం' కోసం అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన జీపుజాత బుధవారం సంగారెడ్డికి చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక పీఎస్ఆర్ గార్డెన్‌లో నిర్వహించిన సభకు అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. చుక్క రాములు మాట్లాడుతూ.. మోడీ తొమ్మిదేండ్ల పాలనలో ప్రభుత్వ రంగ సంస్థలైన బీఎస్ఎన్ఎల్, రైల్వేలు, విమానయానం, పోర్టులు, రోడ్లు, మైదానాలు, ఎల్ఐసీ వంటి సంస్థలను ధ్వంసం చేసి కార్పొరేట్ శక్తులకు లాభాలు పోగేసే పని మాత్రమే జరిగిందన్నారు. సమగ్ర శిశు, స్త్రీ సంక్షేమానికి పెద్ద పీట వేయడం ద్వారా భావితరాలకు పోషకాహారలోపం లేకుండా చూడాలనే సదుద్దేశంతో నెలకొల్పిన ఐసీడీఎస్ సంస్థకు.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిధులివ్వకుండా నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. అంగన్‌వాడీలకు ఎందుకు గ్రాట్యుటీ చెల్లించడం లేదని ప్రశ్నించారు. 2013లో జరిగిన ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ అంగన్‌వాడీలను కూడా కార్మికులుగా గుర్తించి గ్రాట్యుటీ, కనీస వేతనం, ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సదుపాయలు కల్పించాలని సిఫార్సు చేసినా పాలకులు అమలు చేయడంలేదన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా పోరాడుతున్నామని చెప్పుకునే సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు.. అంగన్‌వాడీల సమస్యల్ని పరిష్కరించకపోతే బీజేపీకి బీఆర్ఎస్‌కు తేడా ఏముంటదని ప్రశ్నించారు. రాబోయే కాలంలో ఐసీడీఎస్ పరిరక్షణ, జీతభత్యాల కోసం అంగన్‌వాడీ ఉద్యోగులు సమరశీలంగా ఉద్యమాలు చేయాలని కోరారు.

అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మీ మాట్లాడుతూ.. ఐసీడీఎస్ ప్రాజెక్టుకయ్యే ఖర్చుల్ని వంద శాతం కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్రం నిధుల్ని తగ్గించడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేస్తుందన్నారు. నూతన విద్యా విధానం అమలైతే ఐసీడీఎస్ ఉనికే ప్రశ్నార్థకంగా మారుతుందని తెలిపారు. అంగన్‌వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో చేసిందని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. టీఏ, డీఏ లివ్వడంలేదన్నారు. జీతాలు పెంచామంటూ గొప్పలు చెప్పుకునే బీఆర్ఎస్ మంత్రులు తమిళనాడు మాదిరి ఇక్కడ అంగన్‌వాడీలను ఉద్యోగులుగా ఎందుకు గుర్తించడంలేదని ప్రశ్నించారు. కర్నాటకలో గ్రాట్యుటీ ఇస్తుంటే తెలంగాణలో ఎందుకివ్వరన్నారు. కేరళ, బెంగాల్‌లో ఏటా బోనస్ ఇస్తుంటే తెలంగాణలో ఎందుకు అమలుకావడంలేదన్నారు. సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే. మల్లిఖార్జున్ మాట్లాడుతూ.. అంగన్‌వాడీ యూనియన్‌కు ఎన్నో సమరశీల పోరాటాలు చేసిన చరిత్ర ఉందని, ప్రభుత్వం, అధికారులు ఎన్ని నిర్బంధాలకు గురి చేసినా భయపడేది లేదన్నారు. జులై 10న దేశ్యాప్తంగా కోరికల దినం సందర్భంగా యూనియన్ ఆధ్వర్యంలో నల్లచీరలు ధరించి నిరసన ర్యాలీలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సభలో యూనియన్ రాష్ట్ర కోశాధికారి సునీత, రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సమ్మ సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు, సంగారెడ్డి జిల్లా అధ్యక్షకార్యదర్శులు శశికళ, మంగమ్మ, సీఐటీయూ జిల్లా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నైరుతి రుతుపవనాలు వచ్చేశాయ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

నైరుతి రుతుపవనాలు రాష్ట్రానికి వచ్చేశాయి. రాష్ట్రంలోని చాలా ప్రాంతాలకు విస్తరించాయి. దీంతో బుధవారం చాలా ప్రాంతాల్లో వర్షాలు పడ్డాయి. నైరుతి ఆగమనంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడి ఉష్ణోగ్రతలు భారీగా తగ్గాయి. నిన్నటిదాకా 45 డిగ్రీలు, వడగాల్పులతో అల్లాడిన ప్రజలు వాతావరణం కూల్‌గా మారడంతో కొంత ఊపిరి పీల్చుకున్నారు. మరోవైపు వర్షాలు ప్రారంభం కావడంతో అన్నదాతలు విత్తనాలు విత్తేందుకు సన్నద్ధమవుతున్నారు. అయితే, ఒక్క వర్షానికే కాకుండా భూమి బాగా తడిసిన తర్వాతనే విత్తనాలు వేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు. బుధవారం రాత్రి 10 గంటల వరకు రాష్ట్రంలో 370కిపైగా ప్రాంతాల్లో వర్షం కురిసింది. జనగామ జిల్లా చిల్పూరు మండలం మల్కాపూర్‌లో అత్యధికంగా 8.25 సెంటీమీటర్ల భారీ వర్షం పడింది. అదే జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్‌లోనూ ఏడు సెంటీమీటర్లకుపైగా వర్షపాతం నమోదైంది. 60 ప్రాంతాల్లో మోస్తరు వర్షం కురిసింది. హైదరాబాద్‌లోనూ వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది.

పొద్దస్తమానం ఎండ, ఉక్కపోతతో అల్లాడిన ప్రజలు సాయంత్రం వర్షంతో చల్లదనాన్ని ఆస్వాదించారు. జీహెచ్ఎంసీ పరిధిలో బుధవారం రాత్రి 10 గంటల వరకు 60కిపైగా ప్రాంతాల్లో వానపడింది. జీహెచ్ఎంసీ పరిధిలోని శేరిలింగంపల్లి పరిధిలోని రాయదుర్గంలో అత్యధికంగా 2.2 సెంటీమీటర్ల వర్షం కురిసింది. రాబోయే మూడు రోజుల పాటు రాష్ట్రంలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. నేడూ, రేపూ ద్వీపకల్ప దక్షిణ భారతదేశంలోని చాలా ప్రాంతాలకూ నైరుతి రుతుపవనాలు విస్తరిస్తాయని పేర్కొంది. అయితే, కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా వడగాల్పులు వీచే అవకాశం ఉందని తెలిపింది.

ప్రభుత్వ భూముల్లో 'రియల్' దందా

ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం తెగించి పోరాడాలి : తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్ వీరయ్య



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ నగరంలో ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ గద్దలు తన్నుకు పోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా వాటిని స్వాధీనం చేసుకొని ఇండ్లు లేని పేదలకు పంచాలని, లేని పక్షంలో వాటిని సాధించేవరకూ తెగించి పోరాడుతామని తెలంగాణ ప్రజా సంఘాల ఐక్య పోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్ వీరయ్య పిలుపునిచ్చారు. ఈనెల 18న మహబూబాబాద్‌లో ప్రారంభమైన బస్సు యాత్ర బుధవారం మధ్యాహ్నం వరంగల్ జిల్లా రంగశాయిపేటకు చేరుకుంది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా కార్యదర్శి సీహెచ్ రంగయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వీరయ్య మాట్లాడారు. గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ వరంగల్‌కు వచ్చినప్పుడు.. గుడిసెలు లేని నగరంగా వరంగల్‌ను మారుస్తామని ఇచ్చిన హామీ అమలుకాలేదన్నారు. పైగా నగరంలోని ప్రభుత్వ భూములు, మిగులు, శిఖం, దేవాదాయ భూముల్లో పెద్ద పెద్ద భవంతులు వెలుస్తున్నాయన్నారు. రంగురంగుల అద్దాలమేడలు నిర్మించుకొని దావతుల మీద దావతులు చేసుకుంటున్న రియల్ ఎస్టేట్ బ్రోకర్లు ముఖ్యమంత్రికి కనబడట్లేదాని ప్రశ్నించారు.

ఏడాది పొడుగునా తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారని, కానీ ఉత్సవాల్లో పేదల గుడిసెల కోసం ఒక్కరోజు కూడా కేటాయించకపోవడం దారుణమన్నారు. తెలంగాణ వస్తే అన్ని వస్తాయనుకుంటే, ఇండ్లు, ఇండ్ల స్థలాల పట్టాలు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇంత వరకు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి పరిస్థితుల్లో సామాన్యుడు జాగ కొనుక్కుని.. ఇల్లు కట్టుకునే స్థితి లేదన్నారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం 125 గజాల స్థలం ఇవ్వాలని పోరాడుతున్నట్టు తెలిపారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రాగానే ఆవాస్ యోజన పథకాన్ని ప్రారంభించి పేదలందరికీ ఇంటి సౌకర్యం కల్పిస్తామని చెప్పి మోసగించిందన్నారు.

భూ పోరాటం ప్రారంభించి ఏడాది దాటినా గుడిసెల గురించి ముఖ్యమంత్రి కానీ, గృహ నిర్మాణ శాఖ మంత్రి ఎవరూ నేటికీ పెదవి విప్పలేదన్నారు. మహబూబాబాద్‌లో రెవెన్యూ మున్సిపల్, పోలీస్ అధికారులు అంతా రియల్ ఎస్టేట్ బ్రోకర్లతో కుమ్మక్కై దుర్మార్గమైన దాడులు చేస్తున్నారని ఆరోపించారు. మహబూబాద్ జిల్లాలో 40 శాతం మైదాన ప్రాంత గిరిజనులు ఉన్నారని, వాళ్ళు పోయి గుడిసెలు వేసుకుంటే పోలీసులు లారీలు ఝులిపించడం అత్యంత దారుణమన్నారు. ఈ నెల18వ తేదీ బస్సు యాత్ర మహబూబాబాద్‌లో ప్రారంభమైందని, మరుసటి తెల్లారే స్థానిక ఎమ్మెల్యే సందర్శించి పేదలకు భరోసా ఇస్తాడని అనుకుంటే గుడిసెలను పీకేసి దుర్మార్గంగా వ్యవహరించడం సరికాదన్నారు. రాష్ట్రంలో కొన్నిచోట్ల పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తు న్నారని, వారి అణిచివేతతో ఉద్యమాలు ఎక్కడా ఆగలేదన్నారు.

వరంగల్ జిల్లాలో 30 ఏండ్లుగా ఖాళీ స్థలాల్లో గుడిసె వేసుకొని ఎంతోమంది స్థిరపడి జీవిస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేయడం కోసమే ఈ యాత్ర సాగుతోందని అన్నారు. ఈ నెల 27 వరకు సాగే ఈ బస్సు యాత్ర ముగింపు లోపు రాష్ట్ర ప్రభుత్వం గుడిసె వాసులకు అందరికీ పట్టాలిస్తామని, ఇల్లు కట్టుకోవడానికి ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించకపోతే 27 సాయంత్రం బహిరంగ సభ నుంచి సమరశీల పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.



ఒక్కసారిగా కూలిన ఐరన్ ర్యాంప్

9మంది కార్మికులకు గాయాలు
సాగర్ రింగ్ రోడ్డులో ఫ్లై ఓవర్ నిర్మాణంలో ప్రమాదం



నవతెలంగాణ -ఎల్బీనగర్

హైదరాబాద్‌లోని సాగర్ రింగ్ రోడ్డులో చేపట్టిన ఫ్లై ఓవర్ నిర్మాణ పనుల్లో బుధవారం ప్రమాదం జరిగింది. ఫ్లై ఓవర్ ర్యాంప్ ఒక్కసారిగా కుప్పకూలడంతో 9 మందికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..

సాగర్ రింగ్ రోడ్డు దగ్గర నూతనంగా నిర్మిస్తున్న ఫ్లై ఓవర్ పనుల్లో భాగంగా తెల్లవారుజామున ఉదయం 3 గంటల సమయంలో స్లాబ్ వేస్తున్నారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు ఫ్లై ఓవర్ ఇనుప ర్యాంపు కూలిపోయింది. దాంతో 9 మంది కార్మికులకు గాయాలయ్యాయి. వారిని మెరుగైన వైద్య సేవల కోసం కిమ్స్ హాస్పిటల్‌కు తరలించారు. వారంతా బీహార్‌కు చెందిన వారని తెలిసింది.

ప్రమాదం విషయం తెలుసుకున్న ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులను పరామర్శించారు. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ చేయిస్తామని, బాధితులను అన్ని రకాలుగా విధంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్ కుమార్, జోనల్ కమిషనర్ పంకజం సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను మంత్రి కేటీఆర్ పరామర్శించారు. బాధితులకు వైద్యసేవలు అందించాలని ఆదేశించారు. ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని వారికి భరోసా ఇచ్చారు.

ఎవరి భాష వారికుంటది..

- అదే మాట్లాడాలంటే వ్యతిరేకిస్తాం:ఎమ్మెల్సీ కవిత
- ఆచార్య ఎస్.గోపికి ప్రొ. జయశంకర్ సాహితీ పురస్కారం



నవతెలంగాణ-అంబర్‌పేట

"ఎవరి భాష వారికుంటది.. ఇదే మాట్లాడాలి అని అంటే తీవ్రంగా వ్యతిరేకిస్తాం.. హిందీ భాష ఇష్టమైనది.. హిందీ పాటల్లో పదాలు బాగుంటాయి.. అయితే, సాహితీ ప్రేమికులుగా ఆ భాషలోని సాహిత్యాన్ని ఆరాధిస్తాం.. కానీ ఇదే మాట్లాడాలని రూల్స్ పెడితే మాత్రం బ్రేక్ వేస్తామని" ఎమ్మెల్యే కవిత అన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, సాహిత్యాలను కాపాడుకోవడం కోసం తెలంగాణ జాగృతి ఉద్యమం చేసిందని, తెలంగాణలోని సాహితీ పుత్రులను నిరంతరం స్మరించుకోవాలని చెప్పారు. హైదరాబాద్ అబిడ్స్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్‌లో బుధవారం భారత జాగృతి ఆధ్వర్యంలో తెలంగాణ సాహిత్య సభలు నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆచార్య ఎస్.గోపికి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ విశిష్ట సాహితీ పురస్కారం-2023ను అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్రం సాధించుకోవడం ఎంత ముఖ్యమో.. మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడం అంతే ముఖ్యమని జాగృతి ఉద్యమం చేసిందని గుర్తు చేశారు. ప్రతి సంవత్సరం సాహిత్య సభలు జరపాలని ఈ కార్యక్రమం రూపొందించామన్నారు. రెండ్రోజులపాటు ఈ సాహిత్య సభలు జరుగుతాయని తెలిపారు. అన్ని అంశాల మీద కూలంకషంగా చర్చలు ఉంటాయన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలుగు మహాసభలు ఘనంగా నిర్వహించుకున్నామని.. అందరినీ భాగస్వామ్యం చేస్తూ ఈ సాహిత్య సభలను విజయవంతం చేసుకుందామని అన్నారు. తెలంగాణ జాగృతి దేశంలో ఉన్న ప్రజలను జాగృతం చేసేందుకు భారత జాగృతిగా రూపుదిద్దుకుందని చెప్పారు. రాష్ట్రంలో 530 మందికి పైగా కళాకారులకు వేతనం ఇస్తూ గౌరవిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నందిని సిధారెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ గోరటి వెంకన్న, డాక్టర్ తిరునగరి దేవకిదేవి, డాక్టర్ గోగు శ్యామల, నమస్తే తెలంగాణ దినపత్రిక ఎడిటర్ తిగుళ్ల కృష్ణమూర్తి, డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, పలువురు ప్రముఖ కవులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి పథకం అర్హులందరికీ వర్తింపచేయాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్

- తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా



నవతెలంగాణ-ముదిగొండ

అర్హులైన వారందరికీ గృహలక్ష్మి పథకం అమలు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు, మధిర నియోజకవర్గ ఇన్‌చార్జి పాలడుగు భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ గృహలక్ష్మి పథకం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బుధవారం ఖమ్మం జిల్లా ముదిగొండ మండల కేంద్రంలోని మచ్చా వీరయ్య భవనం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ప్రదర్శన నిర్వహించి ధర్నా చేశారు. అనంతరం పార్టీ మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం అధ్యక్షతన జరిగిన సభలో పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పేదలకు గృహలక్ష్మి పథకంలో కేంద్ర ప్రభుత్వం రూ.10 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షలు ఇంటి నిర్మాణానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంటి స్థలం లేని వారందరికీ ప్రభుత్వం 125 గజాల స్థలం కేటాయించి, ఇంటి పట్టాను అందించాలన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు పేరుతో ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. జీవో నెంబర్ 58 ప్రకారం ప్రభుత్వ స్థలంలో నివాసం ఉంటున్న పేదలకు స్థలాలను క్రమబద్ధీకరణ చేయాలని కోరారు. రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పట్టించుకోవటం లేదన్నారు. రేషన్ కార్డులు, నూతన పెన్షన్లు నేటి వరకూ ఇవ్వలేదన్నారు. అనంతరం తహసీల్దార్ జి.శిరీషకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు బండి పద్మ వాసిరెడ్డి వరప్రసాద్, వైస్ ఎంపీపీ మంకెన దామోదర్, సీఐటీయూ మండల కన్వీనర్ టీఎస్ కళ్యాణ్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వేల్పుల భద్రయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి కొలేటి ఉపేందర్, సీపీఐ(ఎం) నాయకులు, అధిక సంఖ్యలో ప్రజలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

సంపాదకీయం

ఆశలు... ఆకాంక్షల 'దశాబ్ది'

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకలు నేటితో ముగియనున్నాయి. మూడు వారాలపాటు ఇటు ప్రభుత్వం, అటు ప్రభుత్వ యంత్రాంగం రోజుకో రంగానికి సంబంధించిన సంబురాల్లో తలమునకలయ్యాయి. పల్లె నుంచి పట్నం దాకా, ఎమ్మెల్యే నుంచి ముఖ్యమంత్రి వరకూ ఆయా కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు. ముగింపు వేడుకల సందర్భంగా హైదరాబాద్‌లోని హుస్సేన్‌సాగర్ చెంతన, నూతన సచివాలయానికి ఎదురుగా నిర్మించిన తెలంగాణ అమరవీరుల స్మారక కేంద్రం నేడు ఆవిష్కృతం కానుంది.

> ఆర్టీసీలాంటి సంస్థలు తమ కాళ్ల మీద తాము నిలబడే విధంగా వాటికి ఊతమివ్వాలి. ఇది జరగాలంటే ఆయా సంస్థలకు ఇవ్వాల్సిన బకాయిలను తిరిగి చెల్లించాలనే స్పృహ సర్కారు కలిగుండాలి. ఉమ్మడి రాష్ట్రంలో మూసేసిన అనేక ఫ్యాక్టరీలు, మిల్లులను తెరిపిస్తామంటూ గులాబీ సర్కారు గతంలో ప్రజలకు హామీనిచ్చింది. ఇందులో వరంగల్ ఆజాంజాహీ మిల్, నిజాం షుగర్స్, ఆదిలాబాద్ సీసీఐ, హైదరాబాద్‌లోని డీబీఆర్ లాంటివి ఉన్నాయి.

ఇలా దశాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించుకున్న మనం తెలంగాణ ఉద్యమ ఆశలు, ఆశయాలు, ఆకాంక్షలను ఒక్కసారి మననం చేసుకోవాలి. నీళ్లు, నిధులు, నియామకాలనే ప్రధాన డిమాండ్ల పరంపరగా కొనసాగిన ప్రస్థానంలో... వాటిని నెరవేర్చామా..? లేదా..? అన్నది పాలకులు తమకు తాముగా ప్రశ్నించుకోవాలి. సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ రంగాల్లో ప్రజలకు సమానావకాశాలిచ్చి వారిని సమున్నతంగా నిలబెట్టగలిగామా..? లేదా..? అనే విషయంపై కూడా వారు ఆత్మావలోకనం చేసుకోవాలి. జనాభాలో 90శాతానికి పైగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలే ఉన్న తెలంగాణలో వారు అభివృద్ధి చెందకుండా రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధి సాధ్యం కాదన్న వాస్తవాన్ని గుర్తెరగాలి.



ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధి అంటే హైదరాబాద్ చుట్టూనే తిరిగేది. దానికి అనుగుణంగానే నేతల మాటలు, చేతలూ ఉండేవి. తెలంగాణ వచ్చిన తర్వాత అందుకు భిన్నమైన అభివృద్ధి ప్రణాళిక ఉండాలని అందరూ ఆశించారు. కేవలం రాజధాని నగరంలో హైవేలు, స్కైవేలు, ఫ్లైవోవర్లు నిర్మించినంత మాత్రాన మొత్తం 33జిల్లాలు అభివృద్ధి చెందజాలవు. అవన్నీ అభివృద్ధిలో భాగమే. కానీ అదే పూర్తిస్థాయి అభివృద్ధి అనిపించుకోదు. మరోవైపు వ్యవసాయంతో పాటు ఇతర అనేక రంగాల్లో యాంత్రీకరణ శరవేగంగా పెరిగిపోతున్న నేపథ్యంలో ప్రజలకు, ముఖ్యంగా యువతకు ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలను కల్పించటంపై ప్రభుత్వం దృష్టి సారించాలి. లేదంటే ఇప్పుడు మనం చెబుతున్న అభివృద్ధి 'ఉపాధి రహిత అభివృద్ధి' అనే అపప్రదను తెస్తుంది. అది ప్రభుత్వాన్ని అప్రదిష్టపాలేస్తుంది.

కేంద్రంలో ఆరెస్సెస్ కనుసన్నల్లో నడుస్తున్న మోడీ సర్కార్... ప్రభుత్వరంగ సంస్థలన్నింటినీ బడా బాబులకు కారు చౌకగా కట్టబెడుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో వాటిని కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం నడుం కట్టాలె. అలా నడుం కట్టటమే గాదు... తన పరిధిలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేసేందుకు తగినన్ని నిధులు కేటాయించాలి. ఆర్టీసీలాంటి సంస్థలు తమ కాళ్ల మీద తాము నిలబడే విధంగా వాటికి ఊతమివ్వాలి. ఇది జరగాలంటే ఆయా సంస్థలకు ఇవ్వాల్సిన బకాయిలను తిరిగి చెల్లించాలనే స్పృహ సర్కారు కలిగుండాలి. ఉమ్మడి రాష్ట్రంలో మూసేసిన అనేక ఫ్యాక్టరీలు, మిల్లులను తెరిపిస్తామంటూ గులాబీ సర్కారు గతంలో ప్రజలకు హామీనిచ్చింది. ఇందులో వరంగల్ ఆజాంజాహీ మిల్, నిజాం షుగర్స్, ఆదిలాబాద్ సీసీఐ, హైదరాబాద్‌లోని డీబీఆర్ లాంటివి ఉన్నాయి. ఇవి ఒకప్పుడు వేలాది మందికి ఉపాధి కల్పించి.. వారి కుటుంబాలకు బువ్వపెట్టాయి. వాటిని తిరిగి ప్రారంభించటం ద్వారా లక్షలాది మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాల్సిన బృహత్తర బాధ్యత సర్కారుపై ఉన్నది.

తెలంగాణ గంగా జమునా తెహజీబ్‌కు ప్రతీక. విప్లవాలకు ఊపిరిలూదిన ఈ నేలపై మత సామరస్యం వెల్లివిరిస్తుంది. హైదరాబాద్ నగరం భిన్న మతాలు, భిన్న కులాలు, భిన్న సాంప్రదాయల కలబోత. ఇవన్నీ కలిసి అందమైన ఒక పూల బొకేను తలపిస్తాయి. ఇలాంటి పూలు పొదిగిన తెలంగాణలో మతం పేరిట విషం చిమ్మేందుకు, మత పిచ్చి రగిల్చి చిచ్చు పెట్టేందుకు దుష్ట శక్తులు పన్నాగాలు పన్నుతున్నాయి. రాబోయేది ఎన్నికల కాలం. ఈ క్రమంలో తాము రాజకీయ చలి కాచుకోవటం కోసం ఆయా శక్తులు మతం పేరిట ప్రజల మధ్య చీలికలు తెచ్చేందుకు శతవిధాలా ప్రయత్నిస్తాయి. అమరవీరులను యాది చేసుకుంటూ, వారి స్ఫూర్తితో దశాబ్ది వేడుకలను నిర్వహించు కుంటున్న తరుణంలో ఆయా శక్తుల పట్ల అత్యంత జాగరూకతతో ఉండాలి. అదే మన రాష్ట్రానికి, ప్రజలకు రక్ష.

వ్యవసాయ యాంత్రీకరణలో భారత్ వెనుకబాటు



సారంపల్లి మల్లారెడ్డి

ప్రపంచ వ్యవసాయ రంగంలో 18వ శతాబ్దంలోనే యాంత్రీకరణ ప్రారంభమైనప్పటికీ భారతదేశంలో 20వ శతాబ్దంలో ప్రవేశపెట్టబడింది. ఇప్పటికీ వ్యవసాయ పనులలో 40శాతమే యాంత్రీకరణ ద్వారా పనులు జరుగుతున్నాయి. అమెరికాలో 95శాతం, బ్రెజిల్ 75, చైనా 57శాతం వ్యవసాయ యాంత్రీకరణతో ముందుపీటిన ఉన్నాయి. యాంత్రీకరణ ద్వారా పంటభూముల సాగు మెరుగువడమే కాకుండా క్రమపద్ధతిలో వ్యవసాయం జరుగుతుంది. ఉత్పాదకత పెరుగుతుంది. పర్యావరణ పరిస్థితులు ఏర్పడినప్పటికీ యంత్రాల ద్వారా వ్యవసాయం చేయవచ్చు. కానీ దేశంలో నేటికీ మాన్యువల్ పంపుసెట్ల వినియోగం, విద్యుత్తు బ్యాటరీ సహాయంతో స్ప్రేయర్లను వాడటం జరుగుతున్నది. గత ఐదేండ్ల నుండి పంట కోతలకు హార్వెస్టర్లను వినియోగిస్తున్నాం. ఇప్పటికీ వరినాటు, కలుపుకు యాంత్రీకరణ ప్రవేశపెట్టలేదు. గతంలో వరి పండించడానికి 52మంది కూలీలు అవసరం కాగా నేడు యాంత్రీకరణ ద్వారా ఆ సంఖ్య 25కి తగ్గింది. అభివృద్ధి చెందిన దేశాలలో కూలీల అవసరం లేకుండానే యంత్రాలతో పంటలు పండిస్తున్నారు. చైనాలో 'సింగిల్ పికింగ్' రకం పత్తిని వేసి ఒకేసారి యంత్రం ద్వారా పత్తిని ఏరడం, గింజలు తీయడం, దూదిని బండిల్స్‌గా తయారు చేయడం చేస్తున్నారు. వ్యవసాయంలో ఉపాధి తగ్గుతున్నది. రానురానూ వ్యవసాయ కార్మికులు కూడా ఈ

> మూడవ పంచవర్ష ప్రణాళికలో ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ రష్యా అనుసరించిన వ్యవసాయ విధానాన్ని భారతదేశంలో ప్రవేశపెట్టారు. సమిష్టి వ్యవసాయ క్షేత్రాల ద్వారా విశాలమైన భూభాగాలలో యంత్రాల ద్వారా వ్యవసాయం చేసి అధికోత్పత్తికి బాటలు వేశారు. కానీ అభివృద్ధి నిరోధకతత్వం కలిగిన కాంగ్రెస్‌లోని వర్గాలు నెహ్రూ విధానాన్ని వ్యతిరేకించాయి. భారతదేశాన్ని దిగుమతులకు కేంద్రంగా చేయాలని, ఉత్పత్తి, ఉత్పాదకతలను తగ్గించాలని, వ్యవసాయరంగానికి ఇస్తున్న సబ్సిడీలను తగ్గించాలని, నాటినుండే పోరాటాలు మొద లైనాయి. తర్వాత ప్రధాని ఇందిరాగాంధీ, అభివృద్ధి వ్యతిరేక శక్తులను ఓడించి రాజీలేకుండా 1965 నుండి కొన సాగుతున్న హరిత విప్లవాన్ని 1985 వరకూ, తాను బతికున్నంతవరకూ కొనసాగించింది.

రంగంలో పనిచేయడానికి సుముఖంగా లేరు. తెలంగాణలో 14.57 కోట్ల మంది రైతు కుటుంబాలు ఉండగా, అందులో 12.56కోట్ల మంది ఐదు ఎకరాలకు లోపువారే. వీరికి చిన్న యంత్రాల అవసరం ఉంది. భారతదేశంలో హరితవిప్లవ కాలంలో ట్రాక్టర్లు ప్రవేశపెట్టారు. అప్పుడు కొంతమంది వ్యతిరేకించారు. కానీ నేడు అందరూ యాంత్రీకరణను కోరుతున్నారు. మానవ శ్రమను ఇతర రంగాలకు తరలించడం, పట్టణాలకు వలసలు వెళ్ళడం, అదనపు ఆదాయాన్ని సంపాదించడానికి వినియోగిస్తున్నారు. నిర్మాణ పనులు, రహదారులు, పారిశుధ్యం, గృహ పనులకు మానవ శ్రమను మళ్లించారు. యాంత్రీకరణ వల్ల దారిద్ర్య రేటు కూడా తగ్గింది. తక్కువ ఆదాయంతో వ్యవసాయ రంగంపై ఆధారపడిన కూలీలు పట్టణాలకు వలస రావడంతో అదనపు ఆదాయాన్ని సంపాదిస్తున్నారు. పిల్లల చదువు, వైద్యానికి సౌకర్యం ఏర్పడింది. 'నేషనల్ శాంపుల్ సర్వే 1998-2021' నివేదిక ప్రకారం, 1951లో 100శాతం ఉన్న మానవ శ్రమ 25శాతానికి తగ్గినట్లు తేల్చారు. మహిళల పనిని తగ్గించారు. కానీ నేడు మహిళలే యాంత్రీకరణ ద్వారా వ్యవసాయ పనులు చేస్తున్నారు. పురుషులను పట్టణాలు, ఇతర దేశాలకు వలసలు పంపుతూ అదనపు ఆదాయం పొందేందుకు ఉపాధి అవకాశాలు వెతుక్కున్నారు. సేవా రంగంలో 50శాతం, పారిశ్రామిక రంగంలో 35శాతం మానవ శ్రమ నేటికీ కొనసాగుతున్నది.

రష్యా వ్యవసాయ విధానాన్ని అనుసరించిన నెహ్రూ

అమెరికాలో జీడీపీకి రెండుశాతం తోడ్పాటు ఇస్తున్న వ్యవసాయరంగంలో 1.2శాతం ప్రజలు మాత్రమే పాల్గొంటున్నారు. నేటికీ భారత్‌లో 52శాతం, మంది తక్కువ ఆదాయం వచ్చినప్పటికీ, మరో ఉపాధి అవకాశం లేక వ్యవసాయ రంగంలో పనిచేస్తున్నారు. ఉపాధి కల్పించడంలో భారత పాలక వర్గాలకు ఎలాంటి ప్రణాళిక లేదు. ప్రాప్తకాలజ్ఞతగా ఉపాధి కల్పిస్తున్నారు. పారిశ్రామిక రంగం నేటికి 32శాతం ఉత్పాదకతలో ఉండగా, సేవారంగం 54శాతం ఉత్పాదకతలో ఉంది. మూడవ పంచవర్ష ప్రణాళికలో ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ రష్యా అనుసరించిన వ్యవసాయ విధానాన్ని భారతదేశంలో ప్రవేశపెట్టారు. సమిష్టి వ్యవసాయ క్షేత్రాల ద్వారా విశాలమైన భూభాగాలలో యంత్రాల ద్వారా వ్యవసాయం చేసి అధికోత్పత్తికి బాటలు వేశారు. కానీ అభివృద్ధి నిరోధకతత్వం కలిగిన కాంగ్రెస్‌లోని వర్గాలు నెహ్రూ విధానాన్ని వ్యతిరేకించాయి. భారతదేశాన్ని దిగుమతులకు కేంద్రంగా చేయాలని, ఉత్పత్తి, ఉత్పాదకతలను తగ్గించాలని, వ్యవసాయరంగానికి ఇస్తున్న సబ్సిడీలను తగ్గించాలని, నాటినుండే పోరాటాలు మొద లైనాయి. తర్వాత ప్రధాని ఇందిరాగాంధీ, అభివృద్ధి వ్యతిరేక శక్తులను ఓడించి రాజీలేకుండా 1965 నుండి కొన సాగుతున్న హరిత విప్లవాన్ని 1985 వరకూ, తాను బతికున్నంతవరకూ కొనసాగించింది. యేటా కోటి టన్నుల ఆహారధాన్యాల దిగుమతికి కేంద్రంగా ఉన్న దేశం, 1985లో రెండు కోట్ల ఆహారధాన్యాలు ఎగుమతి చేసే స్థితికి చేరుకుంది. దీంతో ప్రపంచంలోని అగ్రదేశాలు కూడా భారతదేశ వ్యవసాయ ఉత్పత్తిని తగ్గించడానికి పాలకవర్గాలపై ఒత్తిడి తెచ్చాయి. 1991 నుండి సరళీకృత విధానాల పేరుతో సాగిన సంస్కరణలు వ్యవసాయ రంగంలో యాంత్రీకరణకు ఆటంకంగా మారాయి. ఆవిధంగా ఉత్పత్తి, ఉత్పాదకత తగ్గింది. సన్న, చిన్నకారు రైతులకు ఉపయోగపడే చిన్న యంత్రాలను ఉత్పత్తి చేయకుండా హార్వెస్టర్లు, ప్లౌస్ వంటి భారీ యంత్రాలతో పాటు కల్టివేటర్స్, భారీ ట్రాక్టర్లను మాత్రమే ఉత్పత్తి చేసారు. చిన్న యంత్రాల ఉత్పత్తిపై ఆంక్షలు కొనసాగడంతో ఉత్పత్తిని తగ్గించారు. 2022 నాటికి అన్ని దేశాలలో, వాటి స్థూల ఉత్పత్తి, వ్యవసాయ ఉత్పత్తి, ఉత్పాదకత విపరీతంగా పెంచుకున్నారు. అదే సందర్భంలో వ్యవసాయ రంగం నుండి ఉపాధి కోల్పోయినవారికి పారిశ్రామిక, సేవా రంగాలలో అవకాశం కల్పించారు. ప్రస్తుతం అమెరికా పారిశ్రామిక ఉత్పత్తి విలువ 1.264 ట్రిలియన్ డాలర్లు మాత్రమే. అనగా వారి మొత్తం ఉత్పత్తిలో 5.4శాతం వాటా కలిగిఉంది. వ్యవసాయ ఉత్పత్తి విలువ 164.7 బిలియన్ డాలర్లు కాగా, జీడిపిలో ఇది 0.7శాతం మాత్రమే. ఆవిధంగా ప్రజలకు ఉపాధి కల్పించడానికి పారిశ్రామిక, సేవారంగాలను పెద్దఎత్తున ఏర్పాటు చేశారు. ప్రజలకు కావలసిన ఆహారధాన్యాలను మాత్రమే ఉత్పత్తి చేయకుండా ఎగుమతులకు కావలసినంత ఉత్పత్తులు చేస్తున్నారు. పారిశ్రామిక, సేవారంగాల ఉత్పత్తులను 5,6 రెట్లు పెంచుకోవడం ద్వారా వ్యవసాయ జీడీపీ తగ్గినట్లు కనిపించినా, గత ఉత్పత్తిపై అదనంగానే పండించారు.

దేశంలో వ్యవసాయ పరిశోధనలు తగ్గుదల

భారతదేశంలో నేటికీ చాలా ప్రాంతాలలో ఫ్యూడల్ వ్యవసాయ విధానమే కొనసాగుతున్నది. ఇంకా పెట్టుబడిదారీ వ్యవసాయ విధానంలోకి వంద శాతం మారలేదు. అలా మారినప్పుడు ఆహారధాన్యాలు కాక వాణిజ్యపంటలను పెట్టుబడిదారీ విధానం ద్వారా పండించి, ఎగుమతులు చేసి దేశానికి అదనపు ఆదాయాన్ని రాబట్టవచ్చు. ప్రపంచంలో



భారతదేశం 41కోట్ల ఎకరాల సాగుభూమితో మొదటిస్థానంలో ఉండగా, అమెరికా 39కోట్ల ఎకరాలతో 2వ స్థానంలో ఉంది. చైనా 33కోట్ల ఎకరాల సాగుభూమితో మూడవ స్థానంలో ఉంది. 2, 3 స్థానంలో ఉన్న దేశాలలో మనకన్నా ఉత్పత్తి ఎక్కువ సాధిస్తున్నారు. అధునాతన సాంకేతికతను వినియోగించడమే కాక ఆ రెండు దేశాలలో మొత్తం యంత్రాల ద్వారానే వ్యవసాయ పనులు సాగుతున్నాయి. చెరుకు కోత యంత్రం మొదలు అన్ని రంగాలకు యాంత్రీకరణతో పనులు సాగుతున్నాయి. నిరంతరం నూతన వ్యవసాయ పరిశోధనలు కూడా కొనసాగుతున్నాయి. దేశంలో 2000సంవత్సరం నుండి వ్యవసాయ పరిశోధనలను 75శాతం తగ్గించారు. అదే సందర్భంలో యాంత్రీకరణ పరిశోధన కూడా 50శాతం

> దేశంలో 2000సంవత్సరం నుండి వ్యవసాయ పరిశోధనలను 75శాతం తగ్గించారు. అదే సందర్భంలో యాంత్రీకరణ పరిశోధన కూడా 50శాతం తగ్గించారు. ఆర్థికంగా దేశాన్ని అభివృద్ధి పరిచేందుకు దోహద పడే యాంత్రీకరణ పరిశోధనను తగ్గించడం ఉత్పత్తి, ఉత్పాదకతలకు తీవ్ర నష్టం కలిగిస్తుంది. ప్రస్తుత కాలమే కాక రానున్న కాలంలో ఎవరూ వ్యవసాయ పనులకు వచ్చే పరిస్థితి కనబడటంలేదు. అలాంటి పరిస్థితులలో దేశం స్వయంపోషకత్వం కావడానికి కావలసిన యంత్రాలను ఉత్పత్తి చేయాలి. మండల స్థాయిలో "అద్దె, కొనుగోళ్ళు" పద్ధతిపై యంత్రాలను రైతులకు అందుబాటులో ఉంచాలి. వ్యవసాయ విశ్వవిద్యాలయాల ద్వారా రైతులకు, ముఖ్యంగా సన్న, చిన్నకారు రైతులకు యంత్రాలను అందించే పని చేయాలి.

తగ్గించారు. ఆర్థికంగా దేశాన్ని అభివృద్ధి పరిచేందుకు దోహద పడే యాంత్రీకరణ పరిశోధనను తగ్గించడం ఉత్పత్తి, ఉత్పాదకతలకు తీవ్ర నష్టం కలిగిస్తుంది. ప్రస్తుత కాలమే కాక రానున్న కాలంలో ఎవరూ వ్యవసాయ పనులకు వచ్చే పరిస్థితి కనబడటంలేదు. అలాంటి పరిస్థితులలో దేశం స్వయం పోషకత్వం కావడానికి కావలసిన యంత్రాలను ఉత్పత్తి చేయాలి. మండల స్థాయిలో "అద్దె, కొనుగోళ్ళు" పద్ధతిపై యంత్రాలను రైతులకు అందుబాటులో ఉంచాలి. వ్యవసాయ విశ్వవిద్యాలయాల ద్వారా రైతులకు, ముఖ్యంగా సన్న, చిన్నకారు రైతులకు యంత్రాలను అందించే పని చేయాలి. జపాన్‌లో సాగుభూమి 1.03కోట్ల ఎకరాలు కాగా, ఆ దేశంలో ఉన్న 12కోట్ల మందికి కావలసిన ఆహారధాన్యాలను ఉత్పత్తి చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో 1.63కోట్ల ఎకరాల సాగుభూమి ఉన్నప్పటికీ ఇక్కడ ఉన్న 4.3కోట్ల మంది ప్రజలకు కావలసిన ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేయలేకపోతున్నాము. పప్పులు, పంటనూనెలు, కూరగాయలు, ఉల్లి, సుగంధ ద్రవ్యాలు లాంటి పంటలను ఇప్పటికీ దిగుమతి చేసుకుంటూనే ఉన్నాము. యంత్రాలతో కోయడానికి వీలుగా పంటల విధానాన్ని మార్చాలి. ఒకేసారి కోతకు వచ్చే విధంగా విత్తనాలను ఉత్పత్తి చేయాలి. మొక్కజొన్న కోత యంత్రాలు జయప్రదంగా పనిచేస్తున్నాయి. పత్తి రాష్ట్రంలో 70లక్షల ఎకరాలలో వేయడం వలన కూలీల కొరత తీవ్రంగా ఉంటున్నది. చైనాలాగా సింగిల్ పికింగ్ పత్తిని ఉత్పత్తి చేసి యంత్రాల ద్వారా పత్తి ఏరడం వల్ల సమస్య పరిష్కారం అవుతుంది. దేశంలో వ్యవసాయ యంత్రాల ఉత్పత్తికి ప్రత్యేక శాఖను ఏర్పాటు చేసి అన్ని రాష్ట్రాలు, జిల్లాలకు కేంద్ర ప్రభుత్వం పంపిణీ చేసేవిధంగా సహకరించాలి. రాష్ట్రాలు కూడా స్థానిక అవసరాలకు తగినట్టు చిన్న యంత్రాలను ఉత్పత్తి చేసి రైతులకు అందించాలి. తగిన సబ్సిడీ కూడా ఇవ్వాలి. బడ్జెట్‌లో యాంత్రీకరణకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అదనపు నిధులు కేటాయించాలి. ఆవిధంగా వ్యవసాయ రంగంలో యాంత్రీకరణను వృద్ధి చేయాలి.

సెల్: 9490098666

ప్రచార అస్త్రాల 'యోగా' తాత్విక మూలాలు



ఎస్ హనుమంతరెడ్డి
9490204545

జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినంగా తాను ప్రతిపాదించగా ఐక్య రాజ్య సమితి ఆమోదించిందని మన ప్రధాని గర్విస్తారు. 18జూన్23 మన్‌కీ బాత్‌లో 2023 యోగా దిన ఇతివృత్తంగా 'వసుధైవ కుటుంబకానికి యోగా' అని ప్రధాని ప్రకటించారు. ఇది 'ఒక విశ్వం ఒక కుటుంబం ఒక భవిష్యత్తు' అన్న సంఘ్ ఆకాంక్షలకు ప్రతిబింబం. మతోన్మాద ప్రభుత్వ ఈ లక్ష్యం ప్రపంచాన్ని మోసగించడానికే. మోడీ ప్రతి సందర్భాన్ని స్వార్థానికి వాడుకుంటారు. 13 మార్చి 23 నుండి 21జూన్ 23 వరకు వంద రోజులు, వంద నగరాలలో, వంద సంస్థలు వివిధ కార్యక్రమాలు చేస్తున్నాయి. యోగా భారతమాల పథకం కింద మన సైనిక త్రివిధ దళాలు యోగా ప్రచార కార్యక్రమాలు చేస్తాయి. ప్రతి ఇంటా యోగా పేరుతో నగరాలు, మారుమూల గ్రామీణ ప్రాంతాలలో యోగా కార్యక్రమాలు, సాధన చేపట్టారు. స్వాతంత్ర్య అమృత మహోత్సవ సందర్భంగా 75 ముఖ్య ప్రదేశాల్లో ప్రతిరూప ప్రచార యోగా ప్రదర్శనలు నిర్వహిస్తారు. వీటిల్లో ప్రజల సొమ్ముతో ప్రజలపై సంఘ్ భావజాలాన్ని, బీజేపీ జిత్తులను రుద్దుతారు. తన విదేశీ యాత్రలో 21జూన్23న న్యూయార్క్‌లోని ఐక్యరాజ్య సమితి కేంద్ర కార్యాలయంలో యోగా దిన సమావేశాలకు ప్రధాని నాయకత్వం వహిస్తారు. ఈ కార్యక్రమాలలో గృహ, ఆరోగ్య, విద్య, విదేశ, రక్షణ మొదలగు మంత్రిత్వ శాఖల అనుబంధ విభాగాలనన్నిటిని వాడుకుంటున్నారు. జూన్ 21సంఘ్ తాత్వికతతో ముడిపడింది. 'రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్' వ్యవస్థాపకుడు కేశవ్ బలిరామ్ హెగ్డేవార్ మరణించిన రోజది. మోడీ ప్రతిపాదించిన ప్రథమ ప్రపంచ యోగా దినం 2015, జూన్ 21 ఆయన 75వ వర్ధంతి. శివుడు ప్రథమ భిక్షువు. ప్రథమ యోగి. పార్వతి ప్రథమ యోగిని. ఐరాసకు యోగా దినం గురించి నచ్చజెప్పాలన్న ఆలోచన 20ఏండ్ల నాటిది. 2011 బెంగళూరు యోగా సమ్మేళనం తర్వాత ఈ వ్యూహం ఊపందుకుంది. శ్రీశ్రీ రవిశంకర్ ఆధ్వర్యంలో స్వ.బి.కె.ఎస్. అయ్యంగార్, రాందేవ్ వగైరా యోగా గురువులు జూన్ 21ని యోగా దినంగా ప్రకటించాలని ఐరాసకు నివేదించారు. వీరంతా ఎన్నికల్లో బీజేపీకి ప్రచారం చేశారు. కృతజ్ఞతాపూర్వకంగా మోడీ వీరిని అంతర్జాతీయ యోగా గురువులను, బహుళజాతి వాణిజ్య వేత్తలను చేశారు.

యోగాతో ఆరోగ్యం బాగుపడు తుందని యోగుల వాదన. ఇది కండరాల నియంత్రణతో మానసిక ప్రశాంతతను కలిగించవచ్చు. శరీరంలో అనవసర కార్బొహైడ్రేట్లను, కొవ్వును కరిగించలేదని వైద్యుల నివేదిక. యోగా అద్భుత ఔషధం కాదని భారత ప్రెస్ కౌన్సిల్ అధ్యక్షుడు జస్టిస్ సి.కె.ప్రసాద్ అన్నారు. కొన్ని ఆసనాలు వెన్నెముక నొప్పులు, నరాలపై వత్తిళ్ళు కలిగిస్తాయని నరాల నిపుణులన్నారు. తమ రాజకీయుల మతాశయా లను బ్రాహ్మణత్వం యోగాతో మభ్యపెడు తుందని విజ్ఞుల భావన. "స్వేచ్ఛ, దైవవిముక్తి భారత ఉన్నత ఆశయాలు. గాడ్ విదేశీ పదం. మనుషులను దేవతలు పొగిడారు. శివుడు, రాముడు, కృష్ణుడు ఈ భూమిపై పుట్టారు తిరిగారు. అంతిమ సంక్షేమానికి శరీరాన్ని వాడితే కర్మయోగ, మనసును ఉపయోగిస్తే జ్ఞానయోగ, భావాలను వినియోగిస్తే భక్తియోగ, శక్తిని ఉపయోగిస్తే క్రియాయోగ. ఇది ఆధ్యాత్మిక మత పద్ధతి. 'యోగా అనగా ఐక్యం.' అని ఈశా ఫౌండేషన్ అధినేత జగ్గీ వాసుదేవ్ ప్రవచనం. యోగా హిందుత్వ పురాణ అవాస్తవ కథలకు ముడిపెట్టబడింది. అంతర్జాతీయ యోగా దినం జూన్ 21 ఒక పురాణ గాథకు సంబంధించిందే.

జూన్ 21తో దక్షిణాయన పుణ్యకాలం మొదలవుతుంది. యోగిక పరివర్తన ప్రకారం ఈ రోజు తర్వాత సూర్యుడు తన ప్రయాణ దిశను



ఉత్తరం నుండి దక్షిణానికి మార్చుకుంటాడు. ఈ పుణ్యదినాన శివుడు ఆదియోగిగా అవతరించాడని పురాణ ఘోష. శివుని ఈ పరివర్తన తన్మయత్వ మానసికస్థితితో ఆవేశపూరిత నాట్యంగా మారిందని పండిత ప్రవచనం. వీక్షకులకు శివతాండవం అర్థం కాలేదు. శివుడు చాలాకాలం నాట్యం చేశాడు. అంతకాలం ఆగలేని ప్రేక్షకులు వెళ్లిపోయారు. ఏడుగురు మిగిలారు. శివుడు స్పృహలోకి రాగానే ఆ ఏడుగురు తమకు జ్ఞానాన్ని బోధించమని శివున్ని ప్రార్థించారు. 'ఇది వినోదం కాదు. ఈ స్థితిలో మీకు అర్థం కాదు. ప్రగాఢ సంసిద్ధతను సంతరించుకోండి. సంసిద్ధులై రండి.' అని శివుడు వారిని పంపించాడు. శివుని రహస్య జ్ఞానాన్ని గ్రహించడానికి ఈ ఏడుగురు తపస్సు చేశారు. 84ఏండ్ల తపోసాధన తర్వాత సూర్యుడు దక్షిణాయనం ప్రారంభించిన శుభసమయాన పౌర్ణమి నాడు (జూన్ 21) శివుడు ఆ ఏడుగురి సంసిద్ధత పూర్తయిందని గ్రహించాడు. మరో 28దినాలు వారిని గమనించి, తదుపరి పౌర్ణమి రోజున ఏడుగురికి గురువుగా వ్యవహరిస్తానని తెలిపాడు. ఆ పుణ్యదినమే సంఘీయ గురు పూర్ణిమ. ఈ కోణంలో యోగా మూల శుభ దినం, మోడీ అంతర్జాతీయ యోగా దినం ఒకటే. హిందుత్వ కథ నాలకూ, యోగా దినానికి విడదీయరాని, కాదనలేని బంధం ఉంది. యోగా దినంగా జూన్ 21 ఎంపికలో హిందుత్వ మూలాలను స్మరించుకునే దృఢ ప్రయత్నం దాగుంది. "యోగా చేయనివారు దేశం వదలాలి. సూర్య నమస్కారాలు చేయనివారు సముద్రంలో దూకాలి" అని బుల్డోజర్ సంస్కృతి యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మతోన్మాద విషం చిమ్మారు. మోడీతో సహా సంఘీయు లంతా ప్రాచీన హిందూరుషులు జ్ఞాన సంపన్నులని, ఆధునిక సాంకేతిక ఆవిష్కరణలన్నీ వైదిక కాలం నుండే ఉన్నాయని ప్రవచించారు. అశాస్త్రీయ అంశాలను ప్రజలు నమ్మేటట్లు యోగా ప్రహసనం రూపొందించారు.

యోగా అందరిదని, దాని ఆచరణకు హిందుత్వానికి పొంతనలేదని సంఘీయులు నమ్మబలుకుతారు. హఠ యోగలో ఇది నిజం కావచ్చునేమో! ఇతర యోగాలలో నిజంకాదని యోగాసిద్ధుల అభిప్రాయం. యోగా అపాయ రహితమని, ఆరోగ్యప్రదాయినని ప్రచారం చేసినా ప్రజల అనుమానం తీరలేదు. బలవంత పురాణంగా, సందేహ విధానాల్లో సంఘీయులు ఈ విషయాన్ని పునరుద్ఘాటించారు. ప్రజల యోగా వ్యతిరేకతను గమనించిన మోడీ ప్రభుత్వం అన్ని మంత్రిత్వ శాఖలను ఇందులో భాగస్వాములను చేసింది. మోడీ యోగా వేడుక,

> యోగా దినంగా జూన్ 21 ఎంపికలో హిందుత్వ మూలాలను స్మరించుకునే దృఢ ప్రయత్నం దాగుంది. "యోగా చేయనివారు దేశం వదలాలి. సూర్య నమస్కారాలు చేయనివారు సముద్రంలో దూకాలి" అని బుల్డోజర్ సంస్కృతి యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మతోన్మాద విషం చిమ్మారు. మోడీతో సహా సంఘీయులంతా ప్రాచీన హిందూరుషులు జ్ఞాన సంపన్నులని, ఆధునిక సాంకేతిక ఆవిష్కరణలన్నీ వైదిక కాలం నుండే ఉన్నాయని ప్రవచించారు. అశాస్త్రీయ అంశాలను ప్రజలు నమ్మేటట్లు యోగా ప్రహసనం రూపొందించారు.

సాంస్కృతిక జాతీయతావాదం, యోగా వ్యాపారీకరణ, సున్నిత బలాత్కారాల కలయిక. ఆధునిక సాధువులను, వారి అనుచరులను యోగ సంఘ్ శిబిరానికి చేర్చింది. మోడీ ప్రభుత్వం యోగా గురువులతో 'మీకిది. మాకది.' సూత్రాన్ని పాటించింది. యోగా నిర్వహణలో వీరికి అతి ప్రాధాన్యతనిచ్చింది. ప్రతిగా వీరి ఆర్థిక సాయం, అసంఖ్యాక అనుయాయుల ఓట్లు బీజేపీకి అందాయి. మోడీ ప్రాపకంలో యోగా వ్యాపారం దేశవిదేశాల్లో ఇబ్బడిముబ్బడిగా విస్తరించింది. యోగా సన్యాసులు సహస్ర కోటీశ్వరులయ్యారు. భిన్న భావాల, విభిన్న సంస్కృతుల, బహుళ మతాచారాల దేశం మనది. ఏ అంశం మీదనైనా ప్రజలకు సమాచారమివ్వాలి. దాని ఆచరణను వారి ఇష్టానిష్టాలకు వదిలేయాలి. ప్రభుత్వానికి ప్రజారోగ్య రక్షణ సంకల్పం ఉంటే నివారణా వైద్యానికి ప్రాముఖ్యతనివ్వాలి. ప్రభుత్వ ఆస్పత్రులను ప్రోత్సహించాలి. చౌకగా అత్యవసర మందులు, ఆరోగ్య శాఖకు నిధులివ్వాలి. ప్రజారోగ్యాన్ని కాపాడాలి. జూన్ 21, అంతర్జాతీయ యోగా దినంగానే గాక "సాంస్కృతిక జాతీయవాదాన్ని ప్రపంచ మార్కెట్ కు ఐచ్ఛికంగా అందించిన రోజు" గానూ గుర్తుంటుంది. మన అవసరం యోగా, వైదిక, ఆధ్యాత్మిక, అజ్ఞాన భారతమా? విద్యారోగ్య, వైజ్ఞానిక భారతమా?

ఇంజినీరింగ్ కాలేజీల ధన దాహం ఇంకెన్నాళ్లు?

రాష్ట్రంలో ఎప్పటిలాగే ఇంజినీరింగ్ కాలేజీలు కోట్లాది రూపాయల ఫీజు దోపిడీకి తెరదీశాయి. నిబంధనలను యథేచ్ఛగా ఉల్లంఘిస్తూ ఇంజినీరింగ్ చదవాలనుకున్న విద్యార్థుల కలలను, ఆశలను పెట్టుబడిగా మార్చుకుంటున్నాయి. ఈ సంవత్సరం 26 జూన్ నుండి మొదటి విడత ఇంజినీరింగ్ కౌన్సిలింగ్ ప్రారంభం కానుంది. ఇది కాకముందే డొనేషన్ల పేరుతో ఒక్కో సీటుకు లక్షలాది రూపాయలను వసూలు చేస్తున్నాయి. అక్రమంగా డబ్బులు దండుకునేందుకు ప్రత్యేకమైన వ్యవస్థను నడుపుతున్నాయి. పీఆర్ఓ, కన్సల్టెన్సీలను పెట్టి ఒక్కో సీటుకి ఒక్కో రేటు నిర్ణయించి విద్యార్థుల రక్తాన్ని ఫీజుల రూపంలో జుర్రుకుంటున్నాయి. ఇదంతా బహిరంగంగా జరుగుతున్న తతంగమే అయినా ఉన్నత విద్యామండలి, జేఎన్టీయూ, ఉస్మానియా యూనివర్సిటీ కానీ, విద్యాశాఖ అధికారులు కానీ స్పందించకపోవడం సగటు తెలంగాణ విద్యార్థిని ఆందోళన పరుస్తున్న అంశం. రాష్ట్రం ఏర్పాటై తొమ్మిదేండ్లు గడుస్తున్నాయి. ముఖ్యమంత్రి హామినిచ్చిన 'జిల్లాకు ఒక యూనివర్సిటీ' నేటికీ అమలు కాలేదు. కానీ ఏకంగా పది ప్రయివేటు యూనివర్సిటీలకు అనుమతులివ్వడం బాధాకరం. ఇందులో ఇప్పటికే ఐదు యూనివర్సిటీలుగా చలామణి అవుతున్నాయి. వీటికి సంబంధించిన ఫైల్ గవర్నర్ దగ్గర పెండింగ్‌లో ఉండటంతో పర్మిషన్ రాలేదు. అయినప్పటికీ గురునానక్, శ్రీనిధి కాలేజీలు యూనివర్సిటీలుగా రన్ అవుతున్నాయి. అనుమతులు రాలేదని ఆయా ఇంజనీరింగ్ కాలేజీల విద్యార్థులు పెద్ద ఎత్తున రోడ్లమీదకు వచ్చి ఈ యాజమాన్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నారు. యూనివర్సిటీలు, ఇంజనీరింగ్ కాలేజీలు నిబంధన ప్రకారంలేవు. ఏఐసీటీఈ నిబంధన ప్రకారం టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు లేవు. రూల్స్ ప్రకారం ఇవ్వాల్సినంత జీతభత్యాలివ్వడం లేదు.





పి. మహేష్

ఇచ్చిన మళ్లీ ఉద్యోగుల దగ్గర ఆయా యాజమాన్యాలు దొంగచాటుగా వెనక్కి తీసుకుంటున్నాయి. తగినన్ని లేబరేటరీలు, లైబ్రరీలు లేవు. అయినప్పటికీ ప్రయివేటు ఇంజినీరింగ్ కాలేజీలు, ప్రయివేటు యూనివర్సిటీలు ఒక్కో రూపంలో దోపిడీకి బరితెగిస్తున్నాయి.

రాష్ట్రంలో 2023 సంవత్సరానికి 438ఇంజనీరింగ్ కాలేజీల్లో 1,87,584 సీట్ల భర్తీకి ఏఐసిటిఈ అనుమతులిచ్చింది. వీటిల్లో 70శాతం సీట్లను కన్వీనర్ కోటాలో, 30శాతం సీట్లను మేనేజ్‌మెంట్ కోటాలో భర్తీ చేయాలి. కన్వీనర్ సీట్ల భర్తీ పూర్తి చేశాక మాత్రమే మేనేజ్‌మెంట్ సీట్లను భర్తీ చేయాలి. కానీ ప్రయివేటు ఇంజనీరింగ్ కాలేజీలు ఈ సీట్ల ప్రక్రియ భర్తీ అవ్వకముందే మేనేజ్మెంట్ సీట్ల భర్తీకి పూనుకుంటున్నాయి. కన్వీనర్ కోటాలో సీట్లు రాని విద్యార్థులకు ఎరవేసి కన్సల్టెన్సీ ద్వారా తతంగాన్ని నడిపించి ఒక్కో సీటుకు రూ.12 లక్షల నుండి 25 లక్షలు వసూలు చేస్తున్నాయి. ప్రయివేటు యాజమాన్యాలు మేనేజ్‌మెంట్ సీట్ల భర్తీ ప్రక్రియపై ఉన్న నిబంధనలకు తూట్లు పొడుస్తున్నాయి. మేనేజ్‌మెంట్ సీట్లలో 15శాతం సీట్లను ఎన్నారై కానీ, ఎన్నారై స్పాన్సర్ వారికి ఇవ్వాలి. 15శాతం జేఈఈ మెయిన్స్‌లో ఉత్తీర్ణత సాధించిన వారికి లేకుంటే ఎంసెట్ వారికి ఇవ్వాలి. ఇవి రెండూ లేకుంటే ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్‌లో ఎక్కువ మార్కులు వచ్చిన వారికివ్వాలి. ఇలాంటి నిబంధనలేవి నేడు ప్రయివేటు కాలేజీలు, యూనివర్సిటీలు పట్టించుకోవడం లేదు. 'బి' కేటగిరి సీట్లను ఆదాయ వనరుగా చూసి ఫీజుల దోపిడీ చేస్తున్నాయి. కన్వీనర్ కోట సీట్లను కూడా పథకం ప్రకారం మేనేజ్మెంట్ సీట్లుగా మార్చి కొన్ని కళాశాలలు కోట్లాది రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నాయి. దీనికోసం బ్లాక్ సీట్ల దందాకు పాల్పడుతున్నాయి. జేఈఈ పరీక్షల్లో ర్యాంకులు సంపాదించిన విద్యార్థులతో ముందుగానే ఎంసెట్ సీట్లను భర్తీ చేయించడం, ఆ తర్వాత వారు జేఈఈ లో వచ్చిన సీట్ కోసం వెళ్లేలా చేసి ఎంసెట్ సీటును కౌన్సిలింగ్ తర్వాత కన్వీనర్ కోటా నుండి మేనేజ్‌మెంట్ కోటాలో వచ్చేలా చేయడం పరిపాటే అయింది. ఈ సీట్ల బ్లాక్ దందా కేవలం ఇంజనీరింగ్‌కు మాత్రమే పరిమితమైంది కాదు. మెడిసిన్‌లో కూడా ఇదే రకంగా బ్లాక్ దందాలకు పాల్పడుతున్నాయి.

డొనేషన్ల పేరుతో ఫీజులు దండుకుంటున్న ప్రయివేటు ఇంజినీరింగ్ కాలేజీలు అవి సరిపోవు అన్నట్లు ఫీజుల పెంపునకు సిండికేట్‌గా ఏర్పడి న్యాయస్థానాలను ఆశ్రయించారు. తెలంగాణ అడ్మిషన్స్ అండ్ ఫ్రీ రెగ్యులేటర్ కమిటీ (టీఏఎఫ్ఆర్‌సీ) నిర్ణయించిన ఫీజులు కాకుండా ఎక్కువ వసూలు చేయడానికి ఎత్తుగడలు వేస్తున్నాయి. న్యాయ స్థానాల నుండి ప్రత్యేకమైన అనుమతులు తెచ్చుకుని ఫీజులు పెంచుకున్నాయి. ఎంసెట్ కౌన్సిలింగ్ ప్రారంభమైన మొదటి నుండి నిబంధనలకు విరుద్ధంగా కోట్లాది రూపాయల ఫీజులను ప్రయివేటు ఇంజనీరింగ్ కాలేజీల యాజమాన్యాలు దండుకోవడం పరిపాటిగా మారింది. డొనేషన్లు, బ్లాక్ దందాలు, ఫీజులు పెంపులకు పాల్పడుతున్నాయి. వీటన్నింటిపై సిబిఐ, ఈడి లాంటి దర్యాప్తు సంస్థలతోని విచారణ జరిపించి అక్రమ లావాదేవీలు చేసిన ఇంజనీరింగ్ కాలేజీల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు పెట్టాలి. వాటి అడ్మిషన్ల ప్రక్రియను నిలిపివేయాలి. ఇలా కఠినంగా వ్యవహరించినప్పుడే సీట్ల భర్తీ పారదర్శకంగా జరిగి అర్హులైన విద్యార్థులకు మేలు జరిగే అవకాశం ఉన్నది.

పోషకాల డ్రై ఫ్రూట్స్...



డ్రైఫ్రూట్స్ శరీరానికి ఎన్ని పోషకాలను అందిస్తాయో, ఎంత బలమో అందరికీ తెలిసిన విషయమే. కానీ పిల్లలు కొన్ని రకాల నట్స్ తినడానికి ఇష్టపడరు. అలాంటి వారికి చిక్కీ, లడ్డు, బొబ్బట్లు ఇలా వెరైటీగా చేసిస్తే ఫలితం ఉంటుంది. ఇందులో బెల్లం ఉంటుంది కాబట్టి తియ్యగా ఉంటాయి. పిల్లలతో పాటు పెద్దలు కూడా వీటిని తినవచ్చు. రుచితో పాటు చక్కటి ఆరోగ్యాన్ని కూడా సొంతం చేసుకోవచ్చు. పిల్లలు, పెద్దలు, గర్భిణీలు, బాలింతలు ఇలా అందరూ ఈ డ్రై ఫ్రూట్స్‌తో చేసిన వంటకాల నుంచి ఆరోగ్య పరంగా మంచి ఫలితాలను పొందవచ్చు.

చిక్కీ



కావాల్సిన పదార్థాలు : బాదం పప్పులు - పదిహేను, జీడిపప్పులు - పది, పిస్తా పప్పులు - పది, గుమ్మడి గింజలు - మూడు స్పూన్లు, ఎండు నల్ల ద్రాక్షలు - పది, నువ్వులు - నాలుగు స్పూన్లు, బెల్లం తురుము - ఒక కప్పు, నీళ్లు - సరిపడా, నెయ్యి - స్పూన్

తయారు చేసే విధానం : బాదం, జీడిపప్పులు, పిస్తా, ఎండు నల్లద్రాక్షలు సన్నగా కట్ చేసుకోవాలి. స్టవ్ మీద కళాయి పెట్టి డ్రై ఫ్రూట్స్‌ని వేయించి పక్కన పెట్టుకోవాలి. అదే కళాయిలో ఒక చెంచా నెయ్యి వేసి, ఒక కప్పు బెల్లం, కాస్త నీరు వేసి బాగా కలుపుకోవాలి. బెల్లం పాకంలా తయారయ్యాక అందులో ముందుగా వేయించి పెట్టుకున్న నట్స్‌తో పాటూ, వేయించిన నువ్వులు, గుమ్మడి గింజలు కూడా వేసి బాగా కలపాలి. ఒక ప్లేట్‌లోపల కాస్త నెయ్యి రాసి అందులో ఈ మిశ్రమాన్ని పోయాలి. కాస్త గోరువెచ్చగా ఉన్నప్పుడు చాకుతో ముక్కలుగా కోయాలి. పూర్తిగా చల్లారాక ముక్కలు తీసి ఒక డబ్బాలో నిల్వ ఉంచుకోవచ్చు.

డ్రై ఫ్రూట్స్ తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. సీజన్ మారే సమయంలో వచ్చే కొన్ని అనారోగ్యాలకు ఇవి చెక్ పెడతాయి. ఫ్యాటీ యాసిడ్లు, ప్రొటీన్లు, ఫైబర్, విటమిన్ అధికంగా ఉంటాయి. శరీరంలో రక్తప్రసరణను, హిమోగ్లోబిన్ స్థాయిలను మెరుగుపరుస్తాయి. మహిళల్లో అధికంగా కనిపించే రక్తహీనత వీటిని తినడం వల్ల పోతుంది. అందుకే పిల్లలు, మహిళలు తినాల్సిన అవసరం ఉంది. డ్రైఫ్రూట్స్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అజీర్తిని రాకుండా అడ్డుకుంటుంది. వీటిని రోజూ తినడం వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు మెరుగుపడతాయి. వీటిలో ఉండే కొవ్వులు, ఫ్యాటీ ఆమ్లాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. జుట్టు పెరుగుదలకు ఇవి చాలా అవసరం. జుట్టు ఊడిపోవడం, బలహీనంగా మారడం వంటి సమస్యలు ఎదుర్కొంటున్న వారు వీటిని తినడం వల్ల మేలు జరుగుతుంది. వీటిలో ప్లేవనాయిడ్స్, యాంటీ యాక్సిడెంట్లు క్యాన్సర్ కణాలు పెరగకుండా అడ్డుకుంటాయి. ఫ్రీరాడికల్స్‌తో పోరడతాయి.

బొబ్బట్లు



కావాల్సిన పదార్థాలు :

పిండి కోసం : 250 గ్రాముల మైదా పిండి లేదా గోధుమ పిండి, బొంబాయి రవ్వ - పావు కప్పులో సగం, ఉప్పు - చిటికెడు, నూనె - రెండు టేబుల్ స్పూన్‌లు, నీళ్లు - పిండి కలపడానికి సరిపడ

మిక్చర్ కోసం : పచ్చి శనగ పప్పు - ఒక కప్పు లేదా 200 గ్రాములు, బెల్లం తురుము - 200 గ్రాములు, ఉప్పు - చిటికెడు, నీళ్లు - 200 ఎం.ఎల్., బాదంపప్పు - పదిహేను, పిస్తాపప్పులు - పదిహేను, జీడిపప్పులు - పదిహేను, పల్లీలు - పావు కప్పు (వేయించి పొట్టు తీసినవి), ఎండు కొబ్బరి పొడి - పావు కప్పు, యాలకులు - మూడు

బొబ్బట్ల కోసం : ప్లాస్టిక్ షీట్ - ఒకటి, నెయ్యి - పావు కప్పు


తయారు చేసే విధానం: మైదా పిండి లేదా గోధుమ పిండిని గిన్నెలోకి తీసుకోవాలి. అందులో చిటికెడు ఉప్పు, నూనె, కొద్దిగా బొంబాయి రవ్వ వేసి ఒకసారి కలపాలి. తర్వాత కొద్ది కొద్దిగా నీళ్ళు పోస్తూ మెత్తగా చపాతి పిండిలా కలుపుకోవాలి. పైన తేమ కోల్పోకుండా కొద్దిగా నూనె రాసి మూత ఉంచి అరగంట పాటు పక్కన పెట్టుకోవాలి. తర్వాత ఒక గిన్నెలోకి పచ్చి శెనగపప్పుని తీసుకుని శుభ్రంగా కడిగి అంగుళం పైన వరకు నీళ్లు పోసి స్టవ్ మీద పెట్టి ఉడికించాలి. పప్పు చేతితో పట్టుకుని ఒత్తితో మెత్తగా ఉండాలి. అంత వరకు ఉడికించుకోవాలి. అదే ప్రెషర్ కుక్కర్‌లో అయితే ఒక విజిల్ వచ్చే వరకు ఉడికించి వెంటనే దించుకోవాలి. అందులో నీళ్ల వార్చేసి పప్పును పక్కన పెట్టుకోవాలి. తర్వాత జీడి పప్పు, బాదం, పల్లీ, పిస్తా పప్పులను దోరగా వేయించి మిక్సీలో వేసి పొడి చేసుకోవాలి. యాలకులను కూడా పొడి చేసి, పొడులన్నింటినీ బాగా కలుపుకోవాలి. ఉడికించి పెట్టుకున్న పచ్చి శెనగ పప్పును కూడా మిక్సీలో వేసి పొడి పక్కకు పెట్టుకోవాలి. తర్వాత ఒక బాణలిలో బెల్లం తురుము, నీళ్ళు పోసి మరిగించాలి. మరగడం మొదలవగానే తయారు చేసి పెట్టుకున్న పప్పుల మిశ్రమాన్ని, పప్పును కూడా వేసి బాగా కలపాలి. మిశ్రమం గట్టిగా ముద్దలా అవగానే స్టవ్ ఆఫ్ చేసి పక్కన పెట్టుకోవాలి. కాస్త చల్లారక మిశ్రమాన్ని చిన్న చిన్న ఉండలుగా చేసుకుని పిండి మధ్యలో ఉంచి చపాతీ లా ఒత్తుకోవాలి. పెనంపై నెయ్యి వేస్తూ రెండు వైపులా సమంగా కాల్చుకోవాలి. కాల్చిన తర్వాత ప్లేట్‌లోకి తీసుకుని మళ్ళీ పైన కొద్దిగా నెయ్యి రాయాలి. అంతే డ్రైఫ్రూట్స్ బొబ్బట్లు రెడీ.

లడ్డూ



కావాల్సిన పదార్థాలు : నెయ్యి - ఒక టేబుల్ స్పూన్, గోంధ్ - ఒక టేబుల్ స్పూన్, జీడిపప్పు పలుకులు - పావు కప్పు, బాదం పలుకులు - పావు కప్పు, పిస్తా పలుకులు - పావు కప్పు, కర్బూజ గింజలు - పావు కప్పు, గసగసాలు - ఒక టేబుల్ స్పూన్, ఎండు కొబ్బరి పొడి - పావు కప్పు, పండు ఖర్జూరాలు - ఒక కప్పు, యాలకుల పొడి - అర టీ స్పూన్, జాజికాయ పొడి - పావు టీ స్పూన్.

తయారు చేసే విధానం : ముందుగా ఒక కళాయిలో నెయ్యి వేసి వేడి చేయాలి. నెయ్యి వేడయ్యాక గోంద్‌ను వేసి వేయించాలి. తర్వాత దీనిని రోట్లోకి తీసుకుని మెత్తగా దంచుకోవాలి. తర్వాత అదే కళాయిలో మరో టీస్పూన్ నెయ్యి వేసి వేడి చేయాలి. నెయ్యి వేడయ్యాక జీడిపప్పు వేసి వేయించి ప్లేట్‌లోకి తీసుకోవాలి. అదే కళాయిలో బాదం పప్పు, పిస్తాపప్పు, కర్బూజ గింజలు వేసి వేయించి ప్లేట్‌లోకి తీసుకోవాలి. తర్వాత అదే కళాయిలో గసగసాలను, ఎండు కొబ్బరి పొడిని విడివిడిగా వేయించి ప్లేట్‌లోకి తీసుకోవాలి. మిక్సి జార్‌లోకి ఖర్జూరాలను వేసి పేస్ట్ లాగా చేసుకోవాలి. తర్వాత కళాయిలో ఒక టేబుల్ స్పూన్ నెయ్యి వేసి వేడి చేయాలి. వేడయ్యాక వేయించిన పదార్థాలతో పాటు పొడిగా చేసుకున్న గోంధ్‌ను కూడా వేసుకోవాలి. ఇందులోనే యాలకుల పొడి, జాజికాయ పొడి వేసి అంతా కలిసేలా ఒక నిమిషం పాటు బాగా కలుపుకుని స్టవ్ ఆఫ్ చేసుకోవాలి. ఈ మిశ్రమం గోరు వెచ్చగా అయిన తర్వాత చేతికి నెయ్యి రాసుకుంటూ లడ్డూలను చుట్టుకోవాలి. ఈ లడ్డూలు ఆరిన తర్వాత గాలి తగలకుండా నిల్వ చేసుకోవాలి.



క్యారెట్లు ఎలా ఇవ్వాలో తెలుసా?

ఏడాదిలోపు పిల్లలకు పౌష్టికాహారం ఎలా ఇవ్వాలనేది తల్లులకు పెద్ద సవాలు.. పాలతో పాటు శిశువుకు ఏ ఆరోగ్యకరమైన ఆహారం ఇవ్వాలనే ఆలోచన ఎప్పటికీ ఉంటూనే ఉంటుంది. మరీ ముఖ్యంగా ఐదు ఆరు నెలల శిశువుకు ఎలాంటి ఆహారం ఇవ్వాలో అని సతమతం అవుతుంటారు. పౌష్టికాహారాన్ని పిల్లలు ఇష్టపడి తినేలా చూసుకోవడం కూడా ముఖ్యమే. బీటా కెరోటిన్ అధికంగా ఉండే క్యారెట్లు శిశువుకు పోషకాలనిచ్చే ఆహారం. అయితే పిల్లలకు క్యారెట్‌ను ఎలా ఇవ్వాలో తెలుసుకుందాం..

పిల్లలకు ఆహారం ఇవ్వడం ప్రారంభించినప్పుడు క్యారెట్‌తో ప్రారంభించవచ్చు. మంచి సేంద్రీయ క్యారెట్లను ఎంచుకోవాలి. చల్లటి నీటిలో బాగా కడగాలి. తొక్కలను తీసివేసి చిన్న ముక్కలుగా కోయండి. తర్వాత, వాటిని నీటిలో వేసి మరిగించాలి. కనీసం 10 నుండి 15 నిమిషాలు బాగా మెత్తగా ఉడికించాలి. బయటకు తీసి ఫిల్టర్ చేసిన చల్లటి నీటిలో కొద్దిసేపు ఉంచాలి. క్యారెట్లు మెత్తని పేస్టులా చేసుకోవాలి. అవసరాన్ని బట్టి నీటిని ఉపయోగించుకోవచ్చు. ఈ మిశ్రమాన్ని కొద్దికొద్దిగా పిల్లలకు ఇస్తూ ఉండాలి. మెల్లిగా క్యారెట్లు తినడం ప్రారంభమైతే, తర్వాత ఇతర కూరగాయలతో కలిపి ఆహారంగా ఇవ్వవచ్చు. ఇతర కూరగాయలలో బ్రోకలీ, గ్రీన్ బీన్స్, ఆపిల్, దోసకాయలు, ఆలూ, మోరం గడ్డ, బ్రౌన్ రైస్, చిక్కుళ్ళు, మాంసం, చికెన్ వంటివి పిల్లలకు బలవర్ధకమైన ఆహారమే.

వైద్యుని సలహా

పిల్లలకు ఏదైనా ఆహారం ఇచ్చే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది. కొంతమంది పిల్లలకు అలెర్జీ సంబంధిత సమస్యలు ఉంటే, వారికి క్యారెట్, బీట్‌రూట్ లేదా పాలకూర వంటి ఆహారాన్ని ఇవ్వకూడదని వైద్యులు సూచిస్తున్నారు.

హస్తం దూకుడు

(మొదటిపేజీ తరువాయి)

తెలిసింది. అందుకు అంగీకరించిన నేతలు...ఈనెల 25న ఢిల్లీలో రాహుల్‌గాంధీతో భేటీ కానున్నారు. అన్ని విషయాలు కూలంకుషంగా చర్చించనున్నారు. జులై 2న ఖమ్మంలో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నారు. ఆ సభకు రాహుల్‌గాంధీ హాజరుకానున్నారు. ఆ వేదిక మీదనే పొంగులేటి, జూపల్లి, దామోదరరెడ్డితోపాటు చాలా మంది నేతలు కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారని ప్రచారం సాగుతోంది.

కేసీఆర్ వ్యతిరేక రాజకీయ పునరేకీకరణ: రేవంత్‌రెడ్డి

తెలంగాణ ప్రజల ఆశలను సీఎం కేసీఆర్ కాలరాశారని టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి విమర్శించారు. కేసీఆర్ వ్యతిరేక రాజకీయ పునరేకీకరణ దిశగా పలువురు నేతలను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్టు చెప్పారు. బుధవారం హైదరాబాద్‌లోని మాజీ ఎంపీ పొంగులేటి నివాసానికి రేవంత్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జి. చిన్నారెడ్డి, మల్లు రవి తదితరులు వెళ్లారు. పొంగులేటి, అతని మిత్రబందం కాంగ్రెస్ పార్టీలో చేరాలని ఆహ్వానించారు. అనంతరం రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ పొంగులేటితోపాటు ఇతర నేతల చేరిక, కలయిక తెలంగాణకు ఉజ్వల భవిష్యత్తును ఇస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ పరితపించారని గుర్తు చేశారు. తెలంగాణ జాతిపితగా ఆయన్ను నాలుగు కోట్ల మంది గౌరవించుకున్నారని తెలిపారు. తొలి,మలిదశ ఉద్యమంలో ఆయన క్రియాశీలపాత్ర పోషించారని పేర్కొన్నారు. ఆయన ఆశించిన ఫలితాలు దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ కుటుంబం కోసం తెలంగాణ వనరులను కబ్జా చేశారని విమర్శించారు. రాష్ట్రాన్ని రాజకీయ ప్రయోగశాలగా మార్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో రాజకీయ పరిణామాలపై పార్టీ అధిష్టానంతో చర్చిస్తామన్నారు. త్వరలో కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్ గాంధీతో సమావేశమవుతామన్నారు. ఖమ్మంలో కనీవిని ఎరుగని రీతిలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని ఈసందర్భంగా రేవంత్ వివరించారు. పాలమూరు జిల్లా అభివద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. ఈ జిల్లా అభివృద్ధి కోసం మాజీ మంత్రి జూపల్లి కష్ణారావు, గుర్‌నాథ్ రెడ్డి, దామోదర్ రెడ్డి గతంలో బీఆర్ఎస్‌లో చేరారనీ, తొమ్మిదేండ్లు గడిచినా కేసీఆర్ పాలమూరు జిల్లాను అభివృద్ధి చేయలేదని విమర్శించారు. అందుకే వారంతా కేసీఆర్‌పై తిరుగుబావుటా ఎగరేశారని తెలిపారు. తెలంగాణలో 17 పార్లమెంట్ స్థానాలు గెలిపించి కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని క్రియాశీలకంగా చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు.

కేసీఆర్ రాష్ట్రాన్ని పాలించే అర్హత కోల్పోయారు : జూపల్లి

కాంగ్రెస్ నేతలు నన్ను పార్టీలోకి రావాలని ఆహ్వానించారని మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు. వారి ఆహ్వానంపై తమ నేతలతో చర్చిస్తానన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని పాలించే అర్హత కేసీఆర్ కోల్పోయారని విమర్శించారు. అమరుల ఆకాంక్షలు నెరవేరలేదన్నారు. ప్రజలను మభ్యపెట్టే పథకాలను సీఎం తీసుకువస్తున్నారని విమర్శించారు. తెలంగాణను వ్యతిరేకించే వారితో కేసీఆర్ దోస్తీ చేస్తున్నారని ఆరోపించారు. పాలమూరు ప్రాజెక్టు ఏమైంది? అని ప్రశ్నించారు. పైసల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని ఆరోపించారు.

మూడు, నాలుగు రోజుల్లో చేరికపై ప్రకటన : పొంగులేటి

కాంగ్రెస్‌లో చేరికపై మూడు, నాలుగు రోజుల్లో ప్రకటన చేస్తామని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రజల కోసం అందరం ఏకమవుతున్నామని ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీలో చేరాలని రేవంత్‌రెడ్డి ఆహ్వానించినట్టు చెప్పారు. ఉద్యమకారులు, ప్రజలు, కళాకారులు, కవులతో ఇప్పటికే చర్చలు జరిపినట్టు తెలిపారు. కొద్దిరోజుల్లోనే పూర్తి వివరాలను ప్రకటిస్తామన్నారు. ఆరునెలల నుంచి పరిస్థితులను గమనిస్తున్నట్టు తెలిపారు. తెలంగాణ వచ్చాక ప్రజల కలలు సాకారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

రేవంత్ సమక్షంలో పలువురు నేతల చేరిక

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన నేతలు కాంగ్రెస్‌లో చేరారు. నిర్మల్, కొడంగల్, గజ్వేల్, మానకొండూరు నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్‌లో చేరికలు జరిగాయి. మానకొండూరు నుంచి సర్పంచులు, గన్నేరువరం ఎంపీటీసీ, ఖాసీంపేట ఉపసర్పంచ్, పలువురు కార్యకర్తలు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ కారుడు మాజీ ఎంపీ ఆర్. సురేందర్ రెడ్డి తన భవిష్యత్తు కార్యాచరణపై నాయకులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, నాయకులు బలరాం నాయక్, చిన్నారెడ్డి, మల్లు రవి, వేం నరేందర్‌రెడ్డి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, శివసేనారెడ్డి, డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి, అనిల్‌కుమార్‌యాదవ్, ఫహీంఖురేషి, చరణ్ యాదవ్ తదితరులు ఉన్నారు.

ఇథనాల్ ఉత్పత్తికి పేదల బియ్యం

(మొదటిపేజీ తరువాయి)

ఉంటుంది. గత కొన్ని సంవత్సరాలుగా పీడీఎస్, సంక్షేమ పథకాల కోసం అవసరమైన దాని కంటే ప్రభుత్వం ఎక్కువగానే ఆహార ధాన్యాలను సేకరిస్తోంది. ఈ సంవత్సరం జూన్ 1వ తేదీ నాటికి కేంద్రం వద్ద 41.4 మెట్రిక్ టన్నుల బియ్యం, 31.4 టన్నుల గోధుమల నిల్వ ఉంది.

ఓఎంఎస్ఎస్ ఎందుకు?

ఆహార ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడమే ఓఎంఎస్ఎస్ ఉద్దేశం. కేంద్రం వద్ద నిల్వ ఉన్న అదనపు ఆహార ధాన్యాలను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు ఎఫ్‌సీఐ విక్రయించవచ్చు. నిబంధనల కంటే కేంద్రం వద్ద ఎక్కువ నిల్వలు ఉన్నప్పుడు వాటిని తగ్గించుకునేందుకు ఓఎంఎస్ఎస్‌ను అమలు చేస్తారు.

ఇలాంటి పరిస్థితులలో కేంద్రం సాధారణంగా రాష్ట్రాలకు అదనపు నిల్వల విక్రయాన్ని స్వాగతిస్తుంది. ఎందుకంటే ఎస్ఎఫ్ఎస్‌ఏ కింద తనకు కేటాయించిన ఆహార ధాన్యాలకు చెల్లించిన ధర కంటే ఓఎంఎస్ఎస్ కింద చెల్లించే ధరే ఎక్కువగా ఉంటుంది. ఉదాహరణకు ఈ సంవత్సరం మే 24 నుండి రాష్ట్ర ప్రభుత్వాలు ఓఎంఎస్ఎస్ కింద క్వింటాలుకు రూ.3,400 చొప్పున 1.16 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలు కొనుగోలు చేశాయి. ఇందులో ఒక్క కర్నాటక రాష్ట్రమే 1.12 లక్షల మెట్రిక్ టన్నులు తీసుకుంది.

దిగుమతులను తగ్గించేందుకే : కేంద్రం

భారత ఇంధన అవసరాలలో 86% దిగుమతుల పైనే ఆధారపడి ఉన్నాయి. దిగుమతులపై ఆధారపడకుండా ఉండేందుకు ఇథనాల్ ఉత్పత్తి, వినియోగంపైన ప్రభుత్వం దృష్టి సారించింది. దేశీయంగా ఇథనాల్‌ను ఉత్పత్తి చేయాలంటే చెరకు, మొక్కజొన్న, బియ్యం ఉత్పత్తులను పెంచాల్సిన అవసరం ఉంది. అందుకే ఎఫ్‌సీఐ విక్రయించే బియ్యాన్ని ఇథనాల్ ఉత్పత్తి కోసం ప్రభుత్వం కేటాయిస్తోంది. ఇథనాల్‌ను ఉత్పత్తి చేసే డిస్టిలరీలకు బియ్యమే ప్రధాన వనరు. ఇథనాల్‌కు క్వింటాలుకు రూ.2,000 ధరగా ప్రభుత్వం నిర్ణయించింది. ఓఎంఎస్ఎస్ కింద రాష్ట్ర ప్రభుత్వాలకు నిర్ణయించిన రూ.3,400 కంటే ఇది చాలా తక్కువ. నీతి ఆయోగ్ కింద నిపుణుల కమిటీ రూపొందించిన డాక్యుమెంట్ ఆధారంగానే ఇథనాల్ ఉత్పత్తి కోసం బియ్యం కేటాయించాలన్న విధానాన్ని రూపొందించారు.

కేంద్రం వద్ద ప్రతి ఏటా 30.9 మిలియన్ టన్నుల బియ్యం అదనంగా నిల్వ ఉంటోందని నీతి ఆయోగ్ డాక్యుమెంట్ తెలిపింది. 2020-21లో 1.06 మెట్రిక్ టన్నులు, ఈ సంవత్సరం 1.5 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఇథనాల్ ఉత్పత్తి కోసం కేంద్రం కేటాయించింది.

త్వరలో జిల్లాస్థాయిలో సంయుక్త సమావేశాలు

(మొదటిపేజీ తరువాయి)

సుమారు రెండు గంటల పాటు చర్చించారు. అనంతరం సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్‌లో ఏప్రిల్ తొమ్మిదో తేదీన నిర్వహించిన సీపీఐ, సీపీఐ(ఎం)ల ఉమ్మడి సమావేశం విజయవంతమైందని తెలిపారు. ఆ ఒరవడిని క్షేత్రస్థాయిలో మరింత ముందుకు తీసుకెళ్లాలని సమావేశం భావించిందని పేర్కొన్నారు. అందులో భాగంగా జిల్లా స్థాయిలో కూడా ఉభయ కమ్యూనిస్టు పార్టీల ఉమ్మడి సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించామని వివరించారు. అసెంబ్లీలో కమ్యూనిస్టు పార్టీల ప్రాతినిధ్యం లేని లోటు స్పష్టంగా కనపడుతున్నదనే అభిప్రాయం పేద ప్రజలు, ప్రగతిశీల, అభ్యుదయ శక్తులు భావిస్తున్నాయని తెలిపారు. అసెంబ్లీలో కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం ఉండాలంటూ వారు కోరుకుంటున్న విషయం



చర్చకు వచ్చిందని పేర్కొన్నారు. అందుకే రాష్ట్రంలోని కమ్యూనిస్టులు బలంగా ఉన్న నియోజకవర్గాలపై కేంద్రీకరించి పనిచేయాలని నిర్ణయించామని వివరించారు. ఆయా నియోజకవర్గాల్లో జోనల్, బూత్ స్థాయి కమిటీలను సంయుక్తంగా ఏర్పాటు చేయాలని ఉభయ పార్టీల సమావేశం నిర్ణయించిందని తెలిపారు. దాంతోపాటు పోడు భూములు, ఇతర ప్రజా సమస్యలపై ఉమ్మడిగా ఉద్యమాలను నిర్మిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీజేపీకి అవకాశం లేకుండా చేసేందుకు చొరవ చూపి మరింత దృఢంగా పనిచేయాల్సిన అవసరముందని వివరించారు. బీజేపీ వ్యతిరేక శక్తులను కూడగట్టాల్సిన బాధ్యత బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావుపైన ఉన్నదని సమావేశం అభిప్రాయపడిందని తెలిపారు.

హుస్సేన్‌సాగర్ తీరాన నేడు అమరదీపం ఆవిష్కరణ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్ నడిబొడ్డున యావత్ తెలంగాణ సమాజం గర్వించే మరో అద్భుత ఘట్టం ఆవిష్కృతం కానున్నది. రాష్ట్ర సాధన కోసం తెలంగాణ బిడ్డలు చేసిన త్యాగాల స్ఫూర్తి నిత్యం ప్రజ్వరిల్లేలా, వారి ఆశయాలు ప్రజలకు నిత్యం స్ఫురణకొచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం హుస్సేన్‌సాగర్ తీరాన నిర్మించిన 'అమర దీపం' ప్రతి రోజూ దేదీప్యమానమై వెలగనున్నది. నేడు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ చేతులమీదుగా 'తెలంగాణ అమరవీరుల స్మారకం-అమర దీపం' ప్రజ్వలన చేయనున్నారు. ఈ మేరకు సీఎం కార్యాలయం బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది.

అమరుల స్మారక భవనం వివరాలు..

హుస్సేన్‌సాగర్ తీరాన 3.29 ఎకరాల్లో రూ.177.50కోట్లతో ఆరు అంతస్తుల్లో రాష్ట్ర ప్రభుత్వం అమరుల జ్యోతిని రూపొందించింది. లుంబినీ పార్కు సమీపంలో ప్రభుత్వ స్థలాన్ని ఇందుకోసం కేటాయించింది. 26,800 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ప్రమిద ఆకారంలో అమరవీరుల స్మారక భవనాన్ని నిర్మించారు. ఒక వైపు 26మీటర్ల ఎత్తు, మరోవైపు 18మీటర్ల ఎత్తుతో మొత్తం గ్రౌండ్ లెవల్‌లో 45మీటర్ల ఎత్తులో దీపం ప్రకాశిస్తూ ఉంటుంది. స్మారక భవనం నిర్మాణానికి మొత్తం 1600 మెట్రిక్ టన్నుల స్టెయిన్‌లెస్ స్టీల్‌ను వినియోగించారు.

తగ్గుతున్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు



న్యూఢిల్లీ : తాజా గణాంకాల ప్రకారం కేంద్ర ప్రభుత్వంలో పౌర ఉద్యోగాలు చేస్తున్న వారి సంఖ్య 30.13 లక్షలు. 2010 తర్వాత పౌర ఉద్యోగుల సంఖ్య ఇంత కనిష్ట స్థాయిలో ఉండడం ఇదే మొదటిసారి. ప్రస్తుతం కేంద్రంలో మంజూరై ఉన్న పోస్టుల సంఖ్య 39.77 లక్షలు. గత మూడు సంవత్సరాలలో మంజూరైన పోస్టుల సంఖ్యను పరిశీలిస్తే ఇది కూడా చాలా తక్కువే. ప్రస్తుతం 9.64 లక్షల కేంద్ర ప్రభుత్వోద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన వ్యయ విభాగం విడుదల చేసిన వార్షిక నివేదికలో ఈ వివరాలను పొందుపర్చారు. 2021 మార్చి, 2022 మార్చి మధ్య కాలంలో మంజూరైన పోస్టుల సంఖ్య 40.35 లక్షల నుండి 39.77 లక్షలకు తగ్గిపోయింది. గ్రూప్ సీ పోస్టుల సంఖ్యను తగ్గించడమే దీనికి కారణం. ఇదే కాలంలో ఉద్యోగుల సంఖ్య కూడా 30.56 లక్షల నుండి 30.13 లక్షలకు తగ్గిపోయింది. రైల్వేలు, రక్షణ (పౌర), హోం వ్యవహారాలు, తపాలా, రెవెన్యూ శాఖలలో ఉద్యోగాల మంజూరు, ఉద్యోగుల సంఖ్య తక్కువగానే ఉంది.

భారత్‌లో ప్రజాస్వామ్యంపై చర్చించండి

(మొదటిపేజీ తరువాయి)

జరిపే చర్చల సందర్భంగా ఈ విషయాన్ని కూడా ప్రస్తావించాలని వారు దేశాధ్యక్షుడు జో బైడెన్‌ను కోరారు. ఈ మేరకు అమెరికా కాంగ్రెస్‌కు చెందిన 75 మంది డెమొక్రటిక్ సభ్యులు ఆయనకు లేఖ రాశారు. గత తొమ్మిది సంవత్సరాల కాలంలో మోడీ అమెరికాలో ఐదు సార్లు పర్యటించినప్పటికీ పూర్తి స్థాయిలో దౌత్యపరమైన ప్రొటోకాల్ లభించడం ఇదే మొదటిసారి.

'అమెరికా, భారత్ మధ్య బలమైన సంబంధాలు కొనసాగాలని మేము కూడా కోరుకుంటున్నాము. అయితే స్నేహితులు కూడా తమ మధ్య నెలకొన్న విభేదాలను హుందాగా, సూటిగా చర్చించుకోవచ్చు. రెండు దేశాల మధ్య పరస్పర ప్రయోజనాలున్న అంశాలతో పాటు ఆందోళన కలిగించే విషయాలను కూడా ప్రస్తావించండి' అని ఆ లేఖలో వారు కోరారు. సెనెటర్ క్రిస్ వాన్ హాలెన్, చట్టసభ ప్రతినిధి ప్రమీలా జయపాల్ నాయకత్వంలో ప్రతినిధులు ఈ లేఖ రాశారు. దీనిపై 18 మంది సెనెటర్లు, 57 మంది ప్రతినిధిసభ సభ్యులు సంతకాలు చేశారు. వీరిలో అమెరికా అధ్యక్ష పదవికి జరిగే ఎన్నికలలో డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థిత్వాన్ని ఆశిస్తున్న సెనెటర్లు బెర్నీ శాండర్స్, ఎలిజబెత్ వారెన్ కూడా ఉన్నారు. కాగా తన పర్యటనపై అమెరికా కాంగ్రెస్ ప్రతినిధులు, పలువురు నాయకులు ఎంతో ఆసక్తి చూపుతున్నారంటూ అంతకుముందు మోడీ ట్వీట్ చేశారు. అయితే భారత్‌లో రాజకీయ ప్రత్యర్థులు, మైనారిటీలు, పౌర సమాజ సభ్యులపై జరుగుతున్న వేధింపులపై వ్యక్తమవుతున్న ఆందోళనను వాల్‌స్ట్రీట్ జర్నల్ పత్రిక ఆయన దృష్టికి తేగా స్పందించేందుకు నిరాకరించారు.

మానవ హక్కులు, పత్రికా స్వేచ్ఛ, మతపరమైన స్వేచ్ఛ వంటి అంశాలను బైడెన్ గౌరవిస్తారని కాంగ్రెస్ ప్రతినిధులు ఆ లేఖలో గుర్తు చేశారు. ప్రపంచ వేదికపై ఈ విలువలను విశ్వసనీయతతో ముందుకు తీసికెళ్లాలంటే వాటిని స్నేహితులతో పాటు శత్రువులకూ సమానంగా వర్తింపజేయాలని తెలిపారు. అమెరికాలోనూ ఇవే సూత్రాలను పాటిస్తున్నామని పేర్కొన్నారు. భారత్‌లో మతపరమైన అసహనం పెరుగుతోందని, పౌర సమాజాలు, పాత్రికేయులను లక్ష్యంగా చేసుకొని వేధింపులకు పాల్పడుతున్నారని, పత్రికా స్వేచ్ఛ పైన, ఇంటర్నెట్ పైన ఆంక్షలు పెరుగుతున్నాయని వారు వివరించారు. ఈ సందర్భంగా వారు భారత్‌లో నెలకొన్న పరిస్థితులపై అమెరికా విదేశాంగ శాఖ ఇచ్చిన వార్షిక నివేదికలను ప్రస్తావించారు.

'మేము ఏ భారతీయ రాజకీయ నాయకుడికి కానీ, పార్టీకి కానీ మద్దతు ఇవ్వడం లేదు. దానిపై అక్కడి ప్రజలే నిర్ణయం తీసుకుంటారు. అయితే అమెరికా విదేశాంగ విధానంలో కీలకంగా ఉన్న ముఖ్యమైన సూత్రాలకు మేము మద్దతు ఇవ్వాల్సి ఉంటుంది. ఘనమైన రెండు దేశాల మధ్య విజయవంతమైన, బలమైన, దీర్ఘకాలిక సంబంధాలు నెలకొనాలంటే అనేక అంశాలపై మోడీతో చర్చించడం చాలా అవసరం' అని వారు ఆ లేఖలో కోరారు. కాగా మోడీతో మానవ హక్కుల ఉల్లంఘనలపై చర్చించాలని అంతర్జాతీయ మతస్వేచ్ఛకు సంబంధించిన అమెరికా కమిషన్ దేశాధ్యక్షుడు బైడెన్‌ను కోరింది. రెండు దేశాల మధ్య చర్చకు వచ్చే ద్వైపాక్షిక అంశాలలో మత స్వేచ్ఛను కూడా చేర్చాలని ఓ ప్రకటనలో సూచించింది.

మోడీ ప్రసంగాన్ని బహిష్కరిస్తాం

కాంగ్రెస్ ఉభయసభలను ఉద్దేశించి మోడీ చేసే ప్రసంగాన్ని తాను బహిష్కరిస్తానంటూ డెమొక్రటిక్ సభ్యురాలు రషీదా తాలిబ్ ట్వీట్ చేశారు. అమెరికా రాజధానిలో మోడీకి వేదిక కల్పించడం సిగ్గుచేటని ఆమె మండిపడ్డారు. మానవ హక్కుల ఉల్లంఘనలు, ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలు, ముస్లింలు-మైనారిటీలు లక్ష్యంగా జరుగుతున్న దాడులు, జర్నలిస్టులపై ఆంక్షలు వంటి విషయాలలో మోడీకి సుదీర్ఘ చరిత్ర ఉన్నదని ఎద్దేవా చేశారు. ఇవి ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు.

కాంగ్రెస్‌కు చెందిన మరో సభ్యురాలు ఇల్హాన్ ఒమర్ కూడా తాను మోడీ ప్రసంగ కార్యక్రమానికి హాజరు కావడం లేదంటూ ట్వీట్ చేశారు. 'మోడీ ప్రభుత్వం మైనారిటీలను అణచివేస్తోంది. హింసకు పాల్పడుతున్న హిందూ జాతీయవాద గ్రూపులకు మద్దతు ఇస్తోంది. పాత్రికేయులను, హక్కుల కార్యకర్తలను లక్ష్యంగా చేసుకొని వేధిస్తోంది' అని ఆమె తెలిపారు. అణచివేతలు, హింస విషయంలో ప్రధాని మోడీకి ఉన్న రికార్డుపై మానవ హక్కుల సంఘాలతో చర్చిస్తానని ఆమె అన్నారు.

చిత్ర, టీవీ పరిశ్రమలకు సంపూర్ణ సహకారం

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-కల్చరల్

చిత్ర పరిశ్రమకు, టివి రంగానికి కుల, మత ప్రాంత భేదాలు ఉండవని, వాటి అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ సంపూర్ణ సహకారం అందిస్తున్నారని సినిమాటోగ్రఫీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే కరెంట్ ఉండదని, నీటి కొరత అని, సినిమా పరిశ్రమకు ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడతాయని అప్పట్లో విష ప్రచారం చేశారని.. అవన్నీ నిజం కాదని రుజువైందని చెప్పారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం హైదరాబాద్ రవీంద్రభారతి ప్రధాన వేదికపై రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థ నిర్వహణలో నృత్య సంగీత కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ.. ప్రతి ఏడాదీ ఐదు వేల సినిమా షూటింగ్స్ అవుతున్నాయని, బాలీవుడ్, హాలీవుడ్ సినిమాలకు కూడా రామోజీ ఫిల్మ్ సిటీ వేదిక అయిందని చెప్పారు. సినిమా టికెట్ ధరల విషయంలోనూ, షోల విషయంలోనూ సీఎం సానుకూలంగా స్పందిస్తున్నారని వివరించారు. హైదరాబాద్ నగరం వాతావరణం, శాంతి భద్రతలు, అన్ని సంస్కృతులకు అనుకూలమని, వేల మంది టివి, చిత్ర పరిశ్రమలో ఉపాధి పొందుతున్నారని తెలిపారు. వారిలో అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేస్తామని చెప్పారు. చిత్రపురిని మరింత అభివృద్ధి చేయటంతోపాటు ఎన్నికల తరువాత అర్హులకు ఇండ్లు కేటాయిస్తామని తెలిపారు. ఎఫ్‌డీసి ఎండీ అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్ ఐటీకి, వైద్యానికి కేంద్రంగా ఉందని, ఇటీవల సాధించిన ఆస్కార్ అవార్డ్‌తో విశ్వపటంలో హైదరాబాద్ చిత్ర పరిశ్రమ నిలిచిందన్నారు. ఎఫ్‌డీసి చైర్మెన్ అనిల్ కూర్మాచలం మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో టివి, సినీ కళాకారులతో కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. సినీ, టీవీ పరిశ్రమకు చెందిన వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. నాగ బాల సురేష్‌కుమార్ నిర్వహణలో పలు కళా ప్రదర్శనలు జరిగాయి. నటుడు లోహిత్ వ్యాఖ్యానం ఆకట్టుకుంది.

అక్రమ రవాణలో కాపాడిన పిల్లల రక్షణకు చర్యలు తీసుకోవాలి : హైకోర్టు

నవతెలంగాణ-హైదరాబాద్

రాష్ట్రంలో మానవ అక్రమ రవాణాను అరికట్టి బాలలను కాపాడిన తర్వాత వాళ్లకు తగిన రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. నిత్యం పెరిగిపోతున్న మానవ అక్రమ రవాణాపై తీవ్ర ఆందోళన తెలిపింది. మానవ అక్రమ రవాణా, అనాథ పిల్లల సంరక్షణ కేంద్రాలపై దాఖలైన పలు పిల్స్‌ను చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ తుకారాంజీలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం బుధవారం మరోసారి విచారణ చేపట్టింది. పలు హోమ్స్‌లో కనీస మౌలిక సదుపాయాలు లేవని న్యాయసేవాధికార సంస్థ నివేదిక అందజేసింది. మానవ అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని పిటిషనర్ లాయర్ చెప్పారు. ఉమ్మడి ఏపీలో శిశు సంక్షేమ కేంద్రాలను తనిఖీకి కమిటీని 2014లో నియమించిందని దాని ప్రకారం చర్యల్లేవని న్యాయవాది ఎల్.రవిచందర్ చెప్పారు. నివారణ చర్యలను సూచించాలని అమికస్‌క్యూరీ డి.ప్రకాశ్‌రెడ్డిని కోరిన హైకోర్టు విచారణను జూలై 20కి వాయిదా వేసింది.

టీడీపీలో కొనసాగుతున్న నియామకాలు

నవతెలంగాణ-హైదరాబాద్



తెలుగుదేశం పార్టీ సంస్థాగత నిర్మాణ ప్రక్రియలో భాగంగా మరో మూడు పార్లమెంటు నియోజక వర్గాలకు పార్టీ అధ్యక్షులను ఆ పార్టీ తెలంగాణ శాఖ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ నియమించారు. హైదరాబాద్ పార్లమెంటు నియోజవర్గం అధ్యక్షులుగా అలీ మస్కతి, సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షులుగా పి.సాయిబాబా, పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షులుగా బి.సంజయ్‌కుమార్‌ను నియమిస్తూ నియామక ఉత్తర్వులు జారీచేశారు. బుధవారం ఎన్టీఆర్ భవన్లో హైదరాబాద్, సికింద్రాబాద్, పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గాల ముఖ్య నాయకులతో జ్ఞానేశ్వర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ సంస్థాగత నిర్మాణం, కార్యక్రమాల అమలు, నాయకులు పనితీరుతో పాటు ఆయా నియోజకవర్గాల వారీగా పార్టీ స్థితిగతులపై నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా పార్లమెంటు, ఇతర స్థానిక కమిటీల నియామకంపై అభిప్రాయాలు తీసుకొన్నారు.

తెలంగాణలో గద్దర్ ప్రజా పార్టీ



న్యూఢిల్లీ : తెలంగాణలో తెరపైకి మరో రాజకీయ పార్టీ రానుంది. ప్రజా గాయకుడు గద్దర్ నేతృత్వంలో 'గద్దర్ ప్రజా పార్టీ' పేరుతో కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటుచేయనున్నారు. పార్టీ రిజిస్ట్రేషన్ కోసం ఢిల్లీలోని కేంద్ర ఎన్నికల సంఘం అధికారులను ఆయన బుధవారం కలిశారు. గద్దర్ ప్రజా పార్టీ పేరుతో కేంద్ర ఎన్నికల సంఘానికి దరఖాస్తు చేశారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ నెలరోజుల్లో పూర్తికానుంది. ఈ సందర్భంగా గద్దర్ మీడియాతో మాట్లాడుతూ తాను వ్యక్తిగా ఉన్నప్పుడు కేసీఆర్‌పై పోటీ చేస్తానని చెప్పనని, తాను ఇప్పుడు ఎక్కడి నుంచి పోటీ చేయాలనేది పార్టీ నిర్ణయిస్తుందని అన్నారు. బంగారు తెలంగాణ చేస్తామని, పుచ్చి పోయిన తెలంగాణ చేశారని విమర్శించారు. సీఎం కేసీఆర్ విధానాలు తప్పనీ, ధరణి పేరుతో ముఖ్యమంత్రి భూములు మింగారని గద్దర్ విమర్శిం చారు. పదేండ్ల తెలంగాణలో ప్రజలు కోరుకున్న పరిపాలన అందలేదని, దొరల పరిపాలన సాగుతున్నదని దుయ్యబట్టారు. 77 ఏండ్ల వయసులో దోపిడీ పార్టీ పోవాలని ప్రజా పార్టీ పెట్టానన్నారు. ఓట్ల యుద్ధానికి సిద్ధం కావాలని పిలుపిచ్చారు. ఓటును బ్లాక్ మనీ నుంచి బయటకు తేవాలన్నారు. ఇప్పటి వరకు అజ్ఞాత వాసం నుంచి ప్రజలను చైతన్యం చేశానన్నారు. ఇక నుంచి పార్లమెంటరీ పంథాను నమ్ముకుని బయలుదేరానని, ఇది శాంతి యుద్ధం, ఓట్ల యుద్ధమని అన్నారు. పార్టీ నిర్మాణం కోసం గ్రామ గ్రామానికి వెళ్తానని స్పష్టం చేశారు. సచ్చే ముందు సత్యమే చెపుతున్నానని, తాను భావ విప్లవకారుడినని, ఐదేండ్లు అడవిలో ఉన్నానని చెప్పారు. ప్రజలకు స్వేచ్ఛ, నీరు, ఉద్యోగాలు కావాలని గద్దర్ అన్నారు. కాగా అంతకుముందు కేంద్ర ఎన్నికల సంఘం అధికారులను కలిసేముందు ఏపీ, తెలంగాణ భవన్‌లోని అంబేద్కర్ విగ్రహానికి గద్దర్ పూలమాలవేసి నివాళులర్పించారు.

అవకాశం ఇవ్వని మోడీ



మణిపూర్ ప్రతినిధి బృందాన్ని కలవకుండానే అమెరికా పర్యటనకు

- ఈ నెల 10 నుంచి ఢిల్లీలోనే ఉన్న బృందం.. అయినా ఫలించని ఎదురుచూపులు
- రాష్ట్రంలో సంక్షోభానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాలి
- పీఎంఓలో మెమోరాండం సమర్పించిన బృందం



న్యూఢిల్లీ : కేంద్ర, రాష్ట్ర బీజేపీ ప్రభుత్వ వైఫల్యాల కారణంగా ఈశాన్య రాష్ట్రం మణిపూర్ తీవ్ర అల్లర్లకు కేంద్ర బిందువైంది. నెలకు పైగానే కొనసాగుతున్న అల్లర్లు తీవ్ర రూపం దాల్చి హింసాత్మకంగా మారాయి. రాష్ట్రంలో పరిస్థితులు చేయి దాటాయి. దీంతో శాంతి భద్రతల పరిరక్షణకు కేంద్ర బలగాలను రంగంలోకి దింపాల్సిన పరిస్థితులూ ఏర్పడ్డాయి. అయితే, ఈ విషయంలో ప్రధాని మోడీ నోటి నుంచి ఇప్పటి వరకూ ఒక్క మాట కూడా వెలువడలేదు. దీంతో ప్రధాని తీరుపై ఇప్పటికే సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయంలో ప్రధానిని కలవాలని మణిపూర్ నుంచి పది పార్టీలకు చెందిన ప్రతినిధి బృందం ప్రయత్నించింది. ఆయనను కలవటం కోసం ఈ బృందం ఈ నెల 10 నుంచి దేశ రాజధానిలోనే ఉన్నది. కానీ, మోడీ మాత్రం మణిపూర్ ప్రతినిధి బృందానికి కలవడానికి అవకాశం ఇవ్వకుండానే అమెరికా పర్యటనకు బయలుదేరటం గమనార్హం. దీంతో మోడీ తీరుపై ఈ ప్రతినిధి బృందం అసంతృప్తిని వ్యక్తం చేసింది.

ప్రధానికి ఐదు నిమిషాల సమయం కూడా లేదా? : మాజీ సీఎం ఇబోబి సింగ్

మణిపూర్ అల్లర్లలకు ఆ రాష్ట్రంలో వంద మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. 60 వేల మందికి పైగా ప్రజలు నిరాశ్రయులయ్యారు. రాష్ట్రంలో ఇప్పటికీ శాంతియుత పరిస్థితులు పునరుద్ధరణ కాలేదు. ఇలాంటి తరుణంలో ఇక్కడి పరిస్థితిపై కలవడానికి మోడీ నిరాకరించటం పట్ల మణిపూర్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నాయకులు ఇబోబి సింగ్ ఆందోళన వ్యక్తం చేశారు. తమ పట్ల ఇలా ఉదాసీనంగా వ్యవహరించటం సరికాదన్నారు. తాము కోరుకున్నది సాధారణ స్థితిని పునరుద్ధరించటం మాత్రమే అని చెప్పారు. "మాకు విలువ లేదని మేము భావిస్తున్నాం. మేము దేనిని అడుక్కోవడానికి రాలేదు. మేము యాచకులం కాదు. మా ప్రజలు చనిపోతున్నారు. మా రాష్ట్రం కాలిపోతున్నది. మేము శాంతిని కోరుకుంటున్నాం. కానీ ప్రధానికి మా కోసం ఐదు నిమిషాల సమయం లేదు" అని ఆయన అన్నారు.

'మణిపూర్ సమస్యను జాతీయ సమస్యగా పరిగణించాలి'

'ఆదిపురుష్' చిత్ర డైలాగ్ రైటర్‌ను కలవడానికి 45 నిమిషాల సమయం కేటాయించిన ప్రధాని, మణిపూర్ సమస్యపై చర్చకు నిమిషాలు కేటాయించలేకపోవడం బీజేపీ వైఖరిని ప్రతిబింబించిందని కాంగ్రెస్ అధికార ప్రతినిధి అజోయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ రాజకీయాలు, సంక్షోభాన్ని ఎదుర్కోవడంలో రాష్ట్ర ప్రభుత్వ అసమర్థత ఫలితంగా రాష్ట్రంలో ఈ విపత్తు ఏర్పడిందనీ, దీనిని జాతీయ సమస్యగా పరిగణించాలని ఇబోబి సింగ్ తెలిపారు. ప్రధాని నిబద్ధత, దృఢ సంకల్పాన్ని ప్రదర్శించి ఉంటే, హింస 24 గంటల్లో ఆగిపోయేదని అన్నారు.

'పాలనా వైఫల్యం కారణంగానే ఈ సమస్య'

తాము చాలా నిరాశకు గురైనట్టు మరో సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి నిమాయ్ చంద్ లువాంగ్ అన్నారు. "మణిపూర్‌లో ప్రజలు సంతోషంగా లేరు. ప్రజలు ఇప్పుడు ముఖ్యమంత్రి బీరెన్‌సింగ్ ముఖాన్ని చూడాలని కోరుకోవటం లేదు. ఆయన వెళ్లాలి" అని లువాంగ్ తెలిపారు. ప్రతినిధి బృందంలోని ఇతర సభ్యులందరూ సంక్షోభానికి బీరెన్ సింగ్ కారణమని ఆరోపించారు.

హింసను అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

మోడీ అమెరికా పర్యటనకు వెళ్లిన తర్వాత ప్రతినిధి బృందం ప్రధాన మంత్రి కార్యాలయానికి వెళ్లి అధికారులకు మెమోరాండం సమర్పించింది. మే3న రాష్ట్రంలో మొదలైన ఇబ్బందుల వివరాలను ఇందులో పొందుపర్చింది. కేంద్రం, రాష్ట్రంలోని రెండు ప్రభుత్వాలు కొనసాగుతున్న హింసను అరికట్టటంలో విఫలమైనందున బాధ్యత వహించాలి అని పేర్కొన్నది. ప్రత్యేక అడ్మినిస్ట్రేషన్ యూనిట్ కోసం పది మంది కుకీ ఎమ్మెల్యేల డిమాండ్‌ను ప్రస్తావిస్తూ.. తాము దానిని వ్యతిరేకిస్తున్నామని వివరించింది.

రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పోయింది

- ప్రధానికి 9 మంది బీజేపీ ఎమ్మెల్యేల మెమోరాండం
- మణిపూర్ బీజేపీలో మరో అసమ్మతి సెగ

న్యూఢిల్లీ : బీరేన్ సింగ్ నేతృత్వంలోని ప్రభుత్వంపై రాష్ట్ర ప్రజలు పూర్తిగా విశ్వాసం కోల్పోయారని పేర్కొంటూ మణిపూర్‌కు చెందిన 9 మంది బీజేపీ ఎమ్మెల్యేలు ఆరోపించారు. ఈ విషయంలో ఇప్పటికే వారు ప్రధానికి ఐదు అంశాలపై మెమోరాండం సమర్పించారు. ప్రభుత్వంపై, పరిపాలనపై విశ్వాసం, నమ్మకం లేదని ఎమ్మెల్యేలు అందులో పేర్కొన్నారు.

ఈ మెమోరాండంపై తొమ్మిది మంది ఎమ్మెల్యేలు సంతకాలు చేశారు. వీరంతా మెయిటీ కమ్యూనిటీకి చెందినవారే కావటం గమనార్హం. కుకీ ఎమ్మెల్యేలు, మెయిటీ ఎమ్మెల్యేల మధ్య సమావేశం ఏర్పాటు చేయాలని వీరు అభ్యర్థించారు. మణిపూర్‌లోని అన్ని ప్రాంతాలలో ఏకరీతిలో కేంద్ర బలగాలను మోహరించాలని కోరారు.

అయితే, ప్రభుత్వ వైఫల్యమంటూ బీరేన్ సింగ్‌పై సొంత పార్టీ ఎమ్మెల్యేలే ఇలా ప్రధానికి మెమోరాండం అందించటం రాజకీయంగా తీవ్ర చర్చకు దారి తీసింది. ఇది మణిపూర్ బీజేపీలో అసమ్మతి సెగ మరొక ఎపిసోడ్‌గా రాజకీయ విశ్లేషకులు పరిగణిస్తున్నారు. బీరెన్‌సింగ్‌కు విధేయులుగా ఉన్న మెయిటీ వర్గానికి చెందిన 28 మంది బీజేపీ ఎమ్మెల్యేలు కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్‌ను, నిర్మలా సీతారామన్‌లను కలిసిన రోజే(ఈనెల 19న).. ఈ తొమ్మిది మంది ఎమ్మెల్యేలు ప్రధానికి ఈ మెమోరాండంను సమర్పించారు.

దేశంలో ధరల పెరుగుదలకు బీజేపీ విధానాలే కారణం..

- వామపక్ష కేరళ విధానాలే దేశానికి ఆదర్శం
- ఆ రాష్ట్రంలో అదుపులో ధరలు:డి.పాపారావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశంలో అడ్డూ అదుపు లేకుండా నిత్యావసర వస్తువులు, ఆహార సరకుల ధరలు పెరగడానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలే కారణమని ప్రముఖ ఆర్థిక రంగ విశ్లేషకులు డి.పాపారావు విమర్శించారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ కమిటీ కార్యదర్శి ఎస్.వినయ కుమార్ సమన్వయంలో బుధవారం అడ్డూ అదుపులేని ధరల పెరుగుదల కారణాలు - పర్యవసనాలు అనే అంశంపై వెబినార్ నిర్వహించారు. ఈ వెబినార్‌ను ఉద్దేశించి పాపారావు మాట్లాడుతూ, ధరలను తగ్గించేందుకు రిజర్వ్ బ్యాంకు వడ్డీ రేట్లను పెంచుతుందని చెప్పడం అబద్ధమని తెలిపారు. కేవలం ఫైనాన్స్ పెట్టుబడుల లాభాలను కాపాడేందుకేనని చెప్పారు. అధికంగా జీఎస్టీ విధించడం, బియ్యం, గోధుమలు, పంచదార వంటివి ఇష్టానుసారంగా ఇతర దేశాలకు ఎగుమతి చేయడం, నిల్వల పరిమితి చట్టాన్ని ఎత్తేయటం, ప్రజా పంపిణీ వ్యవస్థ నుంచి తప్పుకోవడం, ధాన్యం సేకరణ నుంచి కేంద్రం వైదొలగడం ధరల పెరుగుదలకు కారణమని వివరించారు.

కేరళలో అదుపులో ధరలు... అన్ని రాష్ట్రాల్లోనూ సాధ్యమే...

వామపక్ష ప్రభుత్వ పాలనలో ఉన్న కేరళ రాష్ట్రంలో ఇప్పటికీ ధరలు అదుపులో ఉన్నాయని పాపారావు తెలిపారు. దేశంలో ఎనిమిది శాతం వరకు ద్రవ్యోల్బణం ఉన్న సమయంలోనూ కేరళలో ఐదు శాతం ఉంటుందని గుర్తు చేశారు. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా ద్రవ్యోల్బణం ఉంటున్న విషయాన్ని గమనించాలని కోరారు. కేరళ ప్రభుత్వం దాదాపు 20 రకాల ఆహార సరుకులను ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా చేయడమే అక్కడ ద్రవ్యోల్బణం తక్కువగా ఉండటానికి కారణమని వివరించారు. చిత్తశుద్ధి ఉంటే కేంద్రంలోని బీజేపీ సర్కారు కూడా ధరలను అదుపులోకి తేవొచ్చని తెలిపారు. అంతర్జాతీయంగా ధరలు పెరిగినా దేశీయంగా పెరగకుండా ప్రజా పంపిణీ వ్యవస్థ బలోపేతం ద్వారా మార్కెట్‌ను అదుపు చేయొచ్చని వివరించారు. ముఖ్యంగా ఆహార ధాన్యాల ధరలు పెరగకుండా ఎలాంటి చర్యలు తీసుకోవచ్చో .....కేరళ మంచి ఉదాహరణ అని పాపారావు సూచించారు.

నూతనంగా '300' అమ్మ ఒడి వాహనాలు

కొత్తగా '204' 108 వాహనాలు

- 34 కొత్త పార్థివ వాహనాలు ఏర్పాటు : మంత్రి హరీశ్ రావు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జులై మొదటి వారంలోగా కొత్తగా 300 అమ్మఒడి వాహనాలను కొనుగోలు చేసి ఉపయోగంలోకి తేవాలని వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు అధికారులను ఆదేశించారు. బుధవారం 108, 102 అమ్మఒడి వాహనాలు, పార్థీవ వాహనాల పనితీరుపై మంత్రి సమీక్షించారు. అమ్మఒడి వాహనాల పనితీరును మంత్రి ప్రశంసించారు. కాలం చెల్లిన వాహనాలను తొలగించాలనీ, కొత్త వాహనాల్లో గర్భిణులకు అన్ని రకాల వసతులు అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే కాలం చెల్లిన 108 అంబులెన్సుల స్థానంలో కొత్తగా కొనుగోలు చేస్తున్న 204 అంబులెన్స్‌ల ప్రక్రియ త్వరగా పూర్తి చేసి జులై చివరి వారంలోగా అందుబాటులోకి తీసుకోని రావాలన్నారు. కొత్తగా 34 పార్థీవ వాహనాలు కూడా జులై చివరి నాటికి వాడకంలోకి రావాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో వైద్యారోగ్యశాఖ కార్యదర్శి రిజ్వీ, కుటుంబ సంక్షేమ కమిషనర్ శ్వేతామహంతి పాల్గొన్నారు.

టీపీసీసీ అధికార ప్రతినిధులుగా నియమించిన రేవంత్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజల దృష్టికి తీసుకెళ్లేందుకు, పార్టీ వాయిస్‌ను ప్రజలకు చేరవేసేందుకు టీపీసీసీ అధికార ప్రతినిధులను కాంగ్రెస్ నియమించింది. ఈమేరకు బుధవారం పార్టీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి 31 మంది అధికార ప్రతినిధుల జాబితాను విడుదల చేశారు. ఇద్దరు మీడియా సమన్వయకర్తలను నియమించారు. అధికార ప్రతినిధుల్లో సీనియర్లు, జూనియర్లు కూడా ఉన్నారు. కత్తి వెంకటస్వామి, శ్రీరంగం సత్యం, కొనగాల మహేష్, జి హర్షవర్ధన్‌రెడ్డి, నిజామొద్దీన్, పాల్వాయి స్రవంతిరెడ్డి, బండి సుధాకర్‌గౌడ్, సామ రామ్మోహన్‌రెడ్డి, కత్తి కర్తీకా గౌడ్, దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు : కొనగాల

తనపై నమ్మకంతో పార్టీ నాయకత్వం అప్పగించిన బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తానని కొనగాల తెలిపారు. తన నియామకానికి సహకరించిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా, డాక్టర్ కొనగాల మహేష్ ఏఐసీసీ సభ్యులుగా, టీపీసీసీ అధికార ప్రతినిధిగా, మీడియా కమిటీ కన్వీనర్‌గా, మాస్టర్ ట్రైనర్‌గా, పార్టీ ప్రచార కమిటీ సభ్యులుగా వివిధ హోదాల్లో పార్టీకి సేవలు అందించారు.



కొనగాల

పెండ్లికి నిరాకరించిందని.. సాఫ్ట్‌వేర్ యువతిపై కత్తితో దాడి

- నార్సింగిలో ఘటన

నవతెలంగాణ-గండిపేట్

రంగారెడ్డి జిల్లా నార్సింగ్ పోలీసుస్టేషన్ పరిధిలో దారుణం చోటుచేసుకుంది. పెండ్లికి ఒప్పుకో లేదని సాఫ్ట్‌వేర్ యువతిపై యువ కుడు కత్తితో దాడి చేశాడు. నార్సింగ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లా పిడుగురాళ్ల గ్రామానికి చెందిన వాసవి నగరంలో ఉంటూ గచ్చిబౌలిలోని ఓ కంపెనీలో సాఫ్ట్‌వేర్‌గా పనిచేస్తోంది. గచ్చిబౌలి ప్రాంతా నికే చెందిన గణేష్ జొమాటోలో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. వీరిద్ద రూ కొంత కాలంగా ప్రేమించుకుంటున్నారు. అయితే తనను పెండ్లి చేసు కోవాలని గణేష్ ప్రతిపాదించగా వాసవి సున్నితంగా తిరస్కరించింది. అప్పటి నుంచి అతనికి దూరంగా ఉంటోంది. గణేష్ మంగళవారం రాత్రి మాట్లాడుకుందామని చెప్పి వాసవిని నార్సింగ్‌లోని ఓ హోటల్‌కు తీసుకొచ్చాడు. అక్కడ మళ్లీ గణేష్ పెండ్లి ప్రస్తావన తీసుకురావడంతో ఆమె తిరస్కరించింది. దాంతో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. ఇంతలోనే తనతో పాటు బ్యాగులో తీసుకువచ్చిన కత్తితో వాసవిపై విచక్షణ రహితంగా దాడి చేశాడు. దాంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు ఆమెను ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు నిందితుడు గణేష్‌ను అదుపులోకి తీసుకున్నారు. హత్యాయత్నం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కాటేదాన్‌లో జంట హత్యల కలకలం

- బండరాయితో మోది ఇద్దరు వ్యక్తులను..
- దారుణంగా హత్య చేసిన దుండగులు

నవతెలంగాణ-రాజేంద్రనగర్



అర్ధరాత్రి రోడ్డు పక్కన పడుకున్న ఇద్దరు వ్యక్తులను బండరాయితో మోది దారుణంగా హత్య చేసిన సంఘటన రంగారెడ్డి జిల్లా మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం జరిగిన ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దుర్గానగర్ చౌరస్తా నుంచి కాటేదాన్ వెళ్లే మార్గంలో దుప్పట్లు అమ్ముకునే ఓ వ్యక్తి రోడ్డు పక్కన నిద్రపోతున్నాడు. అదేవిధంగా కాటేదాన్‌లోని ఒక షాప్ ఎదుట అర్ధరాత్రి మరో వ్యక్తి నిద్రపోతున్నాడు. అయితే గుర్తు తెలియని వ్యక్తులు వీరిద్దరిని బండరాయితో మోది దారుణంగా హత్య చేశారు. ఉదయం స్థానికులు మృతదేహాలను చూసి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్లోస్ టీం, డాగ్ స్కాడ్‌తో క్షుణ్ణంగా ఆ ప్రాంతాన్ని తనిఖీ చేశారు. చనిపోయిన ఇద్దరు వ్యక్తుల్లో ఒక వ్యక్తి మధ్యప్రదేశ్‌కు చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. మరో వ్యక్తి ఎవరనేది తెలియాల్సి ఉంది. పోలీసులు సమీపంలోని సీసీ ఫుటేజ్‌ని పరిశీలించారు. ఈ హత్య అర్ధరాత్రి 2.30 గంటలకు జరిగిందని పోలీసులు నిర్ధారించారు. ఒకే వ్యక్తి ఈ హత్యలకు పాల్పడి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేస్తు న్నారు. మద్యానికి బానిసై గంజాయి తాగి సైకో కిల్లర్‌గా మారిన వ్యక్తి ఈ హత్య చేసి ఉండవచ్చని పోలీసులు ఓ అంచనాకు వచ్చారు. అయితే ఇదే రోజు నగరంలో జరిగిన జంట హత్య కేసులకు ఈ హత్యలకు ఏమైనా లింకు ఉందా అని పరిశీలిస్తున్నామని రాజేంద్రనగర్ ఏసీపీ గంగాధర్ తెలిపారు. నిందితులను పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయన్నారు. ఈ మేరకు పోలీసులు మృతదేహాలను స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.

ప్రపంచశాంతికి యోగ సులభమైన మార్గం

- ప్రఖ్యాత యోగ గురు శ్రీకృష్ణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అనాది నుంచి ప్రపంచశాంతి స్థాపనకు భారతదేశం యోగద్వారా ఎంతో కృషి చేసిందని ప్రఖ్యాత యోగ గురు శ్రీకృష్ణ చందక అన్నారు. ప్రపంచశాంతికి, సకల మానవ సౌభ్రాతృత్వాన్ని సాధించడానికి అది ఒక సులభమైన మార్గమని చెప్పారు. తొమ్మిదో అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా బుధవారం పీఐబీ హైదరాబాద్ ఆధ్వర్యంలో యోగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పతంజలి యోగ శాస్త్రంలో ప్రస్తావించిన యమ, నియమ, ఆసన, ప్రాణామాయ, ప్రత్యాహార, ధారణ, ధ్యాన, సమాధి అనే అష్టాంగ యోగ విశిష్టతను తగిన ఉదాహర ణలతో వివరించారు. కార్యక్రమంలో పీఐబీ, ఆర్‌వోబీ అధికారులు ఎన్‌వైకె ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.


యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం వస్తుందని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) సహాయ సంచాలకులు ఇనుముల హరిబాబు చెప్పారు. కేంద్ర సమాచార, ప్రసార శాఖకు చెందిన సీబీసీ హైదరాబాద్ ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో బుధవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ డిగ్రీ కాలేజీలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యజీవితంలో రోజూ యోగా సాధన చేయడం ద్వారా అందరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండొచ్చని చెప్పారు. యోగా మాస్టర్ ఓంప్రకాశ్ అందరితోనూ యోగాసనాల గురించి వివరించి సాధన చేయించారు. సీబీసీ యోగాపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు మెమొంటోలు, ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలేజీ డైరెక్టర్లు రిసికాంత్, రత్న, ప్రిన్సిపాల్ భవాని, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు శ్రీధర్, కుమారస్వామి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

పీజీ మెడికల్ ఫీజులపై కేసులు

నవతెలంగాణ-హైదరాబాద్

పీజీ మెడికల్, డెంటల్ కాలేజీల ఫీజులు టీఏఎఫ్ఆర్సీ నిర్ణయించిన మేరకే ఉండాలని హైకోర్టు గతేడాది ఇచ్చిన తీర్పు అమలు కాలేదంటూ పలువురు విద్యార్థులు హైకోర్టును ఆశ్రయించారు. టీఏఎఫ్ఆర్సీ ఫీజుల్ని 2016 నుంచి పెంచలేదని ప్రయివేటు కాలేజీలు కూడా రిట్లు దాఖలు చేశాయి. వీటిని కలిపి ఈ నెల 28న విచారిస్తామని చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్ బెంచ్ బుధవారం ప్రకటించింది.



హక్కుల ఉల్లంఘనపై చర్చించండి

- మోడీ, బైడెన్‌లకు అమ్నెస్టీ ఇంటర్నేషనల్ సూచన
- రెండు దేశాలలోనూ ఇవి తీవ్రంగా ఉన్నాయని వ్యాఖ్య

వాషింగ్టన్ : ప్రధాని నరేంద్ర మోడీ, అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మధ్య గురువారం జరిగే సమావేశంలో రెండు దేశాలలోనూ జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘనలపై చర్చించాలని అమ్నెస్టీ ఇంటర్నేషనల్ సూచించింది. మూడు రోజుల పర్యటన నిమిత్తం మోడీ అమెరికా చేరుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అమ్నెస్టీ ఇంటర్నేషనల్ సీటీబీ (చైర్ ఆఫ్ బోర్డ్) ఆకార్ పటేల్ మాట్లాడుతూ భారత్, అమెరికా దేశాలలో మానవ హక్కులు తీవ్రంగా ఉల్లంఘనకు గురవుతున్నాయని, వాటిని కప్పిపుచ్చడానికి బదులు ఇరువురు నేతలు వాటిపై చర్చలు జరపాలని అన్నారు. మోడీకి అమెరికాలో ఘనస్వాగతం పలికారని, కానీ భారత్‌లో మానవ హక్కుల ఉల్లంఘనలు కొనసాగుతూనే ఉన్నాయని చెప్పారు.

మోడీ హయాంలో భారత్‌లో మానవ హక్కులు అత్యంత వేగంగా క్షీణిస్తున్నాయని, మైనారిటీలపై హింసాకాండ కొనసాగుతోందని, పౌర సమాజంలో అసమ్మతికి చోటే లేకుండా పోతోందని అమ్నెస్టీ ఇంటర్నేషనల్ (అమెరికా) ప్రభుత్వ వ్యవహారాల జాతీయ డైరెక్టర్ అమంద క్లాసింగ్ తెలిపారు. ముస్లింల ఆస్తులు విధ్వంసానికి గురవుతున్నాయని ఆయన చెప్పారు. భారత్‌లో మైనారిటీలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తున్న విషయాన్ని అమెరికా విదేశాంగ శాఖ కూడా గుర్తించిందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మత స్వేచ్ఛపై అమెరికా విదేశాంగ శాఖ 2022లో విడుదల చేసిన నివేదికను ప్రస్తావించారు. భారత్‌లో చట్టాలను తుంగలో తొక్కి హత్యాకాండ, వేధింపులు జరుగుతున్నాయని, పక్షపాత ధోరణితో అరెస్టులు చేస్తున్నారని ఆ నివేదిక ఎత్తిచూపిందని గుర్తు చేశారు. తన విదేశాంగ శాఖ ఇచ్చిన నివేదికను బైడెన్ విస్మరించకూడదని క్లాసింగ్ హితవు పలికారు. 'అభ్యంతరకరమైన భాషను వాడవద్దని బీజేపీ నాయకులకు నచ్చచెప్పమని మోడీని కోరండి. అలాగే మైనారిటీలపై జరుగు తున్న దాడులపై విచారణ జరిపించి దోషులను శిక్షించేలా చూడాలని చెప్పండి' అని ఆయన బైడెన్‌కు సూచించారు.

భారత్‌లో మానవ హక్కుల ఉల్లంఘనలపై మోడీతో చర్చించాలని హ్యూమన్ రైట్స్ వాచ్ ఆసియా విభాగం డైరెక్టర్ ఎలైన్ పియర్సన్ కూడా దేశాధ్యక్షుడిని కోరారు. కాగా భారత్‌లో పౌర స్వేచ్ఛ క్షీణించడంపై ఇటీవలి కాలంలో పలు అంతర్జాతీయ సంస్థలు ఆందోళన వ్యక్తం చేశాయి. గడచిన పది సంవత్సరాల కాలంగా దారుణమైన నిరంకుశత్వాన్ని ప్రదర్శిస్తున్న దేశాల జాబితాలో భారత్ కూడా చేరిందని స్వీడన్‌కు చెందిన వెరైటీస్ ఆఫ్ డెమొక్రసీ సంస్థ పేర్కొంది. 180 దేశాలలో పత్రికా స్వేచ్ఛపై సూచికను విడుదల చేసిన ఓ సంస్థ 2022లో 151వ స్థానంలో ఉన్న భారత్ ఈ సంవత్సరంలో 161వ స్థానానికి దిగజారిందని తెలిపింది. ఈ నేపథ్యంలోనే పలు మానవ హక్కుల సంఘాలు మోడీ అమెరికా పర్యటనకు నిరసనగా ప్రదర్శన నిర్వహించాలని యోచిస్తున్నాయి. ఇండియన్ అమెరికన్ ముస్లిం కౌన్సిల్, పీస్ యాక్షన్, వెటరన్స్ ఫర్ పీస్, బెథెస్డా ఆఫ్రికన్ సెమెటరీ కొయలేషన్ వంటి సంస్థలు ఆందోళనకు పిలుపునిచ్చాయి.

బిజినెస్

500 మందులపై 80 శాతం వరకు డిస్కౌంట్

- మరో వెయ్యి స్టోర్లు తెరుస్తాం :మెడ్‌ప్లస్ ఎండి వెల్లడి



హైదరాబాద్ : తమ బ్రాండ్ ఔషధ ఉత్పత్తులపై 50 నుంచి 80 శాతం వరకు డిస్కౌంట్ అందిస్తున్నట్లు ప్రముఖ మెడిసిన్ రిటైలర్ చెయిన్ మెడ్‌ప్లస్ ఎండి, సిఇఒ గంగడి మధుకర్ రెడ్డి తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లో ఆయన ఆసంస్థ సిఒఒ చెరుకుపల్లి భాస్కర్ రెడ్డితో కలిసి మీడియా తో మాట్లాడుతూ.. ప్రస్తుతం 500 ఆఫ్ పేటెంట్ థెరప్యూటిక్, క్రానిక్ మెడిసిన్స్ ఉత్పత్తులపై ఈ భారీ తగ్గింపును అందిస్తున్నామని వెల్లడించారు. వచ్చే మూడు మాసాల్లో మొత్తంగా 700-800 ఉత్పత్తులపై పెద్ద మొత్తం లో డిస్కౌంట్ అందించే యోచనలో ఉన్నామన్నారు.

ఇందులో హృద్రోగ, కిడ్నీ, హైపర్‌టెన్షన్ తదితర వ్యాధులకు సంబంధించిన కీలక ఔషధాలు కూడా ఉంటాయన్నారు. ఆయా ఔషదాలపై కనీస కొనుగోలు చేస్తేనే తగ్గిం పు ఉంటుందేనే షరతు ఏమీ ఉండదన్నారు. నాణ్యమైన మందులను పొంద డంతో పాటుగా వినియోగదారులకు పెద్ద మొత్తంలో పొదుపు కానుందన్నా రు.తమకు సొంత డిస్ట్రిబ్యూషన్ సిస్టం, కాంట్రాక్టు మాన్యుఫాక్చరింగ్ వ్యవస్థ ఉండటంతో అధిక డిస్కౌంట్లను ఇవ్వగలుగుతున్నామన్నారు. ప్రస్తు తం తమకు దేశ వ్యాప్తంగా ఏడు రాష్ట్రాల్లో 3,827 మెడ్‌ప్లస్ స్టోర్లు ఉన్నాయన్నా రు. 22వేల మంది ఉద్యోగులు పని చేస్తున్నారన్నారు. గతేడాది 1024 కొత్త అవుట్‌లెట్లను ఏర్పాటు చేశామని.. ఈ ఏడాది మరో 800 -1000 మెడికల్ స్టోర్లను తెరువాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 2022 -23 ఆర్థిక సంవత్సరంలో రూ.4500 కోట్ల టర్నోవర్ నమోదు చేశామన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 25 శాతం వృద్ధి అంచనా వేస్తున్నామన్నారు.

టాలీ ప్రైమ్ 3.0 విడుదల

హైదరాబాద్ : టాలీ సొల్యూషన్స్ కొత్తగా టాలీ ప్రైమ్ 3.0ను విడుదల చేసింది. దీని ధరను జిఎస్‌టి మినహా రూ.18,000గా నిర్ణయించింది. ఈ కొత్త వర్షన్ బహుళ జిఎస్‌టిఐఎన్ నిర్వహణను అత్యంత సులభతరం చేస్తుందని టాలీ సొల్యూషన్స్ సౌత్ జోన్ జనరల్ మేనేజర్ భువన్ రంజన్ తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో ఇప్పటికీ 5 లక్షల ఎంఎస్ఎంఇలు మాన్యువల్ విధానాన్ని అనుసరిస్తున్నాయన్నారు. ఒక్క హైదరాబాద్‌లోనే 1.6 క్షల జిఎస్‌టిఎన్ ఎన్‌టిటిలు రిజిస్టర్ అయి ఉన్నాయన్నారు. దీంతో ఇక్కడ విస్తృత అవకాశాలున్నాయని తెలిపారు. తమ వినియోగదారుల కోసం సులభ ఎకౌంటింగ్ విధానాన్ని అందించడానికి ఎప్పటికప్పుడు అనుకూల పరిష్కారాలను తీసుకోవడానికి కట్టుబడి ఉన్నామన్నారు.

75 శాతం మంది వద్ద డబ్బుల్లేవ్

- జీతం 15 రోజులకు మించి ఉండదు
- అత్యవసరాలకు నిధుల కటకటే
- 25 శాతం మంది వద్దే ఎమర్జెన్సీకి సొమ్ము
- గడ్డుకాలంలో తల్లిదండ్రులు, స్నేహితులే ఆధారం
- ఫినోలాజీ సర్వేలో వెల్లడి



న్యూఢిల్లీ : భారతీయుల్లో మూడొంతుల మంది వద్ద అత్యవసరానికి నగదు లేదని ఓ రిపోర్ట్‌లో వెల్లడయ్యింది. నాలుగింటిలో ఒక్క వంతు మంది వద్ద మాత్రమే ఎమర్జెన్సీకి సొమ్ము ఉందని పర్సనల్ ఫైనాన్స్ ప్లాట్‌ఫాం ఫినోలాజీ సర్వేలో వెల్లడయ్యింది. "ఇండియా మనీ హాబిట్స్" పేరుతో ఫినోలాజీ నిర్వహించిన సర్వే రిపోర్ట్ ప్రకారం.. "పదవీ విరమణ, పిల్లల విద్య, వివాహం వృద్ధాప్య ఆరోగ్య సంరక్షణ ఖర్చులు వంటి దీర్ఘకాలిక ప్రణాళికలో భారతీయులు గొప్పగా ఉన్నారు. అయితే.. అకస్మాత్తుగా ఉద్యోగం కోల్పోవడం లేదా కరోనా లాంటి సంక్షోభం ఏర్పడినప్పుడు 25 శాతం మంది వద్ద మాత్రమే ఎమర్జెన్సీ అవసరాలకు నిధులు ఉన్నాయి. మిగితా 75 శాతం భారతీయుల వద్ద అత్యవసర నిధులు లేవు. ఆకస్మికంగా ఉద్యోగం కోల్పోతే వారి నెలవారీ వాయిదాల (ఇఎంఐ) చెల్లింపుల్లో విఫలం కానున్నారు. గడ్డుకాలంలో భారతీయులు తమ తల్లిదండ్రులు, స్నేహితులను అత్యవసర నిధిగా పరిగణిస్తారు. ముగ్గురిలో ఒకరికి ఆరోగ్య రక్షణ లేదా అత్యవసర నిధి లేదు. మరో దారుణమైన, ఆందోళనకరమైన విషయం ఏంటంటే.. 29 శాతం మంది భారతీయుల జీతం 15 రోజులకు మించి ఉండదు." అని ఫినోలాజీ సర్వేలో తేలింది.

అత్యవసర నిధి అంటే..!

జీవితంలో ఊహించని పరిణామాలు చోటు చేసుకున్నప్పుడు ఆర్థిక అవసరాల కోసం ముందే పక్కన పెట్టుకున్న డబ్బు. "ఉద్యోగ నష్టం, అనారోగ్యాలు లేదా వైకల్యం కారణంగా ఆదాయాన్ని కోల్పోయే కాలంలో ఊహించని ఖర్చులను ఎదుర్కోవటానికి లేదా అనివార్యమైన ఖర్చులను కవర్ చేయడానికి ఆర్థిక నిధిని రూపొందించుకోవడం,. కీలకమైన ఆర్థిక లక్ష్యాల కోసం కేటాయించిన తన పెట్టుబడులను నగదులోకి మార్చుకోవడం చేయాల్సిఉన్నది. లేదా అటువంటి ఆర్థిక అవసరాలను ఎదుర్కోవడానికి చాలా ఎక్కువ వడ్డీ రేట్లకు రుణాలను పొందవలసి వచ్చింది" అని పైసా బజార్ సహ వ్యవస్థాపకుడు, సిఇఒ నవీన్ కుక్రేజ్ పేర్కొన్నారు.

అత్యవసర నిధి ఎంతుండాలి..!

ఇప్పటికే ఉన్న ఇఎంఐలు, రోజువారీ గృహ ఖర్చులు, పిల్లల ట్యూషన్ ఫీజు, యుటిలిటీ బిల్లులు, మందుల కోసం ఖర్చులు, బీమా ప్రీమియంలు మొదలైన అనివార్యమైన ఖర్చులను కనీసం 6 నెలల పాటు కవర్ చేయడానికి అత్యవసర నిధి తగినంత పెద్దదిగా ఉండాలి. తక్కువ ఆదాయం ఉన్నవారికి ఈ ఫండ్ కనీసం 12 నెలల పాటు ఈ ఖర్చులను కవర్ చేయగలగాలి. ఈ మొత్తాన్ని తక్కువ రిస్కు కలిగిన వాటిలో పెట్టుబడిగా పెట్టి ఉండాలి. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ఎక్కువ మొత్తం కూడా అవసరం ఉండొచ్చని ఫిన్‌ఎడ్జ్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ అనిరుద్ధ బోస్ పేర్కొన్నారు.

ఒఎల్‌ఎక్స్‌లో 800 మందికి ఉద్వాసన

న్యూఢిల్లీ : ఆన్‌లైన్ మార్కెట్ ప్లేస్ ఒఎల్‌ఎక్స్ గ్రూప్ భారీ సంఖ్యలో ఉద్యోగులకు ఉద్వాసన పలకడానికి సిద్ధమయ్యింది. దాదాపు 800 మంది సిబ్బందిని ఇంటికి పంపించనున్నట్లు ప్రకటించింది. ఆటోమోటివ్ బిజినెస్ యూనిట్ ఒఎల్‌ఎక్స్ ఆటోస్ కొన్ని ప్రాంతాల్లో ఒడిదుడుకులతో నడుస్తుండటంతో కంపెనీ వ్యయ నియంత్రణ చర్యలు చేపట్టినట్లు పేర్కొంది. ప్రపంచ వ్యాప్తంగా 1500 మంది ఉద్యోగులను తొలగిస్తుందనే అంచనాల మధ్య తాజా నిర్ణయం వెలువడింది. ఒఎల్‌ఎక్స్ గ్రూప్‌లో ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా 11,375 మంది పని చేస్తున్నారు. ఉద్వాసనకు గురైన వారికి అవసరమైన సాయం అందిస్తామని తెలిపింది.

హైదరాబాద్‌లో క్రోడా గ్లోబల్ టెక్నికల్ సెంటర్

హైదరాబాద్:స్మార్ట్ సైన్స్‌ను ఉపయోగించి అధిక పనితీరును చూపించే ఉత్పత్తులు, జీవితాలను మెరుగుపరిచే పరిష్కారాలను రూపొందించే క్రోడా ఇంటర్నేషనల్ పబ్లిక్ లిమిటెడ్ హైదరాబాద్‌లో గ్లోబల్ టెక్నికల్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. నగరంలోని జినోమ్ వ్యాలీలో ఈ సెంటర్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపింది. లైఫ్ సైన్సెస్ కోసం అధిక పనితీరు కలిగిన ఔషధ పదార్థాలు, సాంకేతికతలను అభివృద్ధి చేసేందుకు క్రోడా నిరంతర నిబద్ధతలో ఈ పెట్టుబడి పెడుతున్నట్లు క్రోడా లైఫ్ సైన్సెస్ అధ్యక్షుడు డానియెల్ పియర్‌జెంటిలి పేర్కొన్నారు. చిన్న మాలిక్యూల్, వినియోగదారుల ఆరోగ్య ఉత్పత్తుల కోసం కంపెనీకి గొప్ప ఆవిష్కరణల చరిత్రతో పాటు, క్రోడా దాని అభివృద్ధి, బయోలాజిక్ అప్లికేషన్‌ల కోసం పదార్థాల మద్దతు ఇచ్చే అంశాలలో గుర్తింపు పొందింది.

సారూ.. మాకు న్యాయం చేయండి..

ఓయూ దైరతుల్ మారిఫిల్‌లో ఆర్డర్ కాపీ లేదన్న కారణంగా ఉద్యోగం నుంచి ఐదుగురి తొలగింపు

- ఆర్డర్ కాపీ చూపించినా, కోర్టు అనుమతులున్నా బేఖాతర్
- తెలిసిన వారినల్లా కాళ్లుపట్టుకున్నా ఫలితం శూన్యం
- ఎలాంటి బెన్‌ఫిట్స్ అందకుండానే ఒకరి ఉద్యోగ విరమణ



నవతెలంగాణ- సిటీబ్యూరో

గవర్నమెంట్ ఉద్యోగం.. ఒకటి కాదు, రెండు కాదు, ఆ సంస్థతో 39 ఏండ్ల అనుబంధం.. జీవిత చరమాంకం.. నాలుగైదు ఏండ్లయితే ఉద్యోగ విరమణ.. ఇలాంటి సమయంలోనే పిడుగులాంటి వార్త. మీ నియామక పత్రాలు తేవాలంటూ డైరెక్టర్ హుకుం.. అవి సంస్థ దగ్గరే ఉన్నాయని నెత్తీనోరూ బాదుకున్నా వినలే.. నెలలు తరబడి ఆఫీసుల చుట్టూ తిరిగి ఆ పత్రాలు సాధించినా కనికరించలే.. 39 ఏండ్ల నుంచి పని చేస్తున్న వాళ్ల కాబట్టి విధుల్లోకి తీసుకోవాలని హైకోర్టు చెప్పినా జాంతానై అంటూ వారి స్థానంలో నచ్చినోళ్లను నియమించుకున్నారు. దాంతో 11నెలలుగా వారికి ఉద్యోగం లేదు.. వేతనాలు లేవు.. ఆర్థిక ఇబ్బందులు, డబ్బులు లేక ఇండ్లు గడవడమే భారంగా మారింది. పిల్లల ఫీజులు చెల్లించలేక ఇంటికే పరిమితం చేశారు. అద్దెలు చెల్లించలేక, యజమానులకు సమాధానం చెప్పుకోలేక ఆవేదన చెందుతున్నారు. ఉద్యోగంలో చేర్చుకోవాలంటూ అధికారుల కాళ్లు పట్టుకున్నా కనికరించడం లేదు.. ఇది ఉస్మానియా వర్సిటీ ప్రాంగణంలోని దైరతుల్ మారిఫిల్ సంస్థలో జరుగుతున్న తతంగం. అసలు ఆ సంస్థలో ఏం జరుగుతుంది? ఉద్యోగుల ఇక్కట్లు ఏంటి? బాధిత ఉద్యోగుల చెప్పిన విషయాలపై 'నవ తెలంగాణ' కథనం.

దైరతుల్ మారిఫిల్‌లో..

దైరతుల్ మారిఫిల్‌లో నిధులు గోల్‌మాలైన ఘటన కొద్ది రోజుల కిందట వెలుగులోకి వచ్చి సంచలనం రేపింది. దైరతుల్ మారిఫిల్ సంస్థ ఓయూ క్యాంపస్‌లోనే ఉన్నప్పటికీ ఒక మత సంస్థ నుంచి కేటాయించే ప్రత్యేక నిధులతో కొనసాగుతోంది. దీనికి అధ్యక్షులుగా ముఖ్యమంత్రి, చైర్మెన్‌గా ఓయూ వీసీ కొనసాగుతున్నారు. మైనార్టీ సంస్థ నుంచి ఒకరు డైరెక్టర్‌గా నియా మకం అవుతారు. అయితే దీనికి ప్రస్తుతం ఓయూ రిజిస్ట్రార్ ఇన్‌చార్జి డైరెక్టర్‌గా కొనసాగు తున్నారు. ఇందులో ప్రముఖ తెలుగు(ఆధ్యాత్మిక) గ్రంథాలను అరబిక్, ఉర్దూ, ఇంగ్లీష్ భాషల్లో అను వదించి (ట్రాన్స్‌లేట్) ముద్రిస్తారు. వాటిని భారత్‌తోపాటు ఇతర దేశాలకు సరఫరా చేస్తారు.

ఆర్డర్ కాపీ లేదని..

దైరతుల్ మారిఫిల్‌లో 1984లో మహమ్మద్ అబ్దుల్ వాహబ్ బైండర్‌కమ్ అటెండర్‌గా చేరాడు. అదే సంవత్సరం మహమ్మద్ అన్వర్, 1981లో మహమ్మద్ అలీ బైండర్ కమ్ అటెండర్‌గా, ఆ తర్వాత అబ్దుల్ రెహెమాన్ డ్రైవర్‌గా ఉద్యోగంలో చేరారు. సయ్యద్ జావీద్ అలీ 2005లో(కాంట్రాక్టు పద్ధతిలో) బైండర్ కమ్ అటెండర్‌గా చేరారు. దాదాపు 39 ఏండ్ల కిందట ఉద్యోగంలో చేరిన వారికి అధికారికంగా ఆర్డర్ కాపీలు జారీ చేశారు. మొత్తం ఆరుగురు కాగా ఒకరు ఈ మధ్యనే పదవీ విరమణ చేశారు. మిగిలిన వారిలో సయ్యద్ జావీద్ అలీ 2005లో కాంట్రాక్టు పద్ధతిలో ఉద్యోగం సంపాదించుకుని కొనసాగుతున్నారు. మిగతా నలుగురు పర్మినెంట్ ఉద్యోగులు. ఇదిలావుండగా కొద్ది నెలల కిందట వీరికి ఉన్నతాధికారులు ఉద్యోగ నియామకపు (ఆర్డర్ కాపీ) పత్రాలు సమర్పించాలని నోటీసులిచ్చారు. అయితే తమ వద్ద ఆర్డర్ కాపీలు లేవని, అవి దైరతుల్ మారిఫియా కార్యాలయంలోనే ఉన్నాయంటూ ఆ ఉద్యోగులు అధికారులకు సమాధానమిచ్చారు. దాంతో ఆగ్రహించిన అధికారి ఎలాంటి నోటీసులూ ఇవ్వకుండానే, కేవలం సర్క్యులర్‌తోనే ఆరుగురిని గతేడాది ఆగస్టులో ఉద్యోగం నుంచి తొలగించారు. కొద్ది రోజుల తర్వాత ఆర్డర్ కాపీలను సంపాదించామని, అన్ని అర్హతలతోనే 39ఏండ్ల కిందట అపాయింట్‌మెంట్ అయ్యామని పత్రాలను అధికారులకు సమర్పించినట్టు బాధితులు తెలిపారు.

వాటిని పరిశీలించిన సదరు ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ వారిని పనిలోకి తీసుకోవాలంటూ కింది స్థాయి అధికారులకు సూచించారు. అయినా అక్కడ పనిచేస్తున్న (పాత డైరెక్టర్ ఉన్న సమయంలో ఉద్యోగం కోల్పోయి, కొద్ది నెలల కిందట తిరిగి ఉద్యోగంలో చేరిన వారు) వారు పట్టించుకోవడం లేదు.

బాధితులు కోర్టును ఆశ్రయించగా.. కోర్టు అనుకూలంగా ఆదేశాలిచ్చినా వారు బేఖాతర్ చేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొద్ది నెలల కిందట ఉద్యోగం కోల్పోయి మళ్లీ వచ్చిన వారు కావాలని తమను వేధింపులకు గురిచేస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. రిజిస్ట్రార్ సైతం వారు చెప్పినట్టు వింటారంటూ, వారు తమను బెదిరిస్తున్నారని భయాందోళన వ్యక్తం చేశారు. ఇదిలావుండగా ఆరుగురి బాధితుల్లో ఒకరు కొద్ది రోజుల కిందట పదవీ విరమణ చేసినా అతనికి ఎలాంటి బెన్‌ఫిట్స్ అందలేదు. 11నెలలుగా వేతనాలు లేకపోవడంతో ఇల్లు గడవడమే భారంగా మారిందన్నారు. అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని బాధితులు వేడుకుంటున్నారు.

> **సర్క్యులర్ జారీ చేశాం..**
>
> ఆర్డర్ కాపీలు ఇవ్వాలంటూ మూడు సార్లు సర్క్యులర్ పంపించాం దానిపై వారు సంతకాలు చేయలేదు. ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుల నిర్ణయం మేరకు వారిని తొలగించాం.
>
> దైరతుల్ మారిఫియల్ ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్

అంతా మా ఇష్టం... మేం ఎంత చెపితే అంతే

గతంలో వేటుపడిన వారే ఇప్పుడు రిజిస్ట్రార్‌కు మాయమాటలు చెప్పి అంతా వారి ఇష్టం అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని బాధితులు వాపోతున్నారు. గతంలో ఓ మహిళ ఈ సంస్థకు డైరెక్టర్‌గా పనిచేసిన సమయంలో (మూడున్నరేండ్ల కిందట) అందులో పనిచేస్తున్న నలుగురు ఉద్యోగులను తొలగించినట్టు బాధితులు తెలిపారు. అయితే, సదరు మహిళా డైరెక్టర్ పదవీ విరమణ చేయడంతో గతేడాది మార్చిలో తిరిగి ఆ నలుగురు ఉద్యోగం సంపాదించుకున్నట్టు తెలిసింది. ఉద్యోగం కోల్పోయిన సమయంలో నలుగురి వేతనం రూ.38వేలు వస్తుండేదని, తిరిగి ఉద్యోగంలో చేరిన తర్వాత వారికి రూ.72వేలు వస్తున్నదని, ఉన్న మా ఉద్యోగాలు తీసేశారని బాధితులు వాపోయారు.

హైదరాబాద్‌లో మరో టెక్నాలజీ సెంటర్

ముందుకొచ్చిన యూకేకి చెందిన లాయిడ్స్ బ్యాంకింగ్ గ్రూప్

- 600 మందికి ఉద్యోగ అవకాశాలు
- హర్షం వ్యక్తం చేసిన మంత్రి కేటీఆర్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణకు మరో భారీ పెట్టుబడి రానున్నది. యూకేకి చెందిన లాయిడ్స్ బ్యాంకింగ్ గ్రూప్ హైదరాబాద్‌లో తన టెక్నాలజీ సెంటర్‌ను ప్రారంభించేందుకు నిర్ణయం తీసుకున్నది. గత నెల రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్‌తో జరిగిన సమావేశం అనంతరం ఐదు వారాల్లోనే తెలంగాణలో పెట్టుబడి పెట్టేందుకు లాయిడ్స్ నిర్ణయం తీసుకుంది. వ్యాపార అనుకూలతలు, అత్యంత నైపుణ్యం కలిగిన మానవ వనరులు అందుబాటులో ఉండటంతోనే హైదరాబాద్‌లో టెక్నాలజీ సెంటర్‌ను ప్రారంభిస్తున్నామని లాయిడ్స్ బ్యాంక్ తెలిపింది. ఆర్థిక సేవలు అందించడంలో యూకేలో టాప్ పొజిషన్‌లో ఉన్న లాయిడ్స్ బ్యాంకుకు దాదాపు 2.60కోట్ల మంది ఖాతాదారులు ఉన్నారు. టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు అవసరమైన ఉద్యోగుల నియామక ప్రక్రియను కూడా ప్రారంభించినట్టు సదరు సంస్థ తెలిపింది. టెక్నాలజీ, ఇన్నోవేషన్ రంగంలో దూసుకెళ్తున్న హైదరాబాద్‌లో టెక్నాలజీ సెంటర్‌ను ఏర్పాటు చేయడంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమ ఖాతాదారులకు దీర్ఘకాలం పాటు సుస్థిరమైన సేవలు అందించేందుకు వీలవుతుందని లాయిడ్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ రాన్‌వాన్ కేమెనడే తెలిపారు. టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుతో తమ సంస్థకు మరిన్ని అవకాశాలు రానున్నాయన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో ఉన్న అద్భుత మానవ వనరులు, వారి నైపుణ్యం, ఇన్నోవేషన్ రంగంలో ఉన్న వారి ప్రతిభ తమ సంస్థ పురోగతికి ఎంతగానో ఉపయుక్తంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో లాయిడ్స్ బ్యాంక్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుపై మంత్రి కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. లాయిడ్స్ బ్యాంక్ గ్రూపునకు మంత్రి సాదర స్వాగతం పలికారు. యూకేలో కంపెనీ సీనియర్ ప్రతినిధి బందంతో గత నెల సమావేశం అయిన అనతికాలంలోనే తెలంగాణలో పెట్టుబడి పెట్టేందుకు ముందుకు రావడం సంతోషాన్ని ఇస్తుందన్నారు. హైదరాబాద్‌లో ఉన్న వ్యాపార అనుకూల పరిస్థితులు, టెక్నాలజీ, ఇన్నోవేషన్ రంగంలో ఉన్న ఎకో సిస్టంతో టెక్నాలజీ సెంటర్‌ను ప్రారంభించేందుకు లాయిడ్స్ నిర్ణయం తీసుకుందని మంత్రి కేటీఆర్ తెలిపారు. సుమారు 600 మందిని తొలి ఆరు నెలల్లో ఉద్యోగాల్లోకి తీసుకోనున్నదనీ, తర్వాత ఈ సంఖ్యను పెంచుతుందని కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్‌లోని బీఎఫ్ఎస్ఐ ఎకో సిస్టమ్‌కు లాయిడ్స్ బ్యాంక్ టెక్నాలజీ సెంటర్ మరింత బలోపేతం చేస్తుందన్నారు

సలీం అండ్ కంపెనీ లీజు ఒప్పందాన్ని రద్దు చేయాలి

- చెంగిచెర్ల కబేలాను ఐదేండ్లుగా తాత్కాలిక లీజుకు ఎలా ఇస్తారు? : సీపీఐ(ఎం) నేతలు ఎం.శ్రీనివాస్, పి.సత్యం



నవతెలంగాణ-ముషీరాబాద్

మేడ్చల్ జిల్లా చెంగిచెర్లలోని ఆధునిక కబేలా నిర్వహణ లీజు 2018 జులైలో ముగిసినప్పటికీ తాత్కాలిక లీజుకు పాత రేట్లతో మహమ్మద్ సలీం కంపెనీని ఎందుకు కొనసాగిస్తున్నారని సీపీఐ(ఎం) హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల కార్యదర్శులు ఎం.శ్రీనివాస్, పి.సత్యం ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. హైదరాబాద్ గోల్కొండ క్రాస్ రోడ్డులోని సీపీఐ(ఎం) సిటీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కబేలా తాత్కాలిక లీజును రద్దు చేసి టెండర్లను ఆహ్వానించాలని, టెండర్ లేకుండా ఐదేండ్లుగా లీజును ఎలా కొనసాగిస్తున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దీని వల్ల ప్రభుత్వానికి భారీ నష్టం వాటిల్లిందన్నారు. ఈ విషయంలో సంబంధిత మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ జోక్యం చేసుకోవాలని కోరారు. లీజు రెంటు రూ.10 కోట్లు చెల్లించాలని అధికారులు నోటీసు ఇచ్చినప్పటికీ మహమ్మద్ సలీం అండ్ కంపెనీ నోటీసును బేఖాతరు చేసిందన్నారు. అయినా వారిపై నేటికీ ఎలాంటి చర్యలూ తీసుకోకపోవడం దుర్మార్గమన్నారు. కబేలా కాంట్రాక్ట్ పొందిన మహమ్మద్ సలీం.. అంతకు ముందు ఒక బోర్డ్ చైర్మెన్‌గా పని చేసినట్టు తెలిపారు. ప్రభుత్వ హెూదాలో ఉండి కాంట్రాక్ట్ పొందడం పూర్తిగా చట్టవిరుద్ధమన్నారు. 8 ఎకరాల విస్తీర్ణంలోని చెంగిచెర్ల ఆధునిక కబేలా మాంసం ఎగుమతుల కేంద్రంగా కొనసాగుతూ సలీం అండ్ కంపెనీకి కాసుల వర్షం కురిపిస్తున్నదన్నారు. ఆ కంపెనీ ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేసి బకాయిలను వసూలు చేయాలని, స్థానిక వృత్తిదారుల సొసైటీకి కబేలా నిర్వహణ అప్పగించాలని డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధిగా కాంటాక్ట్ పొందిన మహమ్మద్ సలీంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మకు ఎమ్మెల్సీ పదవి!

- నేడు ప్రకటించే అవకాశం
- బీఆర్ఎస్ అధిష్టానం పిలుపు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి దక్కనున్నది. గురువారం సీఎం కేసీఆర్ ప్రకటించే అవకాశం ఉం దని ప్రచారం జరుగుతున్నది. ఇప్పటికే ఆమెకు ప్రత్యే క వెహికిల్, పీఏ, గన్‌మెన్‌ను కేటాయించింది. అందు లో భాగంగానే ఆమెను హుటాహుటిన హైదరాబాద్ కు రావాలని బీఆర్ఎస్ అధిష్టానం కబురు పంపింది. గురువారం హైదరాబాద్‌లో సీఎం కేసీఆర్‌తో కలిసి అమరవీరుల స్తూపం ఆవిష్కరణ సభలో ఆమె పాల్గొనే అవకాశముంది. ఆ వేదిక మీదుగానే ఆమెను ఎమ్మెల్సీగా ప్రకటించే సూచనలున్నాయి.

దేశంలో మౌలిక విలువల విధ్వంసం

ఇదే పాలన కొనసాగితే సంక్షోభం

- ఒక్క వేటుతో ప్రజాస్వామ్యాన్ని చంపలేరు..
- స్కిల్, మేకిన్ ఇండియాల ప్రస్తావన ఇప్పుడేది?
- మనకేంటి? అనే భావన నుంచి బయటపడాలి
- 'కేంద్ర ప్రభుత్వ విధ్వంసకర విధానాలు- విషాద పరిణామాలు'పై సదస్సులో 'ద క్రూకుడ్ టింబర్ ఆఫ్ న్యూ ఇండియా' పుస్తక రచయిత పరకాల ప్రభాకర్



నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

దేశంలో మౌలిక విలువలకు విరుద్ధ పాలన కొనసాగుతుందని, ఇలాంటి పాలన చేసే వారికి పాలించే హక్కు లేదని, ఇదే కొనసాగితే దేశం సంక్షోభంలో కూరుకుపోతుందని 'ద క్రూకుడ్ టింబర్ ఆఫ్ న్యూ ఇండియా' (నవీన భారతపు వంకర కలప) పుస్తక రచయిత పరకాల ప్రభాకర్ తెలిపారు. ప్రత్యామ్నాయ పౌర సమూహం (సీసీఏ) ఆధ్వర్యంలో ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో బుధవారం ఏర్పాటు చేసిన 'కేంద్ర ప్రభుత్వ విధ్వంసకర విధానాలు- విషాద పరిణామాలు'పై సదస్సులో ఆయన మాట్లాడారు. ఐదారేండ్లుగా దేశంలో పరిణామాలు ఆందోళనకరంగా ఉన్నాయన్నారు. ఆ భయంతోనే 'ద క్రూకుడ్ టింబర్ ఆఫ్ న్యూ ఇండియా' పుస్తకాన్ని రాశానని తెలిపారు. మణిపూర్ మండిపోతుందని, గంగానదిలో శవాలు తేలాయన్నా.. పాలకులకు చీమకుట్టినట్టు లేదని విమర్శించారు. ఆస్పత్రులు, ఆక్సిజన్, పడకలు లేక వందలాది మంది చనిపోతున్నా.. దేశంలో ఎక్కడో ఏదో జరుగుతుందంటే మనకెందుకులే అనుకుంటే దేశం సంక్షోభంలో కూరుకుపోతుందని హెచ్చరించారు. బ్రిటిష్ ఎకానమీని సైతం అధిగమించి ప్రపంచంలోనే అభివృద్ధి చెందుతున్న దేశాల్లో దేశం ఐదో స్థానంలో ఉందని పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. 2019 నుంచి కిందపడుతూ ఉన్న ఆర్థిక వ్యవస్థ ఎలా మరో దేశాన్ని అధిగమిస్తుందని ప్రశ్నించారు. ప్రపంచంలోనే 17-24 సంవత్సరాల యువత ఎక్కువగా దేశం మనదని, అటువంటి యువతలో శిక్షణ, నేర్పరితనం లేకుండా నూటికి 24శాతం మంది నిరుద్యోగంలో మగ్గుతున్నారని తెలిపారు. పౌష్టికాహారం లేకుండా మలమల మాడుతున్న వారు ప్రపంచంలో 27శాతం మనదేశంలోనే ఉన్నారని చెప్పారు. వ్యవసాయం వదలలేని వారి సంఖ్య, ఉపాధిహామీ చట్టం కింద జాబ్‌కార్డులకు దరఖాస్తులు చేసుకునే వారి సంఖ్య ఎక్కువవుతుందన్నారు. 2015లో 102 ఉన్న బిలియనీర్ల సంఖ్య ఇప్పుడు 145కు పెరిగిందని, 84శాతం వ్యవసాయదారుల ఆదాయం క్రమేణా తగ్గుతుందని విశ్లేషించారు. అయినా ప్రపంచంలో అతివేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ మనదని వ్యంగ్యాస్త్రాలు విసిరారు. ఇలానే చూస్తూ ఉంటే మణిపూర్ విధ్వంస జ్వాలలు దేశంలోని మిగతా రాష్ట్రాలకూ పాకవచ్చని హెచ్చరించారు. ఒకటి రెండు సీట్లు, పదవుల కోసం రాజకీయ బేరసారాలకు పార్టీలు దిగజారుతున్నాయని తప్పుబట్టారు. తాము లౌకికవాదులమన్న శక్తులు ఇప్పుడు దానిగురించే ఉచ్చరించడం లేదన్నారు. కేంద్ర మంత్రి మండలిలో ఒక్క ముస్లిం కూడా లేడని, లోక్‌సభ, రాజ్యసభ పార్లమెంటరీ పార్టీలోనూ ఒక్క ముస్లిం లేడని తెలిపారు. దేశంలోనే అతిపెద్ద రాష్ట్రం ఉత్తరప్రదేశ్‌లో 21శాతం మంది ముస్లింలుంటే బీజేపీ ఒక్క ముస్లింకు కూడా టిక్కెట్ ఇవ్వలేదన్నారు. గుజరాత్‌లోనూ ఇదే పరిస్థితి ఉందన్నారు. తిరస్కార్- పురస్కార్- పరిష్కార్- సంస్కార్ పద్ధతులను బీజేపీ ముస్లింల విషయంలో అనుసరిస్తోందన్నారు. స్కిల్ ఇండియా, మేకిన్ ఇండియా, గుజరాత్ మోడల్ లాంటి విషయాల గురించి ఇప్పుటి బీజేపీ నాయకులు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. 'బేటి బచావ్ - బేటీ పడావ్' నిధుల్లో 75శాతం ప్రకటనలకే పోయాయంటే ప్రచారానికి కేంద్ర ప్రభుత్వం ఎంత ప్రాధాన్యం ఇస్తుందో అర్థమవుతుందన్నారు. విధ్వంసక విధానాలతో పాలిస్తున్న బీజేపీ కర్నాటకలో ఓడిపోలేదని, క్రితం ఎన్నికల్లో వచ్చినట్టుగానే ఈసారి కూడా ఆ పార్టీకి 36శాతం ఓట్లు లభించాయంటే.. లోతుగా వెళ్లిన ఈ జాడ్యం ఎన్నికలతో పోయేది కాదని గ్రహించాల్సిందిగా హెచ్చరించారు. డాక్టర్ యలమంచిలి నాగమణి సభికులకు ఆహ్వానం పలుకగా ఐవీ రమణ సభా నిర్వహణ బాధ్యతలు చూశారు. దేవిరెడ్డి విజయ్ వందన సమర్పణ గావించారు. ఈ సదస్సులో డాక్టర్లు యలమంచిలి రవీంద్రనాథ్, గోపీనాథ్, రవిమారుత్, స్పర్శ భాస్కర్, మువ్వా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'బీఎన్‌రెడ్డి నగర్ అభివృద్ధికి కృషి చేస్తా'



నవతెలంగాణ-వనస్థలిపురం

బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ అభివృద్ధికి కృషిచేస్తానని కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని టీచర్స్ కాలనీ ఫేస్ 1 కాలనీ సభ్యులు బుధవారం కార్పొరేటర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి.. సమస్యలు పరిష్కరించాలని కోరారు. స్పందించిన కార్పొరేటర్ త్వరలోనే సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు జగన్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, కృష్ణారెడ్డి, వెంకట్ రెడ్డి, శివారెడ్డి, జైహింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ కథనానికి స్పందన.. చెత్తను తొలగింపు

నవతెలంగాణ -సంతోష్ నగర్

గత వారం నవతెలంగాణ దిన పత్రికలో వ్యవసాయ మార్కెట్‌లో 'చెత్త ' దుర్వాసన అనే శీర్షికతో ప్రచురితమైన వార్త కథనానికి జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు స్పందించారు. ఈ మేరకు బుధవారం వారు చెత్తా చెదారాన్ని తొలగించి..పరిసర ప్రాంతాలను శుభ్రం చేయించారు. తర్వాత బ్లీచింగ్ పౌడర్ చల్లించారు.



సీపీఐ(ఎం) నేతలను అరెస్ట్ చేసినా పోరాటం ఆగదు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి భాస్కర్



నవతెలంగాణ-హయత్ నగర్

సీపీఎం నేతలను అరెస్ట్ చేసినా భూ పోరాటం ఆగదు అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కాడిగాళ్ల భాస్కర్ హెచ్చరించారు. బుధవారం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రభుత్వం కల్పిస్తున్న హామీలపై ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా కాడిగాళ్ల భాస్కర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన తర్వాత డబల్ బెడ్ రూం ఇండ్లు, ఆవాస్ యోజన కింద సెంట్రల్ గవర్నమెంట్ ఇండ్లు ఇస్తామని హామీలు ఇచ్చి 9 ఏండ్లు గడుస్తున్నా.. నేటికీ అవి అమలు కాలేదని విమర్శించారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కును సాధించడం కోసం భూ పోరాటం చేస్తామని చెప్పారు. పేదలకు ఇండ్లు, ఇంటి స్థలాలు వచ్చే వరకూ ఈ భూ పోరాటం ఆగదు అని అన్నారు. ఈ పోరాటం చేసే సమయంలో పోలీసులు కేసులు పెట్టినా భూ పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పగడాల యాదయ్య, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం చంద్రమోహన్, కొత్త గణేష్ గౌడ్, కామల్ల యాదగిరి రాములు, సెల్వాజి వెంకటయ్య, వెంకటాచారి సావిత్రి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కీసరి నర్సిరెడ్డి, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి ఎల్లయ్య, ఎం. వీరయ్య, వృత్తిదారుల సంఘం నాయకులు సిహెచ్. వెంకన్న, కేవీపీఎస్ రాష్ట్ర నాయకులు గంధం మనోహర్, కట్టా శ్రీనివాస్, సంధ్య సుగుణ, సిహెచ్ వెంకన్న, సిహెచ్ కృష్ణయ్య, గోపీనాయక్ పాల్గొన్నారు.

వనస్థలిపురం :

పోరాట వీరులకు జైళ్లు కొత్త కాదు

పోరాట వీరులకు జైళ్లు కొత్త కాదు అని సీపీఎం జిల్లా కార్యదర్శి భాస్కర్ అన్నారు. ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం సాహెబ్ నగర్ కలాన్‌లో సీపీఎం జిల్లా ప్రతినిధి బృందం బుధవారం.. సర్వే నెంబర్ 71లో ఇండ్ల స్థలాల కోసం పోరాడి జైలుకు వెళ్లి వచ్చిన వారి పరామర్శించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి కాడిగాల భాస్కర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పగడాల యాదయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.చంద్రమోహన్‌లు మాట్లాడుతూ.. భూస్వాములు, పెట్టుబడిదారులు ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని యథేచ్ఛగా అడ్డూ అదుపు లేకుండా కబ్జాలకు పాల్పడుంటే..వారికి నీరాజనాలు పలికి 18 జీవో కింద పట్టాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇల్లు లేని వారు తలదాచుకోవడానికి 120 గజాల భూమి కోసం గుడిసెలేసుకుందామని పోతూంటే.. వారిని అక్రమంగా అరెస్టు చేయడం, దళితవాడలో దాడులు చేయడం ప్రజాస్వామ్య వ్యతిరేక చర్య అని అన్నారు. ఇలాంటి చర్యలను ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరారు. పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చేంత వరకూ ఈ పోరాటం కొనసాగుతుందని, దీంట్లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య మాట్లాడుతూ ఇండ్ల స్థలాల కోసం పోరాటం చేసిన వారిని అకారణంగా కొట్టిన వనస్థలిపురం సీఐని సస్పెండ్ చేసే వరకు పోరాడుతామని హెచ్చరించారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో దశాబ్ది దగా నిరసన



నవతెలంగాణ - ఎల్బీనగర్

కాంగ్రెస్ ఆధ్వర్యంలో దశాబ్ది దగా నిరసన వ్యక్తం చేయనున్నట్లు ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మల్ రెడ్డి రాంరెడ్డి తెలిపారు. బుధవారం చైతన్య పూరిలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో టీపీసీసీ ప్రోగ్రాం ఇంచార్జి సంకేపల్లి సుధీర్ రెడ్డి, లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డితో కలిసి రాంరెడ్డి మాట్లాడారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం నిధులు వెచ్చిస్తూ పార్టీ ప్రచార కార్యక్రమాలను చేపడుతుందని ఆరోపించారు. ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను దశాబ్ది దగా పేరుతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సూచన మేరకు గురువారం ఉదయం 9 గంటలకు చైతన్యపురి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి దిల్ సుఖ్ నగర్ వరకు నిరసన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి, నర్సింహా యాదవ్, సురేందర్ రెడ్డి, వేణు యాదవ్‌బీ మహిళా నాయకురాలు స్వర్ణ మాధవి, మతీన్ భాయ్, మాక్సూద్ అలీ, రాజశేఖర్, రమేష్ నాయక్, జైపాల్ రెడ్డి, శ్రీధర్, కృష్ణా రెడ్డి, రోహిత్ రెడ్డి, గణేష్, నర్సింహా, నవీన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

'రాజీవ్ గాంధీ ఆన్‌లైన్ క్విజ్‌లో పాల్గొనాలి'



నవతెలంగాణ- చైతన్యపురి

యువ మేధావులందరూ రాజీవ్ గాంధీ ఆన్లైన్ క్విజ్ పోటీలలో పాల్గొనాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గణేష్‌లు పిలుపునిచ్చారు. టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి సూచనల మేరకు బుధవారం ఆర్కేపురంలో వారు ఇంటింటికీ తిరుగుతూ యువకులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు రవి కుమార్ నేత, తలాటి రమేష్ నేత, పగడాల శ్రీశైలం, విజయ్, రామకృష్ణ గౌడ్, పెద్దవూర సైదులు, శ్రీను (డల్లి), కృష్ణ, శ్రావణ్ కురుమ, శివ, నాభి, మహేష్, బాలు, శ్రీను, విప్లవ్ రెడ్డి, జగదీష్ గుప్త, సంతోష్, నవీన్, ఉదయ్, అనుదీప్, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

' స్కాలర్‌షిప్స్ ఇవ్వకుండా విద్యా ఉత్సవాలు నిర్వహించడం సిగ్గుచేటు



నవతెలంగాణ-ఘట్కేసర్

విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ ఇవ్వకుండా విద్యా ఉత్సవాలను నిర్వహించుకోవడం సిగ్గుచేటని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లగొర్ల మోదీ రామ్ విమర్శించారు. ఈ మేరకు బుధవారం విద్యా ఉత్సవాలను నిరసిస్తూ ఘట్కేసర్ చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థి నాయకులు, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న రూ.6000 కోట్ల ఫీజు రీయింబర్‌మెంట్ స్కాలర్షిప్ చెల్లించకుండా శతాబ్ది ఉత్సవాలంటూ విద్యా ఉత్సవం నిర్వహించడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో కేజీ టు పీజీ ఉచిత విద్య, రూ. 3 వేలు నిరుద్యోగ భృతి అని చెప్పి విద్యార్థులను తెలంగాణ రాష్ట్రం నిండా ముంచిందని మండిపడ్డారు. ఈ సమావేశంలో బిల్లా సంతోష్ నేత, బషీర్, సురేష్, ప్రవీణ్, వీరస్వామి, మణికంఠ, సుధాకర్, రత్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మేయర్ జన్మదిన వేడుకలు




నవతెలంగాణ ఉప్పల్

హైదరాబాద్ నగర్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి జన్మదిన వేడుకలను చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, బీఆర్ఎస్ నాయకులు బుధవారం నిర్వహించారు. తర్వాత వారు మేయర్‌కు పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. తర్వాత కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కోకొండ జగన్, అశోక్ చారి, శ్యామ్ బాలు శ్రీనివాస్ యాదవ్, ప్రసాద్ చారి, లక్ష్మీ నారాయణ, నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మేయర్ జన్మదిన వేడుకలు

హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి జన్మదిన వేడుకలను రామంతాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ గంథం జోత్స్నా నాగేశ్వరావ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హిమాయత్ నగర్ టీటీడీ దగ్గర 500 మందికి అన్నదానం చేశారు. తర్వాత జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్‌లో మేయర్ చేతుల మీదగా 150 మంది వికలాంగులకు నిత్యావసర సరకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మధుసూదన్ రెడ్డి, సంపత్ రావు, శ్రీనివాస్ రెడ్డి, కొప్పు నర్సింగ్‌రావు శంకర్ అన్న, వెంపటి శ్రీను, చంబు సాయి, ఆలే రమేష్, శ్రీకాంత్ గౌడ్, మధు ముత్యాల, రఘు గౌడ్, మద్దురి శ్రీనివాస్, మహేందర్, చందర్, రవి, నందు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాధనలో ఆచార్య జయశంకర్ పాత్ర చిరస్మరణీయం



నవతెలంగాణ -సంతోషనగర్

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య జయశంకర్ పాత్ర చిరస్మరణీయమని మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్ కొనియాడారు. చంపాపేట్ డివిజన్ పరిధిలోని ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకలకు మాజీ కార్పొరేటర్ హాజరై మాట్లాడారు. స్వరాష్ట్ర సాధనం కోసం తన జీవితాన్ని త్యాగం చేసి, ప్రజలలో భావజాల వ్యాప్తిని రగిలించిన మహనీయులు తెలంగాణ ముద్దుబిడ్డ ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాము, రామ లక్ష్మణ్, గుమ్మడివెల్లి సాయికిరణ్, ఈశ్వర్ గుప్తా, నాగభూషణం, గౌస్, హబీబ్, అహ్మద్, శివ, రాఖి తదితరులు పాల్గొన్నారు.

- మూడేండ్లలో అభివృద్ధితో మురిసిన మున్సిపల్ కార్పొరేషన్
- జాతీయ స్థాయిలో ఇండియాన్ స్వచ్ఛతా లీగ్.. ప్లాస్టిక్ ఫ్రీ నగరంగా కీర్తి

అభివృద్ధికి చిరునామాగా పీర్జాదిగూడ



తెలంగాణ పేరు వినగానే కేసీఆర్...హైదరాబాద్ పేరు వినగానే చార్మినార్.. వరంగల్ పేరు వినగానే వెయ్యి స్తంభాల గుడి గుర్తుకు వచ్చినట్లుగానే ప్రస్తుతం పీర్జాదిగూడ పేరు వినగానే చాలా మంది ప్రజలకు అభివృద్ధి గుర్తుకు వస్తుంది. పల్లె నుంచి నగరంగా మారిన పీర్జాదిగూడ అనతి కాలంలోనే అభివృద్ధికి చిరునామాగా మారింది.

అద్వితీయమైన ప్రగతి...



తక్కువ కాలంలోనే అద్వితీయమైన అభివృద్ధిని సాధించాం. మా సంకల్పానికి సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, మల్లారెడ్డి సహకారం తోడవడంతో నేడు పీర్జాది గూడ ఒక మోడల్ సిటీగా మారింది. భవిష్యత్‌లో పీర్జాది గూడను దేశంలోనే ఒక ఆదర్శవంతమైన నగరంగా అభివృద్ధి చేస్తామనే నమ్మకం ఉంది. కార్పొరేషన్ పాల కవర్గ సభ్యులందరం ప్రగతిశీల స్ఫూర్తిని కొనసాగిస్తూ రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవ చేస్తాం.

- జక్క వెంకట్ రెడ్డి, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్

నవతెలంగాణ-బోడుప్పల్

కొన్ని ఏండ్ల కిందటి వరకు సకల సమస్యలకు నెలవుగా ఉన్న పీర్జాదిగూడ నేడు రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపల్ కార్పొరేషన్‌గా గుర్తింపును సొంతం చేసుకుంది. ఈ క్రమంలోనే జాతీయ, రాష్ట్ర ,జిల్లా స్థాయిలో గతంలో ఏ మున్సిపాలిటీకి రానీ అవార్డులను పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ దక్కించుకుంది. 2019 జూలై 23న మున్సిపల్ కార్పొరేషన్‌గా ఆవిర్భవించిన పీర్జాదిగూడ ..2020 జనవరి 27న మేయర్ జక్క వెంకట్ రెడ్డి సారథ్యంలో తొలి పాలకవర్గం కొలువుదీరింది. 2014 నుంచి నేటి వరకు సుమారు రూ.3వందల కోట్ల నిధులతో ఈ కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి పనులు జరుగగా, గడిచిన మూడేండ్లలో అద్వితీయమైన ప్రగతిని నమోదు చేసుకొని అభివృద్ధిలో అనేక మెట్రో నగరాలతో పోటీ పడుతుండటం విశేషం.

స్వీకరించిన ప్రధాన అవార్డులు...

- మినిస్ట్రీ ఆఫ్ హౌజింగ్ అండ్ అర్బన్ ఎఫైర్స్ మంత్రిత్వ శాఖ నుంచి స్వచ్ఛ నగరంగా జాతీయ అవార్డు
- స్వచ్ఛ భారత్ మిషన్- స్వచ్ఛ్ సర్వేక్షన్‌లో భాగంగా 2018లో సౌత్‌జోన్‌లోనే బెస్ట్ సిటీ ఇన్ ఇన్నోవేషన్, బెస్ట్ ప్రాక్టీస్ విభాగంలో స్వచ్ఛ సిటీ జాతీయ స్థాయి అవార్డు
- మినిస్ట్రీ ఆఫ్ హౌజింగ్ అండ్ అర్బన్ ఎఫైర్స్ మంత్రిత్వ శాఖ నుంచి 2019లో బెస్ట్ సిటీ ఇన్ సిటిజన్ ఫీడ్ బ్యాక్‌లో భాగంగా స్వచ్ఛ్ సిటీ జాతీయ అవార్డు
- కేంద్ర ప్రభుత్వం నుంచి ఇండియన్ స్వచ్ఛతా లీగ్-2022 అవార్డు
- తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ మున్సిపాలిటీ అవార్డు-2023ను ఇటీవల మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి స్వీకరించారు.
- రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నుంచి 2022-23లో ఉత్తమ సాలిడ్ వేస్ట్, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నగరంగా రాష్ట్ర స్థాయి అవార్డు
- తెలంగాణ ప్రభుత్వం నుంచి 2022 ఓడీఎఫ్ ం ం నగరంగా రాష్ట్ర స్థాయి అవార్డు. వీటితో పాటు జిల్లా, రాష్ట్ర స్థాయిలో పీర్జాదిగూడ అనేక అవార్డులను, ప్రశంస పత్రాలను అందుకోవడం జరిగింది.

ఆకుపచ్చని పట్టణంగా...

పీర్జాదిగూడలో మొత్తం జనాభా 1,25,000 ఉంటే సుమారు 1,250 మందికి ఒక పార్కు చొప్పున మొత్తం 26 డివిజన్లలో సుమారు రూ.90.90 లక్షల నిధులు వెచ్చించి 100 పార్కులను నిర్మించారు. ఇందులో సుమారు 85శాతం పార్కులు ప్రజలకు అందుబాటులోకి రాగా, మరో 15శాతం పార్కుల పనులు వివిధ దశలలో ఉన్నాయి. రూ.164లక్షలను వెచ్చించి సుమారు 31 ప్రాంతాల్లో ఒపెన్ జిమ్‌లను ఏర్పాటు చేశారు. కార్పొరేషన్ పరిధిలో 115 గుర్తింపు పొందిన కాలనీలుండగా...258.54 కిలోమీటర్ల పొడవున రోడ్లు విస్తరించి ఉన్నాయి. రూ.4,483.78లక్షల నిధులతో అన్ని కాలనీల్లోనూ సీసీ, బీటీ రోడ్లను నిర్మించారు. రూ.89.82 లక్షలతో డివైడర్లలను నిర్మించి బ్యూటిఫికేషన్ చేశారు. కార్పొరేషన్ పరిధిలో తడి, పొడి చెత్త సేకరణ 100 శాతం జరుగుతుంది. రూ.3.80కోట్లతో సమీకృత వ్యర్థ పదార్థాల పార్కును నిర్మించి తడి చెత్త నుంచి సేంద్రీయ ఎరువును, పొడిచెత్తను రాంకీ విద్యుత్ ఉత్పత్తి కేంద్రానికి తరలిస్తున్నారు. అలాగే పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సుమారు రూ.1.03 కోట్ల నిధులను వెచ్చించి ఎఫ్ఎస్‌టీపీ (ఫీకల్ స్లడ్జ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్) నిర్మించారు.

పబ్లిక్ టాయిలెట్స్...

రూ.114.5 నిధులతో సుమారు 13(48 సీట్లు) పబ్లిక్ టాయిలెట్స్‌ను నిర్మించారు. ఇందులో ప్రత్యేకంగా మహిళలకు షీ టాయిలెట్‌ను కూడా నిర్మించారు. సర్వ కులాలు, సకల మతాల ప్రజల కోసం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రూ.3కోట్ల స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్, మున్సిపల్ సాధారణ నిధులతో నిర్మించిన వైకుంఠదామం రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచిందని సాక్షాత్తు సీఎం కేసీఆర్ ప్రకటించారు. రూ.7.50కోట్లతో ఇంటిగ్రేటెడ్ మాంసాహార, శాఖాహార మార్కెట్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. రూ.87.85 లక్షల నిధులతో 88 స్ట్రీట్ వెండింగ్ జోన్ల (88 షాపులు)ను, రూ.12లక్షలతో కమ్యునిటీ హాల్, రూ.15లక్షలతో తెలంగాణ క్రీడా ప్రాంగణాన్ని, రాష్ట్రంలోనే ప్రప్రథమంగా (స్థానిక సంస్థలలో) పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రూ.30లక్షలతో ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్, రూ.26లక్షల నిధులతో బస్తీ దవాఖాన, రూ.12లక్షలతో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లు, రూ.1.50 కోట్ల మున్సిపల్ నిధులతో పాటు, సీడీపీ, పోలీసు శాఖ నిధులతో అన్ని కాలనీల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఖాళీ స్థలాలను గుర్తించి పార్కులు, జిమ్‌ల ఏర్పాటు, సుమారు 64 ఖాళీ ల్యాండ్ పార్సిల్స్‌ను గుర్తించి.. రూ.540.2లక్షల నిధులతో కాపౌండ్ వాల్స్‌ను నిర్మించారు. టీఎస్‌బీపాస్‌లో భాగంగా 100శాతం ఆన్‌లైన్‌లో విధానంలో పారదర్శకంగా ఇంటి అనుమతుల జారీ.

ఆహ్లాదంగా మినీ ట్యాంక్ బండ్....

రూ.14.90కోట్ల నిధులతో పీర్జాదిగూడ పెద్ద చెరువుకు రిటైనింగ్ వాల్ నిర్మాణం, మినీ ట్యాంక్ బండ్‌గా అభివద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. తాగునీటి కోసం రూ.39.10 కోట్లతో రిజర్వాయర్ల నిర్మాణం చేపట్టారు. రూ.110కోట్ల నిధులతో భూగర్భ పైపులైన్ ఏర్పాటు చేస్తున్నారు. కోవిడ్ - 19 సమయంలో దేశంలోనే ప్రప్రథమంగా ఒక మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కోవిడ్ సెంటర్‌ను ఏర్పాటు చేసి..కోవిడ్ రోగులకు మెరుగైన చికిత్స అందించిన ఘనత పీర్జాదిగూడకు దక్కింది. అలాగే ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ చేసిన సమయంలో నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షలకు ఉచితంగా శిక్షణ అందించారు. సెట్విన్ ను ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 1200 మంది మహిళలకు, యువతకు ఉపాధి రంగాల్లో శిక్షణ ఇవ్వడంతో పాటు ఉపాధి కల్పించారు.

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ స్వరూపం

కార్పొరేషన్ ఆవిర్భావం	- 2019 జూలై 23
విస్తీర్ణం	- 11.05 చదరపు కిలోమీటర్లు
మొత్తం జనాభా	- 1,25,000
మొత్తం ఇండ్లు	- 34000
మొత్తం వార్డులు	- 26
కో ఆప్షన్ సభ్యుల సంఖ్య	- 5
మొత్తం ఉద్యోగులు	- 353

(రెగ్యలర్ ఉద్యోగులు - 16, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు - 337)



యోగా దినోత్సవం సందర్భంగా బుధవారం నాడు బోడుప్పల్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని మెరిడియన్ స్కూల్ లో నిర్వహించిన యోగ కార్యక్రమాలు. నవతెలంగాణ-బోడుప్పల్

'కమీషన్ల కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలి'



నవతెలంగాణ - ఎల్బీనగర్

ప్రభుత్వానికి, స్థానిక నాయకులకు 30% కమీషన్ ఇస్తే ఏమైనా చేయవచ్చు అని విర్రవీగుతున్న కాంట్రాకర్లను వెంటనే బ్లాక్ లిస్టులో పెట్టాలని ఎల్బీనగర్ కాం గ్రెస్ పార్టీ ఇంచార్జి మల్‌రెడ్డి రాంరెడ్డి అన్నారు. సాగర్ రింగ్ రోడ్ ఫ్లై ఓవర్ వద్ద బుధవారం జరిగిన ప్రమాద ఘటనా స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ ఫ్లైఓవర్ నిర్మాణంలో ఎన్నో అక్రమాలు జరిగాయని, శిఖం భూమిని కబ్జాలు చేసి పట్టా భూమిగా చూపించి కొద్ది మం ది అక్రమంగా ప్రభుత్వ సొమ్ము దోచుకున్నారని ఆరోపించారు. గాయపడ్డ కుటు ంబాలకు పది లక్షల ఆర్థిక సాయం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖరరెడ్డి రెడ్డి, సంకేపల్లి సుధీర్ రెడ్డి, సురేం దర్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, నర్సింహా యాదవ్, జైపాల్ రెడ్డి, ప్రవీణ్ పాల్గొన్నారు.

లార్డ్స్ హైస్కూల్లో ఘనంగా యోగా డే



నవతెలంగాణ - మీర్‌పేట్

జిల్లెలగూడ లార్డ్స్ హై స్కూల్‌లో బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లార్డ్స్ విద్యా సంస్థల చైర్మన్ సిద్ధాల బీరప్ప, వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ యోగా చేయడం వలన చాలా రకాల దీర్ఘకాలిక వ్యాధులు నయమవుతాయని వివరించారు. అంతేకాదు శరీరానికి మెదడుకి మధ్య బలమైన బంధం ఏర్పడుతుందని అన్నారు. వృద్ధాప్యంలో వచ్చే కీళ్ల నొప్పుల సమస్యలను దరిచేరనివ్వవని చెప్పారు. అనంతరం స్కూల్ ఆవరణలో విద్యార్థులతో కలిసి యోగా ఆసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ సిద్దార్థ శ్రీలత, అనురాధ, డి. సతీష్ కుమార్, ప్రిన్సిపల్ మీనారావు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

- హోం మంత్రి మహమూద్ అలీ



నవతెలంగాణ- ఉప్పల్

మహిళా సాధికారతే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని తెలంగాణ రాష్ట్ర హోం మంత్రి మహమూద్ అలీ అన్నారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నూతన ఉప్పల్ మహిళా పోలీస్ స్టేషన్‌ను బుధవారం మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే సుభాష్ రెడ్డితో కలిసి హోం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా హోం మంత్రి మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో అభివృద్ధిలో అన్ని రకాలుగా వెనుకపడ్డ తెలంగాణ... సీఎం కేసీఆర్ సారథ్యంలో ఇప్పుడు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత పోలీసు వ్యవస్థ శాంతి భద్రతలను అదుపులో ఉంచడంతోనే అభివృద్ధి సాధ్యం అయిందన్నారు. మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని ఉప్పల్‌లో ప్రత్యేక మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

శాంతి భద్రతలు బాగుంటేనే అభివృద్ధి సాధ్యం అని, అందుకే స్వరాష్ట్రంలో నూతనంగా ఎన్నో కొత్త పోలీస్ స్టేషన్లు, ఏసీపీ, డీసీపీ జోన్లు, కమిషనరేట్లు ఏర్పాటు చేసి ప్రజలకు మరింత దగ్గరగా ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థను తీసుకువచ్చామన్నారు.

మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ.. మేడ్చేల్ జిల్లాలో మొదటి మహిళా పోలీస్ స్టేషన్ ఉప్పల్‌లో చర్లపల్లిలో నూతన పోలీస్ స్టేషన్ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత కొత్తగా 70 పోలీస్ స్టేషన్లు ఏర్పాటైనట్లు తెలిపారు.

రాచకొండ పోలీస్ కమిషనర్ డీఎస్ చౌహాన్ ఐపీఎస్ మాట్లాడుతూ డ్రగ్స్, అక్రమ రవాణా, కల్తీ విత్తనాల మీద ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఎన్నో కేసులు నమోదు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్, డీసీపీ ట్రాఫిక్ అభిషేక్ మొహంతి ఐపీఎస్, డీసీపీ మల్కాజిగిరి జానకి ఐపీఎస్, డీసీపీ మురళీధర్, డీసీపీ అడ్మిన్ ఇందిర, డీసీపీ అడ్మిన్ నర్మద, డీసీపీ శ్రీ బాల, ఏడీసీపీలు, ఏసీపీలు, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఫ్లై ఓవర్ కుప్ప కూలిన ఘటన బాధాకరం


- ఉప్పల శ్రీనివాస్ గుప్త



నవతెలంగాణ- నాగోల్

సాగర్ రింగ్ రోడ్‌లో బుధవారం కుప్ప కూలిన ఫ్లై ఓవర్ ఘటన చాలా బాధాకరం అని తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. ఫ్లై ఓవర్ బ్రిడ్జిని సందర్శించి.. బాధితులను, పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు సయ్యద్ మహమ్మద్, నరేష్ గుప్త, దుర్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్ క్రీడా మైదానానికి సిరిపురం యాదయ్య పేరు



నవతెలంగాణ- చైతన్యపురి

సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డిల ఆదేశాల మేరకు మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ క్రీడా మైదానానికి తెలంగాణ అమరుడు సిరిపురం యాదయ్య పేరు నామకరణం చేయడం చాలా శుభ సూచకమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వీరమల్ల రామ్ నర్సింహ గౌడ్ అన్నారు. ఆర్కే పురం డివిజన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఎంతో భరోసా కల్పిస్తున్నారని చెప్పారు.

తుర్కయాంజల్‌లో జయశంకర్ వర్ధంతి

నవతెలంగాణ-తుర్కయాంజల్

తుర్కయాంజల్ మున్సిపాలిటీ రాగన్నగూడలోని లక్ష్మీ మేఘా టౌన్ షిప్‌లో బుధవారం జయశంకర్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్రాంత ఇంజనీర్ల సంఘం అధ్యక్షుడు శ్యామ్ ప్రసాద్ రెడ్డి, లక్ష్మీ మేఘా టౌన్ షిప్ కాలనీ అధ్యక్షుడు బారు శ్రీనివాసరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ దేప సందీప్ రెడ్డి, ఉపాధ్యక్షులు పెద్దపల్లి శ్రీనివాస్, తిప్పర్తి పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చర్లపల్లి పోలీస్ స్టేషన్ ప్రారంభం



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి పోలీస్ స్టేషన్‌ను ముఖ్య అతిథులుగా మంత్రులు మహమూద్ అలీ, చామకూర మల్లారెడ్డి, రాచకొండ సీపీ డి.ఎస్ చౌహాన్‌లు హాజరై శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, మల్కాజిగిరి డీసీపీ జానకి, ఏసీపీ వెంకట్ రెడ్డి, కుషాయిగూడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, చర్లపల్లి నూతన ఇన్‌స్పెక్టర్ వై. మల్లికార్జున్ రెడ్డి, కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి, జేరిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నాం : మేయర్ మేకల కావ్య



నవతెలంగాణ-జవహర్‌నగర్

కార్పొరేషన్‌లో అభివృద్ధి పనులతో అద్భుతంగా మారుతుందని మేయర్ మేకల కావ్య అన్నారు. బుధవారం కార్పొరేషన్‌లోని 21వ డివిజన్‌లో కార్పొరేటర్ ప్రేమల శ్రీనివాస్ ఆధ్వర్యంలో భూగర్భ డ్రయినేజీ పనులను మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రతీ డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని, మురుగునీరు రహదారులపై కనిపించదని అన్నారు. తెలంగాణలోనే కార్పొరేషన్ మోడల్‌గా మారుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ శ్రీనివాస్.వర్కింగ్ ప్రెసిడెంట్లు సింగన్న బాల్‌రాజ్, సిద్దులు యాదవ్, భాస్కర్, బాల్ నర్సింహాయాదవ్, కష్ణ, రమేష్, విష్ణు, రాజమౌళి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం..

- ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా యోగా డే
- పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

శరీరానికి, మెదడుకు మధ్య సమన్వయాన్ని కుదిర్చి, సమతుల్యతకు సహకరించే యోగాను ప్రతి వ్యక్తి చేయాల్సిన అవసరం ఉందని, యోగా ఆరోగ్యవంతమైన జీవనానికి కూడ ఎంతో సహకరిస్తుందని యోగా గురువులు చెబుతున్నారు. నేటి హైటెక్ యుగంలో అత్యాధునిక పరిజ్ఞానంతో తయారైన మందులు సైతం కొన్ని రుగ్మతలను నయం చేయలేకపోతున్నాయి. అలాంటి వాటిని నయం చేయగల శక్తి యోగాకు ఉందని, యోగా చేయడం ద్వారా ఉల్లాసంగా.. ఉత్సాహంగా ఉండడమే కాకుండా మనోధైర్యాన్ని పెంపొందించుకోవచ్చు. బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం నగరంలోని ప్రభుత్వ, ప్రయివేట్ స్కూళ్లలో ఘనంగా జరుపుకున్నారు. సైదాబాద్, సికింద్రాబాద్, ముషీరాబాద్, షేక్‌పేట్, అంబర్‌పేట్, నాంపల్లి, హిమాయత్‌నగర్, మారెడుపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

కాలడేరా పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ప్రార్థన సమయం కంటే అర్ధగంట ముందు విద్యార్థులు, ఉపాధ్యాయులు యోగా సాధన చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మందడి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలో ప్రతిరోజు యోగా సాధన జరుగుతుందని, దాని ప్రాముఖ్యతను వివరిస్తూ, మారుతున్న కాలంతోపాటు మానవ జీవన విధానంలో అనేక మార్పులు వస్తున్నాయని గుర్తుచేశారు. అయితే ప్రతినిత్యం యోగాతో తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, విద్యార్థులు తమ మేధాశక్తిని వృద్ధిపరుచుకోవాలన్నారు. యోగాతోనే పరిపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని, ఇది మన పూర్వీకుల నుంచి వారసత్వంగా వచ్చిందని, ప్రపంచానికి యోగ నేర్పింది మనమే అని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు రకరకాల విన్యాసాలు వజ్రాసనం, భుజంగాసనం, ఊష్టాసనం, తడాసనం, సూర్య నమస్కారాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమ్మాజీ, జయలక్ష్మి, సుజాత, రేష్మ, హృదయమేది పాల్గొన్నారు.

అన్ని మతాల ఆచారాలు, సంస్కృతులను గౌరవిస్తున్న ప్రభుత్వం

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-బేగంపేట్

అన్ని మతాల ఆచారాలు, సంస్కృతులను రాష్ట్ర ప్రభుత్వం గౌరవిస్తుందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. బుధవారం సికింద్రాబాద్ లోని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయంలో ఆధ్యాత్మిక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని మంత్రి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో శాంతియాగం, చండీహోమం పూర్ణాహుతిలో పాల్గొన్నారు. ఆలయం ఆవరణలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రధానంగా హైదరాబాద్ నగరంలో వివిధ భాషలు, వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు నివసిస్తున్నారని చెప్పారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు బోనాలు, గణేష్ నవరాత్రులు, రంజాన్, క్రిస్మస్ తదితర పండుగలను ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఆలయాలు, మసీదులు, చర్చి ల అభివద్ధి కి అవసరమైన నిధులను ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణానికి లక్షల మంది భక్తులు వచ్చారని, ఎలాంటి ఆటంకాలు కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసినట్టు పేర్కొన్నారు. రాష్ట్ర సంస్కతికి ప్రతీకగా నిలిచే ఆషాడ బోనాల ఉత్సవాలు ఈ నెల 22 నుండి ప్రారంభం కానున్నాయని, ఈ ఉత్సవాలకు వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో వస్తారని తెలిపారు. అందుకు తగినట్లు వివిధ శాఖల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కష్ణ, ఈట మనోహర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ అత్తిలి అరుణ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అమరుల సంస్మరణ సభను ఘనంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా గురువారం అమరుల సంస్మరణ సభలను జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం సూచించిన విధంగా నిర్వహించాలని, ఈ విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కార్యాచరణ రూపొందిం చుకోవాలని కలెక్టర్ అమోయ్ కుమార్ అన్నారు. గురువా రం తెలంగాణ అమరుల సంస్మరణ కార్యక్రమాలను జిల్లాలోని అన్నిగ్రామాలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో ఉదయం 11 గంటలకు నిర్వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా అమరులకు శ్రద్ధాంజలి ఘటించి, మౌనం పాటించాల్సిందిగా సూచించారు. అనంతరం అమరుల సంస్కరణ తీర్మాణం చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. అదే విధంగా జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, మండల పరిషత్తులు, కార్పొరేషన్లు, జిల్లా పరిషత్తులలో శ్రద్ధాంజలి ఘటించి, రెండు నిమిషాలు మౌనం పాటించాలని తెలిపారు. దీనిని సంబంధిత నిర్ణీత ఫార్మాట్లో అమరుల సంస్కరణ తీర్మాణాలు జాగ్రత్తగా చేయాలని కలెక్టర్ అధికారులకు ప్రత్యేకంగా సూచించారు. అలాగే విద్యాలయాల్లో, ప్రార్ధనా సమావేశంలో అమరుల స్మతిలో భాగంగా వారిని స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటిం చి వారి త్యాగాలను గుర్తు చేసుకోవాల్సి ఉంటుం దన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో మంత్రి చామకూర మల్లారెడ్డి, ఆయా నియోజకర్గాల్లో సంబంధిత ఎమ్మెల్యేలు తమ తమ నియోజకవర్గాల్లో ఉదయం అమరవీరుల స్థూపాల వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తారని తెలిపారు.



ఘనంగా టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడి పుట్టిన రోజు వేడుక

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎం.బి.కష్ణా యాదవ్ పుట్టిన రోజు వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో టీజీవో జలమండలి శాఖ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు టీజీవోతో పాటు టీఎన్జీవో ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా టీజీవో జలమండలి శాఖ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ కష్ణా యాదవ్, తాను గతంలో కలిసి పనిచేశామని, ఆయన స్పందించే తీరు, పనిచేసే విధానం బాగుటుందన్నారు. ఉద్యమ సమయంలో బాగా పనిచేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీజీవో జలమండలి శాఖ సెక్రటరీ చంద్ర జ్యోతి, కోశాధికారి ఉత్తమ్ సింగ్, టీఎన్జీవో జలమండలి శాఖ అధ్యక్షుడు మహేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ యోగా, సంగీత దినోత్సవం



నవతెలంగాణ-బేగంపేట్

అంతర్జాతీయ యోగా, సంగీత దినోత్సవం తెలంగాణ ఈవెంట్ ఫెసిలిటేటర్స్ అసోసియేషన్ (టీఈఎఫ్ఏ), దక్షిణ భారతదేశంలో అతిపెద్ద ఈవెంట్స్ ఇండస్ట్రీ అసోసియేషన్ - తెలంగాణ చాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ (టీసీఈఐ) తెలంగాణ, అగర్వాల్ సమాజ్, పారడైజ్ శాఖలు, బన్సీలాల్‌పేటలోని సుప్రసిద్ధ మెట్ల బావి ప్రాంగణంలో ఉన్న పచ్చిక బయళ్లలో యోగా సెషన్‌ను నిర్వహించడం ద్వారా అంతర్జాతీయ యోగా, సంగీత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. టీసీఈఐ, టీఈఎఫ్ఏ, అగర్వాల్ సమాజ్ యోగా ఔత్సాహికులకు సుప్రసిద్ధ యోగా శిక్షకురాలు, ఫిట్‌నెస్ కోచ్, మిసెస్.యూనివర్స్ ఇంటెలిజెన్స్ 2017 అయిన అభిమానికా యాదవ్, ఆత్మ శోధన యోగా సెషన్‌ను నిర్వహించడం ద్వారా సభ్యులకు ఒక పరివర్తన, ఆత్మపరిశీలన అనుభవాన్ని అందించారు. 300 ఏండ్ల చరిత్ర కలిగిన మెట్ల బావి వద్ద యోగా సెషన్ పాల్గొన్నవారిలో తమ గురించి మరింత అవగాహన పెంచుకోవడానికి, తమలో అంతర్లీనంగా ఉన్న జ్ఞానంతో అనుసంధానం కావడానికి వీలు కల్పించింది. ప్రఖ్యాత గాయని అమతా నాయక్ కొన్ని శ్రావ్యమైన రాగాలతో, ఉత్తేజకరమైన సంగీతంతో సంగీత ప్రియులకు అద్భుత అనుభవాన్ని పంచారు.

టీసీఈఐ వ్యవస్థాపక అధ్యక్షుడు సూరత్ సింగ్ మల్హోత్రా మాట్లాడుతూ, శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండటానికి యోగా అత్యంత అనుకూలమైన మార్గమన్నారు. టీసీఈఐ ప్రెసిడెంట్ బలరామ్ బాబు ఈ కార్యక్ర మంలో పాల్గొన్నవారందరికీ ధన్యవాదాలు తెలిపారు. అగర్వాల్ సమాజ్ తెలంగాణ ప్యారడైజ్ శాఖ టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరించింది. ఐ స్క్వేర్ ఎంటర్‌టైన్‌మెంట్, వైలెట్ వరల్డ్‌వైడ్, కశ్వీ క్రియేషన్, విక్టరీ ఫోటోగ్రఫీ, సైంటిస్ట్ బ్యై సంత్స్ బీలు ఇంటర్నేషనల్ యోగా అండ్ మ్యూజిక్ డేకు సహ-స్పాన్సరర్‌లుగా ఉన్నారు. అగర్వాల్ సమాజ్ తెలంగాణ ప్యారడైజ్ శాఖ ఆఫీస్ బేరర్లు బీ ప్రెసిడెంట్ ధీరజ్ జీ ఖేతన్, సెక్రటరీ దీపక్ అగర్వాల్, ట్రెజరర్ అశోక్ చోఖానీ, టీఈఎఫ్ఏ, ప్రెసిడెంట్, మనోజ్ ఇనాని, వైస్ ప్రెసిడెంట్ నీరు మోహన్ తదితరులను ఈ సందర్భంగా సత్కరించారు.

మానసిక ఆరోగ్యాన్ని పెంచుకోవడానికి అద్భుత ప్రక్రియ యోగా



నవతెలంగాణ-బేగంపేట్

ఇంటర్నేషనల్ యోగా డే సందర్భంగా బుధవారం కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్స్ సికిందాబాద్‌లో డాక్టర్లు, వైద్య సిబ్బందితో కలిసి 108 సూర్య నమస్కారాలు చేశారు. ఈ సందర్భంగా రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్, సన్‌షైన్ జోన్ అండ్ జాయింట్ ఇనిస్టిట్యూట్ చైర్మెన్, కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎ.వి.గురవారెడ్డి మాట్లాడుతూ కంటెంట్ కంటే ఇంటెంట్ చాలా ముఖ్యమని యోగా డే సందర్భంగా ఆరోగ్యాన్ని పెంచుకోవడానికి ఒక అడుగు ముందుకేసి 108 సూర్య నమస్కారాలు చేశామని తెలిపారు. ప్రపంచం మొత్తానికి ఇండియా ఇచ్చిన అద్భుతమైన గిఫ్ట్ యోగా అని తెలిపారు. యువకులు రాత్రి వేళ ఎంత డిస్కోడ్యాన్స్‌లు చేసినా ఉదయం ఒక గంట యోగా చేస్తే శరీరం, మనస్సు చక్కగా ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్లు డాక్టర్ భవాణి, డాక్టర్ ఆదర్శ్ అన్నపరెడ్డి, డాక్టర్ దినేష్ శర్మ, డాక్టర్ అజిత్ విక్రం, డాక్టర్ సుదాంష్ డాక్టర్ వినోద్‌కుమార్, డాక్టర్ నివేదిత, డాక్టర్ వందన, డాక్టర్ పరిమలతో పాటు డాక్టర్ హర్ష తదితరులు పాల్గొన్నారు.



స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో జీవిత కథల సంకలనం

నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో 21 మంది తమ జీవిత కథలు రాయడం జరిగింది. జీవితంలో జరిగిన ఆటుపోట్లను అన్నిటినీ ఎదుర్కొని సాధించిన ప్రగతిని కండ్లకు కట్టినట్టు చూపించారు. పద్మభూషణ్ డాక్టర్ ఎస్ రావుకు పుస్తకాన్ని అంకితం ఇచ్చారు. వారి జీవిత కథను కూడా పొందుపరచారు. జీవిత పోరాటంలో... జీవిత కథల సంకలనం 24న కమలా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ హాల్లో సాయంత్రం ఐదు గంటలకు జిల్లా అదనపు కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి చే ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుంది. తెలంగాణ ప్రజా సాంస్కతిక కేంద్రం కన్వీనర్ జి రాములు , మోదుగు పూలు పత్రిక ఎడిటర్ భూపతి వెంకటేశ్వర్లు , ప్రముఖ రచయిత పి జ్యోతి ప్రసంగిస్తారు. ఆవిష్కరణ కార్యక్రమం అనంతరం అభ్యుదయ ఆర్ట్స్ ఈసీఐఎల్ వారిచే కలహాల కాపురం నాటిక ప్రదర్శించ బడుతుంది. పై కార్యక్రమం ఆహ్వాన పత్రికను రిలీజ్ కార్యక్రమం కమలానగర్ ఆఫీసులో జరిగింది. స్ఫూర్తి గ్రూప్ సభ్యులు గొడుగు యాదగిరిరావు జి శివరామకష్ణ తాడూరిగన్ కుమార్ వి బంగారు ఆచార్యులు, శ్రీమన్నారాయణ, కోమటి రవి, సామాజిక ఉద్యమం ప్రముఖులు జి రఘుపాల్, పీఎస్ఎన్ మూర్తి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తిని నింపేందుకే ఒలింపిక్ డే రన్



నవతెలంగాణ-కంటోన్మెంట్

అంతర్జాతీయ ఒలింపిక్ డే సందర్భంగా జింఖానా మైదానం నుంచి శుక్రవారం ఉదయం 6.30 గంటలకు ఎల్బీ స్టేడియం వరకు ఒలింపిక్ రన్ ప్రారంభమవుతుందని క్రీడాకారులు, విద్యార్థులు, యువత పాల్గొని విజయవంతం చేయాలనీ కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ చైర్మెన్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ కోరారు. బోయినపల్లి ప్లే గ్రౌండ్ లో స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు వీ ఆర్ హాస్పిటల్ ఎండీ నందకిషోర్ తో కలిసి బుధవారం ఒలింపిక్ డే రన్ వివరాలను వెల్లడించారు. గతంలో బోయినపల్లి ప్లే గ్రౌండ్ నుంచి ఒలింపిక్ రన్ ప్రారంభమయ్యేదని, దూరం ఉండడంతో 4 ఏండ్లుగా జింఖానా గ్రౌండ్ నుంచి కొనసాగిస్తున్నామని చెప్పారు. మాస్టర్ అథ్లెట్ జాతీయ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రాగిరు ప్రభుకుమార్ గౌడ్ మాట్లాడుతూ ఒలింపిక్ రన్ లో విద్యార్థులు. క్రీడాకారులు రాజకీయ నాయకులూ పాల్గొంటున్నారని వీరికి వీఆర్ హాస్పిటల్ ఎండి. నందకిషోర్ జెర్సీలు అందజేస్తు న్నారని తెలిపారు. హ్యూమన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రకాష్ భాటియా వాటర్, స్నాక్స్ అందజేస్తున్నారన్నారు. వీఆర్ హాస్పిటల్ జెర్సీలను జంపన ప్రతాప్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, నంద కిశోర్, రెజ్లింగ్ కోచ్ సాయిబాబా యాదవ్, కుమార్, గౌరీశంకర్, మౌల, వరప్రసాద్, యాదగిరి పాల్గొన్నారు.



పేద కుటుంబానికి బీఆర్ఎస్ చేయూత

నవతెలంగాణ-కాప్రా

పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు బిఆర్ఎస్ అండగా ఉంటుందని చర్లపల్లి డివిజన్ నాయకులు, డప్పు గిరిబాబు, రెడ్యానాయక్‌లు పేర్కొన్నారు.చర్లపల్లి డివిజన్ కు చెందిన కష్ణా నాయక్ కుమారుడు నరసింహ నాయక్ ఇటీవల జరిగిన పోలీసు ఉద్యోగ పరీక్షలో ఉత్తీర్ణత సాధించినా సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం ఒరిజినల్ సర్టిఫికెట్లు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో ఉండిపోవడంతో ఆ కుటుంబం డబ్బులు చెల్లించలేక సహాయం కోసం నానా ఇబ్బందులు పడుతోంది. నరసింహనాయక్ ఒరిజినల్ సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ కు 19వ తేదీ చివరి తేదీ అన్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి విద్యార్థి కుటుంబానికి అండగా నిలవాలని చర్లపల్లి డివిజన్ నాయకులను ఆదేశించారు. కొమ్మూరి ప్రతాపరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలకు వెళ్లిన పార్టీ నాయకులు గిరిబాబు కళాశాల యాజమాన్యంతో మాట్లాడి రెండు సంవత్సరాల ఫీజు రూ. 70 వేలు చెల్లించేలా యాజమాన్యాన్ని ఒప్పించారు. ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు పడుతున్న తమ కుటుంబానికి ఎమ్మెల్యే, నాయకులు అండగా నిలిచి ఆదుకోవడంతో కృష్ణ నాయక్ కుటుంబం ధన్యవాదాలు తెలిపింది.



చర్లపల్లి పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్ అలీ కి చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ తో కలిసి పూల మొక్కను అందజేసిన మలిదశ తొలి ఉద్యమకారుడు నాగిళ్ల బాల్ రెడ్డి. నవతెలంగాణ-కాప్రా

ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాలు పంపిణీ చేసిన క్రిశాంక్



నవతెలంగాణ-కంటోన్మెంట్

గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మెన్ మన్నె క్రిశాంక్ బుధవారం కంటోన్మెంట్‌లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 1084 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో ఏడో వార్డు కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (80 మంది విద్యార్థులకు), గంగయ్య బస్తీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (100 మంది), చిన్న కమేలా లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (104 మంది) విద్యార్థులకు నోట్ పుస్తకాలను మాజీ బోర్డు సభ్యుడు పి.శ్యామ్ కుమార్ తో కలిసి పంపిణీ చేశారు. అనంతరం 3వ వార్డు మడ్‌ఫోర్ట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 800 మంది విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సువర్ణ, శకుంతల, సంధ్య సునీత, వేణు, రాజా రెడ్డి, విజయ్, నరేందర్, ఉమేష్, మోని, సాయి తదితరులు పాల్గొన్నారు.

బస్తీలో పర్యటించిన కార్పొరేటర్



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ బస్తీలో తాగునీటి సరఫరా సమస్య, లోప్రెషర్ విషయంపై స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ బుధవారం పర్యటించారు. నల్లా నీటిని పరిశీలించిన అనంతరం కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వాటర్ వర్క్స్ మేనేజర్ వేణుగోపాల్, లైన్ మెన్ భీం, జవాన్ ప్రభాకర్ , కాలనీ అధ్యక్షులు వాసు, మధు, నిసార్ అహ్మద్ గోరి , కాలనీవాసులు పాల్గొన్నారు.

'అమరవీరుల స్థూపం ఆవిష్కరణకు భారీగా తరలిరండి'



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ఈ నెల 22 న(నేడు) నిర్వహించనున్న అమరవీరుల స్థూపం ఆవిష్కరణ కు పార్టీ నాయకులు, కార్యకర్తలు , ప్రజలు భారీ గా తరలి రావాలని వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితాఅనిల్ కిశోర్ గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన అమర వీరుల స్థూపం ఆవిష్కరణకు డివిజన్ నుండి భారీగా తరలి వచ్చి సభను విజయవంతం చేయాలనికోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు భాస్కర్, అనిల్, సుదేష్ ,మల్లేష్ ,జందార్, మైవన్ ,రఘుపతి రెడ్డి ,రాజు ,రమ, కల్పన తదితరులు పాల్గొన్నారు

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మాస్ మీడియా అధికారి మృతి

- వేణుగోపాల్ రెడ్డి మరణం తీరని లోటు : పుట్ల శ్రీనివాస్



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మాస్ మీడియా అధికారి వేణు గోపాల్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పాండిచ్చేరి మార్గంలో వెళ్తుండగా రోడ్డు ప్రమాదం జరగడంతో వేణు గోపాల్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందారు. అతని చిన్న కొడుకు పరిస్థితి విషమంగా ఉండగా, భార్య ,పెద్ద కొడుకు జిప్మర్ పాండుచ్చేరిలో వైద్యుల చికిత్సలో ఉన్నారు. ఇదిలా ఉండగా వేణుగోపాల్ రెడ్డి మరణం తీరని లోటని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ అన్నారు. మేడ్చల్ కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో వేణుగోపాల్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ వేణు గోపాల్ రెడ్డి ఆకస్మిక మరణం తనని కలచివేసిందని వారి కుటుంబ సభ్యులు త్వరగా కోలుకోవాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు.

నేతాజీ విద్యాసంస్థలో ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

వారాసిగూడ మాణికేశ్వరి నగర్‌లోని నేతాజీ విద్యాసంస్థలో బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని పీఎస్ఆర్, బ్రహ్మకుమారీస్ సీతాఫల్ మండి వారి సహకారంతో యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో పాఠశాల విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోట్ల నిరంజన్ రెడ్డి, పీఎస్ఆర్, బ్రహ్మకుమారీస్ సీతాఫల్‌మండి సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ నిరంజన్ రెడ్డి విద్యార్థులతో యోగాసనాలు చేయించి యోగా ప్రతిరోజు చేయడం వలన కలిగే ప్రయోజనాలు గురించి వివరించారు.

గోపు రమణారెడ్డి నేతృత్వంలో యోగ క్యాంపు



నవతెలంగాణ-నేరేడ్ మెట్

ఆర్ కె పురం ఆఫీసర్స్ కాలనీ లో గోపు రమణారెడ్డి ఆధ్వర్యంలో ఆయన నివాసం వైట్ హౌస్‌లో బుధవారం యోగా క్యాంపు జరిగింది. నందు పర్యవేక్షణలో జరిగినక్యాంప్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్నల్ డిహెచ్ రావు, ఉష, డాక్టర్ కుసుమ శర్మ ప్రత్యేక ఆహ్వానితులుగా హజరైనారు. ప్రార్ధనతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో అనేక వ్యాయామాలు చేసి చూపించి, యోగ వల్ల ఉపయోగాలు తెలియజేశారు. అనంతరం సర్టిఫికెట్, అల్పాహారం తో కార్యక్రమాన్ని ముగించారు. కార్పొరేటర్ శ్రవణ్ కుమార్, బీజేపీ సీనియర్ నాయకులు డాక్టర్ నరసింహ గౌడ్, పెద్ద సంఖ్యలో మాజీ సైనికులు, మహిళలు పాల్గొన్నారు.

జెఈఈ అడ్వాన్స్‌లో ర్యాంక్ సాధించిన విద్యార్థిని అభినందించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-కూకట్‌పల్లి



ఫతేనగర్‌కు చెందిన రిక్షా కార్మికుడు శివ నాయక్ కొడుకు పవన్ నాయక్ జేఈఈ అడ్వాన్స్ పరీక్షలో ఆల్ ఇండియా ర్యాంక్ 141 వ సాధించిన సందర్భంగా, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తన క్యాంప్ కార్యాలయంలో విద్యార్థిని అభినందిస్తూ ఆర్థిక సాయం అందించారు. ఎమ్మెల్యేతో పాటు కూకట్‌పల్లి ఎంఆర్‌ఓ గోవర్ధన్ కూడా ఆర్థిక సహాయం అందించి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తల్లిదండ్రులు కూలీ పని చేసుకుంటూ తమ కుమారుని చదివించారని, తల్లిదండ్రుల కష్టాన్ని చూసి తను ఉన్నత శిఖరాలకు చేరాలనే సంకల్పంతో పవన్ నాయక్ ఆల్ ఇండియా లేవల్లో 141 వ ర్యాంకు సాధించడం ఎంతో గర్వకారణంగా ఉందని తెలిపారు. ఎంతోమందికి ఆదర్శంగా నిలిచే ఇటువంటి విద్యార్థుల్ని ప్రోత్సహించాలని భవిష్యత్తులో కూడా తనవంతు సహాయం అందిస్తూనే ఉంటానని అన్నారు.

ఆచార్య జయశంకర్ ఆశయాలు మనందరికీ ఆదర్శం

- దొడ్ల రామకృష్ణ గౌడ్

నవతెలంగాణ-కూకట్‌పల్లి



తెలంగాణా సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా, ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కుమారుడు, దొడ్ల రామకృష్ణ గౌడ్ ఎల్లమ్మబండ మెయిన్ రోడ్డులో ఉన్న జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ, తెలంగాణా ఉద్యమంలో పాల్గొని తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ ఏర్పాటులో కేసీఆర్‌కు మార్గదర్శిగా, సలహాదారుగా వెన్నంటే నిలిచిన ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు మన అందరికి ఆదర్శం అని, ఆయన కోరుకునట్లే కేసీఆర్, కేటీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణా అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, ఉపాధ్యక్షులు చిన్నోళ్ల శ్రీనివాస్, రామ స్వామి, వాసుదేవరావు, వెంకటేష్, అర్వరవి, రవీందర్, కటికరవి, కూర్మయ్య మారుతి, తదితరులు పాల్గొన్నారు.

అన్ని హంగులతో డిగ్నిటీ హౌసింగ్ టౌన్ షిప్

- రూ.1474.75 కోట్ల వ్యయంతో భారీ ప్రాజెక్ట్
- కొల్లూర్‌లో 15,660 డబుల్ బెడ్ రూమ్‌లు సిద్ధం
- నేడు డబుల్ బెడ్ రూమ్ టౌన్ షిప్‌ను ప్రారంభించనున్న సీఎం కేసీఆర్

నవతెలంగాణ-సిటీబ్యూరో



గూడు లేని నిరుపేదలకు సొంతిల్లు కల సాకారం త్వరలోనే నెరవేరబోతోంది. నిరుపేదలు ఆత్మ గౌరవంతో బతకాలనే ఆకాంక్ష రాష్ట్ర ముఖ్యమంత్రి సంకల్పంతో జీహెచ్ఎంసీ పరిధిలో ఎంపిక చేసిన 111 ప్రాంతాలలో నిర్మించిన ఒక లక్ష డబుల్ బెడ్ రూం ఇండ్ల లక్ష్యం త్వరలో నెరవేరనుంది. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలో ఆర్.సీ పురం మండలం కొల్లూరు గ్రామంలో రెండో దశ కింద చేపట్టిన కేసీఆర్ నగర్ డిగ్నిటీ హౌసింగ్ టౌన్ షిప్‌లో 15,660 నిర్మించిన డబుల్ బెడ్ రూమ్‌లను సీఎం కేసీఆర్ గురువారం ప్రారంభించనున్నారు.

117 బ్లాక్స్ - 234 లిఫ్టులు

సకల హంగులతో, మౌలిక సదుపాయాలు, మెరుగైన సౌకర్యాలతో ప్రభుత్వ పరంగా నిర్మించిన డబుల్‌బెడ్‌రూంలను పేదలకు ఉచితంగా పంపిణీ చేస్తారు. రూ.1474.75 కోట్ల వ్యయంతో కార్పొరేట్ స్థాయిలో నిర్మించిన అపార్ట్ మెంట్‌లకు తీసిపోకుండా కొల్లూర్‌లో సకల హంగులతో డబుల్ బెడ్‌రూంలను నిర్మించారు. 117 బ్లాక్‌లల్లో గహాల నిర్మాణాలు చేపట్టారు. అవసరాన్ని బట్టి ప్రతీ బ్లాక్‌కు రెండు లేదా మూడు స్టేయిర్ కేస్‌ను ఏర్పాటు చేశారు. స్టిల్ట్ పార్కింగ్‌తో పాటు పెప్ బ్లాక్, వాచ్ మెన్ గది ఏర్పాటు చేశారు. ప్రమాదాల నియంత్రణకు ఫైర్ ఫిటింగ్, 8 మంది కెపాసిటీ గల ప్రతీ బ్లాక్‌కు రెండు చొప్పున 234 లిఫ్టులను ఏర్పాటు చేశారు. లిఫ్ట్, గహాలకు నిరంతర విద్యుత్ కోసం పవర్ బ్యాక్ అప్ కోసం ప్రత్యేక జనరేటర్ ఏర్పాటు చేశారు.

గ్రేటర్ పరిధిలో 111 లొకేషన్‌లలో లక్ష డబుల్ బెడ్ రూమ్‌లు జీహెచ్ఎంసీ సరిధిలో నివసించే నిరుపేదల కోసం 111లొకేషన్‌లో 1 లక్ష డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణానికి (మొత్తం ప్రాజెక్టు వ్యయం) రూ.9,714.59కోట్లు కాగా అందులో 6,867 కోట్ల ఖర్చుతో 98 వేల డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలు చేపట్టారు. అందులో 68,176 ఇండ్లను 71లొకేషన్లలో పూర్తి చేశారు. మిగతా గహాలు 38 లొకేషన్లలో వివిధ ప్రగతి దశలో కలవు. 2 లొకేషన్లలో 2,026 గహాలు వివిధ కారణాల వల్ల నిర్మాణాలను చేపట్టలేకపోయారు. అందులో 42 లొకేషన్‌లలో చేపట్టిన 62,516 రెండు పడకల గదులు పూర్తై ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. మారో 29 లొకేషన్ (ఇన్ సీటు)పేదల పాత గహాలు తొలగించి కొత్త గహాలు నిర్మించిన 5,660 గహాలు లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని నిర్మాణం

- 6 నుండి 36 మీటర్ల వెడల్పు గల 13.50 కిలోమీటర్ల రోడ్డు.భవిష్యత్తులో రోడ్డు కటింగ్ లేకుండా నాలా ఏర్పాటు. 21 వేల కే.ఎల్ సామర్థ్యం గల వాటర్ స్టోరేజ్ అండర్ గ్రౌండ్‌లో ఏర్పాటు.అండర్ గ్రౌండ్ ద్వారా విద్యుత్ కేబుల్ ఏర్పాటు. కామన్ ఏరియాలో లైటింగ్. లిఫ్టులకు వాటర్ సప్లై , ఎస్.టి.పి లకు నిరంతర విద్యుత్ సరఫరా కోసం 30 కేవిఏ నుండి 400 కె.వి.ఎ వరకు 133 జనరేటర్ ఏర్పాటు చేశారు. మురుగు నీటిని బయటకు పంపించకుండా రీసైక్లింగ్ చేసి, సుందరీకరణ పనులకు నీటి అందించేందుకు అవసరమైన పైప్ లైన్ ఏర్పాటు. వర్షపు నీటిని సంరక్షించేందుకు ఇంకుడు గుంతలు ఏర్పాటు. 137 విద్యుత్ ట్రాన్స్ పార్మర్లు. వీధి దీపాల కోసం 528 పోల్స్, హైమస్ట్ లైట్ కోసం 11 పోల్స్ ఏర్పాటు చేశారు. 54000 స్క్వేర్ ఫీట్ గల 3 షాపింగ్ కాంప్లెక్స్ లలో 118 షాపులు ఏర్పాటు. ప్లే స్కూల్, ప్రాథమిక, ఉన్నత పాఠశాల, బస్ టెర్మినల్, బస్ స్టాప్, పోలీస్ స్టేషన్, ఫైర్ స్టేషన్, మిల్క్ బూత్‌లు, పెట్రోల్ బంకులు, పోస్టాఫీసు, ఎ.టి.ఎం బ్యాంక్, ఏర్పాటుకు చర్యలు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ యార్డు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టారు.

విశ్వనగరం దిశగా అభివృద్ధి సంక్షేమంతో హైదరాబాద్



- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని ఓల్డ్ బోయిన్‌పల్లిలోని ప్రజలకు అభివృద్ధి, సంక్షేమంతో పాటు మౌళిక సదుపాయాలు కల్పించి నియోజకవర్గంలో ముందు నిలిపేందుకు అహర్నిశలు కృషి చేశామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. బుధవారం డివిజన్ పరిధిలో ఎమ్మెల్యే కష్ణారావు కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్‌తో కలిసి రూ.1 కోటి 16 లక్షల వ్యయంతో పలు సీసీ రోడ్డు పునరుద్ధరణ పనులకు వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒకపక్క సంక్షేమం, మరోవైపు అభివృద్ధితోపాటు ప్రజలకు కావలసిన మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రతినిత్యం పనిచేస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ హైదరాబాద్ మహానగరాన్ని విశ్వనగరంగా మార్చారని, నేడు అంతర్జాతీయ స్థాయిలో పెట్టుబడులు హైదరాబాద్ మహానగరానికి విచ్చేసి మన యువతకి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందంటే ముఖ్యమంత్రి కేసీఆర్ ఇక్కడ కల్పిస్తున్న సౌకర్యాలు, అభివద్దే ప్రధాన కారణమని తేలిపారు. తిరిగి ముచ్చటగా మూడోసారి కూడా ముఖ్యమంత్రిగా కేసీఆర్‌నే ప్రజలు కోరుకుంటున్నారని, తెలంగాణ రాష్ట్రం భవిష్యత్తులో మరింత ముందుకు వెళుతుందనడంలో ఏమాత్రం సందేహం లేదన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

115వ రోజుకు చేరిన సూపర్ మాక్స్ కార్మికుల నిరాహార దీక్షలు

- కార్మికుల బాధలు పట్టించుకోని మేనేజ్మెంట్
- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



850 మంది కార్మిక సోదర, సోదరీమణులు గత 11 నెలలుగా వేతనాలు లేక, ఆకలి బాధలు తట్టుకోలేక పిల్లలకు కొత్తగా ఫీజులు కట్టాలని బాధతో తల్లడిల్లి పోతున్నారని... హెచ్ఎంఎస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఐ.ఎస్.రావుని సమస్యలపై నిలదీయడం జరిగింది. కార్మికుల సమస్యపై స్పందిస్తూ హెచ్ఎంఎస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి ఈనెల 26వ తేదీన ఉదయం కంపెనీకి వస్తానని, కార్మికుల సమస్యలపై చర్చించి పరిష్కార దిశగా అడుగులు వేద్దామని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ ... సూపర్ మాక్స్ కార్మికులకు సంఘీభావం తెలియజేశారు. కంపెనీలో వెంటనే ఉత్పత్తి ప్రారంభించాలని, పెండింగ్లో ఉన్న వేతనాలు, బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని ఈ సమస్యకు పరిష్కారం చూపాలని, లేనిపక్షంలో మిగతా కార్మిక సంఘాలను కూడా కలుపుకొని ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. 115వ రోజు దీక్ష శిబిరంలో భాగంగా కూర్చున్న వారు మాజీ యూనియన్ నాయకులు గణేష్ శ్రీనివాస్, కిరోసిన్ శ్రీనివాస్, హేమంత్, వీరస్వామి, రాజు కుమార్, సలీం భాష, ఐ.ఎస్. రావు ,ఈశ్వర్ రావు, గోపాల్ రెడ్డి, జె.ఎస్. కే నాయుడు, కార్మిక సోదర, సోదరీమణులు పాల్గొన్నారు.

సబ్బండ వర్గాల అభ్యున్నతికి కేసీఆర్ కృషి: మంత్రి మల్లారెడ్డి



- అర్హులైన 90మంది లబ్దిదారులకు కుట్టుమిషన్లు పంపిణీ

నవతెలంగాణ-శామీర్‌పేట

సబ్బండ వర్గాల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ నియోజకవర్గం శామీర్‌పేట్ మండల కేంద్రంలోని రెడ్డి భవన్‌లో నేషనల్ అకాడమీ అఫ్‌కన్ స్ట్రక్షన్ వారి ఆధ్వర్యంలో మహిళాలకు కుట్టు మిషన్ శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్మిక శాఖ మంత్రి చామకుర మల్లారెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...శామీర్‌పేట్, ముడుచింతలపల్లి మండలాలకు చెందిన అర్హులైన దాదాపు 90మంది మహిళలకు కుట్టు మిషన్‌లు మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ డాక్టర్ మధుకర్ రెడ్డి, ఎంపీపీ ఎల్లూభాయిబాబు, జడ్పీటీసీ అనిత లాలి, మండల రైతు బంధు అధ్యక్షుడు కంఠం కృష్ణారెడ్డి, కేసీఆర్ సేవా దళ్ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్ ఖాన్, నర్సింహ రెడ్డి, తదితరులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సర్వ మతాలకు రాష్ట్ర ప్రభుత్వం సముచిత స్థానం

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-బాలానగర్



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నియోజకవర్గంలోని అన్ని మతాల దేవాలయాల్లో ప్రార్థనలు చేశారు. బాలానగర్‌లోని గురుద్వారాలో ప్రార్థన నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అన్ని మతాలు, కులాలు కలిసి అందరూ అన్నదమ్ములా ప్రశాంతమైన వాతావరణంలో జీవిస్తున్నమన్నారు. చర్చీలు, మసీదులు, గురుద్వారాలు వంటి అన్ని దేవాలయాలకు నిధులు కేటాయిస్తూ అన్ని మతాల పండుగలకు వారి సంప్రదాయానికి అనుగుణంగా దుస్తులు, ప్రోత్సాహకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆవుల రవీందర్ రెడ్డి, ముద్దం నరసింహా యాదవ్, డీసీ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని మతాల దేవాలయాల్లో ప్రార్థనలు

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా, బుధవారం ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నియోజకవర్గంలోని అన్ని మతాల దేవాలయాల్లో ప్రార్థనలు చేశారు. ముందుగా కూకట్‌పల్లి రామాలయంలో వేద పండితులు సమక్షంలో ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేరుపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నియోజకవర్గంలోని చర్చ్, మజీద్‌లలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అన్ని మతాలు, కులాలు కలిసి అందరూ అన్నదమ్ముల్లా ప్రశాంతమైన వాతావరణంలో జీవిస్తున్నామని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని మతాలు, దేవాలయాల అభివద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకున్నమన్నారు. యాదాద్రి దేవాలయం గత ప్రభుత్వాలు ఎంత నిర్లక్ష్యం చేశాయో, నేడు ఆ దేవాలయం చూడడానికి ప్రపంచ వ్యాప్తంగా పర్యాటకులు వస్తున్నారంటే అది కేసీఆర్ పుణ్యఫలమేనని అన్నారు. చర్చిలు, మసీదులు, గురుద్వారాలు, వంటి అన్ని దేవాలయాలకు నిధులు కేటాయిస్తూ అన్ని మతాల పండుగలకు వారి సంప్రదాయానికి అనుగుణంగా దుస్తులు అందిస్తూ ప్రోత్సాహకాలు అందిస్తున్న గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌లు జూపల్లి సత్యనారాయణ. డీసీ రవి కుమార్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి

నవతెలంగాణ-దుండిగల్



తెలంగాణ జాతిపిత ప్రజల ఆకాంక్షలను ఎలుగెత్తి చాటిన ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి రాజీవ్ గృహకల్పలో నిర్వహించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 31 వ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు తోట బిక్షపతి నేతృత్వంలో బుధవారం రాజీవ్ గృహకల్ప లోని ప్రొఫెసర్ జయ శంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధన కోసం సారు తెలంగాణ లో నాయకులందరిని ఐక్యం చేయడంతో పాటు ప్రతి ఒక్కరిని కలిసేందుకు ఆయన ఎక్కని మెట్టు లేదు తొక్కని గడపలేదు గల్లీ నుంచి ఢిల్లీ దాకా అందర్నీ ఏకం చేసి ముందుండి నడిపించిన మన మహనీయుడు జయశంకర్ కి రాష్ట్ర ప్రజలందరూ రుణపడి ఉంటారని ఆయన చేసిన త్యాగం తీర్చలేనిది అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ జాయింట్ సెక్రెటరీ కుమార్ రెడ్డి బీఆర్ఎస్ నాయకురాలు సుకన్య 32 వ డివిజన్ మహిళా అధ్యక్షురాలు స్వర్ణకుమారి 31వ డివిజన్ ఉపాధ్యక్షులు మంజుల, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ప్రధానోపాధ్యాయ అవార్డు గ్రహీత నరేందర్ రెడ్డికి సత్కారం



నవతెలంగాణ-కూకట్‌పల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా, మేడ్చల్ విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యా దినోత్సవం పురస్కరి ంచుకోవడం జరిగింది. మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జరిగిన ఈ కార్యక్రమంలో, కుకట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేందర్ రెడ్డికి, జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రధానోపాధ్యాయ పురస్కారం, ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యా యులు మాట్లాడుతూ, ప్రధానోపాధ్యాయులు నరేందర్ రెడ్డి పనితీరు అంకితం భావాన్ని మెచ్చి, పాఠశాల అభివృద్ధికి ,విద్యార్థుల అభ్యాసన, అభివృద్ధికి ఆయన చేసిన విశేష సేవలకు గుర్తింపుగా, జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రధానోపాధ్యాయ పురస్కారం, ప్రశంస పత్రం జిల్లా మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారి పాల్గొన్నారు.



మేడ్చల్ పట్టణంలోని బాలాజీ నగర్‌లోని నిరుపేదలకు ఎల్నదాయి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావర సరుకులను పంపిణీ చేశారు. అనంతరం ఫౌండర్ చైర్మెన్ యాతరత్న వనజ మాట్లాడుతూ నిరుపేదలకు నిత్యవసర సరుకులు ,పండ్లు,పుస్తకాలు,బట్టలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ డైరెక్టర్ గీత, పవణ్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ- మేడ్చల్

విద్యతో పాటు స్విమ్మింగ్‌లోనూ ప్రతిభ కనబరిచిన ఓక్రీడ్జ్ విద్యార్థులు



నవతెలంగాణ-దుండిగల్

మారుతున్న ప్రపంచానికి ప్రతి విద్యార్థి ప్రత్యేక ప్రతిభను పెంపొందించడానికి వారిని సంసిద్ధం చేస్తూ సమగ్ర విద్యతో పాటు అన్ని రంగాల్లోనూ రాణించేందుకు ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ నిరంతర కృషి చేస్తుందని, పాఠశాల ప్రిన్సిపల్ బల్జిత్ ఉబెరాయ్ తెలిపారు. కుత్బులాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ పరిధిలోని ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ వేసవి సెలవులు విరామ సమయంలో ఓవైపు అత్యుత్తమైన విజయాల వైపు దూసుకుపోతున్నారు. హైదరాబాద్ యూత్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్‌లో విద్యార్థులు క్రిషా, మీరా, కృతికలు ఈతలో అసాధారణమైన తమ ప్రతిభ నైపుణ్యాలను ప్రదర్శించి బంగారు, రజత, కాంస్య పతకాలు సాధించి సిమ్మింగ్ ఛాంపియన్‌లుగా నిలిచారు. గ్రేడ్ 7 ఐజీసీఎస్ విద్యార్థిని అయిన అద్విత తన నిస్వార్థ ప్రయత్నాలతో నిరుపేద పిల్లలకు విలువైన జ్ఞానాన్ని నైపుణ్యాలను అందించడం ద్వారా అద్విత వారిని శక్తివంతం చేసింది. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్స్ సామాజిక కార్యక్రమాలలో క్రియాశీలకంగా ఉండటం కొత్త బిజినెస్ వెంచర్లను ప్రారంభించడంతో అసాధారణ ప్రతిభ కలిగిన ఎస్ శార్వరి తన అత్యుత్తమ విజయాలను ఫేస్ స్టేట్ యూనివర్సిటీ, స్టోనీ బ్రూక్ యూనివర్సిటీ వంటి సుప్రసిద్ధ విశ్వవిద్యాలయాల నుండి ఆఫర్లను అందుకుందని ఓక్రిడ్జ్ యాజమాన్యం తెలిపింది.

స్వయం ఉపాధితో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

- ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

నవతెలంగాణ-బాలానగర్



ప్రతి మహిళ ఆర్థిక స్వేచ్ఛ కలిగి ఉండాలని, అందుకోసం మహిళలు స్వయం ఉపాధి మార్గాలను అందిపుచ్చుకుని మరో నలుగురికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ఆకాంక్షించారు. బుధవారం డివిజన్ పరిధిలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు కుట్టు మిషన్ శిక్షణ పొంది కుటుంబ భారంలో భాగస్వామ్యం కావాలని కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ సూచించారు. బుధవారం డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నిరుద్యోగ మహిళలు కుటుంబ బాధ్యతల్లో పాలు పంచుకుని తోడుగా నిలిచేందుకు ఉచిత కుట్టు శిక్షణ మహిళలకు ఎంతో లాభదాయకమని, అందుకు ప్రతి ఒక్కరూ తప్పని సరిగా కుట్టు మిషన్ శిక్షణ పొందాలన్నారు. అనంతరం మాట్లాడుతూ కార్పొరేటర్ ప్రభాకర్ రెడ్డి నగర్, శివ శంకర్ నగర్ లో 150 మంది మహిళలతో కలిసి కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని అతి త్వరలో కూకట్‌పల్లి శాసన సభ్యులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతుల మీదగా ప్రారంభిస్తామని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫతేనగర్ డివిజన్ జనరల్ సెక్రెటరీ సుదర్శన్ రెడ్డి, ఎంజీఓ సుభద్ర, శిల్పాగౌడ్ , కుమారి, బాలమణి, మీనా కుమారి, స్వాతి, రామ్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సురేందర్ నాయుడు పాల్గొన్నారు.

రసాభాసగా సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-శామీర్‌పేట



మూడుచింతలపల్లి మండల పరిషత్తు కార్యక్రమంలో బుధవారం ఎంపీపీ వనందాస్ హారిక మురళి గౌడ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. లక్ష్మాపూర్ గ్రామంలో రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలని రీసర్వే చేసి ఏడు సంవత్సరాలు కావస్తున్న రైతులకు పట్టాదారు పాసు పుస్తకములు పూర్తి స్థాయిలో ఇవ్వలేదన్నారు. రైతులు ప్రభుత్వ పథకాలకు నోచుకోవడము లేదని సభ దృష్టికి సర్పంచ్ సింగం ఆంజనేయులు తీసుకురాగా సర్వే అధికారుల తప్పిదం వల్ల కొన్ని సమస్యలు ఉన్నమాట వస్తవమే వారం రోజుల్లో సమస్యలను గుర్తించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరమయ్యేలా చూస్తా అని అన్నారు. అంతకు ముందు ఎంఆర్ఈజీఎస్ పథకం కింద చేసిన పనులకు బిల్లులు రావడం లేదని పలు గ్రామాల సర్పంచులు సంబంధిత అధికారిని నిలదీశారు. ఎంపీడీఓ త్వరలో వచ్చేలా చూస్తామని హామీ ఇవ్వడంతో ప్రజాప్రతినిధులు శాంతించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మెన్ డాక్టర్ రామిడి మధుకర్ రెడ్డి, ఎంపీడీఓ వత్సలా దేవి, సర్పంచులు సింగం ఆంజనేయులు, జాము రవి, రామచంద్రయ్య, నల్ల శిల్పా ఎంపీటీసీ హనుమంత రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

"తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవం"లో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని సూరారం రాజీవ్ గాంధీనగర్ బుద్ధ విహార్‌లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవంలో భాగంగా బుధవారం తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా బౌద్ధ మతస్తులు ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనలలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొనడం పట్ల సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని మతాలు, కులాలను సమానంగా గౌరవిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు, డివిజన్ల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, విశ్వరత్న బహుజన్ వెల్పర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొనారు.

ఐవీఎఫ్ ద్వారా గర్భం దాల్చిన జంటలను సత్కరించిన ఒయాసిస్ ఫెర్టిలిటీ

నవతెలంగాణ-దుండిగల్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మ్యాక్స్ పేషెన్ ఆర్టిఏ ఎదురుగా నాలుగో ఫ్లోర్‌లో గల ఒయాసిస్ ఫెర్టిలిటీలో బుధవారం 2 వ వార్షికోత్సవం సందర్భంగా ఐవిఎఫ్ ద్వారా సంతాన సాఫల్య చికిత్సల ద్వారా గర్భం దాల్చిన జంటలను ఒయాసిస్ సెంటర్ మేనేజర్ ఎంఎస్. నీలిమ, కన్సల్ట్ ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ మీరా జె. బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంతానం కలగకపోవడంపై సమాజంలో దానిని ఒక కళంకంగా భావిస్తున్న కారణంగా కుటుంబాలు నేటికీ దానిని అత్యంత గోప్యమైన అంశంగా భావిస్తున్నారన్నారు. ఈ తరుణంలో సకాలంలో సరైన వైద్య సంబంధ జోక్యం ద్వారా జంటలు తల్లిదండ్రులు కావాలనే కలలను సాకారం చేసుకోవచ్చన్నారు. జీవనశ్శైలి కారకాలు, ఊబకాయం, ధూమపానం, వైద్యపరమైన కారణాలు పర్యావరణ కారకాలు భారతదేశంలో సంతానలేమి సమస్య పెరగడానికి ప్రధాన కారణమన్నారు. వారికి ప్రఖ్యాత సంతానోత్పత్తి కేంద్రమైన ఒయాసిస్ ఫెర్టిలిటీ, ఈ సవాళ్లను అర్థం చేసుకొని ఐవిఎఫ్ ద్వారా విజయవంతం చేయగలిగామని తెలిపారు. ఒయాసిస్ ఫెర్టిలిటీ - కొంపల్లి, 2వ సంవత్సరం వార్షికోత్సవాన్ని జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.

పాండు ముదిరాజ్ వర్ధంతి సందర్భంగా విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

నవతెలంగాణ-బాలానగర్



మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని భగత్ సింగ్‌పార్క్‌లో తెలంగాణ ప్రగతి సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ముఖ్య అతిథిగా కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా ఉచితంగా బుక్స్, పెన్సిల్స్, పెన్స్ సెట్ పంపిణీ చేశారు. గత 8 సంవత్సరాల నుండి ఫతేనగర్ డివిజన్‌కు చెందిన సీనియర్ నాయకుడు వి.పాండు ముదిరాజ్ వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయినపల్లి సత్యం, రవికుమార్, ఫతేనగర్ డివిజన్ అధ్యక్షులు కంచి బిక్షపతి, వీరేశం, శంకర్ గౌడ్, రామ్ బద్రి కిరణ్, సురేందర్ నాయుడు, భాను ముదిరాజ్, మల్లిక్ తదితరులు పాల్గొన్నారు.

'సెరినిటీ'లో ఘనంగా యోగా దినోత్సవం

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్





శరీరక,మానసిక ఆరోగ్యాన్ని యోగా కలిగిస్తుందని, ఒత్తిడి, ఆందోళన,నిరాశను పారదోలుతుందని నాగారం సెరినిటి పాఠశాల ముఖ్యకార్యదర్శి నోముల వసంత పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా విద్యార్థులు వివిధ యోగాసనాలు సాధన చేశారు. ఈ సందర్భంగా యోగ వల్ల లాభాలు విద్యార్థులకు తెలియ జేశారు. పాఠశాలలో యోగ క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని తెలిపారు.

జయశంకర్ సేవలు చిరస్మరణీయం

- కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



ప్రత్యేక రాష్ట్ర సాధనకు అవిశ్రాంతంగా పోరాడిన తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ సేవలు చిరస్మరణీయమని అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం అల్వాల్ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి ఆమె పూలమాల వేసి నివాళు లు అర్పించారు. డివిజన్ అధ్యక్షుడు ఉదయ్, అరవింద్, దేవేందర్, ప్రవీణ్, నాగేశ్వరరావు, చంద్రశేఖర్, లోకేష్, కవిత, సరోజిని, గాయత్రి, శశికళ, ఉదయ తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ ఉద్యమ తొలి పొద్దు ఆచార్య జయశంకర్

- పాటల యుద్ధ పోరాట యోధుడు,రచయిత, కవి, గాయకుడు గూడ అంజయ్య
- పజా సంఘాల నాయకులు

నవతెలంగాణ-నేరేడ్ మెట్



తెలంగాణ మట్టిలో తొలి పొద్దు పొడుపు " ఆచార్య జయ శంకర్" అని, అలాంటి పాటల యుద్ధ పోరాట యోధుడు రచయిత, కవి,గాయకుడు గూడ అంజయ్యలు అని పలువురు వక్తలు కొనియాడారు. బుధవారం అల్వాల్ గోల్నాక చౌరస్తాలోని జేపీసీ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ మహానుభావులకు నివాళి అర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ... తెలం గాణ ప్రాంతంలో ప్రజా జీవనాన్ని , వివక్షతను, పెత్తందారుల రాచరికపు పెత్తనం, అణచివేతపై తిరుగుబాటు చేయడానికి తన రచనల ద్వారా వివరించి ప్రజలను చైతన్యపరచిన మహాను భావుడు గూడా అంజయ్య అయితే , విద్యార్థి దశ నుండి తొలి,మలిదశ ఉద్యమాల్లో కీలక భూమిక పోషించి తన ఆశా, శ్వాస తెలంగాణకి అంకితమిచ్చిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అన్నా రు. ప్రజా సమస్యల పైన పోరాటం, లక్ష్యం కార్య సాధన వైపు ఉన్నప్పుడే అనుకున్నది సాధిస్తామని మత్స్యశాఖ చైర్మన్ పిట్ల రవీందర్ అన్నారు. అల్వాల్ జేఏస్ ప్రాంగణంలో తొమ్మిదేండ్ల పాటు పోరాటం చేసిన సంఘటనలను ఆయన గుర్తు చేశారు. తెలంగాణ శ్వాస ఊపిరిగా బతికిన జయశంకర్ సేవలను మరచి పోలేవని బుద్ధ వనం ప్రాజెక్టు స్పెషల్ ఆఫీసర్ ఇన్ కోఆర్డినేటర్ మల్లెపల్లి లక్ష్మయ్య తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం నిరంకుశ వైఖరి అవలంబిస్తున్నారని, ప్రజా ఉద్యమ నాయకుల పైన ఉప చట్టాలు పెట్టి వేధిస్తు న్నారని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి ఎల్ జి శంకర్ ఆరోపించారు. కార్యక్రమానికి అణగారిన హక్కుల పోరాట సమితి ప్రధాన కార్యదర్శి సీఎం యాదగిరి అధ్యక్షత వహించగా, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టు ఆస శ్రీరాములు, సీనియర్ జర్నలిస్ట్ మల్లేష్, కాంగ్రెస్ నాయకులు ఎస్. శివ శంకర్ , వై. శివ కుమార్, జి.రాజయ్య , ఎన్ శ్రీనివాస్, నిర్మల, లక్ష్మి, పిబి ఓంకార్ , ఏసు కుమార్ , నిమ్మ అశోక్ రెడ్డి , రవిశంకర్, దళిత బహుజన ఫ్రంట్ ప్రధాన కార్యదర్శి పి ఎల్ జి శంకర్ పాల్గొన్నారు.

నేడు అమరవీరుల దినోత్సవం

- కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ-నేరేడ్ మెట్



ఈ నెల 22 న అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించు కుందా మని అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన దానికి అనుగు ణంగా బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నారని, ప్రతీ కార్యకర్త ఈ సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని ఆమె పిలుపు నిచ్చారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున కార్యకర్తలు బైకులపైన తరలిరావాలని పిలుపునిచ్చారు. డివిజన్ ప్రెసిడెంట్ ఉదయ్, ప్రవీణ్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మనిషికి ప్రాణవాయువు ప్రసాదించేది యోగా



నవతెలంగాణ-నాచారం

ఆరోగ్య రక్ష యోగాతోనే సాధ్యమని యోగా అసోసియేషన్ సమన్వయకర్తలు మల్కా ప్రకాష్, రాగిరి మోహన్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని నాచారం స్పార్ హైపర్ మార్కెట్ ఆవరణంలో యోగా కార్యక మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యం ఆయుష్షు పెరగాలంటే ప్రతీ రోజు మనిషి యోగా చేయాలని అన్నారు. యోగాసనాల ద్వారా మనిషి ప్రాణం ఆయువు పెరిగి శక్తివంతంగా దఢత్వంగా ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడుపుతాడని పేర్కొన్నారు. మనిషికి ప్రాణవాయువును ప్రసాదించేది యోగా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నవీన్, ఉదయ్ కిరణ్ రెడ్డి, వెంకటేష్, కాందారి, నల్ల రాధాకృష్ణ, అంపాలా పద్మారెడ్డి, బాలచందర్, గోపాల్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, నందికొండ మదన్న, యాదగిరి, విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

తెలంగాణ వైతాళికుడు ప్రొఫెసర్ జయశంకర్

- కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-నాచారం



తెలంగాణ సిద్ధాం తకర్త ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని మల్లాపూర్ వార్డు కార్యాలయంలో ఘన ంగా నిర్వహించినట్టు డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు స్వరాష్ట్ర సాధన కోసం పరితపించిన మహోన్నతమైన వ్యక్తి తెలంగాణ వహితాళికుడు ప్రొఫెసర్ జయశంకర్ చూపిన మార్గంలో కేసీఆర్ నడుస్తూ స్వరాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేశారు. జయశంకర్ ఆశయాల కనుగుణంగా రాష్ట్ర పునర్నిర్మాణంలో ప్రజలు భాగస్వామ్యులై అన్ని రంగాలు అభివద్ధి దిశగా అడుగులు వేస్తున్నాయని తెలిపారు. బీఆర్ఎస్ మల్లాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి తండా వాసుదేవ్ గౌడ్, నాయకులు కుంటి కష్ణ, మల్లేష్, నాగరాజ్, ప్రవీణ్, శ్రీహరి, మల్లేష్, గగనం మన్నెం, సూర్య, రామ్ గోపాల్ పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు అండగా 'మంచుకొండ'

- మంచుకొండ ప్రకాశంను సన్మాంచిన జిల్లా విద్యాశాఖ

నవతెలంగాణ-సిటీబ్యూరో



నగరంలోని ప్రభుత్వ పాఠశాలల్లోని పేద విద్యార్థులకు మంచుకొండ ఫౌండేషన్ అధినేత మంచుకొండ ప్రకాశం అండగా నిలుస్తున్నారు. తమ సొంత నిధులతో ఏడేం డ్లుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధితో పాటు పేద విద్యార్థులు చదువుకునేందుకు కావాల్సిన వస్తువులు అందిస్తున్నారు. 2015 సంవత్సరం నుంచి దాదాపు ఏడేండ్లుగా నగరంలోని షేక్‌పేట స్కూల్, జీబీపీఎస్ ఓల్డ్ మలక్‌పేట, జీబీపీఎస్ ఓల్డ్ మలక్‌పేట పిసల్‌బండ, ఓల్డ్ నల్లగుట్ట ప్యారడైజ్, మేకలమండి, కాలడేరా పాఠశా లలకు ఏటా అవసరమైన పుస్తకాలు, బ్యాగులు, షూస్, తరగతి గదుల నిర్మాణం, ఎలక్ట్రికల్ పనులు, డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటుతో పాటు అల్పాహారం ఇలా ఏదోక రూపంలో మంచుకొండ ఫౌండేషన్ ద్వారా పేద బిడ్డలకు అందిస్తూ.. వారి బంగారు భవిష్యత్తు బాటలు వేస్తున్నారు. ఈ క్రమంల హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ మంచుకొండ ఫౌండేషన్‌ను ఉత్తమ స్వచ్ఛంద సంస్థగా ఎంపిక చేసింది. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం సెయింట్ పీటర్స్ హైస్కూల్లో నిర్వహిం చిన విద్యాదినోత్సవంలో భాగంగా మంచుకొండ ఫౌండేషన్ అధినేత మంచుకొండ ప్రకాశంను జిల్లా డీఈవో ఆర్.రోహిణీ సమక్షంలో డీజీఈ కృష్ణారావు చేతుల మీదుగా మెమెంటో అందజేసి శాలువాతో ఘనంగా సత్కారించారు.

చర్లపల్లి జైలులో యోగా దినోత్సవం

నవతెలంగాణ-కాప్రా



చర్లపల్లి సెంట్రల్ జైలు ప్రాంగణంలో జైలు అధికా రులు, గార్డింగ్ సిబ్బంది, మినిస్టీరియల్ సిబ్బంది, వైద్య సిబ్బంది ఖైదీల కోసం సామూహిక యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 2000 పైగా ఖైదీలు పాల్గొన్నారు. సభను ఉద్దేశించి వ్యక్తిగత ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి యోగా సాధన ప్రాముఖ్యతను చర్లపల్లిలోని సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ ఆఫ్ ప్రిజన్స్ కళాసాగర్ నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో సంస్థలోని జైలు అధికారులు, గార్డింగ్ సిబ్బంది, మినిస్టీరియల్ సిబ్బంది, వైద్య సిబ్బంది, డీవై జైళ్ల సూపరింటెండెంట్ కష్ణమూర్తి , పీ శశికాంత్, డాక్టర్ ఎ. వెంకటేష్, వైద్యాధికారి డాక్టర్ సందీప్, మెడికల్ ఆఫీసర్ జి. రామ కష్ణ, జైలర్ పర్శరాములు, బి. సత్తయ్య తదితరులున్నారు.

ఉజ్జయిని మహంకాళి ఆలయంలో ప్రోటోకాల్ వివాదం

నవతెలంగాణ-బేగంపేట్

సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి ఆలయంలో ప్రోటోకాల్ వివాదం రాజుకుంది. ఆలయ ఈఓ మనోహర్ రెడ్డి ప్రోటోకాల్ పాటించకుండా బీసీ కార్పొరేటర్‌నైన తనను చిన్నచూపు చూస్తున్నారని చీర సుచిత్ర శ్రీకాంత్ ఆరోపించారు. బుధవారం ఉదయం ఆలయంలో రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరిగాయని.. స్థానిక కార్పొరేటర్‌ను అయిన తనకు ఎలాంటి సమాచారం లేదని తెలిపారు. ఈఓ తీరుపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానన్నారు.

IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE AT : SANGAREDDY O.S.NO 554 OF 2021

BETWEEN :
Potlacheruvu Vaishnavi & Another, ...Plaintiffs.
AND
Potlacheruvu GoverdhanReddy & others. ....Defendants.

To,
1. Potlacheruvu Mangamma (D/O Late Ram Reddy) W/o Sekhar reddy, Aged 40 years, Occ: house hold, R/o H.No:2-33, guntha pally (V), Kondapur (T&M), SangaReddy Dist (D6).
2. Potlacheruvu jyothi (D/O Late Ram Reddy) W/o Srinivas reddy, Aged 38 years,Occ: house hold. R/o H.No: 2-33, guntha pally (V), Kondapur (T&M), SangaReddy Dist(D7).
3. Ramesh Chand Agarwal S/o hara Chand Agarwal Aged: 58 years, OCC : Business, R/o H.No: 4-1-616/1/A Troop Bazar, Hyderabad (D14).

Madam & Sir,

Take notice that, Plaintiffs filed the above suit for partition and separate possession against you the all and others the same is posted to 05-07-2023 for your appearance with objection if any.
Therefore make it convenient to be present on 05-07-2023 at 10:30 A.M, before the hon'ble court, failing which the matter will be decided in your absence (Exparte against you), Hence this notice.

//BY ORDER OF THE COURT//
M. Venkataiah
Advocate,
3-50, Old R.c, Puram (T&M),
SangaReddy Dist.
Cell: 9912277082

IN THE COURT OF THE XXI JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD O.S. No. 2661 of 2020

Between:-
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr. Manager (Law)& Authorized Officer, ...Plaintiff
And
Sri.Manoj Kumar Kar, ...Defendant

To
Sri.Manoj Kumar Kar, S/o.Late Mohit Mohan Kar, Aged about 58 years, Occ:Pvt.Employee,R/o. B-6, AGI Staff Qrts, Glass Factory, Class Factory Colony, Borabanda, Hyderabad-500018.
& Flat B-3, Basthu Nivas, Narendrapalli, Mahamaya Tala, Kolkata-700103.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs.4,40,207-68ps towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 10-07-2023.

In case of your failure to attend before the Court on 10-07-2023 at 10-30 A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)
T.Bhagya Raju
& Associate Advocates,
Flat No.402, Nirmal Ratna Aprts,
Opp: R.S.Brothers, Chandanagar,
Gangaram Village, HYDERABAD-50.

IN THE COURT OF THE HON'BLE, JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRIT AT: MAHESHWARAM O.S.NO. 185 OF 2022

Between:
Paleem Varalaxmi .....Plaintiff
AND
Dadavi Lingamma & others .....Defendants

To
DS Swapna Priya D/O A. Ram Reddy, Age 22 years, Occ: Student,R/O Dubbacherla Village, Maheshwaram Mandal, R.R. Dist.

Please take Notice that my client Paleem Varalaxmi has filed the above case for partition of suit schedule property into (7) equal shares respect of the suit schedule property on the file of the Junior Civil Judge, cum XVII Addl. M.M. court at Maheshwaram Ranga Reddy District. The above said case is posted to 26-06-2023 for your appearance on 26/06/2023 at 10.30 AM. personally or through an advocate or Else the matter will be decided Exparty

SCHEDULE OF PROPERTY

All the Agriculture land total Admeasuring Ac. 2-12 gts in Sy. No. 84/A/10 Situated at Dubbacherla Village, Maheshwaram Mandal, Ranga Reddy Dist. Bounded by: NORTH: Land of Sri. Habib Ali and Brothers. SOUTH: Land of sri D. Chenna Malappa, EAST: land of Ramaiah Kunta. WEST: Land of S. Jangaiah & Road.

(BY THE ORDER OF THE COURT)
E.ESRAYAL
Advocates
Cell No: 9948097298, 9440438252
R/o Flat No. 104, Srivani Apartment,
Opp: Amaravathi Bar and Restaurant,
Vishnupuri Colony, Champapet, Hyd

IN THE COURT OF THE HON'BLE II ADDL. SENIOR JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT, AT MALKAJGIRI I.A.NO. 286,287,288 IN O.S.No. 1349 of 2022

Between:
Roop Kishore Nigam & Others .....Plaintiff
And
M. Janga Reddy and Others ....Defendant

To
9) Sri M.Prabhakar Reddy S/o Late M. Raghuma Reddy, Aged : Major, Occ: Business,
10) M. Anupama , D/o Late M. Raghuma Reddy Aged : Major, Occ: Business Both are R/o and C/o 2-1-86, Uppal, RR District.
...Proposed Parties /Defendants

Please take notice that the Plaintiff has filed the above suit for Perpetual Injunction against you. The Hon'ble Court was pleased to Order notices in I.A.No's. 286/2022, 287/2022, 288/2022 to Respondent No's 9 & 10 and posted the matter to 30/06/2023 for your appearance either in person or through an Advocate. Hence you are directed to be present before the Hon'ble Court at **10-30 A.M. on 30/06/2023** either in person or through a Counsel, failing which the matter will be decided exparte, according to law.

// BY ORDER OF THE COURT //
M.SREEDHARA MURTHY
ADVOCATE
I Floor, Sai Brindavan Mansion,
Sai Nagar, Railway Station Road,
Malkajgiri, Hyderabad.
COUNSEL FOR PLAINTIFFS

IN THE COURT OF THE HON'BLE II ADDL. SENIOR JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: MALKAJGIRI O.S No. 1349 OF 2022

BETWEEN:-
Rose Kishore Nigam & Others .....Plaintiff
And
M. Janga Reddy and Others .....Defendant

To,
9) Sri M.Prabhakar Reddy S/o Late M. Raghuma Reddy, Aged: Major, Oce: Business,
10) M. Anupama, D/o Late M. Raghuma Reddy, Aged: Major, Occ: Business Both are R/o and C/o 2-1-86, Uppal, RR District.
Proposed Parties /Defendants

Please take notice that the Plaintiff has filed the above suit for Perpetual Injunction against you. The Hon'ble Court was pleased to post the matter to 30/06/2023 for your appearance either in person or through an Advocate. Hence you are directed to be present before the Hon'ble Court at **10-30 A.M. on 30/06/2023** either in person or through a Counsel, failing which the matter will be decided exparte, according to law.

// BY ORDER OF THE COURT //
M.SREEDHARA MURTHY
ADVOCATE
1 Floor, Sai Brindavan Mansion,
Sai Nagar, Railway Station Road,
Malkajgiri, Hyderabad.
COUNSEL FOR PLAINTIFFS

IN THE COURT OF THE HON'BLE, JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRIT AT: MAHESHWARAM I.A.NO.735 OF 2022 IN O.S.NO. 185 OF 2022

Between:
Paleem Varalaxmi .....Petitioner/Plaintiff
AND
Dadavi Lingamma & others ...Respondents/Defendants

To
Swapna Priya D/O A. Ram Reddy, Age 22 years, Occ: Student,R/O Dubbacherla Village, Maheshwaram Mandal, R.R. Dist.

Please take Notice that my client Paleem Varalaxmi has filed the above case for partition of suit schedule property into (7) equal shares respect of the suit schedule property on the file of the Junior Civil Judge, cum XVII Addi, M.M. court at Maheshwaram Ranga Reddy District. The above said case is posted to 26-06-2023 for your appearance on 26/06/2023 at 10.30 A.M. personally or through on advocate or Else the matter will be decided Exparty

SCHEDULE OF PROPERTY

All the Agriculture land total Admeasuring Ac. 2-12 gts in Sy. No. 84/A/10 Situated at Dubbacherla Village, Maheshwaram Mandal, Ranga Reddy Dist. Bounded by: NORTH Land of Sri. Habib Ali and Brothers, SOUTH: Land of sri D. Chenna Mallappa, EAST: land of Ramaiah Kunta. WEST: Land of S. Jangaiah & Road.

(BY THE ORDER OF THE COURT)
E.ESRAYAL
Advocate
Flat No. 104, Srivani Apartment, Opp:
Amaravathi Bar and Restaurant,
Vishnupuri Colony, Saroor Nagar, Hyd

IN THE COURT OF THE HONORABLE XIV JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT: HAYATHNAGAR O.S. NO 456 OF 2022

BETWEEN.
Sunchu Bhaskar ...Plaintiff
AND
Smt.Kusumamba& others .. Defendants

To,
Tanniru Uma Devi W/o. Late Rama murthy, Aged About: 46 years, Occ: House wife, R/o,Flat No.3, Road No.1, Gandhinagar, Vanasathili puram, RR District. .....Defendant No.2
Tanniru Bhaskar S/o. Late Rama murthy Aged about:30years, Occ: Employee, R/o.Flat No.3, Road No.1, Gandhinagar, Vanasathilipuram, RR District ......Defendant No.4
TanniruTeja Ram S/o. Late Rama murthy, Aged about:30years, Occ: Employee, R/o.Flat No.3, Road No.1, Gandhi nagar,Vanasathilipuram, RR District ....Defendant No.5

Please take summons that , Sri. Sunchu Bhaskar has filed O.S.NO 456 OF 2022 For Specific Perfor mance and also to declared the sale deed No.2102/2005 and consequential document No. 4518/2022 registered in the office of Hyderbad East and SRO Vanasthalipuram respectively And the matter is posted to 4-7-2023. Therefore you are hereby summoned to attend before the Honorable XIV Junior civil judge at: Hayath Nagar on 4-7-2023 at 10-30 A.M either personally or through advocate, failing which the matter may be decided in your absence.

SCHEDULE OF THE PROPERTY

All that piece and parcel of house bearing Plot No.53/A, in sy.no. 31,32 and 33 admeasuring 110 Sq. yards, Situated at Sharadanagr Housing colony, Saheb nagar Kalan village, Hayathnagar Mandal, RR Dist, Telangana State and bounded by :

North : Plot No. 53 Part
South : 25 feet wide Road
East : Plot no. 53 part
West : Plot No. 53 part

//BY THE ORDER OF THE HON'BLE COURT//
E. Vishwa Prasad (T.S.1806/1992)
Advocate
Office No. 448&449, 4th floor,
LPT Market, LB Nagar,
Hyderabad -74.
Cell: 98480 74478.

IN THE COURT OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT :: AT HYDERABAD O.S.No. 3094 of 2019

Between:
Smt. Archana Bai and Another ... Plaintiffs
A N D
Smt. Kala Bai and others ... Defendants

To,
1. Sunaina Bai, W/o.ShivrajSingh,D/o. late Madan Mohan Singh, Aged about 32 years, Occ: Household.R/o:H.No.1-9/1, Nanakramguda, Ranga Reddy District.(D13)
2. Vandana Bai, W/o.Gopal Singh D/o. late Madan Mohan Singh,Aged about30 years, Occ: Housewife,R/o: H.No.75, GPRS Quarters, Indiranagar, Gachibowli.(D14)
... Defendants

Take notice that above named plaintiffs filed the above suit against all of you and others for PARTITION AND SEPARATE POSSESSION, in respect of the house bearing Municipal No 12-1-322, ad measuring 522 sq yards situated at Asif Nagar Hyderabad. The above suit is stand posted to 28.06.2023, for your appearance. Therefore, you both are directed to appear in person or through advocate on 28.06.2023 at 10:30 AM, before this Hon'ble Court. Failing which, the matter will be heard and decided in your absence by setting you ex-parte.

// BY ORDER OF THE HON'BLE COURT //
M.NITESH SINGH,
Advocate
Plot No.332-B, Road No.82,
Phase-III, Jubilee Hills,
Hyderabad – 500 096.
COUNSEL FOR THE PLAINTIFFS.

IN THE COURT OF THE HON'BLE VI ADDL DISTRICT JUDGE: R. R. DISTRICT: AT KUKATPALLI O.S.NO: 792 OF 2013.

BETWEEN:
M.S.Prabhakara Rao .....Plaintiff
AND
P.Ravindranath @ Ravindra and others .....Defendants.

TO,
Defendant No: 2
K.Nageswara Rao, S/o Ranga Rao
Aged: 56 Years, Occ: Business,
R/o Flat No: 102, Laxminilayam,
Yousufguda, Hyderabad-500045.

Whereas the Plaintiff has filed the above Suit for Declaration of Title and Injunction and other reliefs in O.S.No: 792 of 2013 and the same is coming up on 30-06-2023 at 10-30 AM before the said Court for your appearance.
Hence you are here by informed that on 30th day of June 2023 at 10.30 A.M. the matter will be called before the said court and if you have any concer/objection you may appear before the said court either in person or through Advocate duly instructed or otherwise the matter will be decided exparte.

BY ORDER OF THE COURT
M. RAJA BABU
B.Sc., LL.B
Advocate
Flat No. 301, Sravanthi Blue Bells Aparts,
Gafoornagor, Beside NCC Buildings,
Madhapur, Hyderabad 500 081.
Ph: 98480 62047, 73869 11389

IN THE COURT OF THE HON'BLE XXVI ADDL. CHIEF JUDGE :: CITY CIVIL COURT :: AT HYDERABAD I.A.NO. 1233 of 2018 IN O.S.NO. 236 OF 2008

Between :
V. Amarnath Reddy .... Petitioner/Petitioner Plaintiff
And
V. Pratap Reddy (Died) per LRs & others ...Respondents/Respondents/ Defendants / Prop.Def.Nos.7 to 18

To
1.G. Sarala, D/o.late Balamma, W/o.G.Venkat Reddy, aged about 72 years, Occ: Housewife, R/o.H.No.2-2-1133/7, New Nallakunta, Hyderabad - 500 044.
2. P. Madura, D/o.late Balamma, W/o.Veerasena Reddy, aged about 68 years, occ: Housewife, R/o.Flat No.301, Kacham Apartment, Bagh Amberpet, D.D.Colony, Hyderabad-500 013.
3. K.Neeraja, D/o.late Balamma, aged about 64 years, occ: Housewife R/o.Flat No.303, Saimitra Elanta, H.No.2-2-22/3, D.D.Colony, Bagh Ambepet, Hyderabad-500013
4. L. Maheshwar Reddy, aged about 63 years, Resident of Flat No.301, Kacham Apartment, D.D.Colony, Bagh Amberpet, Hyderabad-13
5. L. Ramesh Reddy, aged about 56 years, Resident of Flat No.102, Kacham Apartment, D.D.Colony, Bagh Amberpet, Hyderabad-13

Please take notice that the above matter is filed by the Plaintiff against the Defendants seeking partition and separate possession in respect of suit schedule properties, wherein the above I.A. No.1233 of 2018 is filed seeking to implead Nos.1 to 5 of you (proposed Def.Nos.7,9, 13 to 15), along with others, in the proceedings. The above matter stands posted to **10-07-2023** for your counter / appearance. Please make it convenient to appear either in person or through duly instructed agent on the said date at **10.30 A.M.** before the Hon'ble Court, as otherwise, the Hon'ble Court will proceed with the matter in your absence.

// BY ORDER OF THE COURT //
K. NIKHILESH REDDY
ADVOCATE
H.No.3-4-757/7, Flat No.20/A, 2nd Floor,
APHB Complex, Barkatpura,
Hyderabad-500027 Cell: 9948296989

IN THE COURT OF THE HON'BLE DISTRICT JUDGE RANGAREDDY DISTRICTAT L.B. NAGAR I.A.No. 93 of 3023 IN O.S.NO. 879 OF 2022

Between :
B.Suresh ...Petitioner/Plaintiff
AND
B.Jagdish and others ....Respondents/Defendants

To
D.1 B.Jagadish S/o. Late Balraj, aged about 47 years,Occ: Photographer, R/o. H.No. 19, Alekya Mansion,2nd Floor, Venkateshwara Colony, Road No.5, Saroonagar Mandal, Rangareddy District.

NOTICE

Take notice that our client Sri B.Suresh filed Suit for Partition and Separate Possession in respect of House Bearing H.No.11-9-233, Plot No. H-7, admeasuring 267 Sq.yards forming part in Sy No.9/1/D situated at Saroornagar Village, Hyderabad East, Laxmi Nagrar Colony, Road 2B, Kothapet, Saroonagar Mandal, Rangareddy District, TS against the Defendants Hon'ble IV Addl Junior Civil Judge, Rangareddy District, At: L.B.Nagar The above case is posted on 27-06-2023 for your appearance. On that day you may appear before the said court by 10.30 A.M. either in person or through advocate failing which the case will be decided in your absence.

// BY ORDER OF THE COURT//
P.VIVEKANAND
DESHAM JAIPAL REDDY
ADVOCATE
Off: 16-2-829/1 and 2
Shankeshwar Bazar, Saroornagar,
Saidabad, Hyderabad

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI, AT : KUKATPALLY. O.S.NO. 283 OF 2021

BETWEEN:
Gummadi Gopaly Reddy and another ...Plaintiffs
A N D
Gummadi Janagamma and others ... Defendants

To:
1. Gummadi Janagamma, D/o Late Narayana Reddy, aged about 43 years, Occ: House Wife, R/o Vanasthalipuram.

Please take notice that, the Plaintiffs have filed the suit for Declaration of Ownership and Perpetual Injunction in respect of Open Plot bearing No. 05-59/91/2, Plot No.02 in Sy. No. 64 part admeasuring 280 Sq. Yds or 234.08 Sq. Yds situated at Old Bowenpally Colony, Secunderabad, and the same is posted on 10-07-2023 at 10:30 a.m. for your appearance. Hence, you are called upon to appear before the Hon'ble Senior Civil Judge Court, Medchal-Malkajgiri at Kukatpally, on 10-07-2023, at 10:30 a.m. either in person or through an Advocate. If you fail to appear on the said date and time the matter will be heard and decided on merits.

// By order of the Court//
NAGENDRA BABU NADIGADDA
ADVOCATE,
Flat No. 304, 3rd floor, Viceroy
Residency, Bapujinagar, Bowenpally,
Secunderabad-500011

PUBLIC NOTICE

The General public is hereby informed that our client Shriram Finance Limited, Santosh nagar Branch, Hyderabad is dealing with financing business in the course of business, **Sri.1. Syed Fayaz, S/o. Syed subhan, Syed 2, Ali, S/o. Syed subhan** approached our client for finance and accepted to deposit her title deeds in respect of her property i.e., **All that the Part of open Plot No .15 Survey nos.14,15, 146,&147 admeasuring 91.39 Sq.yards, or equivalent to 76.41 (out of 278.0 sq. yard) Situated at Kothapet Vilage Balapur Mandal, Ranga Reddy District,** under jalplly municipality and Bounded as follows:- **NORTH** : Neighbours **SOUTH** : Road 20'wide road **EAST** : part of plot No.15 **WEST** : Neighbours towards security for the loan availed by her. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within **7 days** from the date of this publication or else our client will proceed with the transaction.

S. SRINIVAS RAO
A. SUPRIYA
ADVOCATES
H.No. 2-19/A/10/A, Balaji Enclave Extn,
East Kalyanpur, Uppal, Hyderabad-
500039. Cell: 9948104019

PUBLIC NOTICE

The General Public is hereby informed that our client M/s. Shriram Finance Limited, Kushaiguda Branch, Hyderabad is dealing with financing business. In the course of business, **Smt. Dappu Sri Latha, W/o. Dappu Swamy**, aged about 29 years, Occupation: Pvt. Employee, R/o. H.No.6-2-52, Indira Nagar Colony, Rampally Village, Keesara Mandal, Medchal-Malkajgiri District, has approached our client for trade finance and accepted to deposit her title deeds in the respect of the property

SCHEDUE OF PROPERTY:-

All that the Open Plot in Gramakantam, admeasuring 50 square yards or its equivalent to 41.8 square meters, Situated at Rampally Village, under Nagaram Municipality, Keesara Mandal, Medchal-Malkajgiri District and bounded by:- **North** House of Ch. Yadaiah, **South** : House of D. Shankar, **East** : 12" Wide Road, **West** : House of D. Anjaneyulu, as security for the loan availed by her. If any person or persons having any claim or interest in the above property may approach the undersigned within seven days from the date of this publication or else our client will proceed with the transaction.

M.VANAMA RAJU
ADVOCATE
HYDERABAD. Mobile No.9963874156

IN THE COURT OF THE HON'BLE DISTRICT JUDGE RANGAREDDY DISTRICTAT L.B. NAGAR I.A.No. 87 of 2-33 IN I.A.NO. 286 OF 2022 IN O.S.NO. 879 OF 2022

Between:
B.Suresh .....Petitioner/Plaintiff
AND
B.Jagdish and others ....Respondents/Defendants

To
1. B.Jagadish S/o. Late Balraj, aged about 47 years,Occ: Photographer, R/o. H.No. 19, Alekya Mansion,2nd Floor, Venkateshwara Colony, Road No.5, Saroonagar Mandal, Rangareddy District.

NOTICE

Take notice that our client Sri B.Suresh filed Suit for Partition and Separate Possession in respect of House Bearing H.No.11-9-233, Plot No. H-7, admeasuring 267 Sq.yards forming part in Sy.No.9/1/D situated at Saroornagar Village, Hyderabad East, Laxmi Nagrar Colony, Road 2B, Kothapet, Saroonagar Mandal, Rangareddy District, TS against the Respondents/Defendants Hon'ble IV Addl Junior Civil Judge, Rangareddy District, At: L.B.Nagar The above case is posted on 27-06-2023 for your appearance. On that day you may appear before the said court by 10.30 A.M. either in person or through advocate failing which the case will be decided in your absence.

// BY ORDER OF THE COURT//
P.VIVEKANAND
DESHAM JAIPAL REDDY
ADVOCATE
Off: 16-2-829/1 and 2
Shankeshwar Bazar, Saroornagar,
Jahad Udarahad

IN THE COURT OF THE I ADDL JUNIOR CIVIL JUDGE: R.R. DISTRICT: AT : KUKATPALLY. OS No. 1094 of 2022.

Between:
Mr.K.Prasad ...Plaintiff
AND
Mr.G. Vigneshwrudu & Others .... Defendants.

TO
1.Mr.G. Vigneshwrudu, S/o.G.S.V. LBhujanga Rao, Aged about 53 yrs, Occ: Business, R/o.6-8-2/2, Near Venkateswara Temple, Chandangar, Hyderabad-50
2. Mr.R.Prasad, S/o. R.Narayana, Aged about 34 yrs, Occ: Business, R/o. Plot No.43, Near Kadimi Hospital, Manjeera Road, Chandangar, Hyderabad-50.
....Defendant No.1 &3.

NOTICE

Whereas the plaintiff has instituted the above suit against you and others for Mandatory Injunction. You No.1 & 3 are hereby summoned to appear in this court in person or by a pleader on 19th day of July, 2023 at 10.30 A.M., to answer the same, failing which the suit will be decided exparte.

Sd/-
M/s.M.Naga Raju,
& Associates,
Advocates.
A/78, Phase-2, Allwyn Colony,
Kukatpally, Hyderabad-72.

సౌందర్య కుటుంబానికి ఐద్వా బృందం పరామర్శ

నవతెలంగాణ-సిటీబ్యూరో



బన్సీలాల్ పేటలో అదనపు కట్నం కోసం వేధించి సౌందర్య, ఆమె పిల్లల మృతికి కారణమైన గణేష్, అతని కుటుంబ సభ్యులను కఠినంగా శిక్షించాలని ఐద్వా గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఎ.పద్మ, కె.నాగలక్ష్మి డిమాండ్ చేశారు. బుధవారం బాధిత కుటుంబాన్ని వారు పరామర్శించిన అనంతరం మాట్లాడారు. అత్తింటి వారి వేధింపులతో తీవ్ర ఆందోళనకు గురైన సౌందర్య ఏడాదిన్నర వయసున్న తన ఇద్దరు కవల పిల్లలను 8వ అంతస్తుపై నుంచి కిందకు తోసి తాను కూడా దూకి చనిపోవడం చాలా బాధాకరమన్నారు. భర్త, ,అత్త వేధింపులే ఇందుకు కారణమనీ, వారిపై ప్రభుత్వం సత్వరమే న్యాయ విచారణ జరిపి వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సౌందర్య కుటుంబానికి ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని కోరారు.

ఘనంగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-సిటీబ్యూరో



నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు మేయర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ వికలాంగులతో కలిసి కేక్ కట్‌చేసి అందరికీ పంచిపెట్టి వారితో సహపంక్తి భోజనం చేశారు. అనంతరం వికలాంగులకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి, కార్పొరేటర్లు, చీఫ్ సిటీ ప్లానర్ దేవేందర్‌రెడ్డి, జీహెచ్ఎంసీ హెచ్.ఓ.డీ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

పుస్తకం చదువు నేర్పితే మాతృభాష సంస్కారం ఇస్తుంది

- తెలంగాణ యాస, భాష గొప్పది
- సినీగేయ రచయిత సుద్దాల అశోక్ తేజ

నవతెలంగాణ-ఓయూ

పుస్తకాలు చదువును ఇస్తే.. మాతృభాష సంస్కారం ఇస్తుందని సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ అన్నారు. మంగళవారం ఓయూ ఉపాధ్యాయ కళాశాలలో తెలంగాణ శతాబ్ది ఉత్సవాలల్లో భాగంగా ఏర్పాటు చేసిన విద్యా దినోత్సవంలో ఆయన మాట్లాడారు. తెలుగు భాషలో నవ రసాల గురించి విద్యార్థులకు వివరించారు. తెలంగాణ యాసను తను ఎలా పండించారో చెప్పారు. తాను రాసిన సినీ గేయాలన్నీ మన యాస, భాష



లో ఉంటాయన్నారు. తెలంగాణ మాండలికాన్నీ కించపరిచకుండా దాని సంరక్షణ, పరిరక్షణ బాధ్యత నేటి అధ్యాపకులు, భావి ఉపాధ్యాయులపై ఉందన్నారు. విద్యలో నవరసాలు జోడించి ఉద్వేకంగా ఎలా బోధించాలో వివరించారు. తాను రాసిన కొమ్మ ఉయ్యాల కోన జంపాల పాట ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందినట్టు చెప్పారు. అనంతరం కళాశాల ఇటీవల నిర్వహించిన జానపద గీతాలు, రాంగోలిలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొ.రవీంద్రనాద్, కె.మూర్తి, ప్రొ.శంకర్, ప్రొ.రామకృష్ణ, అధ్యాపకులు మణాళిని, డా.ధర్మతేజ, సరిత, దుర్గేశం, మధుకర్, కృష్ణయ్య, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయాలి

- ఓయూ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు టి.మహేందర్



నవతెలంగాణ-ఓయూ

ఓయూలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని కోరుతూ బుధవారం ఓయూ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ అధ్వర్యంలో ఓయూ రిజిస్ట్రార్ ప్రొ.పి లక్ష్మీనారాయణకి మెమొరాండం అందజేశారు. రిజిస్ట్రార్ లక్ష్మీనారాయణ సానుకూలంగా స్పందించి కాంట్రాక్టర్స్‌తో మాట్లాడి పరిష్కారం చేస్తమని హామీనిచ్చారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు టి.మహేందర్ మాట్లాడుతూ ఓయూలోలో కార్మికులు 30 ఏండ్లుగా పని చేస్తున్నా కనీస వేతనాలు అమలు చేయకపోవడం బాధాకరం అనీ, వెంటనే కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఔట్ సోర్సింగ్ కార్మికులకు కనీసం జీతాలైనా పెంచాలని పలుమార్లు కోరితే కొంత మందికి పెంచి, కుక్స్, జూనియర్ కుక్స్ కి, హెడ్ వైటర్స్‌కి దాదాపు నాలుగేండ్ల నుంచి జీతాలు పెంచకపోవటం దుర్మార్గం అన్నారు. జీతాలు పెరగకపోవడం వల్ల కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రోజురోజుకీ నిత్యావసర సరకుల ధరలు పెరుగుతుంటే, దానికి అనుగుణంగా జీతాలు పెరగాలన్నారు. కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. కనీసం సుప్రీం కోర్టు ఆదేశాలకి అనుగుణంగా కనీస వేతనమైనా అమలు చేయాలన్నారు. లేని పక్షంలో కార్మికులందరినీ సమీకరించి ఆందోళన, పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి సీతారాం, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్‌రావు, ఉపాధ్యక్షులు శ్యామల, లక్ష్మమ్మ అనసూయ, నాయకులు నాగమణి అనిల్ పాల్గొన్నారు.

ఆర్టీసీలో యూనియన్ గుర్తింపు ఎన్నికలు నిర్వహించాలి



నవతెలంగాణ-అడిక్‌మెట్

సత్వరమే ఆర్టీసీలో యూనియన్ గుర్తింపు ఎన్నికలు నిర్వహించి మూసేసిన ఆర్టీసీ డిపోలను వెంటనే తెరవాలి అని తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ వ్యవస్థాపక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్ డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విద్యానగర్‌లోని టీజేఎంయూ కేంద్ర కార్యాలయంలో యూనియన్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం చిక్కడపల్లి అంజయ్య భవన్ కార్మికశాఖ కార్యాలయంలో లేబర్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా హనుమంతు మాట్లాడుతూ ఐదేండ్లుగా ఆర్టీసీలో గుర్తింపు ఎన్నికలు నిర్వహించలేదన్నారు. 2016లో ఎన్నికలు జరిగాయనీ, ఇంతవరకు ఎన్నికల జరగలేదన్నారు. వెంటనే ఆర్టీసీ యూనియన్ గుర్తింపు ఎన్నికల నిర్వహించాలని డిమాండ్ చేశారు. హైకోర్టు కూడా మూడు నెలల్లో ఎన్నికల నిర్వహించాలని ఆర్డర్ ఇచ్చినట్టు తెలిపారు. ఆర్టీసీలో వేతన సవరణ డీఏలు లేవనీ, ఆర్టీసీకి రావాల్సిన బకాయిలను చెల్లించడం లేద న్నారు. డిపోలను మూసివేస్తున్నారనీ, మూసివేసిన డిపోలను వెంటనే తెరవాలని డిమాండ్ చేశారు. ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు సంపత్ టీజేఎంయూలో చేరినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ వి.స్వాములయ్య, రాష్ట్ర కోశాధికారి పీఎస్ ఎస్ రావు, ఆర్.వెంకటేష్, కైలాష్, సంపత్, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

ఆసియన్ సొసైటీ ఆఫ్ పీడియాట్రిక్ అనస్థీషియా గౌరవ కార్యదర్శిగా విభావరి నాయక్

నవతెలంగాణ-బంజారాహిల్స్



బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చి ఇనిస్టిట్యూట్‌కు చెందిన డా.విభావరి నాయక్, సీనియర్ కన్సల్టెంట్ అనస్థీషియాలజిస్టు అండ్ ఇంటెన్సివ్ వైద్య నిపుణురాలు మొదటిసారి ఈ ఘనత సాధించడం విశేషం. డా.విభావరి నాయక్ ఆసియన్ సొసైటీ ఆఫ్ పీడియాట్రిక్ అనస్థీషియాకు గౌరవ కార్యదర్శిగా ఎంపికయ్యారు. ఆసియా ఖండంలోని పీడియాట్రిక్ అనస్థీషియాలజిస్టులకు ప్రాతినిథ్యం వహించే ఈ విశిష్టమైన పదవిని డా. విభావరి నాయక్ అలంకరించనున్నారు. దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో ఈ నెల 16-18వ తేదీ వరకూ జరిగిన మూడు రోజుల కాన్ఫరెన్స్ అనంతరం జరిగిన ఎన్నికలో డా.విభా ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈ పదవిలో డా.విభా రెండేండ్లు కొనసాగుతారు. 2010 నుంచి బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్‌లో పని చేస్తున్న డా.విభావరి నాయక్ అంతకు ముందు క్రిస్టియన్ మెడికల్ కాలేజీ వేలూరు, నిమ్స్, హైదరాబాదులో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేశారు. యూనివర్శిటీ ఆఫ్ కాలిఫోర్నియా, లాస్ ఎంజిల్స్‌లో ప్రత్యేకమైన రీసెర్చి ఫెలోషిప్ చేశారు. స్మైల్ ట్రైన్ అని పిలువబడే గ్రహణం మొర్రికి చికిత్స అందించే స్వచ్ఛంద సంస్థతో కూడా ఆమె పదేండ్లుగా అనుసంధానమై పని చేస్తున్నారు. పీడియాట్రిక్ అనస్థీషియా నిపుణురాలుగా పని చేస్తూ ఈ రంగంలో పలువురికి శిక్షణ కూడా ఇస్తున్నారు. భారతదేశంలోనే కాకుండా ప్రపంచ స్థాయిలో పలు సంస్థలతో కలసి పీడియాట్రిక్ అనస్థీషియా పై ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. భారతదేశంలోనే కాకుండా ఆసియా ఖండంలోనే క్యాన్సర్‌తో బాధపడే చిన్నారులకు అనస్థీషియా అందించడంలో నైపుణ్యం గడించిన వైద్యుల్లో డా.విభావరి నాయక్ ఒకరు. ఇండియన్ సొసైటీ ఆఫ్ అనస్థీషియాలజిస్టులు, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ పీడియాట్రిక్ అనస్థీషియాలజీ, ఇండియన్ కాలేజీ ఆఫ్ అనస్థీషియాలజిస్టులు, సొసైటీ ఆఫ్ ఆంకో అనస్థీషియా, పెరీ ఆపరేటివ్ కేర్, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ పాలయేటివ్ కేర్, ఇండియన్ సొసైటీ ఆఫ్ క్రిటికల్ మెడిసన్ లాంటి ఎన్నో ప్రఖ్యాత సంస్థల్లో సభ్యులుగా కొనసాగుతున్నారు. భారత దేశంతో పాటూ పలు దేశాల్లో ఉపన్యాసాలు ఇవ్వడమే కాకుండా పలు ప్రఖ్యాత మెడికల్ జర్నల్స్ అయిన ఇండియన్ జర్నల్ ఆఫ్ అనస్థీషియా, జర్నల్ ఆఫ్ అనస్థీషియా, క్లినికల్ ఫార్మకాలజీ, జర్నల్ ఆఫ్ సెల్యులర్, మాలిక్యులర్ అనస్థీషియా వంటి వాటికి రివ్యూయర్‌గా కూడా పని చేస్తున్నారు. 50 పైగా ఇండెక్సెడ్ ప్రచురణలు, ఎనిమిది పుస్తకాల్లో ప్రత్యేకమైన చాప్టర్లను డా.విభావరి నాయక్ రచించారు. డా.విభావరి నాయక్ ఈ పదవికి ఎంపిక కావడం పట్ల బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చి ఇనిస్టిట్యూట్‌కు చెందిన యాజమాన్యం, వైద్యులు, పారా మెడికల్, నర్సింగ్ సిబ్బంది, వైద్యేతర సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న ప్రభుత్వాలు

నవతెలంగాణ-అడిక్‌మెట్



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయని భారత కార్మిక సంఘాల సమాఖ్య నాయకులు, రాష్ట్ర అధ్యక్షులు వనమాల కృష్ణ అన్నారు. దేశం, రాష్ట్రంలో ఉన్న కార్మికవర్గ పరిస్థితులపై విద్యానగర్ లోని మార్క్స్ భవన్‌లో కూలంకషంగా చర్చ జరిగింది. ఈ చర్చల్లో రాష్ట్ర అధ్యక్షులు వనమాల కృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సూర్యం మాట్లాడారు. దేశంలో మోడీ, రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయన్నారు. 29 చట్టాలను 4 కోడ్‌లుగా మార్చడంతో కార్మికులకు నిత్య జీవితంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగాలన్నింటిలో ఉదోగాలను ఖాళీ చేస్తున్నదన్నారు. అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ వ్యవస్థను పెంచి పోషిస్తోందన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాల ప్రగల్భాలు పలుకుతూ, మరోకపక్క కార్మికులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నాయన్నారు. గ్రామపంచాయతీ, మున్సిపల్, మిషన్ భగీరథ కార్మికులు వేతనాల సమస్యపై చాలా కాలంగా పోరాడుతున్నారన్నారు. బీడీ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ పథకాల మెరుగుదల కోసం దశల వారీగా పోరాడుతున్నట్టు చెప్పారు. కార్మికుల సమస్యలు పరిష్కరించిన తర్వాతనే సంబురాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్మిక సమస్యలపై 10 నెలరోజులపాటు విస్తృత ప్రచార జాత నిర్వహించి, ఆగస్టు 11న హైదరాబాద్‌లో పోరుగర్జన నిర్వహించాలని రాష్ట్ర కార్యవర్గం నిర్ణయించిందన్నారు. 10 వేల మందితో కార్మిక గర్జన నిర్వహిస్తున్నట్టు ప్రకటించారు. ప్రభుత్వాలు, పాలకవర్గాలు కార్మిక డిమాండ్ల పట్ల ఆలోచించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పద్మ నరేందర్, హన్మేష్, సహాయ కార్యదర్శులు రామయ్య, రాజన్న, వెంకటేశ్, సభ్యులు వెంకటి, సుధాకర్, కొత్తపల్లి రవి, కిరణ్, ప్రవీణ్, కిరణ్ (హైదరాబాద్), అశోక్, సాంబశివుడు, హన్మంతు, సత్యక్క, తదితరులు పాల్గొన్నారు.

దేశానికే తెలంగాణ తలమానికం : దాసోజు శ్రవణ్

నవతెలంగాణ-హిమాయత్‌నగర్



తెలంగాణ నేడు దేశానికి తలమానికంగా మారిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దాసోజు శ్రావణ్ కుమార్ అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం నారాయణగూడలోని బిప్టిస్టు చర్చిలో తెలంగాణ యునైటెడ్ క్రిష్టియన్స్ అండ్ పాస్టర్స్ అసోసియేషన్, ట్విన్ సిటీస్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో 'ప్రత్యేక ప్రార్ధనా దినోత్సవ వేడుకలను' ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిలో సీఎం కేసీఆర్, రాష్ట్ర మంత్రులు, అధికారులు, ప్రజల కోసం ప్రత్యేకంగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, బీఆర్ఎస్ సీనియర్ క్రైస్తవ నాయకులు గోనే సాల్మన్ రాజు, పలువురు పాస్టర్ లు ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన దాసోజు శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో క్రైస్తవుల సంక్షేమ కోసం సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు చేపట్టారని తెలి పారు. రాష్ట్రం అన్ని రంగాల్లో సర్వతోముఖాభివృద్ధి చెందిందన్నారు. క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్యలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీనిచ్చారు. ఎనిమిదేండ్ల కాలంలో క్రైస్తవుల అభివృద్ధి, సంక్షేమం కోసం కేసీఆర్ అనేక పథకాలను చేపట్టారని తెలిపారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గోనే సాల్మన్ రాజు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాల్లోని క్రైస్తవులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారనీ, వాటిని పరిష్కరించాలనీ, క్రైస్తవులకు నామినేటెడ్ పదవులు కల్పించాలనీ, క్రైస్తవులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అఖండ విజయం సాధించాలనీ, తిరిగి కేసీఆర్ సీఎం కావాలని కోరుతూ క్రైస్తవులు ప్రార్ధనలు నిర్వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు గడ్డం శ్రీనివాస్ యాదవ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, బిషప్ త్రిమోతి, రెవరెండ్ జి.శ్యాముల్, ప్రభు విల్సన్, బిషప్ లాజర్ నాయక్, బినోని రిచర్డ్, సిస్టర్స్ హేమలతా, షాలీని, తదితరులు పాల్గొన్నారు.

అమరుల త్యాగాలను గుర్తించరా..?



నవతెలంగాణ-బంజారాహిల్స్

అమరుల త్యాగాల ఫలితంగా ఏర్పడ తెలంగాణలో అమరుల కుటుంబాలను ఎందుకు అంత నిర్లక్ష్యం చేస్తున్నారో అర్థం కావడం లేదనీ, వారి త్యాగలకు గుర్తింపు లేదా అని తెలంగాణ అమరవీర కుటుంబాల వేదిక ఆవేదన వ్యక్తం చేసింది. బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న అమరుల స్తూపం ఎవరి త్యాగాల ఫలితంగా నిర్మించారో చెప్పాలని ప్రశ్నించారు. అమరుల త్యాగాలకు గుర్తింపు లేదా అని ప్రశ్నించారు. స్వరాష్ట్రం సాధించుకుంది అమరులను విస్మరించడానికేనా.. వారి కుటుంబ సభ్యులనూ ప్రభుత్వం విస్మరించడం ఎంతవరకు సమంజసం అన్నారు. అమర వీరుల కుటుంబాలు, వారి సమస్యలను పరిష్కరించి వారిని ఆదుకోవడంలో ప్రభుత్వం ఇంతటి నిర్లక్ష్యం ఎందుకు వహిస్తున్నదో అర్థం కావడంలేదన్నారు. సీఎం కేసీఆర్ వేంటనే స్పందిచి బాధిత కుటుంబాలను పిలిపించి స్తూపం ప్రారంభోత్సవంలో వారికి సముచిత స్థానం కల్పించాలని ఆ కుటుంబాలు కోరుకుంటున్నాయని తెలిపారు. స్థూపంలో ప్రతి వీరుల చరిత్ర తెలిసే విధంగా చేయాలన్నారు. సమావేశంలో కుటుంబ సభ్యులు జర్పుల నరేష్ నాయక్, వెంకట్‌రెడ్డి, దాన సాయిబాబా, మహేష్, రాంబాబు. చంద్రనాయక్ తల్లిదండ్రులు, చాట్టినాయిక్, సయ్య పాల్గొన్నారు.

బోనాలు చారిత్రాత్మకమైనవి : కాసాని జ్ఞానేశ్వర్



నవతెలంగాణ-ధూల్‌పేట్

తెలంగాణ బోనాలు చారిత్రాత్మకమైన అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. పాతబస్తీ హరిబౌలి చారిత్రాత్మక అక్కన్న మాదన్న మహంకాళి మందిర 75వ బోనాల వజ్రోత్సవలా సందర్భంగా బుధవారం ఆయన అక్కన్న మాదన్న మహంకాళి మందిరం, ప్రార్ధన మందిరం ను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బోనాల ఉత్సవాలు పాతబస్తిలో ప్రత్యేకతను చాటుతాయన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. శ్రీ అక్కన్న మాదన్న మహంకాళి ఆలయ 75వ బోనాల వజ్రోత్సవల సందర్భంగా అన్న ప్రసాద వితరణకు తన వంతుగా రూ.లక్షా 50 వేలను విరాళంగా ఆలయ కమిటీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు రాందేవ్ అగర్వాల్, సలహాదారులు డాక్టర్ ఏ.భారత్ ప్రకాష్, కోశాధికారి ఏ.సతీష్ కుమార్, కార్యనిర్వహక కార్యదర్శి ఎస్.పి.క్రాంతి కుమార్, సభ్యులు జి.శ్రీనివాస్, జోగెందేర్ సింగ్, స్థానిక టీడీపీ నాయకులు ప్రకాష్ ముదిరాజ్, దురగేష్, రవీందర్‌చారి, శ్రీకాంత్, కుమార్ పాల్గొన్నారు.

తెలంగాణ అమరుల స్థూపం ప్రారంభించే అర్హత సీఎం కేసీఆర్‌కు లేదు

నవతెలంగాణ-అంబర్‌పేట



1200 మంది ప్రత్యేక తెలంగాణ ఉద్యమ అమరవీరుల కుటుంబాలకు అన్యాయం చేసి, నిరంకుశ పాలన కొనసాగిస్తున్న సీఎం కేసీఆర్‌కు తెలంగాణ అమరుల స్థూపం ప్రారంభించే అర్హత లేదని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, ఎస్సీ విభాగం రాష్ట్ర కన్వీనర్ తోట లక్ష్మి కాంత రావు అన్నారు. 1200 మంది ప్రత్యేక తెలంగాణ ఉద్యమ అమరవీరుల కుటుంబాలకు ఒక ప్రభుత్వ ఉద్యోగంతో పాటు రూ.10 లక్షల ఆర్థిక సహాయం చేస్తామని సాక్షాత్తు అసెంబ్లీలో సీఎం ప్రకటించి విస్మరించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఎంతమంది అమరవీరుల కుటుంబాలకు ఆదుకుంది.. ప్రస్తుతం వారి ఆర్థిక పరిస్థితి ఏమైనా మెరుగుపడిందా అనే విషయంపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు తొలి ముఖ్యమంత్రి ని దళితున్నే చేస్తామన్న కేసీఆర్ ఇప్పటికైనా తన మాటను నిలుపుకోవాలన్నారు. తెలంగాణ ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలను పక్కన పెట్టి, రాష్ట్రం ఏర్పడకుండా అడ్డుపడిన తెలంగాణ ద్రోహులను పక్కన పెట్టుకుని పెద్దపీట వేస్తున్నాడన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ ఉద్యమకారులకు రాజకీయ ప్రాధాన్యత లేదన్నారు. కనీసం గౌరవం కూడా దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. తెలంగాణ ఉద్యమానికి అనునిత్యం ప్రేరణగా నిలిచిన అమరవీరుల స్మృతి యావత్ ప్రపంచానికి స్ఫూర్తిగా నిలిచేందుకు శాశ్వత స్మృతి చిహ్నాన్ని ప్రభుత్వం నిర్మించడంలో తప్పులేదనీ, ప్రత్యేక రాష్ట్ర కలను సాకారం చేసిన సోనియా గాంధీని ఆహ్వానించకపోవడం దుర్మార్గం అమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలర్పించిన యువతీ యువకుల త్యాగాలకు తగిన గుర్తింపు ఇచ్చి, అమరవీరుల కుటుంబంలో ఒక్కొక్కరికి ప్రభుత్వ ఉద్యోగం, కుటుంబ సభ్యుల్లో ఒకరికి రూ.25వేల పింఛన్ ఇస్తామన్నారు.

108 కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

నవతెలంగాణ-ముషీరాబాద్



108 కార్మికుల సమస్యలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకుపోతానని బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు జి.రామ్ బాబు యాదవ్ అన్నారు. బుధవారం బాగ్ లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ 108 ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు బాలాజీ నాయక్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాంబాబు యాదవ్ మాట్లాడుతూ ఉద్యోగులు ఐక్యంగా ఉంటేనే సమస్యలు పరిష్కారించ బడుతాయన్నారు. ఇప్పటికే వేతన సమస్య పరిష్కారమైందన్నారు. స్లాబ్ ప్రకారం వేతనాలను ఇస్తున్నట్టు తెలిపారు. నాలుగో స్లాబ్ వేతనంకు సంబంధించిన సమస్యను కూడా పరిష్కరిస్తామని తెలిపారు. కార్మికులంతా ఐక్యంగా ఉంటేనే సమస్యలు త్వరితగతిన పరిష్కారమయ్యే అవకాశం ఉంటుందన్నారు. సంఘం అధ్యక్షుడు బాలాజీ నాయక్ మాట్లాడుతూ నాలుగో స్లాబ్ వేతనం అమలు కాలేదనీ, వెంటనే అమలు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ రెడ్డి, రవీందర్, వంశీధర్ రెడ్డి, దేవేందర్ రావు, స్వామి,మధుకర్, ఉదయ్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

దూప దీప నైవేద్యాలతో వెలుగిపోతున్న ఆలయాలు

- ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

నవతెలంగాణ-అడిక్‌మెట్



బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఆలయాలు ధూప దీప నైవేద్యాలతో వెలిగిపోతున్నాయని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ముషీరాబాద్ నియోజకవర్గంలోని కవాడిగూడ డివిజన్ కట్ట మైసమ్మ ఆలయం, గాంధీనగర్ డివిజన్ లలితా పరమేశ్వరి ఆలయం, శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం, వివేక్ నగర్ ఆంజనేయస్వామి ఆలయం, అడిక్మెట్ డివిజన్ సీత



రామాంజనేయస్వామి ఆలయం, హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు జయసింహ, బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ ముఠా పద్మ నరేష్, కవాడిగూడ, గాంధీనగర్, అడిక్ మెట్ డివిజన్ ప్రెసిడెంట్‌లు వల్లాల శ్యామ్ యాదవ్, రాకేష్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శులు సాయి కృష్ణ, పోతుల శ్రీకాంత్, సురేందర్, వివిధ టెంపుల ఈవోలు, సాంబశివరావు, లక్ష్మారెడ్డి, దేవ నాదం, వివిధ ఆలయాల చైర్మన్లు, ముచ్చకుర్తి ప్రభాకర్, రవి యాదవ్, రాజశేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

అంబర్‌పేట : రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం కాచిగూడలోని ఆలయాల్లో ఆధ్యాత్మిక దినోత్సవం నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా ఆధ్యాత్మిక వేడుకలు ఘనంగా శ్యామ్ మందిరంలో బీఆర్ఎస్ అంబర్‌పేట ఇన్‌చార్జి ఎడ్ల సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పులి జగన్, నగేష్ గౌడ్, సులోచనరెడ్డి, విజితా రెడ్డి, జీవన్ గౌడ్, మాధవ రెడ్డి, జనార్దన్, చందర్ చారీ, జేడీ రాహుల్, దిలీప్ కుమార్ నేత, తదితరులు పాల్గొన్నారు.



నూతన కమిటీ

నవతెలంగాణ-ఓయూ

హబ్సిగూడ డివిజన్‌లోని వెంకట్ రెడ్డి నగర్ ప్రభుత్వ పట్టణ ఆరోగ్య కేంద్రం అభివృద్ధి నూతన కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు. కమిటీకి చైర్‌పర్సన్‌గా హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్, కో-చైర్మన్‌గా నారాయణరావు, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ, మెంబర్ సెక్రటరీగా డాక్టర్ మంజుల వాణి ఎంఓ, స్కూల్ హెడ్మాస్టర్ జీ.సత్తిరెడ్డి, వెంకటరమణ, ఉమెన్ చైల్డ్ డెవలప్మెంట్ సూపర్వైజర్‌ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కక్కిరేణి చేతన హరీష్ మాట్లాడుతూ వెంకట్ రెడ్డి నగర్ హస్పిటల్‌లో మహిళలకు, గర్భిణులు, పిల్లలు, పెద్దలందరికీ నాణ్యమైన వైద్యసేవలు అందుతాయని తెలిపారు. పరిసర ప్రాంతాల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించడం కోసం కృషి చేస్తామన్నారు. హాస్పిటల్‌లో రోగులకు సరైన మంచినీటి సౌకర్యం, మౌలిక సదుపాయాల దిశగా ఈ కమిటీ పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు చెల్లోజు ఎల్లాచారి, పూజారి సోమయ్య గౌడ్, రాగి లతా వెంకట్ రెడ్డి, శివ, తదితరులు పాల్గొన్నారు.

దాసరి కిశోర్‌బాబుకు పీహెచ్‌డీ

- కంప్యూటర్ సైన్స్, ఇంజినీరింగ్ విభాగంలో పీహెచ్‌డీ పట్టా ప్రదానం

నవతెలంగాణ-సిటీబ్యూరో



దాసరి కిశోర్‌బాబుకు కంప్యూటర్ సైన్స్, ఇంజినీరింగ్ విభాగంలో పీహెచ్‌డీ వచ్చింది. ఏలూరు (మును పటి కృష్ణా జిల్లా), ముదినేపల్లి మండలం వైవాక గ్రామానికి చెందిన కిశోర్‌బాబుకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి కంప్యూటర్ సైన్స్, ఇంజినీరింగ్ విభాగంలో డాక్టరేట్ పట్టాను ప్రధానం చేశారు. కిశోర్ బాబు కంప్యూటర్, సమాచారంకు చెందిన సెక్యూరిటీ రంగంకు సంబంధించిన 'ప్రోఆక్టివ్ డీడీఓఎస్. ఎటాక్ డిటెక్షన్ విత్ మిషన్ లెర్నింగ్ క్లాసిఫికేషన్ అల్గారిథం యూసింగ్ డిఫరెంట్ అన్కొరీలేటెడ్ ఫీచర్ సబ్సెట్స్' అనే అంశంపై చేసిన పరిశోధనకుగాను పీహెచ్‌డీ పట్టాను ప్రదానం చేశారు. కిశోర్‌బాబుకు డాక్టర్ నాగరాజు దేవరకొండ మార్గదర్శకత్వంలో ఈ పరిశోధన చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ ప్రయివేటు, వ్యక్తిగత సంస్థల సమాచారాన్ని ఇంటర్నెట్, వెబ్ సైట్‌లలో నిక్షిప్తం చేసుకుని ప్రజలకు సేవలను అందించడం అనివార్యమైంది. ఈ క్రమంలో సైబర్ నేరస్తులు ఆయా వెబ్ సైట్ లపై రకరకాలుగా దాడులను చేసి సేవలను ప్రజలకు అందకుండా చేసి విపరీతమైన ఆస్తి, సమయం, కొన్నిసార్లు ప్రాణ నష్టాలకు కారకులవుతున్నారు. కిశోర్ బాబు తన పరిశోధన ద్వారా ఈ రకమైన దాడులను ముందుగానే పసిగట్టి, అరికట్టడానికి, దాడి ద్వారా జరిగే నష్టాలను తగ్గించడానికి అనుగుణంగా పీహెచ్‌డీ సమస్యను నిర్వచించుకుని పరిశోధన కొనసాగించారు. తదనుగుణంగా ఆయన పరిశోధనా పత్రాలు వివిధ రకాలైన అంతర్జాతీయ స్థాయి జనరల్స్ అయిన ఐఈఈఈ, స్ప్రింగర్ లలో ప్రచురించబడ్డాయి. కిశోర్ బాబు తన పరిశోధనల ఫలితాలను అంతర్జాతీయ స్థాయి కాన్ఫరెన్స్‌లలో ప్రవేశపెట్టి ప్రసంగించారు. ఈ ఫలితాలు దాడులను అరికట్టడంలో జరుగుతున్న పరిశోధనకు అనుగుణంగా భావించి కిశోర్ బాబుకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వారు డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కిశోర్ బాబు మాట్లాడుతూ తన గ్రామం నుంచి మొట్టమొదటగా సాంకేతిక రంగంలో పీహెచ్‌డీ పట్టా సాధించిచడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్‌లో ప్రజలకు ఉపయోగపడే పరిశోధనలు చేయాలని ఉన్నట్టు తెలిపారు. పీహెచ్‌డీ పట్టా పొందడానికి సహకరించి మార్గదర్శకులుగా నిలిచిన డాక్టర్ నాగరాజు దేవర కొండకు కృతజ్ఞతలు తెలిపారు. యూనివర్సిటీ కంప్యూటరు సైన్స్ విభాగం అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, కె.ఎం.ఐ.టి, హైదరాబాద్ కాలేజీ సహోద్యోగులు, యాజమాన్యములకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యసాధనలో తనకు తోడుగా ఉన్న భార్య సుజన, తల్లితండ్రులు సాధు సుందర్ సింగ్, సోమమ్మ, మామయ్య ప్యారి దీనద యాల్, శ్రేయోభిలాషులు బట్టు శ్రీనివాసులు, బట్టు ప్రశాంతి, సోదరుడు శ్రీనివాస్, సోదరి స్వప్న బావ జోజి, సోదరులు, బంధువులు, స్నేహితులకు ధన్యవాదాలుతెలిపారు.

మిఠాయి షాప్ ప్రారంభం

నవతెలంగాణ-ఓయూ



తార్నాక డివిజన్ లాలాపేట్, శాంతినగర్‌లో బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డితో కలిసి నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత బాలాజీ రోహిత్ మిఠాయి వాలాను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఒలింపిక్ డే రన్ జెర్సీ ఆవిష్కరణ



హైదరాబాద్ : అంతర్జాతీయ ఒలింపిక్ డే రన్ (జూన్ 23) ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాట్స్) చైర్మెన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ తెలిపారు. శుక్రవారం జరుగనున్న ఒలింపిక్ డే రన్‌లో భాగంగా 15 కేంద్రాల నుంచి 10 వేలకు పైగా క్రీడాకారులు ఒలింపిక్ స్ఫూర్తి చాటుతూ ఎల్బీ స్టేడియం వద్దకు పరుగు తీస్తారని ఈ సందర్భంగా వెల్లడించారు. ఒలింపిక్ డే రన్‌ను విజయవంతం చేసేందుకు ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పని చేసేలా చర్యలు తీసుకోవాలని శాట్స్ ఉన్నతాధికారులను మంత్రి, చైర్మెన్ ఆదేశించారు. బుధవారం జరిగిన సమీక్షా సమావేశంలో ఒలింపిక్ డే రన్ జెర్సీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఒలింపిక్ డే రన్ కమిటీ సభ్యులు, తెలంగాణ ఒలింపిక్ సంఘం ఆఫీస్ బేరర్లు తదితరులు పాల్గొన్నారు.

ఇక చలో మైదాన్!

బడి బాట తరహాలోనే స్వచ్ఛందంగా చలో మైదాన్ కార్యక్రమం చేపట్టాలని శాట్స్ చైర్మెన్ ఆంజనేయ గౌడ్ పిలుపునిచ్చారు. సీఎం కెసిఆర్ స్ఫూర్తితో బడి, గుడి మాదిరిగానే మైదానాలనూ గౌరవిద్దాం. ప్రతి రోజు గ్రౌండ్‌కు వెళ్లటం దినచర్యలో భాగంగా చేసుకుందామని ఆంజనేయ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా ఒలింపిక్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన 37వ ఒలింపిక్ డే రన్‌కు ముఖ్య అతిథిగా హాజరైన ఆంజనేయ గౌడ్ సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు.



ఆసియా ఎమర్జింగ్

చాంప్ భారత్

ఫైనల్లో బంగ్లాపై 31 పరుగుల తేడాతో గెలుపు

మోంగ్‌కోక్ (హాంగ్‌కాంగ్) : ఏసీసీ ఎమర్జింగ్ ఆసియా కప్ విజేతగా భారత్ నిలిచింది. బుధవారం జరిగిన టైటిల్ పోరులో బంగ్లాదేశ్‌పై 31 పరుగుల తేడాతో ఘన విజయం సాధించిన భారత్-ఏ (అండర్-23) చాంపియన్‌గా అవతరించింది. ఫైనల్లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్-ఏ 20 ఓవర్లలో 7 వికెట్లకు 127 పరుగులు చేసింది. దినేశ్ వృంద (36, 29 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్), కనిక అహుజ (30, 23 బంతుల్లో 4 ఫోర్లు) సహా యు ఛెత్రి (22, 20 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) రాణించారు. తెలంగాణ స్టార్ గొంగడి త్రిష (4) మిడిల్ ఆర్డర్‌లో అంచనాలు అందుకోలేదు. ఇక సవాల్‌తో కూడుకున్న ఛేదనలో బంగ్లాదేశ్ 19.2 ఓవర్లలోనే కుప్పకూలింది. స్పిన్ ద్వయం శ్రేయాంక పాటిల్ (4/13), మన్నత్ కశ్యప్ (3/20) మ్యాజిక్‌తో మెరిశారు. బంగ్లా-ఏ తరఫున నహిద అక్తర్ (17), శోభన (16) మాత్రమే చెప్పుకోదగిన పరుగులు చేశారు. 96 పరుగులకే ఆలౌటైన బంగ్లాదేశ్-ఏ 31 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. భారత క్రికెటర్లు కనిక అహుజ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలువగా.. శ్రేయాంక పాటిల్ 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు అందుకుంది.

మణిపూర్ హింసపై మౌనాసనం ఉందా !

న్యూఢిల్లీ : మణిపూర్‌లో హింసాకాండ ప్రారంభమై 50 రోజులైనప్పటికీ.. ప్రధాని మోడీ మౌనం వహించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మణిపూర్‌లో నెలకొన్న హింసాకాండకు బాధ్యత వహించకుండా ప్రధాని కళ్లు, చెవులు మూసుకునే ఆసనం యోగాలో లేదని ఆర్మీ మాజీ అధికారి ఎద్దేవా చేశారు. ఒక ప్రయోగాత్మక ఆలోచన ఏంటంటే.. మోడీకి బదులుగా మరో వ్యక్తిని ప్రధానిగా పరిగణిద్దాం.. 50 రోజులుగా హింసాకాండతో అట్టుడుకుతున్న ఆ రాష్ట్రం పట్ల ప్రధాని ఉదాసీనంగా వ్యవహరిస్తే.. వార్తాపత్రికలు గుడ్డిగా వార్తలు ప్రచురించకుండా ఉంటాయా? అని ఆర్మీ మాజీ అధికారి సుశాంత్ సింగ్ ప్రశ్నించారు. కానీ ప్రపంచ యోగా దినోత్సవం పేరుతో మోడీ అమెరికాలో యోగా విన్యాసాలు చేసేందుకు వెళుతున్నారని ఎద్దేవా చేశారు.

వంద మందికి పైగా మరణించారు. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. కానీ మణిపూర్ పరిస్థితులపై ఇప్పటికీ మోడీ మౌనంగానే వున్నారని కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తంచేసింది. తమ జీవితాలను కాపాడాలని మణిపూర్ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. అక్కడి ప్రజలను బలవంతంగా నివాసాల నుంచి వెళ్లగొట్టి, వలసదారులుగా మారుస్తున్నా.. మోడీ అమెరికా పర్యటనకు వెళ్లడమేమిటని ఆగ్రహం వ్యక్తం చేసింది.

గత 50 రోజుల నుంచి మణిపూర్ అల్లర్లతో అట్టుడుకుతోందని, 150 మంది మరణించగా, 50,000 కంటే ఎక్కువ మంది నిరాశ్రయులయ్యారు. ఓ వైపు మణిపూర్ అల్లర్లు, హింసాత్మక ఘటనలో మండిపోతుంటే.. మరోవైపు ప్రధాని అమెరికా వైట్ హౌస్‌లో విందులు, యోగా వేడుకలు జరుపుకోవడం నమ్మశక్యం కాకుండా ఉందని ఓ యూజర్ ట్వీట్ చేశారు. అల్లరిమూకలు మణిపూర్‌లోని కేంద్ర మంత్రి నివాసాన్ని ధ్వంసం చేశారు. కానీ విశ్వగురు (ప్రధాని మోడీ) యోగా వేడుకల కోసం అమెరికా వెళ్లారని మరో యూజర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

మరోవైపు అంతర్జాతీయ యోగా డే పేరుతో ప్రజాధనాన్ని ప్రచారం కోసం భారీగా ఖర్చు చేస్తున్నారు. ఈ ఏడాది దేశవ్యాప్తంగా, వెలుపల యోగా వేడుకల కోసం రూ. 300 కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నట్టు ఓ అంచనా. 2014లో బీజేపీ నేతృత్వంలో మోడీ అధికారం చేపట్టినప్పటి నుంచి యోగాడే పేరుతో భారీగా ఖర్చు చేస్తున్నారు. ఇప్పటివరకు యోగా వేడుకల కోసం ప్రతి ఏడాది రూ. 30 కోట్లు ఖర్చుచేసినట్టు ఆర్టీఐ చట్టం కింద ఆయూష్ శాఖ 2017లో సమాధానమిచ్చింది. ఐదేండ్లకు గాను ఈ వేడుకల కోసం రూ.140 కోట్లు ఖర్చు చేసినట్లు అనంతరం 2019లో ప్రభుత్వం పేర్కొంది. ఆ ఏడాది రూ. 40 కోట్లను యోగా వేడుకల కోసం ఖర్చు చేస్తున్నట్టు జాతీయ మీడియాకు ప్రభుత్వం వెల్లడించింది.



ప్రీ క్వార్టర్స్‌లో ప్రణయ్

తైపీ ఓపెన్ బ్యాడ్మింటన్

- కిరణ్, మంజునాథ్‌లకు నిరాశ



తైపీ (చైనీస్ తైపీ) : భారత బ్యాడ్మింటన్ స్టార్ క్రీడాకారుడు, మలేషియా ఓపెన్ చాంపియన్ హెచ్.ఎస్ ప్రణయ్ తైపీ ఓపెన్‌లో టైటిల్ వేట మొదలుపెట్టాడు. మూడో సీడ్‌గా బరిలోకి దిగిన హెచ్.ఎస్ ప్రణయ్ పురుషుల సింగిల్స్ తొలి రౌండ్లో అలవోక విజయం సాధించాడు. వరల్డ్ నం.9 ప్రణయ్ తొలి రౌండ్ మ్యాచ్‌లో చెమట పట్టకుండా విజయం సాధించాడు. 21-11, 21-10తో లిన్ యు సెన్ (చైనీస్ తైపీ) షట్లర్‌పై సునాయాసంగా గెలుపొందాడు. కామన్‌వెల్త్ క్రీడల మాజీ చాంపియన్, వెటరన్ షట్లర్ పారుపల్లి కశ్యప్ సైతం ముందంజ వేశాడు. మెన్స్ సింగిల్స్ తొలి రౌండ్లో 21-15, 21-16తో జర్మనీ షట్లర్ శామ్యూల్‌పై వరుస గేముల్లో గెలుపొందాడు. ఇక తైపీ ఓపెన్‌లో భారత వర్ధమాన షట్లర్లకు నిరాశే ఎదురైంది. కిరణ్ జార్జ్ 20-22 , 21-12, 9-21తో అమెరికా ఆటగాడు లియోంగ్ జన్ చేతిలో మూడు గేముల్లో పోరాడి ఓడాడు. సతీశ్ కుమార్ 10-21, 10-21తో చైనీస్ తైపీ షట్లర్ చి యు జెన్ చేతిలో మట్టికరిచాడు. మిథున్ మంజునాథ్ 18-21, 21-14, 16-21తో మూడు గేముల మ్యాచ్‌లో చైనీస్ తైపీ షట్లర్ చేతిలో పరాజయం పాలయ్యాడు. మహిళల సింగిల్స్‌లో తాన్య హేమంత్ 21-7, 21-17తో హంగేరీ షట్లర్ ఆగ్నస్‌పై వరుస గేముల్లో గెలుపొంది ప్రీ క్వార్టర్‌ఫైనల్లోకి చేరుకుంది. గద్దె రుత్విక శివాని 12-21, 5-21తో వరుస గేముల్లో లోకల్ షట్లర్ చేతిలో ఓటమి చెందింది. ఆకర్షి కశ్యప్ సైతం 21-10, 16-21, 11-21తో మూడు గేముల మ్యాచ్‌లో ఇండోనేషియా షట్లర్ చేతిలో పరాజయం పాలైంది.

తెలంగాణ భవన్‌లో ఘనంగా

మహంకాళి ఉత్సవాలు



న్యూఢిల్లీ : లాల్ దర్వాజ్ సింహవాహిని మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఘనంగా జరిగాయి. తెలంగాణ రాష్ట్ర సంస్కృతిని దేశవ్యాప్తంగా చాటి చెప్పాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఇచ్చిన ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ ఉత్సావాల్లో ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మందా జగన్నాథ్, ఎంపీలు కె.ఆర్ సురేష్ రెడ్డి, బోర్లకుంట వెంకటేష్ నేత, మన్నె శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. తెలంగాణ భవన్ పరిసరాల్లో జరిగిన బోనాల ఊరేగింపులో వీరు ఉత్సాహంగా పాల్గొన్న అనంతరం అందరూ అమ్మవారికి బంగారు బోనం సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ భవన్ రెసిడెంట్ కమీషనర్ గౌరవ్ ఉప్పల్, ఓఎస్డీ సంజయ్ జాజు ఇతర అధికారులు, సిబ్బంది, లాల్ దర్వాజా సింహవాహిని మహంకాళి అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి మార్గదర్శకాలు విడుదల

- ఆహార భద్రతా కార్డున్నవారే అర్హులు
- సొంత జాగా ఉండాలి : జీవో జారీ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

గృహలక్ష్మి పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసింది. జీవో ఎంఎస్ 25ను ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి విజయేంద్ర బోయి జారీ చేసింది. మహిళల పేరు మీదనే ఇల్లు మంజూరు చేయనున్నట్టు పేర్కొన్నది. లబ్దిదారులు తమకు ఇష్టమైన డిజైన్ ఎంపికచేసుకోవచ్చు. పథకం ద్వారా లబ్ధిపొందిన ఇంటిపై ప్రభుత్వంచే ఆమోదించబడిన గృహలక్ష్మి లోగోను ఏర్పాటు చేయనుండగా, సంబంధిత కుటుంబం ఫుడ్ సెక్యూరిటీ కార్డును కలిగి ఉండాలని సూచించింది. జిల్లాల్లో కలెక్టర్ల ఆధ్వర్యంలో, జీహెచ్ఎంసీలో కమిషనర్ ఆధ్వర్యంలో పథకం అమలు చేయనున్నారు. రెండు గదులతో ఆర్‌సీసీ ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం ప్రభుత్వం అందించనున్నట్టు మార్గదర్శకాల్లో ప్రభుత్వం తెలియజేసింది.

పేదలకు వరం : ప్రశాంత్‌రెడ్డి

రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి జీవో జారీ చేసిన నేపథ్యంలో మాట్లాడుతూ గృహలక్ష్మి పథకం ప్రభుత్వం పేదలకు అందిస్తున్న వరమని అభిప్రాయపడ్డారు. సీఎం కేసీఆర్ మానసపుత్రిక గృహలక్ష్మి పథకమనీ, సొంత జాగా ఉండి ఇంటి నిర్మాణం కోసం అర్హులైన లబ్ధిదారులకు రూ.3 లక్షల ఆర్థిక సాయం అందించనున్నట్టు తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మూ డు వేల ఇండ్లు కేటాయించనున్నట్టు చెప్పారు. మొత్తం నాలుగు లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూ రుతుందని వివరించారు.సీఎం కేసీఆర్‌కు హృద యపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు చెప్పారు. పేదల సొంతింటి కల నెరవేర్చడం సీఎం కేసీఆర్ ఆశయమనీ, గృహలక్ష్మి పథకం పేదలకు అందిస్తున్న వరమని చెప్పారు. ఇదిలా వుండగా, సొంత జాగా ఉండి ఇండ్లు కట్టుకునే వారికోసం ప్రభుత్వం గృహలక్ష్మి పథకాన్ని ఈ ఏడాది మార్చిలో ప్రకటించిన విషయం తెలిసిందే. పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా తొలి విడుతలో నాలుగు లక్షల మందికి రూ.3లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించేందుకు సీఎం కేసీఆర్ నేతృత్వంలోని మార్చి తొమ్మిదిన జరిగిన క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకున్నది.మొత్త నాలుగు లక్షల్లో ఒక్కో నియోజకవర్గానికి మూడు వేల చొప్పున 119 నియోజకవర్గాల్లో ఇండ్లు నిర్మించనుండగా, మరో 43వేల ఇండ్లు రాష్ట్ర కోటాలో అనుమతి ఇవ్వనున్నారు. పథకం కింద లబ్ధిదారులకు రూ.3లక్షల ఆర్థిక సాయాన్ని మూడు దఫాలుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనున్నారు. ఈ పథకానికి రూ.12 వేల కోట్లు ఖర్చవుతాయని అంచనా వేసిన ప్రభుత్వం, ఈ మేరకు బడ్జెట్‌లో నిధులను సైతం కేటాయించింది. పథకాన్ని జులై నుంచి అమలు చేయాలని అధికారులను సర్కారు ఆదేశించిన విషయం తెలిసిందే.

పథకాలు.. ప్రజల జీవితాలతో చెలగాటమాడితే?

ప్రజలకు మంచి చేస్తునట్టుగా కనిపించే ప్రభుత్వాలు, అవి సంకల్పించిన పథకాలు కొన్ని సందర్భాలలో ప్రజల జీవితాలను బాగు చేయడానికి బదులు వారి జీవితాలతో చెలగాటమాడుతాయి. అనుకున్నదొకటి జరిగింది వేరొకటి అన్నట్టుగా కేంద్రప్రభుత్వం ప్రారంభించిన జన్‌ధన్ పథకం ఓ గ్రామంలో ఓ పేదవాడి జీవితాన్ని, ఆ కుటుంబాన్ని ఏ విధంగా విపత్తుల పాలు జేసింది?, వారి ప్రశాంతమైన జీవితాలను ఏ విధంగా అల్లకల్లోలం చేసిందీ అనే ఇతివృత్తంతో రూపొందిన చిత్రమే 'భీమదేవరపల్లి బ్రాంచ్'. యువదర్శకుడు రమేష్ చెప్పాల దర్శకత్వంలో కీర్తిలతబత్తిన, రాజా నరేంద్ర నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 23వ తేదీన విడుదల కానుంది.



అంజి వల్లమాన్, సాయి ప్రసన్న

ప్రముఖ చిత్రనిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ పంపిణీ చేస్తున్న ఈ చిత్రం ఆద్యంతం ఆసక్తికరంగా సాగుతూ, ఉత్కంఠభరితమైన మలుపులతో, ఎమోషనల్‌గా సాగే సన్నివేశాలతో ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా రూపొందింది.

చిత్ర నిర్మాత కీర్తిలత మాట్లాడుతూ, 'జరుగుతున్న సంఘటనల ఆధారంగానే ఈ చిత్రాన్ని రూపొందించాం. మా చిత్రం ద్వారా ప్రజలు కాస్తయినా జాగ్రత్త పడతారు. ప్రభుత్వ పథకాలు పేరిట ఎదుర్కొనబోతున్న సమస్యల సుడిగుండాలలో చిక్కుకుని జీవితాలను ఛిన్నాభిన్నం చేసుకోకుండా పథకాల పట్ల పరిజ్ఞానం పెంచుకుంటారనే సదుద్దేశ్యంతోనే ఈ చిత్రాన్ని నిర్మించాం' అని అన్నారు.

'పేపర్‌లో వచ్చిన ఒక వార్తను చదివి ప్రభావితమై వినోదాంశాలతో మేళవించి, ప్రభుత్వపథకాల రూపంలో ఎదురయ్యే విపత్కర పరిస్థితులను కళ్ళకు కట్టినట్టు చూపించడానికే సాధ్యమైనంత వరకూ ప్రయత్నించాను. ప్రేక్షకులు ఈ చిత్రం ద్వారా పథకాల వెనుక జరుగుతున్న అవకతవకలను తెలుసుకుంటారనే సంకల్పంతోనే ఈ సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాం' అని దర్శకుడు రమేష్ చెప్పాల తెలిపారు. 'బలగం' చిత్రంలో నటించి పాప్యులారిటీ సాధించిన కొందరు నటీనటులు, కొత్తనటులు మరికొందరితో ఈ చిత్రాన్ని అన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా తెరకెక్కించామని నిర్మాతలలో ఒకరైన రాజా నరేంద్ర కూడా సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇటీవలే వరంగల్ జరిగిన ప్రీరిలీజ్ ఈవెంట్‌తో ఈ చిత్రానికి ఊహించని క్రేజ్ వచ్చింది.

అంజి వల్లమాన్, సాయి ప్రసన్న, సుధాకర్ రెడ్డి (బలగం ఫేమ్), రాజవ్వ, కీర్తి లత, అభిరామ్, రూప శ్రీనివాస్, బుర్ర శ్రీనివాస్ (బీ.ఎస్), శుభోదయం సుబ్బారావు, గడ్డం నవీన్, వివ రెడ్డి, సి ఎస్ ఆర్, నర్సింహ రెడ్డి, పద్మ, మానుకోట ప్రసాద్, తాటి గీత, విద్యా సాగర్, మహి, వాలి సత్య ప్రకాష్, మిమిక్రీ మహేష్, తిరుపతి, బైరన్న కటారి, రజిని, సుష్మా తదితరులు నటించిన ఈ చిత్రానికి కెమెరా: కె.చిట్టి బాబు, సంగీతం: చరణ్ అర్జున్, సాహిత్యం:సుద్దాల అశోక్ తేజ.సంజయ్ మహేష్ వర్మ, ఎడిటర్: బొంతల నాగేశ్వర్ రెడ్డి.

ఆలోచింపజేసే ఉక్కు సత్యాగ్రహం

సత్యారెడ్డి కథానాయకుడిగా నటిస్తూ స్వీయ నిర్మాణ, దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న చిత్రం 'ఉక్కు సత్యాగ్రహం'. విశాఖ స్టీల్ ప్లాంట్ నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని జనం ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ నిర్మిస్తోంది.ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకొని పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు మొదలు పెట్టింది. ప్రజాగాయకుడు గద్దర్ కీలకపాత్ర పోషించిన ఈచిత్రం ద్వారా గాజువాక పల్సర్ బైక్ ఝాన్సీ హీరోయిన్‌గా పరిచయమవుతున్నారు. వైజాగ్ ఎంపీ ఎం.వి.వి.సత్యానారాయణ, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, మేఘన, స్టీల్ ప్లాంట్ పోరాట కమిటీ నాయకులు అయోధ్య రామ్, ఆదినారాయణ, వెంకట్రావు, ప్రసన్న కుమార్, కేయస్ఎన్‌రావ్, మీరా, పల్నాడుశ్రీనివాసరెడ్డి,రమణారెడ్డి, హనుమయ్య, అప్పికొండ అప్పారావ్, బాబాన్న, సింగ్ తదితరులు ఇతర పాత్రలు పోషించారు. ఈ సినిమా గురించి హీరో- దర్శకనిర్మాత సత్యారెడ్డి మాట్లాడుతూ, "ఆనాడు స్టీల్‌ప్లాంట్ సాధన కోసం జరిగిన పోరాటం, ఈనాడు పరిరక్షణ కోసం జరుగుతున్న పోరాటాల ఇతివృత్తంతో ఈ చిత్రం రూపొందుతోంది, స్టీల్ ప్లాంట్ యూనియన్ లీడర్లు, ఉద్యోగులు, భూనిర్వాసితులు ఈ చిత్రంలో నటించటం ఒక విశేషం. రియాలిటీకి దగ్గరగా యువతరాన్ని ఆలోచింప చేసే విధంగా ఈ చిత్రం ఉంటుంది. గద్దర్, గోరటి వెంకన్న, సుద్దాల అశోక్ తేజ, సత్యారెడ్డి, మజ్జి దేవిశ్రీ అద్భుతమైన పాటలు రాశారు. శ్రీకోటి సంగీతం హైలైట్‌గా ఉంటుంది. త్వరలో ఆర్‌కె బీచ్‌లో ప్రీ రిలీజ్ వేడుకలు నిర్వహిస్తాం. ఓ ప్రముఖ వ్యక్తి ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరవుతారు' అని చెప్పారు.



సత్యారెడ్డి, గద్దర్

నవచిత్రం

దసరా కానుక

నందమూరి బాలకృష్ణ, అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం 'భగవంత్ కేసరి'. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతోంది. ప్రధాన తారాగణంపై మేకర్స్ ముఖ్యమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్ పెద్ది నిర్మిస్తున్న ఈ సినిమాలో ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు. మేకర్స్ ఎప్పటికప్పుడు అప్‌డేట్ లతో అటు బాలయ్య అభిమానులకు, ఇటు ప్రేక్షకులకు బ్యాక్ టు బ్యాక్ ట్రీట్‌లను అందజేస్తున్నారు. టైటిల్‌ను విడుదల చేసిన అనంతరం టీజర్‌తో పాటు కీలక పాత్రలో నటిస్తున్న శ్రీలీల ఫస్ట్‌లుక్‌ను రిలీజ్ చేసిన మేకర్స్, ఇందులో కథానాయికగా నటిస్తున్న కాజల్ అగర్వాల్ పుట్టినరోజు సందర్భంగా ఆమె ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో కాజల్ లుక్ అందర్నీ అలరిస్తోంది. ఈ చిత్రంలో అర్జున్ రాంపాల్ విలన్ పాత్ర పోషిస్తున్నారు. విజయదశమి (దసరా)కి థియేటర్లలో ఈ సినిమా విడుదల కానుంది.ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: అనిల్ రావిపూడి, నిర్మాతలు: సాహు గారపాటి, హరీష్ పెద్ది, సంగీతం: ఎస్ థమన్, డీవోపీ: సి రామ్ ప్రసాద్, ఎడిటర్: తమ్మి రాజు, ప్రొడక్షన్ డిజైనర్: రాజీవ్, ఫైట్స్: వి వెంకట్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎస్ కృష్ణ.



కాజల్

భాగ్ సాలే రిలీజ్‌కి రెడీ

శ్రీసింహా కోడూరి హీరోగా నటిస్తున్న కొత్త సినిమా 'భాగ్ సాలే'. నేహా సోలంకి నాయికగా కనిపించనుంది. ప్రణీత్ బ్రాహ్మండపల్లి దర్శకత్వంలో క్రైమ్ కామెడీగా ఈ సినిమా తెరకెక్కింది. ఈ చిత్రాన్ని వేదాన్ష్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్ పై బిగ్ బెన్, సినీ వ్యాలీ మూవీస్ అసోసియేషన్‌తో అర్జున్ దాస్యన్, యష్ రంగినేని, కళ్యాణ్ సింగనమల నిర్మించారు. జూలై 7న ఈ సినిమా రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమా నుంచి తాజా అప్‌డేట్‌ను చిత్రబృందం వెల్లడించింది. 'వరల్డ్ ఆఫ్ భాగ్ సాలే'ను ప్రేక్షకులకు హీరో సిద్ధు జొన్నలగడ్డ పరిచయం చేయబోతున్నారు. ఆయన వాయిస్ ఓవర్‌తో ఈ చిత్ర నేపథ్యాన్ని వివరించబోతున్నారు. కథలో హీరో ఎందుకు ఛేజింగ్ చేస్తున్నాడు?, దాని వెనకున్న కారణాలు సిద్ధు వాయిస్‌లో ఆసక్తికరంగా చెప్పబోతున్నాడు. భాగ్ సాలే ప్రపంచం ఎలా ఉండనుంది అనేది జూలై 7న థియేటర్స్‌లో చూడాలని మూవీ టీమ్ కోరుతున్నారు. రాజీవ్ కనకాల, జాన్ విజయ్, వర్షిణి సౌందరాజన్, నందిని రాయ్, వైవా హర్ష, సత్య, సుదర్శన్, ప్రిథ్వీ రాజ్, ఆర్ జె హేమంత్, బిందు చంద్రమౌళి తదితరులు నటిస్తున్న ఈచిత్రానికి ఛాయాగ్రహణం : రమేష్ కుషేందర్, సంగీతం : కాల భైరవ, ఎడిటర్ : ఆర్.కార్తీక శ్రీనివాస్, ఆర్ట్ డైరెక్టర్ : జే పి, ప్రొడక్షన్ డిజైనర్ : శృతి నూకల, ఫైట్ మాస్టర్ : రమ కృష్ణ, కొరియోగ్రాఫర్ : భాను, విజయ్ పోలకి, ఎగ్జిక్యూటివ్ నిర్మాత : అశ్వత్థామ, గిఫ్టన్ కొరబండి.



శ్రీసింహా కోడూరి

హోలా రే హోలా..

హీరో శ్రీవిష్ణు 'సామజవరగమన'తో హిలేరియస్ ఎంటర్ టైమెంట్ అందించడానికి సిద్ధంగా ఉన్నారు. 'వివాహ భోజనంబు' ఫేమ్ రామ్ అబ్బరాజు దర్శకత్వంలో హాస్య మూవీస్ బ్యానర్‌పై ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో కలిసి రాజేష్ దండా నిర్మిస్తున్నారు. ఈ చిత్ర టీజర్, ఇతర ప్రమోషనల్ స్టఫ్ స్ట్రాంగ్ బజ్‌ని క్రియేట్ చేసి క్యురియాసిటీ పెంచాయి. అనిల్ సుంకర సమర్పిస్తున్న ఈ చిత్రంలో శ్రీవిష్ణు సరసన రెబా మోనికా జాన్ కథానాయికగా నటిస్తోంది. తాజాగా ఈ చిత్రం నుంచి 'హోలా రే హోలా' అనే పాటని విడుదల చేశారు మేకర్స్. గోపీ సుందర్ ఈ పాటని క్యాచీ బీట్స్‌తో ఆకట్టుకునే మెలోడీలా కంపోజ్ చేశారు. జెవి సుధాన్షు, సోనీ కొమందూరి పాడిన ఈ పాటకు శ్రీమణి అందించిన లిరిక్స్ మళ్ళీ మళ్ళీ వినాలనిపించేలా ఉన్నాయి. ఈ పాటలో లీడ్ పెయిర్ కెమిస్ట్రీ ఫ్లజెంట్‌గా ఉంది. అలాగే పాటలో విజువల్స్ గ్రాండ్‌గా ఉన్నాయి. ఈనెల 29న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది అని చిత్ర బృందం తెలిపింది.

నరేష్, సుదర్శన్, శ్రీకాంత్ అయ్యంగార్, వెన్నెల కిషోర్, రఘు బాబు, రాజీవ్ కనకాల, దేవి ప్రసాద్, ప్రియ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సహ నిర్మాత - బాలాజీ గుత్తా, కథ - భాను బోగవరపు, డైలాగ్స్ - నందు సవిరిగాన, సంగీత దర్శకుడు - గోపీ సుందర్, సినిమాటోగ్రాఫర్ - రాంరెడ్డి, ఎడిటర్ - ఛోటా కె ప్రసాద్, ఆర్ట్ డైరెక్టర్ -బ్రహ్మ కడలి.




రెబా మోనికా, శ్రీ విష్ణు

తొలి షెడ్యూల్ పూర్తి

సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'గోట్'. దివ్యభారతి నాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి 'పాగల్' ఫేమ్ నరేష్ కుప్పిలి దర్శకుడు. మహాతేజ క్రియేషన్స్ పతాకంపై చంద్రశేఖర్ రెడ్డి మొగుళ్ళ నిర్మిస్తున్నారు. ఇటీవల హైదరాబాద్‌లో ఈ చిత్రం తొలిషెడ్యూల్‌ను పూర్తిచేసుకుంది.

ఈ సందర్భంగా నిర్మాత మాట్లాడుతూ ,'ఇటీవల విడుదల చేసిన టైటిల్ ఫస్ట్‌లుక్‌కు మంచి స్పందన వచ్చింది. రీసెంట్‌గా కంప్లీట్ చేసిన షెడ్యూల్‌లో సుధీర్, హీరోయిన్ దివ్యభారతిలపై కొన్ని కీలక సన్నివేశాలతో పాటు యాక్షన్ ఎపిసోడ్స్‌ను చిత్రీకరించాం. కాంప్రమైజ్ కాకుండా చాలా రిచ్‌గా తెరకెక్కిసున్నాం. టెక్నికల్‌గా ఉన్నత స్థాయిలో ఉంటుంది. సుడిగాలి సుధీర్ కెరీర్‌లో ఈ చిత్రం మైల్‌స్టోన్‌గా నిలుస్తుంది' అని అన్నారు.



సుడిగాలి సుధీర్

మిస్టర్ ఎక్స్‌లో కీలక పాత్ర..

కోలీవుడ్ అగ్ర హీరోలు ఆర్య, గౌతమ్ కార్తీక్ ప్రధాన పాత్రల్లో మను ఆనంద్ దర్శకత్వం వహిస్తున్న పాన్ ఇండియన్ మూవీ 'మిస్టర్ ఎక్స్'. మంజు వారియర్ ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. అనఘ కథానాయికగా నటిస్తోంది. ఈ సినిమా పూజా కార్యక్రమాలు బుధవారం జరిగాయి. ఈ సినిమా ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్ కొన్ని వారాల క్రితం విడుదలై అద్భుతమైన రెస్పాన్స్‌ని అందుకుంది. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రానికి 'ఎఫ్ఐఆర్' ఫేమ్ మను ఆనంద్ రచన, దర్శకత్వం వహిస్తున్నారు. ప్రిన్స్ పిక్చర్స్ పతాకంపై ఎస్.లక్ష్మణ్ కుమార్ ఈ భారీ బడ్జెట్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలోని యాక్షన్ సన్నివేశాల్ని మన దేశంతోపాటు ఉగాండా, అజర్‌బైజాన్, జార్జియా దేశాల్లో చిత్రీకరిస్తారు. స్టంట్ సిల్వా యాక్షన్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. ఈ సినిమా తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో విడుదల కానుంది.



మంజు వారియర్

బోనం ఘనం



వెయ్యేండ్ల నుంచి కొనసాగుతున్న సాంప్రదాయం ▶ నేటి నుంచి బోనాలు

నవతెలంగాణ-మెహిదీపట్నం

ఆషాఢ బోనాలు నేడు ప్రారంభం కానున్నాయి. గోల్కండ కోట పైనున్న పురాతన జగదాంబిక ఎల్లమ్మకు తొలి బోనం సమర్పించడంతో ఉత్సవాలు ప్రారంభం అవు తాయి. ఆషాఢ మాసంలోని తొలి గురు లేదా ఆదివారాలలో గోల్కొండలో ఎల్లమ్మ తల్లికి బోనం సమర్పణ తర్వాత వరుసగా లష్కర్, లాల్ దర్వాజ బోనాలు ఉంటాయి. వీటి తర్వాత తెలంగాణ లోని ప్రతీ పల్లె బోనాల ఉత్సవాలతో మార్మోగనుంది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత ప్రభుత్వం బోనాలను రాష్ట్ర పండుగగా ప్రకటించ డంతో బోనాల ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించేం దుకు ప్రత్యేక నిధులను కూడా విడుదల చేస్తున్నది.

చరిత్ర

ఈ బోనాల పండగను దాదాపు వెయ్యేండ్ల నుంచి జరుపుకుంటున్నట్టు చరిత్ర చెబుతోంది. చరిత్రను పరిశీలిస్తే.. వందల సంవత్సరాలు నుంచి ఈ బోనాలు సమర్పించే సాంప్రదాయం కొనసాగుతుంది. అయితే ఒక్కో ప్రదేశంలో ఒక్కోలా దీని నిర్వహిస్తుంటారు. మనిషి కొండల్లో జీవించే సమయంలో ఒక రాయిని దేవతగా చేసుకొని పువ్వు, కొమ్మ, వసుపు ,కుంకుమ, నీళ్ల, ధాన్యం, కూరగాయలను సమర్పించాడని ఆంత్ర పాలజిస్టులు చెబుతుంటారు. అప్పుడు మొదలైన ఈ ఆచారం కొనసాగుతూ వచ్చిందంటారు. వల్లవ రాజుల కాలంలో తెలంగాణ నేలపై బోనాల పండుగ ఉండేదని చరిత్ర చెబుతుంది. 15వ శతాబ్దంలో శ్రీకృష్ణదేవరాయలు ఏడు కోళ్ల ఎల్లమ్మ దేవాలయాన్ని నిర్మించి బోనాలు సమర్పించారని, కాకతీయ రాజులలో ఒకరైన ప్రతాప రుద్రుడు గోల్కొండలోని శ్రీ జగదాంబిక ఆలయంలో బోనాల సమయంలో ప్రత్యేక పూజలు చేసినట్లు చరిత్రకారులు చెబుతారు. ఆ



తర్వాత వచ్చిన ముస్లిం నవాబులు సైతం ఇక్కడ పూజలు జరుపుకునేందుకు అనుమతిని ఇచ్చినారు. అంతేకాదు గోల్కండలోని జగదాంబిక అమ్మవారి ఆలయం అతి పురాతన ఆలయంగా ప్రసిద్ధి గాంచింది. అందుకే ఇక్కడ తొలి బోనం సమర్పించడం ఆనవాయితీ అయింది.

ఇంకో కథనం ప్రకారం 1908వ సంవత్సరంలో మూసినది పొంగగా చాలా ప్రాణ, ఆస్తి నష్టం జరిగింది. నది ఉద్రిక్తత చల్లార్చడానికి అప్పటి నిజాం మీర్ మెహబూబ్ అలీ ఖాన్ లాల్ దర్వాజా మహంకాళి అమ్మవారికి బంగారు చాటలో పట్టుచీర, గాజులు, ముత్యాలు, పసుపు కుంకుమలను సమర్పించారు. ప్రజలు బోనాలు సమర్పించారు. అప్పుడు నది పొంగడం ఆగిందని, అప్పటినుండి బోనాల ఉత్సవాలను జరుపుకుంటున్నారని ప్రచారంలో ఉంది

బ్రిటీష్ పాలన సమయంలో సికింద్రాబాద్ ప్రాంతానికి చెందిన సురటి అప్పయ్య అనే వ్యక్తి ఆంగ్లేయుల సైన్యంలో చేరిన తర్వాత 1813వ సంవత్సరంలో మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినికి బదిలీ అయ్యాడు. అప్పుడే భాగ్యనగరంలో ప్లేగు వ్యాధి సోకి కొన్ని వేల మంది చనిపోయారు. అది తెలుసుకున్న అతను సహెూద్యో గులతో కలిసి ఉజ్జయిని అమ్మవారి ఆలయానికి వెళ్లి తమ ప్రాంత ప్రజలను రక్షించమని కోరుకున్నాడట. అక్కడ ఆ వ్యాధి తగ్గితే.. ఆ ప్రాంతంలో ఉజ్జయిని అమ్మవారికి ఆలయం నిర్మిస్తామని అనుకున్నారు. ఆ తర్వాత కొద్ది కాలానికి ఆ వ్యాధి తగ్గుముఖం పట్టడంతో అంతా అమ్మవారి దయ అని నమ్మగా 1815లో అతను నగరానికి తిరిగొచ్చి అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించి, ఆలయ నిర్మాణాన్ని దగ్గరుండి పూర్తి చేయించారు. అప్పటి నుంచి ఆషాఢం బోనాల సంబురాలు సికింద్రాబాద్‌లో జరుగు తున్నాయి. ఆషాఢంలో అమ్మవారు పుట్టింటికి వస్తారని చాలా మంది నమ్మకం. అందుకే బోనాన్ని వండి అమ్మవారికి సమర్పించడమే ఈ పండుగ ముఖ్య ఉద్దేశం. అందుకే తమ కూతురే ఇంటికి వచ్చిందని భావించి అమ్మవార్లకు ప్రేమతో బోనం సమర్పిస్తారు. ఆషాఢం అంటేనే వానల కాలం. ఈ కాలంలో ఏవేవో రోగాలు వస్తుంటాయి. అవన్నీ రాకుండా తమ పిల్లల్ని చల్లగా సూడు తల్లీ అని అమ్మవారిని కోరేందుకే ప్రజలు ఈ బోనం సమర్పిస్తారు. గతంలో ఈ తంతును ఊరడి అని పిలిచేవారు. వివిధ ప్రాంతాలలో ఊరడి పండుగ, పెద్ద పండుగ లాంటి పేర్లతో పిలిచేవారు. ఊరడే తర్వాత కాలంలో బోనాలుగా మారింది. బోనం అంటే భోజనం అని అర్థం. ఇందులో వండిన అన్నంతో పాటు పాలు, పెరుగు, బెల్లంతో కూడిన ఈ నైవేద్యాన్ని మట్టి లేదా రాగి కుండలలో ఉంచుతారు. ఈ బోనాల కుండలకు చుట్టూరా పసుపు, కుంకుమ రాసి వేప రెమ్మలతో అలంకరించి దానిపైన ఒక దీపాన్ని ఉంచుతారు. మహిళలు పట్టు వస్త్రాలు, నగలు ధరించి ఈ బోనాలను తమ తలలపై పెట్టుకుని దప్పుగాళ్ల దప్పు చప్పులకు అనుగుణంగా నడుస్తుండగా దేవి అమ్మవారి సోదరుడిని ప్రతిబింబించే పోతురాజు వెంటరాగా ఆలయంలోని అమ్మవారి సమక్షానికి వెళ్లి సమర్పిస్తారు.



పూర్వకాలంలో ఈ పండుగ రోజున దుష్టశక్తులను పార ద్రోలడానికి ఒక దున్నపోతును బలి ఇచ్చే సంప్రదాయం ఉండేది. నేడు దున్నపోతుల కు బదులు కోడిపుంజులను లేదా మేకలను బలివ్వడం ఆనవాయితీగా మారింది. బోనాలు పండుగ దేవికి నైవేద్యం సమర్పించు పండుగ కావడం చేత ఆ ప్రసాదాన్ని కుటుంబ సభ్యులు అతిథులతో పాటు స్వీకరిస్తారు. నివేదనాంతరం మాంసాహార విందు భోజనం మొదలవుతుంది. పండుగ జరిగే ప్రాంతాలలో వేపాకులతో అలంకరించబడిన వీధులు దర్శనం ఇస్తాయి జానపద శైలిలో ఉండే అమ్మవారి కీర్తనలతో నిండిన మైకుసెట్ల హెూరులో పండుగ వాతావరణం విస్పష్టంగా కనిపిస్తుంది.

ఈ విధంగా తెలంగాణలో బోనాల పండుగ సందోహం గోల్కండ కోటలోని ఎల్లమ్మ ఆలయం వద్ద మొదలై లష్కర్ బోనాలుగా పిలవబడే సికింద్రా బాద్‌లోని ఉజ్జయిని మహంకాళి ఆలయం, బల్కంపేట లోని ఎల్లమ్మ దేవాలయం, చిలకలగూడ కట్ట మైసమ్మ ఆలయం మీదుగా ఓల్డ్ సిటీ ప్రాంతంలోని అక్కన్న మాదన్న ఆలయం, శాలిబండలోని ముత్యాలమ్మ ఆలయానికి చేరు కుంటుంది. నయాపూల్ వద్ద నగరం లోని వివిధ మహంకాళి ఆలయాల నుంచి వచ్చిన ఘటాల నిమజ్జనంతో తెలంగాణలో బోనాల పండుగ ముగుస్తుంది.

బోనాల పండుగ వెనుక శాస్త్రీయ కారణాలు

ఆషాఢ మాసంలో పండుగ ఎందుకు చేస్తారు... మనకు ముఖ్యంగా వానా కాలం ఆషాఢ మాసంలో మొదలై శ్రావణ మాసం, భద్రపద మాసంలో ముగుస్తుంది. వానాకాలంలో ప్రజలకు కలరా, మలేరియా వంటి అంటు వ్యాధులు చాల త్వరగ వ్యాపిస్తాయి. వానా కాలంలో వచ్చే అంటూ వ్యాధులు చాలా ప్రమాదకరం. సాధారణంగా ఈ అంటు వ్యాధులు క్రిమి కీటకాలతో పాటు ఇతర ప్రమాద జంతువుతో వచ్చే ప్రమాదం కూడా ఉంది. అందువల్ల ఆషాఢ మాసంలో ఈ బోనాల పండుగ జరుపుకుంటారు. అలాగే ఈ ఆషాఢ, శ్రావణ మసాల్లో మహిళలు కాళ్లకు పసుపు పెట్టు కుంటారు ఎందుకంటే వానాకాలంలో మహిళలకు అరి కాళ్ళు చెడుతాయి. అలా కాకుండా మహిళలు పసుపును కాళ్ళకు పెట్టుకుంటారు అసలు పండుగకు ఆషాఢ మాసానికి సంబంధం ఏంటంటే బోనాల పండుగకు అలంకారంగా ప్రతీ ఇంటి గుమ్మాలకు, ప్రతీ వీధి వీధికి వేపాకు మండలు కడతారు కనుక ఆ వేపాకులో ఉండే గుణం ఆ క్రిమి కీటకాలను నాశనంచేస్తుంది. కాబట్టి ఈ పండగలో వేపాకులు ప్రధానంగా వాడుతారు. వేపాకులో ఉన్న గుణం వల్ల ఎటువంటి అంటూ వ్యాధులు రావు.

బలి

బోనాల పండుగలో ముఖ్యమైనది బలి. ప్రధానంగా బోనాల పండుగకు మేకలను, గొర్రెలను, కోళ్లను అమ్మవారికి బలి ఇస్తారు. ఈ బలికి కూడా శాస్త్రీయ కారణాలు ఉన్నాయి. సాధారణంగా ఈ ఆషాఢ మాసంలో మొదలయ్యే వానా కాలం వలన వచ్చే అంటూ వ్యాధులు మనుషుల కన్నా ముందు కోళ్లకు, మేకలకు, గొర్రెలకు మొదలైన వాటికీ త్వరగా సోకే అవకాశం ఉంది. కనుక ఆ వ్యాధి సోకక ముందే వాటిని బలి స్తారు. బహుశా అందువలనేమో శ్రావణ మాసంలో కొంత మంది మాంసాహారం తినరు.

అమ్మవారి ఊరేగింపు

బోనాల పండుగలో ముఖ్యమైన ఘట్టం.. అమ్మవారి ఊరేగింపు సమయంలో అమ్మవారి రథం ముందు దప్పుచప్పుళ్ల, పోతరాజుల విన్యాసాలు, వేపాకులతో పాటు, గుగ్గీలం లేదా మైసాచి పొగలు వేస్తారు. ఈ ఊరేగింపునకు కూడా కారణాలు ఉన్నాయి. ఊరేగింపు సమయంలో దప్పు చప్పుళ్లు ఆ చప్పుళ్లతో పాటు పోతరాజులు నృత్యం చేస్తూ అరుస్తారు. అప్పుడు ఆ దప్పు చప్పుడు, పోతరాజుల అరుపునకు ఊర్లో ఉన్న కొన్ని ప్రమాదకరమైన జంతు వులు భయంతో పారిపోతాయి.

గుగ్గీలం లేదా మైసాచి పొగ

అమ్మవారి ఊరేగింపు సమయంలో అమ్మవారికి గుగ్గీలం లేదా మైసాచి పొగ వేస్తారు.ఇంతకు పొగ ఎందుకు వేస్తారంటే వానా కాలంలో దోమలు, ఇతర కీటకాలు చాల వ్యాపిస్తాయి. అప్పుడు ఆ పొగ వల్ల అటువంటి క్రిమి కీటకాలు చనిపోతాయి అందువలన అమ్మవారికి మైసాచి లేదా గుగ్గిలం పొగలు వేస్తారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.


ప్రజాస్వామ్యమా... రాజద్రోహమా..?



వడ్డేపల్లి మల్లేశం
9014206412


ఆంగ్ల పాలకులు భారతీయుల పోరాటాన్ని అడ్డుకోవడానికి, స్వేచ్ఛను నులిమివేయడానికి ఆనాడు రాజ ద్రోహ చట్టం తీసుకొస్తే నేడు మోడీ హయాంలో ప్రజల కోసం గొంతెత్తు తున్న వారిపై చట్టవ్యతిరేక నిరోధ కార్యకలాపాల చట్టం 'ఊపా' ద్వారా అనేక మందిని నిర్బంధిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏడాది కిందట జరిగిన ఘటనపై ప్రొఫెసర్ హరగోపాల్‌తో పాటు 152మందిపై కేసులు బనాయించడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టులాంటిది. దీనిపై ప్రజల నుంచి, సంఘాల నుంచి వ్యతిరేకత రావడంతో స్పందించిన ముఖ్యమంత్రి కేసీఆర్ హరగోపాల్ మీద పెట్టిన 'ఊపా'ను కొట్టివేయాలని డీజీపీని ఆదేశించారు. అంతవరకు బాగానే ఉన్నా కేంద్రం నుంచి మొదలుకుంటే రాష్ట్రం వరకు రాజద్రోహ చట్టం అమలు కావడం పట్ల దేశవ్యాప్తంగా నిరసనలతో పాటు విమర్శల జడివాన కురుస్తోంది. రాజద్రోహ చట్టం ఆవశ్యకతను సమీక్షించాలని సర్వోన్నత న్యాయస్థానం ఇటీవల కేంద్ర ప్రభుత్వానికి సూచన చేయడం కూడా మంచి పరిణామమే. 2022 ఆగస్టు 19న ములుగు జిల్లా తాడ్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన కూంబింగ్ సందర్భంగా దొరికిన డైరీల్లో హరగోపాల్‌తో పాటు 152మంది పేర్లు ఉన్నాయని పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే ఈ విషయం నాలుగు రోజుల వరకు కూడా బయటకు పొక్కలేదు. అసలు 'ఊపా' చట్టం కింద కేసు పెట్టాల్సినంత తప్పు హరగోపాల్ ఏంచేశాడని? ఇది నిర్బంధం కాకుంటే మరేమిటి? ప్రజల తరపున పోరాడటం, ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించడం ఆయన చేసిన నేరమా? ఇప్పుడు తెలంగాణ సమాజం ప్రభుత్వాన్ని సంధిస్తున్న ప్రశ్నలివి.

హరగోపాల్ గత ఐదు దశాబ్దాలకుపైగా వివిధ విశ్వ విద్యాలయాలలో అధ్యాపకులుగా పనిచేయడమే కాకుండా ప్రస్తుతం అనేక విశ్వవిద్యాలయాలలో విజిటింగ్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. రాజకీయ శాస్త్రం నుంచి మొదలైన ఆయన ప్రస్థానం మానవ హక్కుల దాకా విద్యా ప్రయాణం కొనసాగిన విషయం అందరికీ తెలిసిందే. టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ నుంచి బెంగళూరు నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా దాకా ఆయన సందర్శక ఆచార్యులుగా వ్యవహరించడమే కాదు సివిల్ సర్వీస్ పోలీస్ సర్వీస్ అధికారులకు కూడా మానవ విలువలు బాధ్యతలు హక్కుల పట్ల శిక్షణ ఇచ్చిన సందర్భాలు ఎన్నో. తెలంగాణ ఉద్యమ కాలంలో ప్రత్యేక పాత్ర నిర్వ హించడంతో పాటు మహబూబ్‌నగర్ జిల్లా జలసాధన ఉద్యమంలోనూ క్రియాశీలక పాత్ర పోషించిన హరగోపాల్ అన్ని రాజకీయ పక్షాలతో పాటు పౌరసమాజంచే గౌరవించ పడే స్థాయిలో ఉన్న ప్రధానమైన



వ్యక్తిగా గుర్తింపు పొందారు. రాజశేఖర్‌రెడ్డి కాలంలో నక్సలైట్లతో చర్చల సందర్భంగా కూడా క్రియాశీలక పాత్ర పోషించి శాంతిని పరిరక్షించాలని తపనతో ఆరాటపడిన హరగోపాల్ ఏ రకంగా నేరస్తుడు, ఉగ్రవాది, తీవ్ర వాది అవుతాడో పాలకులే తేల్చాలి. అనేక సందర్భాలలో ఆయన సలహాలు తీసుకోవడానికి ప్రభుత్వం ప్రయత్నించిన విషయం తెలిసిందే. అంతే కాదు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మేధావుల సలహా మండలి ఏర్పాటు చేసి ఆ సలహా మండలి పర్యవేక్షణలో ప్రభుత్వం పని చేస్తుందని స్వయంగా కేసీఆర్ ప్రకటించినట్లు, ఆ బృందానికి నాయకత్వం వహిం చాలని హరగోపాల్‌ను కోరినట్లు కథనాలు వెలువడ్డాయి. అయినప్పటికీ ప్రజల పక్షాన మాత్రమే పని చేయడానికి తాను సిద్ధమని ఆ పదవిని నిరాకరించడం చూస్తే త్యాగం, సేవ, ప్రజాదృక్పథం పట్ల ఆయన పోరాటశైలి తెలుస్తున్నాయి కదా! దీన్ని బట్టి చూస్తే గనుక ఆయన ప్రజాక్షేత్రంలో పనిచేస్తున్న మేధావిగా గుర్తించింది తెలంగాణ సమాజం. అలాంటి వ్యక్తిపై 'ఊపా' చట్టం కింద కేసు నమోదుకావడం ఇది ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనం. రాష్ట్రంలో సభలు, సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి అనుమతులు లేవు. నిరసన ప్రదర్శనలు తెలియజేయడానికి పోలీసుల అనుమతి తీసుకోవలసి వస్తున్నది. హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వ ప్రజా వ్యతిరేక చర్యలను ఎండగటానికి ఉద్యమాలు అనివార్యమైన పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల ద్వారా ఎక్కడికక్కడ అడ్డుకుంటుంది. కొత్తగా ఏర్పడిన రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో ప్రజల హక్కుల పరిరక్షణలో మేధావులు, విద్యా వంతులు, హక్కుల కార్యకర్తల సలహాలు, సహకారాలను తీసు కుని రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తే ప్రజలు హర్షిస్తారు. ఇప్పటికే దేశంలో మత విద్వేషాలతో పాలన జరుగుతున్న తీరును చూస్తూనే ఉన్నాం. దాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ఉపాధ్యాయులు, మేధావులు, కళాకారులు, విద్యావంతుల సహకారం అవసరం. ప్రజా సంక్షేమానికి ఎలాంటి నిర్ణయం తీసుకున్న ప్రజలు హర్షిస్తారు. కానీ అంతకన్నాముందు ప్రజాస్వామ్య వాతావరణంలో, ఉన్నతమైన ఆకాంక్షలు, ఆశయాలను సాధించు కునే క్రమంలో రాష్ట్రంలో విశాల ప్రాతిపదిక పైన చర్చలు జరగాలి. అఖిల పక్షాలతో సమావేశాలు నిర్వహించాలి. విద్యా వంతులు, మేధావుల సలహాలను తీసుకొని వినూత్న పరిపాలన చేయాలి.రాజద్రోహ చట్టంపై వ్యతిరేకత తెలపడంతో పాటు కేం ద్రానికి ఈ చట్టం అమలు చేయబోమని సంకేతాలివ్వాలి. లేదంటే ప్రజాస్వామ్యంలో రాజ్యద్రోహానికి పాల్పడిన వారిలో మొదటి ముద్దాయి ఈ ప్రభుత్వమే అవుతుంది. ఇప్పటి వరకు ఈ చట్టం కింద కేసులు బనాయించబడి శిక్ష అనుభవి స్తున్న వారిపై భేష రతుగా ఆ కేసులను ఉపసంహరించుకుని వారి విడుదల చేస్తే నిజమైన ప్రజాస్వా మ్యాన్ని అమలు చేసినట్టవుతుంది. లేదంటే రాబోయే రోజుల్లో ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందనే విషయం గమనంలో పెట్టుకోవాలి.

'సికిల్‌సెల్' వ్యాధిని ఆరోగ్య సమస్యగా గుర్తించాలి





ఎం. అడివయ్య
9490098713

సికిల్ సెల్ వ్యాధి దేశవ్యాప్తంగా చాపకింద నీరులా వ్యాపిస్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. ఈ వ్యాధిని ప్రజా ఆరోగ్య సమస్యగా గుర్తించాలని 2008 డిసెంబర్ 22న జరిగిన ఐక్య రాజ్య సమితి 63వ జనరల్ అసెంబ్లీ ప్లీనరీ సమావేశం ప్రత్యేకంగా తీర్మానించింది. అంటే వ్యాధి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. సికిల్ సెల్ డిసీజ్‌పై ప్రపంచ దేశాలన్నీ ప్రజలకు అవగాహన కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసు కోవాలని ఐక్యరాజ్య సమితి సభ్య దేశాలను ఆదేశించింది. అందుకే 2009 నుండి ప్రపంచ దేశాలన్నీ జూన్ 19న అంతర్జాతీయ సికిల్ సెల్ డిసీజ్ దినోత్సవాన్ని జరుపుతూ ఈ వ్యాధిపై అవగాహన కల్పించేందుకు కృషిచేస్తున్నవి. కానీ మనదగ్గర దినోత్స వాలకే పరిమితం తప్ప వ్యాధి మీద పర్యవేక్షణ లేకుండా పోతోంది. ఈ వ్యాధి మొదటిసారిగా వెస్టిండీస్లోని గ్రెనిడా ద్వీపానికి చెందిన ఒక్క దంత వైద్య విద్యార్థిలో గుర్తించారు. ప్రారంభంలో ఆఫ్రికన్ ప్రాంతంలో వ్యాధి లక్షణాలు కనిపించిన తరువాతి కాలంలో భారత దేశంలో అనేక ప్రాంతాల్లో వేగంగా విస్తరించింది. ముఖ్య ంగా మనదేశంలో గిరిజన ప్రాంతాల్లో ఈ వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉంది. 2020 నాటికి సికిల్ సెల్ అనీమియా అనే జన్యుపరమైన వ్యాధిని కలిగిన వారిలో ఉన్న రక్తహీనత నిర్మూలించడానికి 2018 లో కేంద్ర ప్రభుత్వం "అనీమియా ముక్త్‌భారత్" కార్యక్రమాన్ని ప్రారంభించింది. కానీ కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని 2023 నాటికి కూడా చేరుకోలేదు. కానీ మళ్ళీ కేంద్ర ప్రభుత్వం 2023-24 బడ్జెట్లో 'మిషన్ మోడ్ 2047' పేరుతో కొత్త పథకాన్ని ప్రవేశపెట్టింది. సికిల్ సెల్ అనీమియాతో పాటు రక్త రుగ్మ తలు, రక్తాన్ని ప్రభావితం చేసే అనేక రకాల వ్యాధులను నివారించడానికి కేంద్ర కుటుంబ ఆరోగ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన మార్గ దర్శకాలు అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దగా పట్టించుకోవడం లేదు.

సికిల్ సెల్ వ్యాధి లేదా సికిల్ సెల్ అనీమియా లేదా కొడవలి కణ రక్తహీనత అనేది వంశ పారంపర్యంగా సంక్రమిస్తున్న రక్త రుగ్మత. సాధారణంగా మనిషి రక్తంలోని ఎర్రరక్త కణాలు గుండ్రంగా పెప్పెర్‌మింట్ల ఆకారంలో ఉంటాయి. ఈ కణాలు రక్తనాళాల ద్వారా శరీరమంతా ప్రయాణిస్తూ వివిధ అవయవాలకు ఆక్సిజన్‌ను సరఫరా చేస్తుంటాయి. అయితే కొంతమందిలో జన్యుసంబంధ మార్పుల వల్ల ఎర్ర రక్తకణాలు కొడవలి (సికిల్) ఆకా రంలోకి మార్పు చెందుతాయి. ఈ సికిల్ సెల్ ఉన్నవారి రక్తకణంలోని ఒక జన్యువు సికిల్ సెల్‌గానూ, ఒకటి మామూలుగానూ ఉన్నట్లయితే అటువంటి వారిని సికిల్ సెల్ క్యారియర్లు అంటారు. వీళ్లకి మామూలుగా ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉండవు. అయితే వివాహం చేసుకున్న దంపతులకు ఇటువంటి లక్షణాలు ఉన్నట్లయితే వారికి పుట్టిన పిల్లలకు రక్త కణంలోని రెండు జన్యువులూ వంపు తిరిగి ఉంటాయి. అటువంటి పిల్లలకు పుట్టుకతోనే ఆరోగ్య సమస్యలు మొదలవుతాయి. సాధారణ రక్త కణాల జీవిత కాలం 120 రోజులైతే సికిల్ సెల్ రక్త కణాల జీవిత కాలం 20 నుంచి 25రోజులు మాత్రమే. సికిల్ సెల్ రక్త కణాల జీవిత కాలం తక్కువగా ఉండడం వలన, వేగంగా కొత్త ఎర్రరక్త కణాలు ఉత్పత్తి కాకపోవడంతో ఈ వ్యాధి కలిగిన వారు రక్తహీనతకు గురవుతారు. అంతేకాక సికిల్ సెల్ రక్తకణాలు వంపు తిరిగి ఉండటం వల్ల రక్తనాళాల్లో రక్తం సరిగ్గా ప్రవహించలేక శరీర భాగాలకు ఆక్సిజన్ అందటం తగ్గిపోతుంది. అం దువల్ల ఈ వ్యాధి ఉన్నవారు తగిన చికిత్స తీసుకోకపోతే చిన్నతనంలోనే చనిపోతారు. వ్యాధి కలిగిన వారి సగటు జీవిత కాలం 42-48 సంవత్స రాలు. జన్యుపరమైన మార్పుల వలన ఏర్పడుతున్నా ఈ రక్తహీనత జబ్బుకు సరైన మం దులు లేవు. దేశంలో 17రాష్ట్రాల్లో సికిల్ సెల్ డిసీజ్ సుమారు 20లక్షల మంది కలిగి ఉన్నారని అంచనా. దేశ వ్యాప్తంగా 200 జిల్లాలో 40ఏండ్లలోపు వయస్సు కలిగిన 7కోట్ల మంది గిరిజనులకు 2025-26 నాటికి ప్రత్యేకంగా వ్యాధి నిర్ధారణ కోసం స్క్రీనింగ్ చేయాలని కేంద్రం నిర్ణయించింది. కానీ 2022-23 సంవత్సరంలో కోటి మందికి స్క్రీనింగ్ చేయాలని లక్ష్యం ఉంటే కేవలం 1,05,954 మందికి చేస్తే 5,959మందికి వ్యాధి నిర్ధారణ అయ్యింది. ప్రపంచలోనే వ్యాధి తీవ్రత అధికంగా ఉన్న దేశాల్లో మన దేశం రెండో స్థానంలో ఉంది.ప్రతి సంవత్సరం సుమారు 40వేల మంది పిల్లలు ఈ వ్యాధితో పుడుతున్నారని సమాచారం. ప్రతి ఏటా 50శాతం మంది పిల్లలు 5 సంవత్సరాల కంటే ముందే చనిపోతున్నారు.

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ సూచన మేరకు సికిల్‌సెల్ డిసీజ్ పై అవగాహన, నివారణ కోసం విశ్వ విద్యాలయాల గ్రాంట్స్ కమిషన్ ఉన్నత విద్యాసంస్థలకు సంబంధిత కోర్స్ పాఠ్యాంశాల్లో సికిల్ సెల్ డిసీజ్‌కు సంబందించిన అధ్యాయాన్ని చేర్చి వారసత్వంగా వచ్చే రక్త రుగ్మతలు, కొడవలి కణం, దాని కారణాలు, చికిత్స, వారసత్వ నమూనా, పరీక్షించే విధానాలు, నివారణపై పాఠ్యాంశాల్లో భాగంగా బోధించాలని నిర్ణయించింది. మధ్యప్రదేశ్‌లో జనాభాలో 15 నుండి 33శాతం మందికి ఈ వ్యాధి ఉన్నట్లు ముంబైకి చెందిన ఇన్‌స్టిట్యూట్ అధ్యాయనం పేర్కొంది. ఆటోసోమల్ రిసెసివ్ డిజార్డర్, గుర్తించ బడకపోతే పేరెంట్ క్యారియర్‌ల ద్వారా ఒకతరం నుండి మరొకతరానికి వ్యాపిస్తుంది."తల్లిదండ్రులిద్దరిలో సికిల్‌సెల్ హిమోగ్లోబిన్ లక్షణాలు ఉంటే ఈ వ్యాధి ఒక తరం నుండి మరొక తరానికి వ్యాపించే అవకాశాలు ఎక్కువ. తెలంగాణ రాష్ట్రంలో ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్, ఆసిఫాబాద్, వరంగల్,జయశంకర్ భూపాలపల్లి, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ , మహబూబ్‌నగర్ జిల్లాల్లోని గిరిజనులు, ఆదివాసీలలో వ్యాధి తీవ్రత ఇతర ప్రాంతాల కంటే ఎక్కువగా ఉందని అనేక అధ్యాయనాల ప్రకారం తెలుస్తుంది. గిరిజన సంక్షేమ పాఠ శాలలు, ఇంటర్మీడియట్ కళాశాలలు, హాస్టళ్లలో 2.25 లక్షల మంది గిరిజన, ఆదివాసీ పిల్లలకు వ్యాధి నిర్ధారణ పరీక్ష నిర్వహిం చాలని తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ నిర్ణయించింది. ప్రాణాంతకమైన మలేరియా లక్షణం అయిన ప్లాస్మోడియం ఫల్సిఫరమ్ నుండి నుండి గిరిజనుల ప్రాణాలను కాపా డటంలో సికిల్ సెల్ డిసీజ్ దోహదపడుతుందని జబల్ పూర్‌లోని ట్రైబల్ హెల్త్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రీసెర్చ్ అధ్యాయనం వెల్లడించింది. ఈ వ్యాధి నిర్ధారణ ప్రాథ మిక పరీక్షను ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పీహెచ్‌సీ స్థాయి లోనే జరపవచ్చు.సికిల్ సెల్ వ్యాధి చికిత్సకు సరైన మందులు లేనందున, సికిల్ సెల్ క్యారియర్లను గుర్తించి వారి మధ్య వివాహాలను నిరోధించడం ద్వారా ఈ వ్యాధిని నివారించవచ్చు. ఈ వ్యాధిని త్వరితంగా నివారించకపోతే దుష్పరిణామాలు తప్పవని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నా మన దేశంలో పాలకులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. వ్యాధి నిర్మూలన లక్ష్యాన్ని సాధించడానికి ఎన్‌డీఏ నేతత్వంలోని బీజేపీ ప్రభుత్వం గిరిజన ప్రాంతాలను నిర్వీర్యం చేయ డానికి ప్రయత్నించే అవకాశం ఉంది. కేంద్రం ప్రకటించిన మిషన్ మోడ్ 2047 కార్యక్రమం సికిల్‌సెల్ డిసీజ్ నిర్మూలనకు దోహదం చేసేలా ఉండాలని కోరుకుందాం.

'బాలాసోర్' ప్రమాదంలో రైల్వే మంత్రి నైతికత ఏది?



తంగిరాల చక్రవర్తి
9393804472

170 సంవత్సరాల ఘన చరిత్ర మన రైల్వే వ్యవస్థది. ప్రపంచంలో నాల్గో అతిపెద్ద రైల్వే వ్యవస్థ భారత్‌దే. అతిపేదలకు-సామాన్యులకు చౌకైన, మెరుగైన రవాణా సౌకర్యం ఇచ్చేది మన రైల్వే రంగం. ప్రతి రోజూ మధ్యతరగతి ప్రజలు, వ్యాపారస్తులు, ఉద్యోగులు, చిరు వ్యాపారులు రైళ్లను ఉప యోగించు కుంటూ ఈ రంగాన్ని కూడా బలోపేతం చేస్తున్నారు. అలాంటి రైల్వేరంగాన్ని మరింత అభివృద్ధి చేయాల్సిన పాల కులు ఆ దిశగా ఆలోచించడం లేదు. భారత్ రైల్వే వార్షిక ఆదాయం 2.40 లక్షల కోట్లు. కానీ ప్రజల భద్రతకు కేంద్రం రూ.5వేల కోట్లు కూడా ఖర్చు చేయదు. వందే భారత్, గరీబ్‌రథ్, బుల్లెట్, స్పీడ్ ట్రైన్స్ ప్రవేశపెట్టే కాలంలో రైలు ప్రమాదాలూ దేశాన్ని విషాదంలో ముంచెత్తుతున్నాయి. నెహ్రూ కాలం నుండి నరేంద్రుడి కాలం దాకా జరుగుతూనే ఉన్నాయి.

ఒడిసాలో బాలాసోర్‌లో 300 మంది మృతి, 1200మంది క్షత గాత్రులు- ఒకేసారి మూడు రైళ్ళ ప్రమాదం (గూడ్స్ - కోర మండల్ - యశ్వంత పూర్) ఈ సంవత్సరం మిగిల్చిన విషాదం. నేటి రైల్వేమంత్రి అశ్విన్ వైష్ణవ్ రాజీనామా చేయాలనే డిమాండ్స్ పత్రికల్లో చూస్తున్నాం.1956 ఆగస్టులో (నాటి ఆంధ్రప్రదేశ్) మహబూబ్‌నగర్ వద్ద రైలు ప్రమా దంలో 112 మంది మృతిచెందితే... క్షణకాలం ఆలోచించ కుండా నైతిక బాధ్యత వహిస్తూ నాటి రైల్వే మంత్రి లాల్‌బహదూర్‌శాస్త్రి రాజీనామా చేస్తే నాటి ప్రధాని నెహ్రూ ఆమోదించలేదు. పై విషాదం జరిగిన మూడు నెలల లోపే మరోసారి తమిళనాడులో జరిగిన మరో రైలు ప్రమాదంలో 144మంది మరణించారు. లాల్‌బహదూర్ విలవిలలాడిపోయి రాజీనామా ఆమోదించే దాకా నెహ్రూపై ఒత్తిడి తెచ్చి ఆమోదింప జేసుకున్నారు. అదీ నైతికత.. ఆదర్శం! 1981 జూన్ 6వ తేదీ బీహార్‌లో భాగమతి నదివద్ద సహార్సాకు వెళ్ళే రైలు 7 బోగీలు నదిలో పడ్డాయి. 750మంది కొట్టుకుపోగా 235 మృతదేహాలే లభ్యమయ్యాయి. బాధ్యులెవరు? అదే సంవత్సరం 8జూలై 1981 కేరళలో పెరు మాన్ వద్ద రైలు ప్రమాదంలో 150 మంది మృతి చెందారు. లోకల్ ప్యాసింజర్ రైలును, ఐలాండ్ ఎక్స్‌ప్రెస్ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది.1995 ఆగస్టు 20న ఆగ్రా వద్ద పురు షోత్తమ్ ఎక్స్‌ప్రెస్ - కాళింది ఎక్స్ ప్రెస్‌లు ఢీకొన్నాయి. 358 మంది మృతి. 1999 ఆగస్టు 2న అస్సాంలో అదవ్ - అస్సాం ఎక్స్‌ప్రెస్ - బ్రహ్మపుత్ర మెయిల్‌ను ఢీకొంది. 290 మంది మృతి. నాటి ఎన్‌డీఏ వాజ్‌పేయి ప్రభుత్వంలో నితీష్ కుమార్ రైల్వేమంత్రి రాజీనామా చేశాడు.పై ఘటనకు ముందే 1998 నవంబర్ 26పంజాబ్‌లో కాళింది ఎక్స్‌ప్రెస్- జమ్మూతావీ ఢీకొట్టింది. దాదాపు 212 మంది మృతి, చాలా మంది గాయ పడ్డారు. 2000 సంవత్సరంలో రెండు రైలు ప్రమాదాలు జరగ్గా మమతాబెనర్జీ రైల్వేమంత్రి పదవికి రాజీనామా చేశారు. ఆనాటి ప్రధాని వాజ్‌పేయి అది ఆమోదించ లేదు. (నేడు కోరినా ఇవ్వడం లేదు). 2009 ఫిబ్రవరి 13 ఒడిస్సా - జైపూర్‌లో రైలు ప్రమాదంలో 16మంది మృతి చెందారు. 2010 మే 28 మిడ్నాపూర్‌లో జ్ఞానేశ్వరి ఎక్స్‌ప్రెస్ ప్రమాదంలో 170మంది మృతిచెందారు. తేదీలు, సంవ త్సరాలుగా రాస్తే పెద్ద జాబితా వస్తుంది. కానీ ఈ దేశం దిగ్భ్రాంతి చెందిన ప్రమాదాల్లో ప్రము ఖంగా ఉత్తర బంగా - వనాంచల్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదంలో 63 మంది మృతిచెందారు. ఛాప్రా-మధుర ఎక్స్‌ప్రెస్ ప్రమాదం లో 25మంది, తమిళనాడు-ఢిల్లీ ఎక్స్‌ప్రెస్ ప్రమాదంలో 30మంది, యూపీ-సంత్ కబీర్-గోరఖ్‌రాం ఎక్స్‌ప్రెస్ ప్రమా దంలో 25మంది, డెహ్రాడూన్, వారణాసి జనతా ఎక్స్‌ప్రెస్ యాక్సిడెంట్‌లో 30మంది, బీకనీర్- గౌహతి ఎక్స్‌ప్రెస్ ప్రమాదంలో 9మంది, హౌరా-ఢిల్లీ రాజధాని ఎక్స్‌ప్రెస్ ప్రమాదంలో 140మంది మృతి చెందారు. 2016 నవంబర్ 20వ తేదీన యూపీ కాన్పూర్ సమీపంలో పుఖరాయన్ వద్ద ఇండోర్-పాట్నా రైలు పట్టాలు తప్పగా 150మంది ప్రాణాలు కోల్పోయారు. నేటి మోడీ నాడు ప్రధానే. నాడు రైల్వే మంత్రి సురేష్‌ప్రభు. వెంటనే రాజీనామా చేశాడు. కొద్దికాలం ఆగమని మోడీ కోరినా సురేష్ ప్రభు వైదొలిగి బయటకెళ్ళాడు. కానీ 'బాలాసోర్' రైలు ప్రమాదంలో వందలాది మంది చనిపోయి, వేలాదిమంది క్షతగాత్రు లైనా సంబంధిత రైల్వే మంత్రి నైతికతను ప్రదర్శించి తన పదవికి రాజీనామా చేయలేదు. అంటే 'ప్రజలు ఏమై పోయినా ఫర్వాలేదు. మేం మాత్రం మా పదవులు పట్టుకుని వేలాడు తాం' అన్న ధోరణియే బీజేపీ పాలకవర్గంలో కనిపిస్తున్నది.

గూడ అంజయ్య పాటలు రగిలించిన స్ఫూర్తి గొప్పది: సీఎం కేసీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ అస్తిత్వ ఆకాంక్షలకు గూడ అంజయ్య గేయాలు, సాహిత్యం ప్రతీకలుగా నిలిచాయనీ, తెలంగాణ గోసను తనదైన యాసలో కైకట్టిన గూడ అంజయ్య పాటలు ప్రజల్లో రగిలించిన స్ఫూర్తి గొప్పదని సీఎం అన్నారు. గూడ అంజయ్య వర్ధంతి (జూన్ 21) సందర్భంగా సీఎం కేసీఆర్ వారి సేవలను స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక పాటల ద్వారా ఆయన చేసిన సాంస్కృతిక భావజ్యాల వ్యాప్తి, ప్రజలను కార్యరంగంలోకి దూకేలా చేసిందని సీఎం అన్నారు. సామాన్యులను సైతం ఆలోచింపచేసే వారి పాటలు ప్రజలను ఆలోచింపచేసి చైతన్యపరిచి, సాంస్కృతికోద్యమానికి ఊపిరిలూదాయని సీఎం తెలిపారు. నాటి ఉమ్మడి రాష్ట్రంలోని తెలంగాణ వైద్య ఆరోగ్యరంగ దుస్థితికి ' నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు' అనే వారి పాటకు నేటి తొమ్మిదేండ్ల ప్రగతి, సమాధానంగా నిలిచిందన్నారు. వైద్య ఆరోగ్య రంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం మహెూన్నతంగా తీర్చిదిద్దుతున్న విధానం, అందుకు అనుగుణంగా ఆ రంగాన్ని ప్రజలు ఆదరిస్తున్న తీరు నిదర్శనమని అన్నారు. అమరుల ఆకాంక్షలను ప్రతిఫలిస్తూ, అన్ని రంగాల్లోనూ అభివృద్ధిని సాధిస్తూ, తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని సీఎం తెలిపారు. అదే స్ఫూర్తితో తెలంగాణ ప్రగతి ప్రస్థానాన్ని మరింత ముందుకు తీసుకుపోతామని సీఎం తెలిపారు.

గ్లోబల్ జెండర్ ఇండెక్స్‌లో భారత్‌కు 127వ ర్యాంకు

- పాక్ మినహా పొరుగు దేశాల ప్రదర్శన మనకంటే మెరుగు : డబ్ల్యూఈఎఫ్ నివేదిక

న్యూఢిల్లీ : భారత్ లింగ సమానత్వం పరంగా ప్రపంచవ్యాప్తంగా 146 దేశాలకు గానూ 127వ ర్యాంకును పొందింది. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యూఈఎఫ్) వార్షిక లింగ వ్యత్యాస నివేదిక, 2023లో ఈ విషయం వెల్లడైంది. గతేడాది భారత ర్యాంకు 135గా ఉన్నది. ఆర్థిక భాగస్వామ్యం, అవకాశాలపై భారత్ కేవలం 36.7 శాతం సమానత్వానికి చేరుకున్నదని నివేదిక నొక్కి చెప్పింది. లింగ సమానత్వం విషయంలో భారత్‌కు పొరుగు దేశాలైన చైనా (107వ ర్యాంకు), బంగ్లాదేశ్ (59), నేపాల్ (116), శ్రీలంక (115), భూటాన్ (103)లు మనకంటే మంచి ర్యాంకులు సాధించి మెరుగైన ప్రదర్శనను కనబర్చటం గమనార్హం. పాకిస్థాన్ ర్యాంకు మాత్రం 142గా ఉన్నది.

ఐస్‌ల్యాండ్‌లో అత్యధిక లింగ సమానత్వం

ఐస్‌ల్యాండ్ వరుసగా 14వ సంవత్సరం ప్రపంచంలో అత్యధిక లింగ సమానత్వం కలిగిన దేశంగా నిలిచింది. 90 శాతం కంటే ఎక్కువ లింగ వ్యత్యాసానికి ఇది ముగింపు పలికింది. భారత్‌లో వేతనాలు, ఆదాయాలలో సమానత్వం ఉన్నప్పటికీ.. సీనియర్ స్థానాలు, సాంకేతిక పాత్రలలో మహిళల సంఖ్య గతం నుంచి కొద్దిగా పడిపోయిందని నివేదిక ఎత్తి చూపింది. రాజకీయ సాధికారతపై భారత్ 25.3 శాతం సమానత్వాన్ని నమోదు చేసింది. మహిళలు 15.1 శాతం మంది పార్లమెంటేరియన్‌లుగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మొత్తమ్మీద దక్షిణాసియా ప్రాంతం 63.4 శాతం లింగ సమానత్వాన్ని సాధించింది.

భారత్‌లో మహిళా మంత్రుల సంఖ్య ఏడు శాతం కంటే తక్కువ

భారత్‌లో మహిళా మంత్రుల సంఖ్య ఏడు శాతం కంటే తక్కువగా ఉన్నది. అజర్‌బైజాన్, సౌదీ అరేబియా, లెబనాన్ వంటి దేశాల్లో ఎవరూ లేకపోవట గమనార్హం. మొత్తమ్మీద ప్రపంచవ్యాప్తంగా లింగ సమానత్వం కోవిడ్ పూర్వస్థాయికి పుంజుకున్నదని నివేదిక పేర్కొన్నది. ఏ దేశమూ ఇంకా పూర్తి లింగ సమానత్వాన్ని సాధించనప్పటికీ.. మొదటి తొమ్మిది దేశాలు తమ అంతరాన్ని కనీసం 80 శాతం తగ్గించుకున్నాయి. ఆర్థిక భాగస్వామ్యం మరియు అవకాశం, విద్యా సంబంధమైన నైపుణ్యం, ఆరోగ్యం మరియు మనుగడ, రాజకీయ సాధికారత అనే నాలుగు రంగాలలో లింగ ఆధారిత అంతరాల పరిణామాన్ని గ్లోబల్ జెండర్ గ్యాప్ రిపోర్టు ప్రస్తుత 17వ ఎడిషన్‌లో పరిగణలోకి తీసుకున్నది.

తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నందుకు ఇదేనా బహుమతి

మాపై ఉపా కేసు నమోదు అప్రజాస్వామికం

- 146 మందిపైనా ఆ కేసును ఎత్తేయాలి
- ఉపా చట్టాన్ని రద్దు చేయాలంటూ తీర్మానం చేయాలి : పీవోడబ్ల్యూ జాతీయ కన్వీనర్ సంధ్య

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలంగా పాల్గొన్నాను. సకల జనుల సమ్మె, సాగరహారం, మిలియన్ మార్చ్, వంటా వార్పు, రోడ్ల దిగ్బంధనం వంటి కార్యక్రమాల్లో భాగస్వామిగా ఉన్నాను. టీజేఏసీలో కీలకంగా పనిచేశాను. ఉద్యమ సమయంలో సీఎం కేసీఆర్‌తో కలిసి అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నాను. తాడ్వాయి పోలీసులు నాపై ఉపా కేసును నమోదు చేశారు. ఉద్యమంలో పాల్గొన్నందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న బహుమతి ఇదేనా?'అని పీవోడబ్ల్యూ జాతీయ కన్వీనర్ వి సంధ్య ప్రశ్నించారు. బుధవారం హైదరాబాద్‌లోని ఎన్‌ఎస్‌ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఉపా కేసు పెట్టడం ఎంత వరకు సమంజసమన్నారు. ఇది అప్రజాస్వామికమని ఆమె విమర్శించారు. మావోయిస్టులకు తమకు ఏం సంబంధమని ప్రశ్నించారు. మావోయిస్టుల డైరీలో పేర్లు ఉన్నంత మాత్రాన ఉపా కేసును నమోదు చేస్తారా?అని నిలదీశారు. వారిలో డైరీలో సినీనటుల పేర్లు, హీరోయిన్ల పేర్లు ఉంటే వారిపైనా కేసులు పెడతారా?అని ప్రశ్నించారు. 152 మందిపై తాడ్వాయి పోలీసులు గతేడాది ఆగస్టు 19న ఉపా కేసును నమోదు చేశారని చెప్పారు. సరైన ఆధారాల్లేవనే కారణంతో హరగోపాల్, పద్మజాషా, రఘునాథ్, గడ్డం లక్ష్మణ్, గుంటి రవి, సురేష్‌పై కేసులను ఎత్తేశారని వివరించారు. మిగిలిన 146 మందిపైనా ఆ కేసును ఎత్తేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ నియంతృత్వాన్ని, ఫాసిజాన్ని వ్యతిరేకిస్తున్న సీఎం కేసీఆర్ తమపై ఉపా కేసును ఎలా నమోదు చేస్తారని ప్రశ్నించారు. ఉపా చట్టాన్ని రద్దు చేయాలంటూ తీర్మానం చేసి కేంద్రానికి పంపించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రజలకు కావాల్సింది



సచివాలయం, అంబేద్కర్ విగ్రహం కాదనీ, విద్యావైద్యం, ఉపాధి అవకాశాలు కావాలని చెప్పారు. పీవోడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి సుభద్ర, ఉపాధ్యక్షులు ఎం సరళ, సహాయ కార్యదర్శి ఊకే పద్మ, కార్యవర్గ సభ్యులు జి అనురాధ మాట్లాడుతూ హరగోపాల్, సంధ్య, కాశీం, పద్మజాషా, విమలక్క, మోహన్ బైరాగి, రఘునాథ్, గడ్డం లక్ష్మణ్, చిక్కుడు ప్రభాకర్, బల్లా రవీంద్రనాథ్, సావిత్రి, జ్యోతి, దేవేంద్ర, శిల్పతోపాటు మొత్తం 152 మందిపై ఉపా కేసు పెట్టడం సిగ్గుచేటని విమర్శించారు. ఇది కుట్ర కేసు అని అన్నారు. ములుగు జిల్లా పస్రా పోలీసులు అక్రమంగా బనాయించిన ఈ తప్పుడు కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మోడీపై కేసీఆర్ చేస్తున్న యుద్ధం నిజమైతే ఉపా కేసును ఎత్తేయాలని కోరారు. ఆ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు, సభలు, సమావేశాలు, రౌండ్‌టేబుల్ సమావేశాలను నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పీవోడబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆగబోయిన నర్సక్క, కార్యవర్గ సభ్యులు జి భారతి, కె రాములమ్మ, జె ఐలమ్మ, బి శారద, ఎం మనీషా, పి లక్ష్మి పాల్గొన్నారు.

హోంమంత్రికి న్యూడెమోక్రసీ వినతి

ప్రొఫెసర్ హరగోపాల్ తరహాలోనే పీవోడబ్ల్యూ జాతీయ కన్వీనర్ వి సంధ్య తదితరులపై ఉన్న తాడ్వాయి కుట్ర కేసును ఎత్తేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లో హోం మంత్రి మహమూద్ అలీని ఆ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి సాధినేని వెంకటేశ్వరరావు, నాయకులు కె గోవర్ధన్, ఎం శ్రీనివాస్, వి సంధ్య, ఆరెల్లి కృష్ణ, జి అనురాధ నేతృత్వంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ కేసు గురించి డీజీపీతో మాట్లాడతానని హోంమంత్రి హామీనిచ్చారని తెలిపారు.

దశాబ్ది ఉత్సవాలు సరే కార్మికుల సమస్యల పరిష్కారమేది?

ఆగస్టు 11న హైదరాబాద్‌లో పోరుగర్జన

- ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యవర్గం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలు సరే రాష్ట్రంలోని కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమేదనిరాష్ట్ర ప్రభుత్వాన్ని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర కార్యవర్గం ప్రశ్నించింది. బుధవారం హైదరాబాద్ విద్యానగర్ లోని మార్క్స్‌భవన్‌లో ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనమాల కృష్ణ, ప్రధానకార్యదర్శి కె సూర్యం ఒక ప్రకటన విడుదల చేశారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో కేసీఆర్ నేతృత్వంలోని ప్రభుత్వం తొమ్మిదేండ్లుగా కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని విమర్శించారు. 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చడం వల్ల కార్మికులు నిత్యజీవితంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిలో ఉద్యోగాలను ఖాళీ చేస్తున్నదని విమర్శించారు. వీఆర్‌ఎస్‌తో ఉద్యోగులను ఇంటికి పంపుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు వ్యవస్థను పెంచి పోషిస్తున్నదని పేర్కొన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ కూడా సంక్షేమ పథకాల ప్రగల్భాలు పలుకుతూ, మరోపక్క కార్మికవర్గానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. గ్రామపంచాయతీ, మున్సిపల్, మిషన్ భగీరథ కార్మికులు వేతనాల సమస్యపై చాలాకాలంగా పోరాడుతున్నారని గుర్తు చేశారు. దశాబ్ది ఉత్సవాల పేరుతో ఊరేగుతున్నారని విమర్శించారు. కార్మికుల సమస్యలను పరిష్కరించి సంబరాలు చేయాలని డిమాండ్ చేశారు. పదేండ్లు పూర్తి కాకున్నా దశాబ్ది ఉత్సవాలు నిర్వహించడంలోనే కేసీఆర్ నిజాయితీ తెలుస్తున్నదని విమర్శించారు. కార్మిక సమస్యలపై వచ్చేనెల ఒకటి నుంచి ఆగస్టు 10 వరకు విస్తృతంగా ప్రచారజాత నిర్వహిస్తామని తెలిపారు. ఆగస్టు 11న హైదరాబాద్‌లో పోరుగర్జన నిర్వహిస్తామని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెను, మిషన్ భగీరథ కార్మికులు నిర్వహించే ఆందోళనలకు మద్దతునిస్తున్నామని ప్రకటించారు.

బీసీలపై ప్రభుత్వ చిన్నచూపు

- బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అసెంబ్లీలో అడిగే వారే లేరనే బీసీలపై రాష్ట్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తున్నదని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ విమర్శించారు. అధికారంలో భాగస్వామ్యం కానంత వరకు బీసీల తలరాతను ఎవరూ మార్చలేరని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీలకు ఎంత అన్యాయం జరిగినా అడిగేవారే లేరనే అహంతో ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోకుండా హడావుడిగా కుల వృత్తులకు అందిస్తున్న రూ.లక్ష సాయానికి సంబంధించిన దరఖాస్తులను హఠాత్తుగా ప్రభుత్వం నిలిపేసిందని తెలిపారు. ఇది ఎన్నికల స్టంట్‌గా కాకుండా సంతృప్తికరమైన ప్రణాళికతో అమలు చేయాలని డిమాండ్ చేశారు. రూ.వంద కోట్లతో రూ.లక్ష సాయం చొప్పున పది వేల మందికే అందుతుందని వివరించారు. రాష్ట్రంలో 45 లక్షల బీసీ కుటుంబాలను ప్రభుత్వం ఎలా ఆదుకుంటుందో జవాబు చెప్పాలని కోరారు. అది లోపభూయిష్టంగా ఉందని తెలిపారు. మున్నూరుకాపు, ముదిరాజ్, యాదవ, పద్మశాలీ, గౌడ కులాలను చేర్చకపోవడం చూస్తే కులాల మధ్య చిచ్చుపెట్టాలనే భావన ప్రభుత్వంలో ఉన్నట్టు స్పష్టంగా అర్థమవుతున్నదని పేర్కొన్నారు. బీసీలకు అని రాజకీయ పార్టీలూ రానున్న ఎన్నికల్లో 50 శాతం టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. దాని ప్రాధాన్యతను సృష్టించేలా కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు.

అర్హత లేకుండా ఆధునిక వైద్యం చేస్తున్న వారిపై ముందుగా చర్యలు తీసుకోండి

- టీఎస్ఎంసీకి డాక్టర్ రాజీవ్ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



ప్రజల ఆరోగ్యంతో చెలగాట మాడుతూ అర్హత లేకున్నా అల్లోపతి వైద్యం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ సీనియర్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ (టీఎస్ ఆర్ డీఏ) మాజీ అధ్యక్షులు డాక్టర్ రాజీవ్ డిమాండ్ చేశారు. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎంసీఐ), నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) గుర్తించని, తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ (టీఎస్ఎంసీ) నమోదు చేయని డిగ్రీలను, అర్హతలను అల్లోపతి వైద్యులు డిస్‌ప్లే చేయకూడదని ఇటీవల టీఎస్ఎంసీ మార్గదర్శకాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం డాక్టర్ రాజీవ్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఇతర వైద్యవిధానాల్లో అర్హత పొందిన వ్యక్తులు ఆధునిక వైద్యం చేయడానికి వీల్లేదని తెలిపారు. అల్లోపతి కాకుండా ఇతరులు వైద్యం చేస్తే తప్పుడు రోగ నిర్ధారణ, చికిత్సలో జాప్యంతో ఆరోగ్యం క్షీణించడం, అవసరం లేని మందులను సూచించటం ద్వారా దుష్ప్రభావాలు ఉంటాయని హెచ్చరించారు. ఉదాహరణకు అధికంగా పెయిన్ కిల్లర్స్ మందుల వాడకంతో మూత్రపిండాలు విఫలమై ప్రాణాంతక సమస్యలకు దారి తీస్తుందని తెలిపారు. ఇలాంటి అర్హత లేని వారిపై ముందుగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆర్ఎంపీల ద్వారా గర్భస్రావాలు ఎక్కువగా అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

'ప్రిలిమ్స్ పరీక్షను మళ్లీ పెట్టేలా ఆదేశించండి'

నవతెలంగాణ-హైదరాబాద్

తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్సీ) ఈ నెల 11న నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను రద్దు చేసి మళ్లీ నిర్వహించేలా ఆదేశాలివ్వాలని హైకోర్టులో రిట్ దాఖలైంది. అభ్యర్థుల బయోమెట్రిక్ తీసుకోకపోవడంతో అక్రమాలకు తెర లేచే ప్రమాదం ఉంటుందని అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రిలిమ్ పరీక్షను రద్దు చేసిన మళ్లీ నిర్వహించేలా టీఎస్‌పీఎస్సీని ఆదేశించాలంటూ గ్రూప్-1 అభ్యర్థులు బి.ప్రశాంత్, బండి ప్రశాంత్, జి.హరికృష్ణ పిటిషన్ వేశారు.